vaaradhionline.com

vaaradhionline.com

vaaradhionline.com

ప్రాయశ్చిత్తము

రవీంద్రనాథ ఠాకూర్

విశ్వభారతి
చెన్నపురి ఏజన్సీ
3-3 తిరువత్తూరు హైరోడ్
చెన్నపురి

ప్రకాశకుడు:

కారుమూరి వైకుంఠరావు

3-33 తిరువత్తూరు హైరోడ్

మద్రాసు

విశ్వభారతి గ్రంథమాల—2

ప్రాయశ్చిత్తము

ఆట్టబైండు ౧ ౮ ౦

క్యాలికో ౧ ౧-౪ ౦

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

౯౯-౪ ఎస్ప్లనేడ్ చెన్నపురి, ఈ

vaaradhionline.com

ప్రాయశ్చిత్తము

మొదటి పరిచ్ఛేదము

అర్ధరాత్రివేళ. వేసవికాలము. మచ్చునకైనను గాలి లేదు. ఏచెట్టునను ఆకులు కదలుటలేదు. యశోహరపురపు యువరాజు, ప్రతాపాదిత్యుని జ్యేష్ఠపుత్రుడైన ఉదయాదిత్యుడు, తన పడకగది కిటికీలోఁ గూర్చుండియుండెను. అతని ప్రక్కను అతని భార్య సురమ నిలిచియుండెను.

సురమ, "నాథా, సహించియుండుము, ఓర్మి విభవము. మంచిరోజులు ఎప్పటికైనను వచ్చితీరును," అనెను.

ఉదయాదిత్యుఁడు ఈవిధమునఁ బ్రత్యుత్తరమిచ్చెను, "నాకు వేఱుసుఖమేదియు నక్కఱలేదు; నేను కోరినదంతయు నీ రాజమందిరమందు జన్మింపకపోయి యుండవలసినదనియు; నేను యువరాజునై పుట్టియుండక పోవలసినదనియు; యశోహరపురనివాసులలో సామాన్యసంసారులలో నతిసామాన్యుఁడనై పుట్టియుండవలసినదనియు; యశోహరపురాధిపతికి జ్యేష్ఠపుత్రుఁడనై, ఆయన ధనమానములకును, యశఃప్రభావములకును, ఏకమాత్రుఁడైన ఉత్తరాధికారినై యుండకపోవల-

సినదనియు; నాజీవితములో గతించిన దీనినంతయు మార్చఁగల తపస్సేదైనను గలదా?"

సురమ బహు విచారముతో నతనికుడిచేతిని తన రెండుచేతులతోఁ బట్టుకొని యతనివైపు చూచుచు మెల్ల-మెల్లఁగ నిట్టూర్పు విడిచెను యువరాజుకోరిక నెఱవేర్చుటకుఁ దనప్రాణమును సులభముగ ధారపోయఁగలదు. కాని ప్రాణము నిచ్చియైనను భర్తకోరికను నెరవేర్చలేకపోవుటయే ఆమె దుఃఖమునకుఁ గారణము.

"నాకు సుఖము లేకపోవుటకుఁ గారణము నేను రాజు-లింటఁ బుట్టుటయే సురమా!" అని యువరాజనెను. "రాజు-లింట్లయందుఁబుట్టువారు ఉత్తరాధికారులే, బిడ్డలుకారు. నేను ఆయన రాజ్యమును, వేపుప్రతిష్ఠలను నిలువఁబెట్టుకొనఁగలనో లేనో యని మాతండ్రి నన్ను చిన్నప్పటినుండియుఁ బరీక్ష-చేయుచుండెను. నేను రాజ్యభారమును వహించుచు, వంశ-కీర్తిని ప్రజ్వలింపఁజేయఁగలనో లేనో యని యాయనభయము. నేను చేయు నొక్కొక్క చిన్నపనియును ఆయన పరీక్షా-దృష్టితోఁ గనిపెట్టుచుండెను. వాత్సల్యదృష్టితోఁగాదు. బంధు-వర్గమువారును, మంత్రివర్గమువారును, రాజసభాసద్గణము వారును, ప్రజలును, నేను చేయుచిన్న చిన్నపనులను, నేనాడు చిన్నచిన్నమాటలను, బహుజాగ్రత్తతోఁ బరిశీలించి చూచి నా భవిష్యత్తు నూహించుచుండిరి. ఇట్టి యాపత్సమయమున

రాజ్యమును గాపాడుశక్తి నాకు లేదని వారందరి యభిప్రాయము నేను చేతకాని పెద్దమ్మనఁట, నా కేమియు బోధపడదఁట! అందఱును నన్నుఁ దూలనాడుచుందురు, నాన్న నన్ను జూచి యేవగించుకొనును. నాన్న నాయాశ పూర్తిగావదలుకొనెను"

సురమ కనుల నీళ్లుపెట్టుకొని, "ఆహా! ఎట్టిది వారిమనస్సు! వా రెట్లూరితి ననుకొనఁగలిగిరి?" అని యనెను. సురమకు దుఃఖమువచ్చి, కోపముతో నన్నది, "మీ కేమియు బోధపడదన్న వారికంటె బోధపరచుకొనలేనివా రెవరుండఁగలరు?"

ఉదయాదిత్యుఁడు చిఱునవ్వు నవ్వి, సురమ బుగ్గలను దనచేతితో నొక్కుచు కోపమువలన నెఱ్ఱనైయున్న సురమ ముఖము నతిమృదుతో మెల్లఁగ కదలించెను. మఱల నతిత్వరలో మొదటివలె గంభీరభావము ధరించి యిట్లనెను.

"అవును సురమా, రాజ్యపరిపాలనకుఁ గావలసినశక్తి నాలో లేకపోవుట నిజమే—ఆపరీక్ష అయినది. నేను బదునాలేండ్లవాఁడనైయున్నప్పుడు నాకు రాజ్యపరిపాలన నేర్పవలెనని యుద్దేశించి, మహారాజుగారు హోసేన్‌ఖాలీ పరగణాపాలన నా కొప్పఁజెప్పిరి. ఆఱుమాసములైనను బూర్తికాకపూర్వమే గొప్ప చిక్కులు ప్రారంభించినవి. రాఁబడి తగ్గిపోయినది. ప్రజలు నన్నాశీర్వదింప మొదలు పెట్టిరి. ఉద్యోగస్థులు

మహారాజుగారియొద్దకుఁ బోయి నాపై ఫిర్యాదుచేయ నారంభించిరి. యువరాజుగారు ప్రజల కింతప్రియుఁడగుట చూచి వారు రాజ్యపరిపాలనకుఁ బనికిరానివారని నిర్ధారణచేయ వలెనని రాజసభాసదులందఱును నభిప్రాయపడిరి. అప్పటినుండి మహారాజుగారు నాపై పెన్నఁడును మనస్ఫూర్తిగాఁ జూడనైనను లేదు. నేను వంశమునకుఁ గళంకమనియు, ఆయన పినతండ్రియైన వసంతరాయలవలె వీణవాయించుకొని నాట్యముచేయుచుఁ దిరుగుచుందుననియు, రాజ్య మధోగతిపాలౌనని యు మహారాజుగారనుచుండిరి."

"సహించి యుండుము, ప్రియతమా ఓర్మి వదలకుము." అని సురమ యనెను. "ఏమైనను ఆయన నీ తండ్రియేకదా! ఇప్పుడాయనమనస్సు రాజ్యాభివృద్ధివాంఛతో నిండియున్నది. ఆయనహృదయమునఁ బ్రేమకు స్థానము లేదు. ఆయన రాజ్యమభివృద్ధి చెందినకొలఁది ఆయనప్రేమ యధికమగుచుండును."

"సురమా, నీబుద్ధి తీక్ష్ణమైనది; నీవు దీర్ఘదృష్టికలదానవు, కాని ఈవిషయమునమాత్రము సరిగఁ దెలిసికొనలేకున్నావు. ఆశకు మితిలేదు. రాజ్యము పెద్దదగుచున్నకొలఁది ఆరాజ్యము పోవునేమోయని నాన్నకు భయముకూడ నధికమగుచుండును, రాజ్యభారము హెచ్చగుచున్నకొలఁది నే నెందుకును పనికిరానని యాయనకుఁ గలయభిప్రాయము దృఢపడుచుండును."

సురమ కిది బోధపడకపోలేదు. కాని ఆశమాత్రము మతిలేనికవిధముగ నుండెను. మన యాశ బుద్ధికి లోఁబడి యెల్లప్పుడును ఉండదుకదా! 'నామనస్సు కోరినట్లేల కాఁగూడదు?' అని సురమ తనలోఁ దా ననుకొనుచుండెను.

"ఎటుతిరిగినను ప్రజలు నాయెడల జాలి చూపుచుండిరి. ఎక్కడికిఁ బోయినను ఎగతాళిచేయుచుండిరి. ఇది సహించి యూరకుండలేక మధ్యమధ్య రాయగడలోనున్న మాతాతగారియొద్దకుఁ బోవుచుంటిని. మా నాన్నగారు నాకొఱకు బాగుగా వెదకించుటయైనను లేదు....ఆహా, ఏమి యాభేదము అచ్చటికిని ఇచ్చటికిని! అచ్చట నెల్లప్పుడును జెట్లు నేమలు కనఁబడుచుండును. నేనాగ్రామస్థుల చిన్నగుడిసెలలోనికిఁ బోవుచుందును, రాత్రింబవళ్లు రాజవేషము దాల్చియుండ నవసరముండదు. అదికాక, తాతయ్య దృష్టిపారినంతమేర ఎచ్చటను ఎట్టి చింతగాని గాంభీర్యముగాని ఉండనేరదని నీవెఱుఁగుదువు; తాతయ్య సమస్తమును తన యాటపాటలతో నింపుచుండును. ఎటుచూచినను ఉల్లాసము, సద్భావము, శాంతి. అచ్చటికిఁ బోయినంత మాత్రమున యశోహారపుర యువరాజునని మఱచుచుంటిని.

ఆహా, మఱపన నదియే మఱపు—చివర కొకనాఁడు నాకుఁ బదునెనిమిది సంవత్సరములు వచ్చినవి. రాయగడలో నాలుగుదిక్కులను వసంతవాయువులు వీఁచుచుండెను. ఎటు-

చూచినను పచ్చనికుంజవనములు. అట్టి సమయమున రుక్మిణి నాకంటఁబడ్డది."

"ఆ సంగతి అనేకపర్యాయములు వినియున్నాను." అని యన్నది సురమ.

ఉదయాదిత్యుఁడు "మఱియొకమాఱు వినుము సురమా! ఒక్కొకప్పుడు ఏదో యొకమాట మనహృదయమధ్యమునఁ బ్రవేశించి మనకు అమితబాధను గలుగఁజేయుచుండును, దానిని వెల్లడిచేయనిపక్షమున బ్రతికియుండుట కష్టమగుచుండును. ఆవిషయము నీతోఁ జెప్పుట కిప్పటికిని నాకు లజ్జ పుట్టుచున్నది, కష్టమగుచున్నది, కనుకనే మాటిమాటికి నీతోఁ జెప్పుచుందును. ఏనాఁడు నాకు సిగ్గుపోవునో ఏనాఁడు నాకుఁ గష్టము కలుగదో అప్పుడు నా ప్రాయశ్చిత్తము పూర్తియైనదని భావింతును, అటుపైని మఱి నీతో ఆవిషయమై ప్రసంగింపను"

సురమ, "ఏల నీప్రాయశ్చిత్తము నాథా? నీవే పాపము చేసి యుండినయెడల, ఆతప్పు నీదికాదు పాపమునది. నేను నిన్నెఱుఁగ ననుకొంటివా? ఆపరమాత్ముఁడు నీ హృదయము నెఱుఁగఁడా?"

ఉదయాదిత్యుఁడు చెప్పనారంభించెను—"రుక్మిణి నాకంటె మూఁడుసంవత్సరములు చిన్న. ఆమె విధవ, ఏకాకిని. తాతయ్య కృపవల్ల రాయగడులో నివాసముచేయుచుండెను.

నన్నామె ఏమాయమూలమున తనదగ్గఱకు లాగినదో నే నిప్పుడు చెప్పఁజాలను. అప్పుడు నాహృదయమందున్న వి మథ్యాహ్నకిరణములు, కాంతి యధికముగ నుండుటచేత నేదియు బాగుగఁ జూడఁజాలకుంటిని, ఎటు చూచినను ప్రపంచము అతిప్రకాశమైన యావిరితో నిండియున్నట్లు కానవచ్చుచుండెను. నాదేహములోనుండు రక్తమంతయు శిరస్సున కెక్కినట్లుండెను. ఆశ్చర్యముపుట్టించునదిగాని అసంభవమైనట్టిదిగాని ఎచ్చటను నేదియు లేదని యనిపించుచుండెను. ఏదిక్కున జూచినను ఒక్కరీతిగనే యుండెను ఏదారిచూచినను ఒక్కవిధముగనే యుండెను. అంతకుఁబూర్వముగాని, అటుతరువాతగాని ఎన్నఁడును నాకట్టి యనుభవము కలుగలేదు. ఒక్కదినముపాటిజగత్తును బుద్ధియు బలమును లేని నాక్షుద్రహృదయమునకుఁ బ్రతికూలముగ నుండునటులు ఈ చేయుటలో నెటియుద్దేశముండెనో అటు చేసిన యాజగదీశ్వరుఁడే ఎఱుఁగవలెను. ఒకనిమిషముపాటు విశ్వమందలి చరాచరములన్నియు నేకమయి నన్ను తప్పుదారిని బెట్టినవి. ఒక్కనిమిషముపాటు మాత్రమే అంతకంటె ఎక్కువసేపుకాదు. కాని ఆ ఒక్కనిమిషములో బాహ్యప్రపంచమునుండి వచ్చి భయంకరమైన ఘూత మొకటి నాహృదయమునకుఁ దగిలినది. నా క్షుద్రహృదయము ప్రేళ్లుతెగి మట్టిలోఁబడినది. మఱల మట్టినుండి లేచుసరికి నేను ధూళితోనిండియుంటిని, ముతకిదియై యుంటిని. ఆధూళి ఎంత తుడిచినను పోలేదు, ఆముతకి ఎంత-

కును వదలలేదు. నేనెట్టి పాపము చేయుటచేతనో గదా, ఈశ్వరుఁడు నాకుభ్రత సంతయు నిట్లు కాలిమతో నింపినాఁడు, నాపగటిని రాత్రిగాఁ జేసినాఁడు? ఆనాఁడు నాహృదయ-పుష్పవనముననుండు మాలతిమొగ్గలు జాజిమొగ్గలు సిగ్గువలన ముఖములు మాడ్చుకొన్నవి."

మాట్లాడుచు నుండఁగనే ఉదయాదిత్యుని తెల్లని ముఖము ఎఱ్ఱనైపోయినది, క్రిందికి వ్రాలియున్న కన్నులు మఱింత పెద్దవైనవి. తలనుండి పాదములవఱకు మెఱుపు పరుగెత్తినట్టయినది. సురమ సంతోషముతోడను గర్వము-తోడను, దుఃఖముతోడను నిండినదై, "ఆప్రసంగ మిఁకఁ జాలింపుము, అట్లింకను జెప్పిన నన్ను చంపుకొని తినినట్లే," అన్నది.

ఉదయాదిత్యుఁడు— "మెల్లమెల్లఁగ రక్తము శీతల మయ్యెను. చుట్టుప్రక్కలనుండు నన్నిటిని వానివాని నిజపరి-మాణములలోఁ జూడఁగలిగితిని, తిరుగుచున్న తలయు, నెఱ్ఱ-వారినకన్నులును, వేడియొక్కిన యొడలునుగల త్రాఁగుఁబోఁతు నకుఁ గనఁబడునటులసృష్టియంతయుఁ దిరుగుచు మేఘచ్ఛన్నమై-నట్లు కనబడుటకు మాఱుగఁ దనస్వాభావికరూపమును మరలఁ దాల్చినది. నాయవస్థ నప్పుడునేను పోల్చుకొంటిని. ఎచ్చటనుండి పడితిని. ఎచ్చటపడితిని! శత సహస్ర లక్షక్రోశములలోఁతుగల పాతాళగహ్వరమందుఁ బడితిని; చీఁకటి— మిక్కిలి చీఁకటియైన

నడుచేయియందు రెప్పపాటులోఁబడిపోతిని. తాతయ్య అతి ప్రేమతో నన్ను బిలచెను, నాముఖ మాయనకెట్లు చూపఁగలిగితి నోకదా? కానిఅప్పటినుండి నేను రాయఁగడువిడువవలసివచ్చెను. తాతయ్యనన్ను విడచియుండలేక నాకొఱకుబరు పంపుచుండువాఁడు, కాని మిగుల భీతిజెందియుండుటచేత నేను అచ్చటికి పోలేకుంటిని. నన్నును మాచెల్లెలు విభానును చూచుటకై తాతయ్య తానే స్వయముగ వచ్చుచుండెను. ఆయన కెట్టిగర్వ మును లేదు. ఎట్టి పౌరుషమును లేదు. నేనెందుకచ్చటికి పోలే-దని ఆయన యడుగనైనను లేదు. మఱ్ఱులను జూచి మాతో నాటపాటలలో కొంతకాలము గడపి మఱల పోవుచుండు వాఁడు."

ఉదయాదిత్యుఁడు చిఱునవ్వునవ్వి ప్రేమతోను మార్ద-వముతోను, తన రెండు పెద్దపెద్దకన్నులను నింపుకొని సురమ ముఖముపైపు చూచెను. భర్త తరువాత అనబోవునది సురమ పోల్చుకొన్నది; ముఖము వాల్చుకొన్నది, కొంచెము తడబడు-చున్నది. ఉదయాదిత్యుఁడు తన రెండుచేతులను సురమ చెక్కిండ్లపై వేసి, వ్రాలియున్న యామె ముఖమును మెల్లగఁ బైకెత్తెను; మఱికొంచెము దగ్గఱగా వెళ్లి యామె ముఖమును, తన భుజముపై నుంచెను; ఎడమచేయి నామె వీపుపై వేసి యామెను పట్టుకొని తనలో పుట్టుచుండు గాఢప్రేమ వ్యక్త-మగునట్లు ముద్దుపెట్టుకొని యిట్లనెను—

"తరువాత ఏమయినదో చెప్పఁగలవా సురమా? నాయెదుట నొక నిర్మలముఖ ముదయించినది. బుద్ధితో దేదీప్యమానమైనది యది, అనురాగముచే కోమలముగా చేయఁబడినది, నవ్వుతో నుజ్జ్వలమై యున్నది—అట్టి నీముఖ మెప్పు డుదయించినది? నాగాఢాంధకారము పోవునపు నాశ నా కుండెనా? నీవు నా యుషాదేవివి, నాకాంతివి, నాయా-శవు. ఏమంత్రముచలన నాచీఁకటిని తొలఁగించితివి?" యువరా జిట్లనుచు మాటమాటకు సురమను ముద్దు పెట్టుకొనుచుండెను. సురమ ఏమియు నరలేదు, ఆమె కన్నులనుండి యానంద-బాష్పము లొలుకుచుండెను. యువరాజు తిరిగి యిట్లనెను:—

"ఇంతకాల మయినతరువాత నాకు నిజమైన యాశ్ర-యము దొఱకినది. నేను బుద్ధిమాలినవాఁడను గాను అని నీ నోటినుండియే మొట్టమొదట వింటిని, నే నామాటనే నమ్ము-చున్నాను, అది నీవలననే తెలిసికొంటిని. బుద్ధి ఎత్తుపల్లములు గలిగి వంకరటింకరగాఁ బోవు సన్నని చీఁకటిసందువంటిదికాదు, అది చక్కని రాజమార్గమువలె సరళమైనది, ఎత్తుపల్లములు-లేనిది, ప్రశస్తమైనది, అని నాకు నీవు చెప్పినదే. మునుపు నాయెడల నాకే అసహ్యముగ నుండెను, నన్ను నేనే యెగ-తాళి చేసికొనుచుంటిని. ఎట్టిపని చేయుటకును సాహసము లేకుండెను—లోపున ఒకప్రక్కనుండి 'ఇది సరియైన మార్గము' అని వినఁబడుచుండును; మఱియొక ప్రక్కనుండి 'ఇది సరియై-నది కాదేమో' అని వినఁబడుచుండును. ఎవరెట్లు చేయుచు-

న్ను ను సహించి యూరకుందును—యోచించుటకైనను ప్రయత్నించకుంటిని. నాలో నేమియు లేకపోలేదని యిప్పటికి పోల్చుకొంటిని, నేనుగూడ మానవుఁడనేయని పోల్చుకొంటిని! ఇంతకు ముందు నన్ను నేనే తెలిసికొనలేకుంటిని, నీవు నన్ను కనుఁగొని బయటి కెత్తితివి, నాకు మంచిదని తోఁచుదానిని చేయుటకు నాలో నిప్పుడు కోరిక పుట్టుచున్నది. నీవు నన్ను నమ్ముటచేత నేనుఁగూడ నన్ను నమ్మఁగలుగుచున్నాను,నీయందు నాకంత నమ్మక మున్నది. నన్నుఁగూడ బలవంతునిగఁ జేయఁగలిగినంతబల మీసుకుమారశరీరమున నెక్కడిదో కదా!

అమితనిర్భయభావముతో సురమ భర్తను రెండుచేతులతో పట్టుకొనినది, సంపూర్ణముగ నాత్మసమర్పణము చేయఁగోరు దృష్టితో భర్తవైపు చూచుచుండెను. ఆమె మాటలాడలేదు, కాని ఆమె కన్నులుమాత్రము, "నాకు నీవుతప్ప మఱియెవరును లేరు, కనుకనే నాకు సమస్తమును ఉన్నది," అనుచుండెను.

ఉదయాదిత్యుఁడు చిన్నప్పటినుండి యింటివారి యనాదరణయు, ఉపేక్షయు, సహించుచు వచ్చెను. మధ్యమధ్య ఒక్కొకనాఁడు నిశ్శబ్ద నిశీథసమయమున సురమకడకుఁ బోయి యింతకుఁబూర్వ మనేకపర్యాయము లామెతోఁజెప్పియున్న తన జీవితచరిత్రను సోపానములుగఁ జేసి భాగభాగములుగ విభజించి యామెతోఁ జెప్పచుండుట కతని కెంతో యానందముగ నుండెను.

"ఈవిధముగ నింక నెంతకాలము గడపవలసియుండునోగదా, సురమా?" అని ఉదయాదిత్యుఁడడిగెను; "అవతల రాజసభాసదులు నన్ను జూచి జోలిపడుచున్నారు, ఇవతల నిన్ను మాయమ్మ పలువిధముల నవమానపఱచుచున్నది; నౌకర్లు, దాసీలు గూడ నీమాట లక్ష్యపెట్టరు. నేను గట్టిగా నెవరిని నేమియు ననలేకున్నాను; అంతయు సహించి యూరకుండి పోవుచున్నాను, నీది పౌరుషముగల స్వభావమయినప్పటికిని నాకారణమున నీవుకూడ సహించి ఊరకుండవలసివచ్చుచున్నది. నావలన నీకు సుఖము కలుగుట లేదు, దుఃఖము అవమానము మాత్రము కలుగుచున్నవి, నిన్ను నాకిచ్చి పెండ్లిచేయకపోవలసినది!"

సురమ—"అట్లనుచున్నావేమి నాథా ? ఇట్టిసమయమునసే సురమ అవసరము! నీవు సుఖముగా నున్నప్పుడు నీకు నావలన నేమి ప్రయోజనము? సుఖసమయమందు సురమ కేవల విలాసద్రవ్యమేకదా, ఆటవస్తువేకదా ! నీసేవ చేయుచుండుటచేత నన్నిదుఃఖములను మఱచి, నీకొఱకు దుఃఖించుటవలనఁ గలుగు నానందమునుమాత్ర మనుభవించుచున్నాను. కాని నీ దుఃఖమంతయు నేను పూర్తిగాఁ దీసికొనలేకున్నందుకు నాకు దుఃఖము కలుగుచున్నది."

యువరాజు కొంచెముసే పూరకుండి యిట్లనెను, "నావిషయమై యాలోచించుచు నేను దుఃఖించుచుండ, అంతయు

భరించి డొరకున్నాను. కాని నాకొఱకు నీ వవమానము పొందవలసివచ్చుచున్నది. నేను దుఃఖించుచున్నప్పుడు దొడ్డ యిల్లాలివలె నీవు నాకు మనశ్శాంతి నిచ్చినావు, నేను అలసి-పోయియున్నప్పుడు నాకు విశ్రాంతినిచ్చినావు కాని ఉత్తమ-పురుషనిధర్మము నిలఁబెట్టుకొని నీ కవమానము కలుగకుండ నిన్ను నేను కాపాడలేకుంటిని. మాతండ్రి, శ్రీపురపు రాజ్యాధిపతి మానాన్న యాధిపత్యము నంగీకరింపలేదు, కావున ని న్ననాదరించి తనయాధిక్యము నిలుపుకొనవలెనని మానాన్న నిశ్చయించుకొనియున్నాఁడు, నీకుఁగలిగిన యవ-మానమును చెవిని బడనీయఁడు, నిన్ను తనకోడలుగా తన యింటికిఁ దీసికొనివచ్చుటయే చాలు చాలు నని యాయన యభిప్రాయము. మతి సహింపలేనని యొకొక్క-మాఱు నాకనిపించుచున్నది, నిన్ను దీసికొని సర్వమును వదలుకొని పాతిపోవలె ననిపించుచున్నది. కాని నీవు నన్నుఁబట్టుకొని కదలనీయకున్నావు."

చాల రాత్రి యైనది, సంధ్యతారలు మునిఁగిపోయినవి, అర్ధరాత్రి నుదయించునక్షత్రము లాకాశమందుఁ గనఁబడు-చున్నవి. సింహద్వారమున పహారా నిచ్చుచున్న సిపాయిల యడుగుల చప్పుడు వినఁబడుచున్నది. ప్రపంచమంతయు నిద్రించుచున్నది. నగరమున నుండు దీపములన్నియు నారి-పోయినవి. ఇండ్లతలుపులు వేసియున్నవి, రెండుమూఁడు నక్కలు తప్ప మతియేజంతువులగాని యలుకుడుము లేదు,

మనుష్యులయలుకుడు లేదు. ఉదయాదిత్యుని పడకగది తలుపులు మూయఁబడియున్నవి. అప్పుడు అకస్మాత్తుగా బయట నాతలుపులమీఁద నెవరో గ్రుద్దినట్లయినది. యువరాజు కలవరపడి తలుపులు తెఱచెను—"ఏమి విభా, ఇంతరాత్రివేళ నిట్లు వచ్చుటకు కారణమేమి" అని బయటనున్న విభను జూచి యడిగెను.

విభ ఉదయాదిత్యుని చెల్లెలు. "ఎంతలో ఇంతప్రమాదము వచ్చిపడ్డది!" అని గడిబిడపడుచు నామె యనినది; అది విని సురమ ఉదయాదిత్యులిద్దరును ఒక్కమాఱుగ "ఏమయినది విభా?" అని యడిగిరి. భయముతో వణఁకుచు విభ వారితో మెల్లమెల్లఁగ నేమో చెప్పుచు మఱి చెప్పలేక ఏడ్వ నారంభించి, "ఏమికాఁబోవుచున్నదన్నయ్యా?"అని యడిగెను.

"అట్లైన నేను వెళ్లుచున్నానమ్మా" అని యనుచు, ఉదయాదిత్యుఁడు వెళ్లఁబోవుచుండ, "నీవు వెళ్లవద్దన్నయ్యా, నీవు వెళ్లవద్దు" అని యనుచు చెల్లెలడ్డువచ్చెను.

ఉదయాదిత్యుఁడు—"ఏమి విభా?"

విభ—"ఆసంగతి తెలిసినయొడల నాన్నకు కోపము రావచ్చును!"

ఉదయాదిత్యుఁడు—"ఛా! ఇప్పుడది యాలోచింపవలసిన సమయమా విభా?"

ఉదయాదిత్యుఁడు దుస్తులువేసికొని మొలకు బాకు

దోపి వెడలఁబోవుచుండ, "అన్నయ్యా, నీవు వెళ్లకుము, మఱి యెవరినైనఁ బంపుము, నాకు భయము వేయుచున్నది." అని యన్న చేయి పట్టుకొనివిభ యనెను.

"ఇప్పు డడ్డుపెట్టకుమమ్మా చెల్లీ, మఱి వ్యవధిలేదు" అనుచు ఉదయాదిత్యుఁడు బయటికి వెళ్లిపోయెను.

"ఏమగునోకదా, వదినా, నాన్న కీసంగతి తెలిసిన యెడల?" అని విభ సురమచేయి పట్టుకొని యనెను.

సురమ—"ఏమగునా! ప్రేమలో మిగిలియున్నది మఱి-మియు లేదు కాఁబోలు! ఉన్న రవంతయును బోయిన గొప్ప నష్టమని భావింప నవసరములేదు కాఁబోలు!"

"లేదు వదినా, నాకు చాలభయము వేయుచున్నది, నాన్న అన్నకు హాని చేయవచ్చును, అతనిపై శిక్ష విధింప వచ్చును!"

సురమ పెద్దనిట్టూర్పు విడిచి, "లోకమున నెటువంటి సహాయమును లేనివారికి భగవంతుఁడే సహాయము," అని యనుచు, "ఓతండ్రీ, నీకీర్తి కెట్టికళంకమును రానీయకుము, నావిశ్వాసము పోనీయకుము!" అని ప్రార్థించెను.

"మహారాజా, ఆపనివలన మేలవ్రునా?" అని మంత్రి యనెను.

"ఏపని" అని ప్రతాపాదిత్యుఁడడిగెను.

మంత్రి—"నిన్ను మీరు సెలవిచ్చినది."

"నిన్న నా సెలవయిన దేమిటి?" అని చీకాకుపడుచు రాజేడిగెను.

మంత్రి—"మీ పినతండ్రిగారితో సంబంధించిన—"

"మాపినతండ్రితో సంబంధించినది ఏది?" అని మతీంత విసుగుఁజెందుచు రాజేడిగెను.

"వసంతరాయలు యశోహరపురమునకు వచ్చునప్పుడు దారిలో ఆచెఱువ్రగట్టున విశ్రమించుచుండఁగా—"

ప్రతాపాదిత్యుఁడు కండ్లు చిట్లించుకొనుచు "అప్పుడు-ఏమిటి? మాట పూర్తిచేయలేవా?" అనెను.

మంత్రి—"ఇద్దఱు పరానులచ్చటికి వెళ్లి—"

రాజు—"వెళ్లి—?"

మంత్రి—"వెళ్లి ఆయనను చంపుట." ప్రతాపాదిత్యునికికోపము వచ్చినది; "మంత్రీ, నీవు హఠాత్తుగా చంటిపిల్ల వాఁడవయిపోయినట్టున్నావు, ఒకసంగతి తెలిసికొనవలెనన్న పదిప్రశ్నలు వేయవలెనా?" అని రాజనెను. "నోటిమాటతో

నసుటకు భయము వేయుచున్నదేమో! రాజ్యసంబంధమైన పనులవిషయమై యాలోచించువయస్సు దాటిపోయినది కాబోలు, పరలోకచింత చేయవలసిన వయస్సు వచ్చిన ట్టున్నది. మంత్రిపదవినుండి విముక్తునిగఁ జేయుమని యిప్పటి వఱకు వేఁడుకొనలేదేమి?"

మంత్రి—"నే నసునది మీరు బాగుగ బోధపఱచు-కొనలేదు మహారాజా."

ప్రతాపాదిత్యుఁడు—"కావలసినంత బోధపడినది. కాని నేనొక్క ప్రశ్న యడిగెదను. ఉత్తరము చెప్పుము—నేను చేయఁగలపని నీవు నోటితో అనినైన ననలేకున్నావేల? ఏదో మంచి కారణములేక అట్టి పనిచేయుమని నేనాజ్ఞాపింపనని మీరాలోచింపవలసియుండెను, దాని ధర్మాధర్మముల విష-యమై నేను చక్కగ యోచించియుండునని మీరూహింప-కుండుటకు కారణమేమి?"

మంత్రి—"చిత్తము మహారాజా, నేను—"

ప్రతాపాదిత్యుఁడు—"ఆగుమాగుము, నేను జెప్పునది ముందు వినుము. నే నాపని చేయుమని చెప్పినప్పుడు,—నేను మా పితండ్రిని చంపుటకు సిద్ధపడినప్పుడు, నేను దానివిష యమై మీయందతికంటె బాగుగ యోచించితిని. ఇందులో నేమియు నధర్మములేదు, నేనొక వ్రతము పట్టినాను. మ్లేచ్ఛులు మనదేశమునఁ బ్రవేశించి, అనాచారము విస్తరింపఁజేయు-

చున్నారు, వారి దుర్మార్గప్రవర్తనములవల్ల మనసనాతన హిందూమతము మంటఁగలసిపోవ నారంభించినది. క్షత్రియులు తమ కన్యకలను మొగలాయిల కిచ్చి పెండ్లిచేయుచున్నారు, మన హిందువులయాచారము లడుగంటుచున్నవి. నే నీమ్లేచ్ఛులను తలుమఁగొట్టవలెను, ఆర్యుల మతమును రాహుగ్రాసమునుండి తప్పింపవలెను. ఈవ్రతము సఫలము కావలెనన్న గొప్పబలము కావలసియుండును. కనుక మన దేశమందు రాజులందఱును నాయాధిపత్య మంగీకరించి నాతో నేకమయియుండవలెనని నాకోరిక. యవనులమిత్రులైన రాజులందఱిని నాశముచేయక యీకార్యము నెఱవేఱదు. మా పినతండ్రి వసంతరాయలు పూజింపఁదగినవాఁడు. కాని నిజము చెప్పుట తప్పకాదు గనుక నిజముచెప్పెదను, ఆయన మావంశమునకు కళంకము. మ్లేచ్ఛుల దాసుఁడనని యతఁడు నలుగురితో ననుచుండుటకు సంకోచింపకున్నాఁడు. అట్టివానితో నాకెట్టిసంబంధమును వద్దు. చేతికి పుండయిన నేను చేతిని నఱికివేయఁగలను, రాయలవంశమునకును మనదేశమునకును పుండైన యీవసంతరాయల నఱికి పాఱవైచి మనదేశమును, రాయలవంశమును నిలఁబెట్టవలెనని నాసంకల్పము"

మంత్రి—"ఈవిషయములో మహారాజుగారిమతము, నామతము నెన్నఁడును భిన్నములు కావు."

ప్రతాపాదిత్యుఁడు—"ఆహా భిన్నములుగా నుండెను. నిజము చెప్పుము మంత్రీ, భిన్నములు కావా? ఇప్పటికిని

భిన్నము లే ! మఱియొకసంగతి యున్నది, వినుము మంత్రీ! ఏవిషయములోనైనను నీయభిప్రాయము నాయభిప్రాయముతో సరిపోనప్పుడు నీయభిప్రాయము నాకుఁ దెలియఁజేయఁజుండవలెను. నీకట్టిసాహసము లేనప్పుడు నీ వాపదవికితగవు. నీకెట్టి సందేహమున్నను నాకుఁ దెలియఁజేయఁజుండవలెను. నాయభిప్రాయములను, ఉద్దేశములను బోధపఱచుటను నాకవకాశ మీయవలెను. పినతండ్రిని జంపుట యొప్పుదైనను తప్పే యని నీయభిప్రాయము—'కా'దనకు మంత్రీ. నీవు నిజముగా అట్లే యనుకొనుచున్నావు. నేను దానికిఁ దగినసమాధానము చెప్పఁగలను. తండ్రికోరికననుసరించి భృగుఁడు తల్లిని వధించెను, మతముకొఱకు నేను నాపినతండ్రిని జంపఁగూడదా?"

ఈ విషయములో—అనఁగా ధర్మాధర్మములవిషయములో నిజముగనే మంత్రికి స్పష్టమైన యభిప్రాయము లేవియును లేవు. నిజముగ రాజుకంటె మంత్రియే అధోగతిపాలాయెను. ప్రస్తుతపువిషయములో తాను రాజుగారితో నేకీభవింపక కొంచెము సంకోచించుచు మాట్లాడినచో రాజుగారికి తత్క్షణము కొంచెము కోపము రావచ్చునుగాని తఱువాత సంతోషింతురని మంత్రి బాగుగ నెఱుఁగును. అట్లు చేయనిచో నెప్పుడోయొకనాఁడు రాజుగారికిఁ దనపై సందేహమును, కోపముఁ బుట్టవచ్చునని మంత్రి నమ్మకము.

"ఈ సంగతి తెలిసినయొడల డిల్లీపురాధీశ్వరునికి కోపము రావచ్చునని నేను చెప్పబోవుచుంటిని" అని మంత్రి యనెను.

ప్రతాపాదిత్యుఁడు కోపముతో మండిపడుచు నిట్లనెను, "హాఁ! హాఁ! కోపపడవచ్చును! కోపపడు నధికార మందఱికిని గలదు. కాని డిల్లీపురాధీశ్వరుఁడు నా యీశ్వరుఁడు కాఁడే! అతనికోపము చూచి గజగజ వణకువారు లోకములో ననేకు లున్నారు — మానసింహుఁడున్నాఁడు, వీరబలుఁడున్నాఁడు, రాయలనేకు లున్నారు, నీవుకూడ నున్నావని యిప్పుడు తెలిసికొంటిని. కాని "ఆత్మవత్ సర్వభూతాని అనుకొనకుము."

"చిత్తము మహారాజా, నిజమే, వట్టి జడిపింపులకు నేను సంతగా జడియను, కాని ఆజడిపింపులతోపాటు కత్తిడాలు కనఁబడుచున్నయొడల కొంచెము యోచింపఁదగిన విషయముగదా! డిల్లీపురాధీశుని కోపమున కర్థము ఏఁబదివేల సైన్యము, అని మంత్రి నవ్వుచుననెను.

దానికిఁ దగినయుత్తర మేమియు నీయలేక మహారాజు, "డిల్లీ రాజుపేరు చెప్పి నన్ను జడిపించి నేను చేయఁదలఁచుకొన్నపని నాపవలెనని ప్రయత్నింపకుము, మంత్రీ, నాకు దానివలన నవమానము గలుగును" అని యనెను.

మంత్రి — "ప్రజలకుఁ దెలిసినయొడల వారేమందురు?"

ప్రతాపాదిత్యుఁడు — "ప్రజలకుఁ దెలిసినయొడలకదా?"

మంత్రి—"ఈ పని చాలకాలము దాఁగియుండదు. ఇది తెలియఁగానే సమస్తదేశమును మీకు శత్రు వగును. ఏది నెఱవేర్చుట కీపని చేయఁదలఁచుకొంటిరో అది సమూలముగ నాశనమగును. మిమ్ములను ప్రజలు జాతిచ్యుతులనుగఁ జేసెదరు, మీ రనేకములైన బాధలకోర్చి యుండవలసివచ్చును."

ప్రతాపాదిత్యుఁడు—"చూడుము మంత్రీ, నీతో మఱలఁ జెప్పుచున్నాను, నేనేపనిచేసినను బాగుగ నాలోచించి-గాని చేయను. కనుక నేనేదైన చేయునప్పుడు నన్ను భయ-పెట్టి యాపని విడిచిపెట్టునట్లు చేయుటకుఁ బ్రయత్నింపకుము; నేను చంటిపిల్లవాఁడను. గాను. అడుగడుగునకును అడ్డు-వచ్చి నాకు శృంఖలములై యుండుటకు నిన్ను నేనుంచ లేదు."

మంత్రియేమియు మాటాడలేదు, రాజుగారు తనకిచ్చిన యాదేశములు రెండు. తనకును తనప్రభువునకును మత-భేదమున్నప్పుడు అది స్పష్టముగ తెలియఁజేయనలె ననునది మొదటిది రెండవది, తన భిన్నాభిప్రాయమును వ్యక్తపఱచి రాజుగారిని నిరుత్సాహపఱపఁగూడదని ఈ రెంటిని సమా-ధానపఱచుట యొట్లో మంత్రి యీనాఁటివఱకును తెలిసికొన-లేకున్నాఁడు

కొంచెముసేపయినతరువాత మంత్రి మఱల—"మహా-రాజా. డిల్లీ పురాధీశుఁడు—అని ప్రారంభించుసరికి ప్రతాపా-

దిత్యుఁడు రౌద్రుఁడై, "మంత్రీ, నీవు డిల్లీపురాధీశునిపేరు రోజున కెన్నిపర్యాయము లనుచున్నావో, అన్నిపర్యాయము లీశ్వరునిపేరు స్మరణచేయుచున్నయెడల పరలోకమున సౌఖ్యము పొందుటకు చేయవలసినప్రయత్నము చేయుచున్న వాఁడవౌదువు," అనెను. "నేను చెప్పినపని పూర్తిచేయ నంతసేపు నీనోటివెంట డిల్లీరాజుపేరు రానీయకుము. ఈసాయంకాలము ఆపని నెఱవేరినట్లు నాకు కబురుతీసుకొని వచ్చి, పిమ్మట నాచెవి దగ్గఱ నీమనసారఁ ఆనామము స్మరింపవచ్చును. అంతవఱకు ప్రయత్నముచేసి నీమనస్సును కొంచెము కట్టిపెట్టుకొనియుండుము.

మంత్రి కొంచెముసే పూరకుండి, ఈమాఱు డిల్లీరాజుమాట ఎత్తక, "మహారాజా, యువరాజుగారు—"

ప్రతాపాదిత్యుఁడు—"డిల్లీరాజుగారయినారు, ప్రజలయినారు, చివరకు, ఆభార్యచేతిలో నున్న బాలకుఁడు, ఉదయునిపేరెత్తియా నన్నుభయపెట్టవలెనని చూచుచున్నావు?"

మంత్రి—"మహారాజా, మీరు చాల పొరపాటు పడుచున్నారు. మీపని కడ్డురావలెనను నుద్దేశము నాకు కొంచెమైనను లేదు"

ప్రతాపాదిత్యుఁడు కొంచెము శాంతించి, "అట్లైన మఱియేమి చెప్పఁబోవుచుంటివో చెప్పుము" అని యనెను.

మంత్రి—"నిన్న రాత్రి హఠాత్తుగ యువరాజుగారు గుఱ్ఱమెక్కి ఒక్కఁడే యొక్కడికో వెళ్లిపోయిరి, ఇప్పటివఱకు తిరిగి రాలేదు.

ప్రతాపాదిత్యుఁడు చీకాకుపడుచు, "ఎటువైపునకు వెళ్లెను," అని యడిగెను.

మంత్రి—"తూర్పు దిక్కునకు"

ప్రతాపాదిత్యుఁడు పండ్లు కఱచుచు "ఏవేళప్పుడు?" అని యడిగెను.

మంత్రి—"సుమారు అర్ధరాత్రివేళ."

ప్రతాపాదిత్యుఁడు — "శ్రీపురపు జమీందారుగారి కొమార్తె యిక్కడనే యున్నదా?"

మంత్రి—"చిత్తము."

ప్రతాపాదిత్యుఁడు—"ఆమె పుట్టినింట నుండుటయే మంచిది."

మంత్రి జవాబు లేదు.

ప్రతాపాదిత్యుఁడు—"ఉదయాదిత్యునిలో రాజలక్షణము లెన్నఁడును గానరాలేదు. చిన్నప్పటినుండియు వాఁడు ప్రజలతోనే కలసి మెలసియుండువాఁడు. నాయింటఁబుట్టినవాఁడిట్లు కాఁగలఁడని యెవరనుకొనఁగలరు? సింహము పిల్లకు సింహమగుమార్గము మనము చూపవలెనా? 'రాణాంమాతులక్రమః' కదా, వాఁడు తల్లివైపువారిబుద్ధి సంపాదించి నట్లు

న్నాఁడు. దానిపైని శ్రీపురపు రాజకన్యనిచ్చి పెండ్లి చేసినాను, అప్పటినుండి పూర్తిగ నధోగతిపాలయినాఁడు. నాకనిష్టపుత్రుఁడైనను యోగ్యుఁడౌనట్లును, నేను ప్రారంభించిన మహాకార్యము పూర్తికాకముందు నామరణము సంభవించినయెడల ఆకార్యము నాచిన్నకొమారునిమూలమున నెరవేఱునట్లును ఈశ్వరుఁడు ప్రసాదించునుగాక — కాని, వాఁ డింకను రాలేదా?

మంత్రి—"లేదు మహారాజా!"

ప్రతాపాదిత్యుఁడు కాలితో నేల నొకతాపు తన్ని, "వానితో నొకభటుఁ డెవఁడైనను పోలేదా?" అని యడిగెను.

మంత్రి—"ఒకఁడు పోఁబోవుచుండెను. కాని యువరాజుగారు నిషేధించిరి."

ప్రతాపాదిత్యుఁడు—"కనఁబడకుండ దూరము దూరమునుగనుండి వెనుకకు వెళ్లవలసియుండెను"

మంత్రి—"భటులకెట్టి యనుమానమును లేకుండెను."

ప్రతాపాదిత్యుఁడు — అనుమానము లేకుండెనా? భటులు చాల మంచిపని చేసిరని చెప్పవలెనని కాఁబోలు నీ ప్రయత్నము? అర్థములేని మాటలేలో చెప్పి నన్ను దృష్టిపఱచుటకుఁ బ్రయత్నింపకుము. సింహద్వారమునొద్దనుండు పహరావాండ్రు అతి నిర్లక్ష్యముగ నున్నట్లున్నారు. అక్కడ యెవరెవరుండిరో వాండ్రను పిలిపింపుము. అజాగ్రత్తవలన

నాపని నిష్ఫలమైనయెడల అందఱిని నాశనముచేసి పాఱవేసెదను. నీకుఁగూడ తగినశాస్తియగునుమంత్రీ! ఈవిషయములో నెవరిమీఁదను నిందమోపఁగూడదని చెప్పుటకు వచ్చితివా? అట్లయిన ఆనిందయంతయు నీదే.

ప్రతాపాదిత్యుఁడు ద్వారపాలకులను రమ్మని కబురు పంపెను! కొంచెముసే పేమియు మాట్లాడక యూరకుండి "హఁ; డిల్లీ రాజుగారిమాట ఎమి యనఁబోవుచుంటివి మంత్రీ?" అని యనెను.

మంత్రి—"ఎవరో డిల్లీమహారాజుగారితో మీమీఁద ఫిర్యాదు చేసిరఁట."

ప్రతాపాదిత్యుఁడు—"ఎవరు? మీయువరాజు, ఉదయాదిత్యుఁడా ఏమి?"

మంత్రి—"అట్లేన్నఁడు ననకుఁడు మహారాజా! కాని చేసినవా రెవరో యింకను దొఱకలేదు."

ప్రతాపాదిత్యుఁడు—"చేసినవా రెవరైనను సరే నీవు దానినిగుఱించి మఱి యాలోచింప నవసరములేదు డిల్లీ పురాధీశుని విచారణచేయవలసినవాఁడను నేను, అతనికిఁ దగినశిక్ష విధించు ప్రయత్నమే జరుగుచున్నది. ఆపత్రాను లింకను రాలేదా! ఉదయాదిత్యుఁ డింకను రాలేదా? ద్వారపాలకులను త్వరగా పిలిపింపుము."

మూఁడవపరిచ్ఛేదము

గుఱ్ఱమును పరుగెత్తించుచు విద్యుద్వేగముతో విజన-పథములఁబడి యువరాజు పోవుచున్నాఁడు. అర్ధరాత్రిసమ-యము, గాఢాంధకారము. దారి చక్కనిది వెడలైనది యగుటచేత నెంతదూరముపోవుచున్నను యువరాజునకుభయ మనిపించలేదు. అక్కడక్కడ కుక్కలుమాత్రము బౌబౌ మని యఱచుచున్నవి. నక్కలు దారివిడిచి ప్రక్కనున్న వెదురు తుప్పల వెనుకకుఁ బారిపోవుచున్నవి. ఆనిశ్శబ్దనిశీథముగుఱ్ఱపు డెక్కలశబ్దమును ప్రతిధ్వనించుచున్నది. ఆయంధకారములో ఆకాశమున మిణుకుమిణుకు మనుచున్న చుక్కలు, దారి ప్రక్కను చెట్లనుధ్వను మెఱుఁగుడుఁబురుగులు—వీనివలన వచ్చునది తప్ప మఱి యొట్టివెలుతురును లేదు. చెట్టుచెట్టున గీఁ మని ఫురుగులు అఱచుచున్నవి. ఎముకలుమాత్రము మిగి-లియున్న ముసలి ముష్టివాఁ డొకఁడు రోడ్డుప్రక్కను చెట్టు-దిగువను పండుకొనియున్నాఁడు. ఐదుక్రోసులదూరము పోయినతరువాత మంచి రోడ్డు వదలి యువరాజొకపాలము-దారిని బడెను, గుఱ్ఱమువడి తగ్గింపవలసివచ్చినది. పగటివేళ వర్షము కురిసియుండుటచేత, భూమి బాగుగఁ దడిసియున్నది, గుఱ్ఱముకాళ్లు మాటిమాటికిని తడినేలను కూరుకొని పోవు-చున్నవి. పోవుచుఁ బోవుచు గుఱ్ఱము ముందుకాళ్లపై ముమ్మాఱు పడిపోయినది. అలసియున్న గుఱ్ఱము ముక్కు-

రంధ్రములను బెద్ద పెద్దవిగఁ జేయుచున్నది; దానినోటివెంటను తొడలమధ్యను సురగ కారుచున్నది, దేహమంతయు చెమటలో మునిఁగియున్నది. లోపుననుండి యొకవిధమైన శబ్దము పుట్టుచున్నది. ఈవల నడువేసవి, లేశమైనను గాలిలేదు. యువరాజు పోవలసినస్థానము అక్కడ కింకను చాలదూరము, నీటిలోనుండి, దున్నిన పొలములలోనుండి, చాలదూరము గుఱ్ఱమును నడిపించుకొనిపోయి మఱియొకరోడ్డును చేరిన తరువాత గుఱ్ఱమును మఱిలఁ బరుగెత్తింప నారంభించెను. గుఱ్ఱమును "సుగ్రీవా" యని పిలిచి మెడమీఁద తట్టి, ఉత్సాహపఱచెను. గుఱ్ఱ ముల్లికిపడి సంతోషముతో చెవులు నిక్కపొడిచి కండ్లుపెద్దవిచేసి, తనప్రభువువైపుచూడఁ బ్రయత్నించెను; తలయెత్తి గట్టిగా సకిలించి మఱిల మెడవాల్చి కళ్లెము లాగుకొని, అతివేగముగఁ బరుగెత్త మొదలుపెట్టను. రెండుపార్శ్వముల నుండుచెట్లు చేమలు కంటికగపడుటలేదు; ఆకాశముననుండు నక్షత్రములు రాసులురాసులుగ స్ఫులింగములవలె తలపైని ఎగురుకొనిపోవుచున్నవి; నిశ్చలముగనున్న వాయువులో పుట్టిన కెరటము లుదయాదిత్యుని చెవులదగ్గఱ ఝూఁ ఝూఁ మని శబ్దముచేయుచున్నవి. మూఁడుజాములరాత్రి యగునప్పటికి ఉదయాదిత్యుఁడు 'శిముల్‌తలీ' సత్రద్వారమున కెదురుగ వచ్చి నిలఁబడెను. అతఁడు క్రిందికి దిగియుఁ దిగకమునుపే గుఱ్ఱము నేలఁబడి ప్రాణము విడిచినది. యువరాజు దానివీఁపుమీఁద తట్టెను, దాని తలనెత్తి ఎంతో

ముద్దుగ దానిని "సుగ్రీవా సుగ్రీవా" యని పిలిచెను. కాని సుగ్రీవుఁడు మఱి కదలలేదు. పెద్దనిట్టూర్పు విడిచి యువరాజు ద్వారముదగ్గఱకు వెళ్లి తలుపు తట్టెను. అనేకపర్యాయములు తలుపుమీఁద కొట్టినతరువాత సత్రము సూపరెంటు తలుపు-తీయక కిటికీలోనుండి, అర్ధరాత్రివేళ వచ్చిన నీవెవరని యడుగుచు, శస్త్రహస్తుఁడైయున్న యువకుని లోపలనుండి చూచెను.

యువరాజు—"ఒకమాట యడుగవలసి యున్నది. తలుపుతీయుము."

"తలుపు తీయవలసిన యవసర మేమున్నది, అడుగ-వలసినది అక్కడనుండి యడుగవచ్చునే," అని లోపలనుండి జబాబు వచ్చినది.

యువరాజు—"రాయగడు రాజు వసంతరాయ లిక్కడ నున్నారా?"

లోపలనుండి—"ఆయన సాయంకాల మిక్కడకు వచ్చెదరని యేర్పాట్లు జరిగియుండెను, కాని ఇప్పటివఱకు రాలేదు. బహుశః నేఁడు బయలుదేర లేకపోయిరికాఁబోలు!"

యువరాజు రెండుకాసులు పైకితీసివాయించి, "ఇదిగో యివి తీసికొనుము" అనుచు అవి వాని కిచ్చెను.

సూపరెంటు తొందరతొందరగ వచ్చి తలుపుతీసి ఆ కాసులు తీసికొనెను. అప్పుడు యువరాజు, "నేను లోనికిఁ

బోయి యిందులో నెవరెవరున్నారో, ఒక మాఱు చూడవలెను" అని యనెను.

సూపరెం టనుమానించుచు, "అదిమాత్రము వీలు లేదు," అని యనెను.

ఉదయాదిత్యుఁడు "నా కడ్డురాకుము, మహారాజు గారి యిలాకాలోనివాఁడను నేను, దొంగ లిద్దఱిని వెదకుటకు వచ్చినాను."

ఇట్లనుచు యువరాజు సత్రములోఁ బ్రవేశించెను. సూపరెంటు మఱియడ్డురాలేదు. యువరాజు సత్రమంతయు వెదకి చూచెను.

వసంతరాయలు లేరు, ఆయన యనుచరులులేరు, పఠాసులు లేరు, నిద్రలో కలవరించుచున్న ముసలివాఁడొక్కరె మాత్రము కనఁబడిరి.

యువరాజు సత్రమునుండి వచ్చి బయటనిల్చుండి యాలోచింపసాగెను. "మంచిదేయైనది దైవవశమున నాయన నేఁడు రాలేక పోయినాఁడు గాఁబోలు" నని యొకమాఱు ననుకొనును; "కాని పఠాను లిక్కడాయనను కానక ఆపైనుండు సత్రములో నుండునేమోయని అక్కడకు వెళ్లినారేమో" అని మఱియొకమాఱు ననుకొనును. ఇట్లనుకొనుచు ఆముందు సత్రముదారిని వెళ్లనారంభించెను. కొంచెముదూరము వెళ్లునప్పటికి గుఱ్ఱమెక్కి ఎదురుగా వచ్చుచున్న వాఁ డెవఁడో

అతనికి కనఁబడెను. అతఁడు దగ్గఱకు వచ్చినతరువాత, "ఎవరది రతనా?" అనియడిగెను. అతఁడు గుఱ్ఱముదిగి, "చిత్తము, యువరాజుగారు ఇంత రాత్రివేళ ఇక్కడకు వచ్చినారే" అనియనెను.

యువరాజు—"వచ్చుటకు కారణము తరువాత చెప్పెదను, తాతయ్య ఎక్కడ నున్నాఁడో ముందు నాకుఁ జెప్పుము."

"చిత్తము, ఆయన ఈసత్రములో నుండును."

"అక్కడ కనఁబడలేదే!"

"ముప్పదిమంది నౌకర్లను వెంటఁబెట్టుకొని ఆయన యశోరునకు బయలుదేరెను. పనియుండుటచేత నేను వెనుకఁబడితిని. ఈసత్రములో ఈసాయంకాల మాయనను గలిసికొనెదనని చెప్పియుంటిని."

"నేల తడిసి మెత్తగా నున్నది. అందుచేత నడుగులు తప్పక కనఁబడును. ఆజాడ ననుసరించి వెడకుటకు బయలుదేరినాను. నీగుఱ్ఱము నేను తీసికొనిపోయెదను, నీవు నడచిరమ్ము."

నాల్గవ పరిచ్ఛేదము

నిర్జనపథప్రాంతమున వసంతరాయలు ఒంటరిగా పల్ల-కీలోఁగూర్చుండియుండెను. దగ్గఱనొకపఱాసుతప్పమఱియెవ్వ-రును లేరు, పల్లకీమోయువారైనను లేరు. దూరమున వినఁబడుచుండు కోలాహలము నిలిచిపోయినది. రాత్రి మఱల నిశ్శబ్దమయిపోయినది.

"నీవు వెళ్లలేదేమి ఖాన్‌సాహేబ్?"

పఠాన్—"నేనెట్లు వెళ్లఁగలను హుజూర్? మా ప్రాణములను ధనమును గాపాడుటకు తమరు తమ యను-చరుల నందఱిని బంపివేసితిరి, అట్టిసమయమున నేనుగూడ తమ్ము విడిచిపోఁగలనా? నేనంత కృతఘ్నుఁడ ననుకొనకుఁడు. 'మన కపకారముచేయువాఁడు మనకు ఋణగ్రస్తుఁడై యుండును, వాఁ డాఋణమును బరలోకములోఁ దీర్చనలసి యుండును. మన కుపకారము చేయువానిఋణము మన మెప్పటికిని తీర్చలేము. అని మామహాకవి ఒకచోట చెప్పి యున్నాఁడు"

పఠాను చాలమంచివాఁడని వసంతరాయలు తనలోఁ దా ననుకొనెను. ఇద్దఱును గొంతసేపు వాదించినతరువాత రాయలు బట్టతలను బయటకుఁజెట్టి, "ఖాన్‌సాహేబ్ నీవు చాల మంచివాఁడవు" అని యనెను.

ఖాన్‌సాహేబ్ తత్క్షణము సలాముచేసెను, ఈవిషయములో నతని కెట్టి మతభేదమును లేదు. దివిటీవెలుఁగున వసంతరాయ లతనిముఖము చూచుచు "నీముఖము చూచినయెడల నీవు పెద్దయింటివాఁడవని తోఁచును ఖాన్" అని యనెను.

ఖాన్ మఱల సలాముచేసి "తమరు నిజము పోల్చుకొంటిరి మహారాజా—నా కాశ్చర్యముగ నున్నది," అని యనెను.

వసంతరాయలు—"నీ విప్పు డేపనిలో నున్నావు?"

ఖాన్ పెద్దనిట్టూర్పు విడిచి ఇట్లనెను. "నారోజులు మంచివి కావు మహారాజా, చాల దురవస్థలో నున్నాను, వ్యవసాయముచేసికొని బ్రతుకుచున్నాను. మాకవి ఎక్కడనో ఒకచోట నని యున్నాఁడు—ఓభాగ్యదేవతా, గడ్డిని నీవు గడ్డిగా సృజించుటలో నిర్దయ యేమియు లేదుగాని రావి చెట్టును పెద్దవృక్షముగా సృజించి చివరకు దానిని తుపాను దెబ్బలచేఁ బడఁద్రోసి తృణముతో సమానముగఁ జేయుటవలన నీహృదయము తొయివంటిదని బయలుపడుచున్నది."

వసంతరాయలు మిక్కిలి యుల్లాసముతో, "వహావ్వా వహావ్వా ఎంతచక్కనిసంగతులు మీకవి యన్నవి!" అని యనెను. "సాహేబ్, నాకు మీకవి మాటలు వ్రాసి ఈయవలెను.

'నేనెంత యదృష్టవంతుఁడను' అని పఠాను అనుకొనెను. "తాతగారిది దయాగలస్వభావము, పేదవారికి నవసరకాలమున సహాయముచేయవలసినవారు." అని పఠానును నస్తుకముకలిగినది. 'ఒకప్పుడు మంచిస్థితిలో నుండినవానికి నేఁడెట్టిదుర్దశ పట్టినది' అని వసంతరాయలు తనలోఁ దానునుకొనుచుండెను. 'చపలచిత్తురాలగు లక్ష్మీదేవి చేసినదుష్కృత్య మిది' వసంతరాయలు దుఃఖితుఁడై "నీ కంతదేహదార్ఢ్య మున్నందుకు నీవు అత్యనాయాసముగ సేనలోఁ జేరియుండవచ్చును" అని పఠానుతో నన్నాఁడు.

పఠాను—"చేరఁగలిగియుందును, నిజమే హవాల్దార్ అది మావృత్తియే. నాతండ్రి తాతలు కత్తి చేతఁబుచ్చుకొని యుద్ధభూమిపైఁ బ్రాణములు విడచిరి. నాకుఁగూడ నదియే కోరిక. మాకవి యొకచోట—"

వసంతరాయ లామాటలు పూర్తికాకుండ నవ్వుచు ననెను,—"కవి యేమునినను నాయిలాకాలో నుద్యోగము కావలెనన్న కత్తిచేతఁ బుచ్చుకొని ప్రాణములు వదలవలెనన్న కోరిక ఫలింపఁగలదు, కాని ఆకత్తి యొకనుండి పైకిఁ దీయు భాగ్యము నీకు లభించదేమో. నేను ముసలివాఁడ నయిపోయినాను. నాప్రజ లెట్టిభయమును లేకుండ సుఖముగా కాలముగడపుచున్నారు. భగవంతుని కరుణవలన ఇఁకముం దెన్నఁడునుగూడ యుద్ధము లేకయే గడచిపోవునుగాక యనియే

నాకోరిక. వయస్సు మళ్లిపోయినది, అస్త్రములు విడిచివేసినాను. అస్త్రమునకు మాఱుగా మఱియొకతె నాపాణిగ్రహణము చేసినది. "ఇట్లనుచుఁ దనప్రక్కను నిద్రించుచున్న తనసహచరిని, వీణను, రెండుమూఁడు ఝంకారములతో లేపెను.

పరాను "కళ్లుమూసికొని తల యూఁచుచు," ఆహా, మీరు చెప్పినదానిలో నెంత నిజమున్నది," అనెను. "ఒక సామెత యున్నది, కత్తి శత్రువులను జయించునుగాని సంగీతము శత్రువులను మిత్రులుగఁ జేయును"

వసంతరాయలు—"ఏమంటివి ఖాఁసాహేబ్? సంగీతమువలన శత్రువులను మిత్రులుగఁ జేయవచ్చునని యంటివా? ఎంతగొప్పమాట యంటివి!" వసంతరాయలు కొంచెముసేపేమియు మాటలాడక కూర్చుండి తనలోఁ దా నాలోచించుచుండెను; ఆలోచించినకొలఁది ఆశ్చర్య మధికమగుచుండెను. మఱికొంతసే పయినవెనుక ఆఖాఁసాహేబ్ నోటివెంటవచ్చిన కవివచనములకు వ్యాఖ్యానము చెప్పుట మొదలుపెట్టెను: ఖడ్గ మంత భీషణమైన వస్తువైనప్పటికిని దానితో శత్రువుల శత్రుత్వము నాశనము చేయలేము—రోగిని చంపి రోగమును వదలఁగొట్టుట ఎట్లో శస్త్రముతో శత్రుత్వమును జంపుటయు నట్లే కాని సంగీత మతిమధురమైన పదార్థము, దానివలన శత్రువును జంపకయే శత్రుత్వమును నాశనము చేయవచ్చును. ఇదియేమి సామాన్యకవు లనఁగలమాటయా? వహ్వా, ఎంత

ఘనమైనమాట!" వృద్ధుఁడు మిగుల ను త్తేజితుఁడై కాళ్లు పల్ల-కిలోనుండి పైకిఁబెట్టి పఠానుకు మఱింత దగ్గఱగ వచ్చి "ఖడ్గ-ముతో శత్రువును జయింపవచ్చును, సంగీతముతో శత్రువును మిత్రునిగఁ జేయవచ్చును—కాదా, ఖాఁ సాహేబ్?". అనెను.

ఖాన్—"చిత్తము మహాప్రభూ!"

వసంతరాయలు—"నీవొకమాఱు రాయగడు రము. నేను యశోరునుండి వచ్చి నాకు చేతనైన సహాయము చేసెదను."

పఠాను సంతోషముతో పొంగిపోవుచు "తలఁచుకొని-నచో తమరు చేయలేని దేమియుండును," అనెను. అంతయు ననుకూలముగానే జరిగినదని చెప్పవచ్చునని పఠాన్ తనలోఁ దానునుకొనుచు, తాతగారిని "తమరు వీణవాయింపఁగలరా?" అని యడిగెను.

వసంతరాయలు "వాయింపఁగలను," అని యనుచు, తత్క్షణమే ప్రక్కనున్న వీణనెత్తి ప్రేలి నక్కి—తగిలించు కొని, బేహాగురాగ మాలాపన ప్రారంభించెను. మధ్యమధ్యను పఠాను 'వహవ్వా వహవ్వా' అనుచు తల యూఁచు చుండెను. అంతకంత కుత్సాహ మధికమగుటచేత వసంతరా యలు పల్లకిలో మఱి కూర్చుండి యుండలేక బయటను వచ్చి, నిలుచుండి వీణవాయించుట ప్రారంభించెను; తెనపదవిని మఱచి

వాయించి వాయించి, మైమఱచి చివరకు పాడుట మొదలు పెట్టెను.

ప్రియను బాసినే
నెట్లు గడపఁగల
నొక్క నిమిషమైనా!

పాట ముగియగానే ఫకాను "వహ్వా ఏమి గాత్రము!" అని యనెను.

వసంతరాయలు — "ఇటువంటి నిశ్శబ్దరాత్రియందు, ఇటువంటి బయలులోఁ గూర్చుండి పాడినయొడల ఎవరి కంఠమైనను మధురముగానే యుండునని దానియర్థము. నేను చాల సాధనచేసితిని నిజమే గాని నాకంఠము విని సంతోషించినవారు చాలతక్కువ. అయిన నేమి, జగత్తులోనుండు ప్రతిరోగమునకు నేదో యొకమం దుండును, ఆలాగుననే ప్రతివానికంఠమును విని మెచ్చుకొనువాఁ డెవఁడో ఒకఁడుండును. నాకంఠము వినిసంతోషించువా రిద ఱజ్జానులున్నారు. లేనిచో నాదుకాణ మిప్పటివఱకు తెఱచుకొని యుండఁగలుగుదునా, సాయిబూ? నాకున్న యిద్దఱు బేరగాండ్రును సరకుసంగతి తెలియకుండఁగనే వహావ్వా అనుచుందురు. వారిద్దఱిని చాలకాలమునుండి చూడలేనందున నాపాట నిలిచిపోయినవి. అందుచేతనే బయలు దేరినాను, మనసార పాడి పాట వినిపించి మనస్సులో నున్నభారము తగ్గించుకొని యిం-

టికి తిరిగి వచ్చెదను. కాంతి క్షీణించిన యావృద్ధుని నేత్రములు ఆనందముతోను, అనురాగముతోను దేదీప్యమానములైనవి.

అప్పుడు పఠాను తనలోఁ దా నిట్లనుకొనెను—"పాట వినిపించుటవలన మీకోరికలో నొకటి నెఱవేరినది. తాతగారూ, ఇప్పుడు ప్రాణభారము తగ్గించి రెండవకోరిక నేను నెఱవేర్చవలెనా ? ఆహా ఎంతపాపము, ఎంతపాపము! ఆటువంటి పనులుకూడ మనుష్యులకు సాధ్యమవుచుండును గాఁబోలు! కాఫిరును చంపుట పుణ్యమే, కాని అట్టిపుణ్యము కావలసినంత సంపాదించితిని, పరలోకసుఖము విషయమై యిఁక మఱేమియు మోచింప నక్కరలేదు. కాని నాయొహికావస్థ తారుమారుగానున్నది; ఈకాఫిరుప్రాణము కాపాడి అతనిమూలమున నాయవస్థ కొంచెము బాగుచేసికొనుటలో దోషమేమియు నాకు కానరాకున్నది."

వసంతరాయలు కొంచెముసేపు మాటాడలేదు. కాని తరువాత మఱి యాపుకొనలేకపోయెను, ఉత్తేజితుఁడై పఠాను దగ్గఱకు వచ్చి నెమ్మదిగా, "ఎవరిమాట అనుచుంటినో నీకుఁ దెలియునా సాయిబూ? నామనుమనిమాట మనుమరాలి మాట అనుచుంటిని," అని యనెను. ఇట్లనుచుకొంచెము గడబిడపడుచు, "నాయనుచరు లెప్పుడు వచ్చెదరు" అని తనలోఁ దా ననుకొనెను. మఱల వీణతీసి పాట ప్రారంభించెను.

ఇట్టిసమయమున నళ్వారోహి యొకఁడు వచ్చి, "అన్నా! ప్రాణములు తిరిగి వచ్చినవి," అనుచు, "తాతయ్యా, ఈ అర్ధరాత్రివేళ ఎవరికి నీపాట వినిపించుచున్నావు?" అని యడిగెను.

వసంతరాయ లాశ్చర్యపడుచు నావీణను పల్లకీలోనుంచి ఆనందపరవశుఁడై ఉదయాదిత్యుని గుఱ్ఱముమీఁదనుండి దింపి మనస్ఫూర్తిగాఁ గౌఁగిలించుకొనుచు, "ఏమి తాతా, అందఱును క్షేమమా? ముసలమ్మ కులాసాగా నున్నదా?"

"అందఱును కులాసాగా నున్నారు" అనెను ఉదయాదిత్యుఁడు.

తాతగా రామాట వినినతోడనే నవ్వుచు మరల వీణను పైకిఁదీసి తలయాడించుచు కాలితో తాళము వేయుచు పాట ప్రారంభించెను.

ఉదయాదిత్యుఁ డాపతాను వైపు చూచుచు వసంతరాయలుచెవిలో "నీకా కాబూలీవాఁడెక్కడ దొఱకినాఁడు" అని యడిగెను.

"ఖాన్‌సాహేబ్ మిక్కిలి మంచివాఁడు, మనుష్యుల విలువ పోల్చుకొనఁగలవాఁడు; ఈరాత్రి వానితోఁ గలసి అత్యానందముతో గడపినాను," అని వసంతరాయ లనెను.

ఖాన్‌సాహేబ్ ఉదయాదిత్యునిఁ జూచి గాబరాపడుచుండెను, ఏమిచేయవలెనో అతనికిఁ దోఁచలేదు.

ఉదయాదిత్యుఁడు—"సత్రములోనికి పోకుండ నిక్కఁడనే, యున్నావేమి తాతయ్యా?"

పరాను హఠాత్తుగా నిట్లు మొదలుపెట్టెను, "క్షమించెదరని నేనొకసంగతి చెప్పెదను. హుజూర్. నేను ప్రతాపాదిత్య మహారాజుగారిప్రజలలోనివాఁడను. తమరు యశోధరునకు వచ్చుచున్నప్పుడు దారిలో తమ్ము వధింపుమని నియమించి నన్నును మాతమ్మునిని మహారాజుగారు పంపిరి.

వసంతరాయలు—"రామ రామ!"

ఉదయాదిత్యుఁడు—"నీవుఁ దెలిసినదంతయుఁ బూర్తిగాఁ జెప్పుము."

పరాను—"మే మిట్టిపని ఎన్నఁడును చేయలేదు. ఆపని మాచేత కాదని రాజుగారితో మేము చెప్పితిమి, చేయక వీలులేదని రాజుగారు మమ్మనేకవిధముల జడిపించిరి వేఱుదారిలేక అట్లే చేయుదుమనిచెప్పి బయలుదేఱి దారిలో మిమ్మును కలసికొంటిమి. ఊరిలో బందిపోటు జరుగుచున్నదని చెప్పి వీడ్కొనుచు మాతమ్ముఁడు వెళ్లిపోయెను. ఆపనిచేయు భారమంతయు నా యొక్కనిమీఁదనే పడినది. కాని, మహాప్రభూ, రాజుగారి ఆజ్ఞ యైనప్పటికిని నే నీపని చేయలేను, ఎందుచేతనఁగా, 'రాజుగారి యాజ్ఞానుసారముగాని ప్రభువుగారియాజ్ఞ ననుసరించిగాని ప్రపంచమునంతయుఁ నాశనము చేయ-

వచ్చును, గాని స్వర్గమున రవంత మేరయైనను ముట్టఁగూడదు. ఆమాట జ్ఞాపక ముంచుకొనుఁడు' అని మాకవి ఒక చోట ననెను. అందుచేత ఈయభాగ్యుఁడు మీశరణుఁ జొచ్చుచున్నాఁడు. నేనిప్పు డింటికి మఱల పోయినయెడల రాజుగారు నన్ను నాశనముచేయుదురు, మీరు నన్ను గాపాడకున్న నాకు వేఱుగతిలేదు." ఇట్లనుచు చేతులు జోడించి పఠాను వసంతరాయల యెదుట నిలిచెను.

వసంతరాయ లాశ్చర్యపడి యతనివైపు చూచుచు కొంతసే పయినతరువాత నిట్లనెను— "నేను నీకొక జాబిచ్చెదను, అది తీసికొని రాయగడ పొమ్ము. నేనక్కడకు వచ్చిన తరువాత నీవిషయమై యేర్పాటుచేసెదను."

ఉదయాదిత్యుఁడు—"నీ వింకను యశ్శోరుకు పోవలెనని కొనుచున్నావా తాతయ్యా?"

వసంతరాయలు—"అవును వెళ్లెదను."

ఉదయాదిత్యుఁడాశ్చర్యపడుచు. "అది యేమి!" అనెను.

వసంతరాయలు—"ప్రతాపుఁడు నాకు పరాయివాఁడు కాఁడు, ఎన్ని యపరాధములుచేసినను నావాఁడేకదా! నా విషయమై నాకేమియు భయములేదు. నేను భవసాగరహాలమున నిలిచియున్నాను, ఒక్కకెరటము వచ్చి తగిలినయెడల సర్వమును ముగియును. కాని ఈపాపకార్యము చేసినచో

ప్రతాపుని యిహపరముల కెట్టిహానికలుగునో యని చింతించక యెట్లూరకుండఁగలను? అక్కడికి వెళ్లి యతనినిఁ బ్రేమతోఁ గౌఁగిలించుకొని యంతయు నతనికి బోధపఱచి చూచెదను."

ఇట్లనుచు వసంతరాయలు కనుల నీరు పెట్టుకొనెను.

అట్టిసమయమున వసంతరాయని యనుచరులు కోలాహలము చేసికొనుచు నక్కడకుఁ దిరిగివచ్చి "మహారాజుగారెక్కడ, మామహారాజుగారెక్కడ?" అని కేకలువేసిరి.

"ఇక్కడనే యున్నాను, మఱియెక్కడకు పోఁగలను?"

"ఆ తురకవాఁ డేడి?" అని అందఱును కలసి యనిరి.

"మీరా ఖాన్‌సాహేబు కేమియు చేయకూడదు సుమా!" అనుచు భయపడుచు వసంతరాయలు వారి కడ్డుపడెను.

మొదటివాఁడు—"మహారాజా, నేఁడు బహుకష్టపడవలసివచ్చినది, వాఁడు—"

రెండవవాఁడు—"నీవు సోరుమూసికొనుము, నేనంతయు స్పష్టముగా చెప్పెదను. ఆపఠాను నన్ను తిన్నగా తీసికొనిపోయి చివర కెడమప్రక్కనున్న యొకమామిడితోఁటలోనికి—"

మూఁడవవాఁడు—"కాదురా అది పనసతోట!"

నాల్గవవాఁడు—"ఎడమవైపు కాదురా, అది కుడివైపు!"

రెండవవాఁడు—"ఏడ్చినట్లున్నది—అది ఎడమవైపే!"

నాల్గవవాఁడు—"నీవనుటచేత నది ఎడమవైపునకు పోవును కాఁబోలు?"

రెండవవాఁడు—"ఎడమవైపు కానియెడల, అ-చెఱువు—"

ఉదయాదిత్యుఁడు—"అవును రా అది ఎడమవైపే, తరువాత జరిగినకథ చెప్పము."

రెండవవాఁడు—"చిత్తము మహాప్రభూ! ఆయెడమవైపునున్న మామిడితోఁటలోనుండి నన్ను ఆపైనున్న బయలులోనికి తీసికొనిపోయినాఁడు. తరువాత లెక్కలేనన్ని-పొలములను పొదలను, వెదుకడొంకలను దాటించి ఎంతో దూరము తీసికొనిపోవుచుండెను, కాని యేపల్లె జాడయు కానరాలేదు. ఈవిధముగా మూఁడు గంటలు నన్ను నడిపించి నడిపించి ఆతురక అకస్మాత్తుగా నెక్కడనో మాయమైపోయి-నాఁడు, ఎంతవెదకినను దొరకలేదు."

మొదటివాఁడు—"వానిని చూడఁగానే నాకు కొంచెము అనుమానముగా నుండెను."

రెండవవాఁడు—"ఇట్టిది ఏదో జరుగవచ్చునని నేనుఁ గూడ ననుకొంటిని."

ఇట్టిది జరుగఁబోవుచున్నదని తాను ముందుగానే పోల్చుకొనినట్లు చివరకు ప్రతివాఁడును జెప్పసాగెను.

అయిదవ పరిచ్ఛేదము.

ప్రతాపాదిత్యుఁడు—"ఆపత్తాను లిద్దఱు నింకను రాలేదు చూచితివా మంత్రీ!"

"అది నా తప్పుకాదు మహారాజా!" అని మెల్ల మెల్లఁగ మంత్రియనెను.

"తప్పుమాట నే ననలేదు. ఆలస్యమగుటకుఁ గారణ మొకటి యుండవలెనుగదా? నీకెట్టియనుమాన మున్నదో యని యడిగితిని," అని చీకాకుపడుచు ప్రతాపాదిత్యుఁడనెను.

మంత్రి—"ఆపత్త్రమిక్కడికి చాలదూరము. అక్కడికి వెళ్లి పనిపూర్తిచేసి తిరిగివచ్చుటకు వేళపట్టునుగదా!" ఈమాట విని ప్రతాపాదిత్యుఁడసంతుష్టుఁడయ్యెను. తా ననుమానించురీతి మంత్రికూడ ననుమానింపవలెనని, రాజు కోరునది, కాని మంత్రి పోవునది వేరుమార్గము. "ఉదయుఁడు నిన్న రాత్రి బయలుదేఱిపోయెనా?" అని ప్రతాపుఁడడిగెను.

మంత్రి—"చిత్తము మహారాజా, అది మీతో మొదటనే మనవిచేసియుంటిని."

రాజు—"మొదటనే మనవిచేసియుంటిని!" ఔనౌను! సరియైన సమయమునఁ దెలియఁజేసితివి, కాదా? ఎప్పుడో ఒక మాఱు చెప్పినయెడల నీపూచి వదలిపోవును గాఁబోలు!

ఉదయుఁ డింతకుఁ బూర్వ మెప్పుడునునిట్లు చేయలేదే! శ్రీపురపురాజు కొమారై చేసిన దురుపదేశ మనుకొనెదను దీనికి కారణము. నీకెట్లు తోఁచుచున్నది మంత్రీ?"

"నేనెట్లు చెప్పఁగలను మహారాజా?"

ప్రతా—"వేదవాక్యము నీనోటివెంట వినఁగోరుచు నడిగితి ననుకొంటివా? నీయూహ కెట్లు తోఁచుచున్నదని నేనడిగినది."

మంత్రి—"తమరు మహారాణిగారివలన సంతయు వినుచుందురు, మీరావిషయమును నూహింపఁగలరు. నే నెట్లూహింపఁగలను?"

ఆసమయమున పతా నొకఁడు రాజసముఖమునకు వచ్చెను.

ప్రతాపుఁడు—"ఏమయినది? కార్యము నెఱవేర్చుకొని వచ్చితివా?"

పతాను—"చిత్తము మహాప్రభూ, ఈపాటికి అంతయు పూర్తియై యుండును."

ప్రతాపుఁడు—"అదియేమి? అట్టిజబాబేమి? ఆపని జరిగినదో లేదో నీకు తెలియదా?"

పతాను—"చిత్తము, మహాప్రభూ! నాకు తెలియును, పని పూర్తియైనది, కాని ఆసమయమున నే నక్కడ లేను మహారాజా."

ప్రతాపుఁడు—"అట్లైన పని పూర్తియైనదని చెప్పుట కర్థమేమి?"

పఠాను — "మహాప్రభువువారి యాజ్ఞానుసారము వసంతరాయ మహారాజుగారి యనుచరబృందమును ఆయనయొద్దనుండి దూరముగా తీసికొనిపోతిని. వాండ్లేఖాన మిగిలినపని పూర్తిచేసినాఁడు."

ప్రతాపుఁడు—"చేసియుండక పోయినయెడల?"

పఠాన్—"నాతల మహారాజువారియొద్ద జామీనుంచుచున్నాను."

ప్రతాపుఁడు—"అట్లైన అక్కడనే నిలిచియుండుము. మీతమ్ముఁడాపని నెఱవేర్చుకొని వచ్చినయెడల నీకు బహుమతి దొరకును."

పఠాను ద్వారముదగ్గరకు పోయి యచ్చటనున్న ఘారావాని యాధీనమున నిల్చుండి యుండెను.

ప్రతాపుఁడు చాలసేపటివఱకు నేమియు నన లేదు. తరువాత మెల్ల మెల్లగ మంత్రితో "ఈ సంగతి మనప్రజలకుఁ దెలియఁగూడదు. ఆయేర్పాటు నీవు చేయవలెను." అని యనెను.

మంత్రి — "మహారాజుగారికి కోపము రాదనిన, ఈసంగతి దాగియుండదని నేను చెప్పఁగలను."

ప్రతాపుఁడు—"నీవెట్లు పోల్చుకొనఁగలిగితివి?"

మంత్రి—"తమకుఁ దమ పినతండ్రిగారియెడల గల-ద్వేషము తమ రింతకుఁబూర్వము స్పష్టముగా వెల్లడిచేయు-చుంటిరి తమకొమార్తె వివాహకాలమున వసంతరాయలునకు తమ రాహ్వానపత్రిక పంపనేలేదు, మీరు పిలువకపోయినను ఆయన తనంతట తానే వచ్చెను. ఇప్పుడేమియు కారణములే-కుండ హఠాత్తుగా తమ రాయనను పిలిపించుచున్నారు. అట్టి-సందర్భమున దారిలో నెవరైన ఆయనను చంపినయెడల మహారాజుగారే దానికి మూలకారణమని ప్రజలందఱు నను-కొనెదరు"

ప్రతాపాదిత్యుఁడు కోపముతో నిట్లనెను—"నీయూహ్యే శము నాకేమియు బోధపడకున్నది మంత్రీ! ఈసంగతి బయలు పడినగాని నీకు సంతోషము గలుగదు కాఁబోలు, ఇదియంతకు-కును చెలియుటచేఁగాని నీమనఃకాంక్ష నెఱవేరనట్లున్నది! అట్లు కానిచో నిది బయలుపడక తీఱదని రాత్రింబగళ్లు నీవెందు చేత ననుచుండవలెనో నాకుఁ దెలియకున్నది. బయలుపఱుటకు నాకేమియు కారణము కనఁబడుటలేదు. ఇది నలుగురకును తెలియకున్నచో నింటింటికిపోయి నీవే చెప్పెదవని నాయను మానము."

మంత్రి—"మహారాజా, క్షమింపుఁడు. తమ రన్నివిష-యములలో నాకంటె తెలిసినవారు. నావంటిక్షుద్రమతులు

తమవంటివారికి నుపదేశమిచ్చుటకుఁ బ్రయత్నించుట సాహస మైనపనియే. కాని యింతకుంది యుండఁగా నన్నే తమరు మంత్రిగాఁ గోరుకొనుటచేత నాయుద్రబుద్ధికిఁ దోచినది అప్పు-డప్పుడు తమకుఁ దెలియఁజేయుచుందును. నాసలహా తమకు కోపముమాత్రమే కలిగించుచున్నయెడల దానుని తీసివించి యీపని విడచి పోనిండు."

ప్రతాపాదిత్యుఁడు కొంచెము సరుదుకొని కూర్చుం-డెను. మంత్రి కష్టము కలుగుమాట లప్పుడప్పుడు చెప్పినపుడు మహారాజుగారికి లోలోపున సంతోషముగూడఁ గలుగు-చుండును.

ప్రతాపాదిత్యుఁడు—"ఈయుద్దటు పతానులనుఁ జంపిన యెడల భయపడుటకు కారణ ముండదేమో యని తోఁచు-చున్నది."

మంత్రి—"ఒక కూసీయైనను దాఁచియుంచుట సుల-భముకాదు, మూఁడుకూసీలు దాఁచియుంచుట యసంభ-వము—తప్పక యందఱికిను దెలిసిపోవును"—తానన్న మాట వదలిపెట్టలేదు. మంత్రి.

ప్రతాపాదిత్యుఁడు—"అట్లైన నెట్లు? చావన్నమాటయే! ప్రజలందఱికుఁ దెలిసిపోవునే! కాని యశోహరపురము రాయ-గడుకాదు. ప్రజలరాజత్వములేదిక్కడ, ఇక్కడ రాజొక్కఁడే

రాజు, అందుచేత ప్రజలవేరుచెప్పి నన్ను భయపెట్టుటవలన లాభముండదు. నాప్రజలలో నెవడైనను దీనివిషయమై యేదైన నెన్నడైన ననినచో ఎట్లుగా కాలుచుండు ఇనుముతో వాని నాలుకను కాల్పించెదను."

మంత్రి తనలోతాను నవ్వుకొనుచు నిట్లనుకొనెను—"ప్రజలనిన నింతభయము! కాని మనస్సును సమాధానపఱచుకొని భయముపోగొట్టుకొనఁ బ్రయత్నించుచున్నారు!"

ప్రతాపుఁడు—"కర్మ ముగించుకొని యనుచరులతోఁ గలసి రాయగడున కొకమాఱు నేను పోవలెను. ఆరాజ్యముపై హక్కుగలవారు నేనుతప్ప నింకెవ్వరును లేరుకదా."

వృద్ధవసంతరాయలు మెల్లమెల్లగ లోనికిఁ బ్రవేశించెను. ప్రతాపాదిత్యుఁడు ఉలికిపడి చూచుచుండెను. కన్నులయెదుట కనఁబడుచున్నది. ఉపదేవతరూపమును ధరించిన వసంతరాయలు కాఁబోలునని యనుకొనెను, నిశ్చేష్టుఁడై యేమియు మాటాడలేకుండెను. వసంతరాయలు ప్రతాపునిదగ్గఱకుఁబోయి అతనిమీఁద చేయివేసి దువ్వుచు ననెను, "నన్నుజూచి నీకు భయమెందుకు ప్రతాపా? నేను నీపినతండ్రిని. పినతండ్రినైనను నన్ను నమ్మలేనిచో నేను ముసలివాఁడనని జ్ఞాపకముతెచ్చుకొనిన నీభయము పోవును, నీకు హానిచేయఁగల శక్తి నాలో లేదుకదా!"

ప్రతాపున కిప్పటికి తెలివివచ్చినది, కాని మాటలు కల్పించి చేటాలున నేమియు నన లేకపోయినాఁడు. పినతండ్రికి ప్రణామము చేయవలెననియైనను ప్రతాపునకు తోఁచలేదు.

వసంతరాయలు నెమ్మదిగా మఱల నారంభించెను.—"ఏమైనను మాటలాడుము ప్రతాపా! నీలో సిగ్గునుగాని సంకోచమునుగాని పుట్టించునట్టిపని యేదైనను నీవు చేసియుండినచో దానివిషయమై ఆలోచింపకుము, అట్టి యేవిషయమునుగూర్చియైనను నేను ప్రసంగింపను. రమ్ము నాయనా, నాచగ్గఱకురమ్ము, చాలకాలమయినది నిన్నుచూచి; ఇఁక నెంతోకాలము నిన్ను చూడలేనుగదా!"

ఇంతలోపైనతరువాత ప్రతాపుఁడు లేచి పినతండ్రి పాదములకు ప్రణామముచేసి, ఆయనను కౌఁగిలించుకొనెను. ఇంతలో మంత్రి మెల్లగ గదిలోనుండి బయటికి వెళ్లిపోయెను. వసంతరాయలు చిఱునవ్వునవ్వుచు ప్రతాపునిమోఁదఁ జేయివేసి, ఇట్లనెను, "వసంతుఁడనేకసంవత్సరములు బ్రతికియున్నాఁడు కదా, ప్రతాపా! కాలమయిపోయినది. రమ్మని యేల కబురింకను రాలేదో ఆవిధాతకే తెలియవలెను. కాని ఇఁకమిగల యాలస్యము చేయఁడు."

ప్రతాపుఁడు దానికి జబాబీయలేదు, వసంతరాయలు కొంచె మూరకుండి "అట్లయిన స్పష్టముగాఁ జెప్పెదను వినుము, నీవు నామోఁదికి కత్తియెత్తితివి. అది నాకు కత్తిదెబ్బకంటె

విస్తారముగ బాధ కలిగించినది," అని యనుచు కన్నుల నీరు-
పెట్టుకొనెను. "కాని నాకేమియు కోపము రాలేదు. నీతో
రెండుమాటలు చెప్పవలెనని వచ్చినాను. నన్ను చంపకుము
ప్రతాపా, దానివలన నీయిహపరములకుఁ గూడ నష్టము
గలుగును. ఇంతకాల మోర్చియుండఁగలిగినవాఁడవు మఱి
కొంచెముకాల ముండలేవా? తొందరపడి పాప మొడికట్టు-
కొనెదవేల?"

వసంతరాయ లనినదానికి విరుద్ధముగా నేమియు
ననలేదు ప్రతాపుఁడు, దానికి జబాబీయలేదు, అసుతాపము
కనపఱుపలేదు. వసంతరాయ లదిచూచి యేదైన నితరప్రసంగ-
ములోని కతనిని దింపవలెనని, "ప్రతాపా, నీ వొకమాఱు
రాయగడు రావలెను," అనెను. "నీ వక్కడకు వచ్చి చాల-
కాలమయినది, రాయగడులో చాలమార్పులు జరిగినవి.
నాగల్లిప్పుడు సైనికులయస్త్రములు, సేనకొఱకుంచిన భవన
మిప్పుడు అతిథిశాల—"

ఆసమయమున ప్రతాను ఆగదిలోనుంచి పారిపోవఁ
బ్రయత్నముచేయుచుండుట ప్రతాపుఁడు కనిపెట్టెను. ఇప్పటి-
వఱకు మనస్సులో పట్టియుంచిన కోపము జ్వాలయై పైకివచ్చి-
నది. పిడుగువలె శబ్దముచేయుచు, "ఖబర్దార్! వానిని
దవలకుఁడు, పట్టుకొని యుంచుఁడు," అని అతివేగముతో గది
విడిచి వెళ్లిపోయెను.

రాజు మంత్రిని పిలిపించి, "రాజ్యవ్యవహారములలో నీవు చాల సజాగ్రత్తగా నున్నావు," అనెను.

"ఇందులో నాతప్పేమియు లేదు మహారాజా," అని మెల్ల మెల్లగ మంత్రి ప్రత్యుత్తర మిచ్చెను.

రాజు గొంతుకఎత్తి బిగ్గరగా కేకలువేసెను; "నేనేదో ఒకవిషయమును గుఱించి ప్రత్యేకించి అనలేదు! నీవు రాజ్యసంబంధమైన కార్యములలో మిక్కిలి నిర్లక్ష్యముగా నున్నావనిమాత్ర మంటిని. దాచుమని ఆనాడు నీచేతి కొకయుత్తర మిచ్చినాను, అది పాఱవేసితివి!" రెండుమాసములక్రింద నొకమాట ఆట్టిది ఘటించినది, కాని రా జప్పు డొక్కమాటయైనను అనలేదు.

"ఇంకొకనాడు ఉమేశరాయలయొద్దకుఁ బొమ్మని నిన్నాజ్ఞాపించితిని; నీ వచ్చటికి వెళ్లక యెవరినో పంపి కార్యము నెఱవేర్చితివి.—మాటలాడకుము, డొరకుండుము, చేసినతప్పు చాచుకొనుటకు వృథాప్రయత్నము చేయకుము. ఎట్లైనను, నీవు శ్రద్ధతో పనిచేయుటలేదు, ఇదియే నీతో చెప్పుట, జ్ఞాపక ముంచుకొనుము!"

తరువాత రాజు ద్వారపాలకులను బిలిపించెను. ఏదో యపరాధమునకై పూర్వ మొకమాఱు రాజుగారు వాండ్ర-

జీతము నాపిరి. ఇప్పుడు వాండ్రను ఖైదులో నుంచుమని యాజ్ఞాపించిరి. రా జంతఃపురములోనికిఁ బోయి రాణిని పిలిపించి ఇట్లనెను—"రాణీ, ఇంటిలో నిర్లక్ష్యమును, తిరుగుబాటును అధికముగా నున్నవి. ఉదయుఁడు పూర్వ మెన్నఁడును నిట్లు ప్రవర్తించుచుండలేదు. ఇప్పుడు తనయిష్టము వచ్చినప్పుడు బయటికి వెళ్లుచుండును, ప్రజలతోఁ గలసి నాను విరుద్ధముగా పనిచేయుచుండును. దీని యర్థమేమి?"

రాణి భయపడుచు నిట్లనెను—"వానిది కాదు తప్పు మహారాజా! ఈ యనర్థ మంతటికిని కారణము మనకోడలు. నాకొడుకు పూర్వ మెన్నఁడు నిట్లు చేయలేదు. శ్రీపురపు రాచకొమార్తెను పెండ్లిచేసిననాఁటినుండి వాని కేమైనదో నాకుఁ దెలియకున్నది"

సురమను కట్టుబాటులో నుంచవలయునని చెప్పి రాజుగారు వెళ్లిపోయిరి. రాణి ఉదయాదిత్యుని పిలిపించినది. ఉదయుఁడు వచ్చినతరువాత అతని ముఖము చూచుచు ఇట్లనెను—"ఆహా! ఎంత చిక్కిపోతివిరా తండ్రీ, ఎంత నల్లఁగా నయిపోతివిరా నాయనా! పెండ్లికాకముందు ఏలాగున నుంటివిరా—చూచినవారెల్ల వెలిగారమద్దిన బంగార మనుచుండిరి. అటువంటివాని కీదశపట్టుట కెవరు కారణము? కోడలిమాట యిఁకముం దెన్నఁడును వినకుము తండ్రీ, వినుటవల-

ననే నీ కీదశపట్టినది." సురమ ముసుఁగు వేసికొని యొకమూ-
లను నిలిచియున్నది. రాణి మఱల ప్రారంభించెను—"చిన్న
కులమున పుట్టినది యామె, నీకు తగిన దెట్లుకాఁగలదు? నీకు
సలహా నిచ్చుయోగ్యత దాని కెట్లు కలుగును? అది నీకెన్నటికిని
మంచిసలహా నీయదు, నీ వెంతచిన్నవాఁడవైన నంతమంచిది
దానికి. అట్టిరాక్షసిని తెచ్చి మహారాజుగారు నీకు పెండ్లి-
చేసిరి." రాణినేత్రములనుండి అశ్రువర్షము మొదలుపెట్టినది.

ఉదయాదిత్యుని ప్రళాంతలలాటమునఁ జెమటక్రమ్ము-
చుండెను. తనలోనున్న అళాంతి బయలుపడునేమో యని
జడియుచు నుదయాదిత్యుఁడు తన పెద్దపెద్దకన్నులను, మఱి-
యొకప్రక్కకు త్రిప్పివేసెను.

అక్కడ గూర్చుండియున్న ముసలిదాసి యొకతె, "శ్రీ-
పురపుస్త్రీలు మంత్ర మెఱుఁగుదురు, తప్పక మన యువరాజు-
నకు రాజకన్య మందుపెట్టియుండును, సందేహము లేదు,"
అనినది. ఇట్లనుచు ఆదాసి ఉదయుని యొద్దకు పోయి,
"ఆమె నీకు మందుపెట్టినది నాయనా, అదిగో చూడుము, ఆమె
సామాన్యురాలు కాదు, శ్రీపురమునుండి వచ్చినది, శ్రీపురము
స్త్రీ అనఁగా అసాధ్యురాలన్నమాట! ఆహా, పాప మాయబ్బా-
యిలో నేమియు నుంచలేదు." ఈలాగున ననుచు బాణముల-
వంటిచూపులను సురమవైపు ప్రసరించి పైటచెంగుతో కళ్లను
గట్టిగా రుద్ది ఎట్టగాఁ జేసికొనినది. ఇది చూచుపరికి రాణి

దుఃఖము మఱల రేఁగినది. అంతఃపుర వృద్ధనారీగణమున రోదన ఆంటురోగమువలె వ్యాపించినది. ఏడ్వవలెనని ఉద్దేశించి యందఱును రాణిగదిలోనికి వచ్చిచేరిరి. ఉదయాదిత్యుఁడు జాలిపడుచు సురమవైపు చూచెను. సురమ ముసుగులోనుండి ఆసంగతి కనిపెట్టి, కనులు తుడుచుకొనుచు మెల్ల మెల్లగ తనగదిలోనికిఁ బోయెను.

రాణి సాయంకాలము ప్రతాపాదిత్యునియొద్దకు వచ్చి యిట్లనెను—"ఉదయునికి నంతయు బోధపఱచి చెప్పితిని, నాకొడుకు చాలమంచివాఁడు, బోధపఱచి చెప్పినయెడల బోధపఱచుకొనును, ఇప్పుడు వానికనులు విడినవి." అని చెప్పినది.

సురమ విభ ముఖము వాడియుండుట చూచి సహింప-
లేక, ఆమెదగ్గఱకుఁ బోయి యాఁమె మెడపైఁ దనచేయివేసి
కౌఁగిలించుకొని, "ఏమియు మాటాడక విచారముతో నట్లూ-
రక కూర్చుండియున్నావేమి విభా, నీమనస్సులో నున్నది
ఎప్పటికప్పుడు నాతో చెప్పుచుండవేల?" అని యడిగెను.

"నేను చెప్పవలసిన దేమున్నది?" అని విభ మెల్ల మెల్లగ
ననెను.

సురమ—"నీ వాయనను చూచి చాలకాలమయినది,
నీ కెంత కష్టముగానున్నదో నే నెఱుఁగుదును. రమ్మనిఆయన
శోకజాబు వ్రాయుము, అది ఆయనకు చేరగలయే ర్పాటు
మీ అన్నయ్యచే చేయించెదను.

విభ భర్త చంద్రద్వీపాధీశుఁడైన రామచంద్రరాయ-
లు, వారిద్దఱు నిప్పుడు మాటలాడినది, అతనిని గూర్చియే.

విభ తలవంచుకొని జవాబీయ నారంభించెను —
"ఆయన రావలసిన అవసర మిచ్చటివా రెవ్వరికిని కనఁబడక-
పోయిన? ఇక్కడ ఆయనకు జరగవలసిన మర్యాదలు జరగక-
పోయిన? అట్లైన ఆయన యిక్కడికి రాకపోవుటయే మంచిది.
తనంతట కాను రావలెనని యనుకొనినగూడ రావద్దని నేను
చెప్పెదను. ఆయన రాజు, మర్యాద జరగని స్థలమున కేల

రావలెను? మనకంటె ఆయన ఏవిషయములో చిన్న యని నాన్నగా రాయన నవమానపఱచుట?" విభ మతి, యాపు కొనలేక ముఖమెట్టగాచేసికొని వడ్వ నారంభించినది.

విభముఖమును తనవక్షమువైఁ బెట్టుకొని యామె కనులు తుడుచుచు ననిను—"సరేగాని విభా, నీవు మగ వాఁడవై యుండిన నేమిచేసియుందువు? పిలువలేదని చెప్పి ఎన్నఁటికినీ అత్తవారియింటికి వెళ్లెవు కాఁబోలు!"

విభ—"నేనే పురుషుఁడనై యుండిన తత్క్షణమే వెళ్లి-యుందును, మానావమానములమాట యాలోచించుచుఁ గూర్చుండను. అట్లని చెప్పి ఆదరించి పిలువకపోయినను ఆయన యిక్కడకు రావలెనని కాదు నాయభిప్రాయము.

విభ ఇంతగా మాట లనవలసినది కాదు. ఉద్రే-కముకొలఁది నేఁడింత యనినది, ఇంతసేపైన తరువాత ఆమాట జ్ఞప్తికివచ్చి సిగ్గుపడ నారంభించినది. "నేఁడెంత విస్తా-రముగా మాట లాడితిని, ఎట్టిమాట లాడితిని!" అని తనలోఁ దాననుకొనుచుఁ జాల సిగ్గుపడినది క్రమక్రమముగ ఉద్రే-కముతగ్గి, గొప్పబాధ యామె గుండెపైఁ గూర్చున్నది. విభ తన-కనులను చేతులతో నొక్కుకొనుచు సురమ యొడిలో తల నుంచినది. సురమ ముందుకువంగి చేతులు విభ తలమీఁద వైచి, కడుముద్దుతో నామె దట్టమైనజుట్టును దువ్వుచుండెను. కొన్ని-నిమిషము లిట్లు నడచినవి. ఇద్దఱిలో నెవ్వరును ఒకమాటయైన

నాడలేదు. విభ కన్నులనుండి యశ్రుబిందువులు ఒక్కొక్కటిగ రాలుచుండెను, వానిని మెల్లమెల్లగ సురమ తుడుచుచుండెను.

ఇట్లు చాలసేపయినది; సంధ్య సమీపించినది. విభ మెల్లగ లేచి కూర్చుండి కనులు తుడుచుకొని చిన్ననవ్వు నవ్వినది—"చిన్నపిల్లవలె నేడు నేను ప్రవర్తించితిని" అని ఆనవ్వున కర్థము. విభ ముఖ మటు త్రిప్పుకొని బయటికి పోవలెనని ప్రయత్నించుచుండెను. సురమ ఏమియు ననక విభ చేయిమాత్రము పట్టుకొని వెనుకటిప్రసంగము నెత్తక "తాతయ్య వచ్చినాడని నీకు తెలిసినదా విభా?" అని యనెను.

విభ—"తాతయ్య వచ్చినాడా?"

సురమ—"వచ్చినాడు."

"ఎప్పుడు వచ్చెను?" అని అత్యుత్సాహముతో నడిగినది విభ.

సురమ—"కొంతసే పయినది."

విభ—"ఇంకను మనలను జూచుటకు రాలేదే!"

విభకు కొంచెము కష్ట మనిపించినది. తాతగారిమీద తనకుఁ గలహక్కును సదా అతిజాగ్రత్తగా ఆమె కాపాడుచుండును. మును పాకనాడు వసంతరాయలు వచ్చి ఉదయాదిత్యునితో మాటలాడుచు కూర్చుండి చాలసేపటివఱకు విభను జూచుటకు సంతఃపురములోనికి రాలేదు. దానివలన విభకు మిక్కిలి బాధకలిగినది; తాతయ్యతో దానివిష-

యమై పోట్లాడకపోయినను, ఆయనతో నోఁటవిప్పి మాటలాడలేక పోయినది.

వసంతరాయలు ఇంటిలో నడుగు పెట్టుచు పాట ప్రారంభించెను.

పాట విని విభ తలవంచుకొని నవ్వుచుండెను. ఆమెకు చాల యానందము కలిగినది, ఆనంద మంత అధికమగుటచే పట్టుబడిపోయెదనేమో యని కొంచెము కలతపడుచుండెను.

సురమ విభ ముఖమునెత్తి పట్టుకొనుచు, "తాతయ్యగారు విభ నవ్వుచూచుటకు దాఁగొనియుండ నవసరము లేదు!" అనినది—"దాఁగొని వెనుకనుండి నవ్వుముఖ మొక్కమాఱుచూచి పోయెదనని తాతయ్య పాటమూలముగా సూచించినదానికి సురమ యిచ్చిన ప్రత్యుత్తర మిది.

వసంతరాయలు—"అవును అవసరము లేకపోయినది. 'అసలు నవ్వకపోయినయెడల తాత వెళ్లఁడేమో, కొంచెము నవ్వి వదలించుకొనుట మంచి'దని విభ అనుకొనినది. ఆగయ్యాళి యభిప్రాయము నాకు బోధపడినది. నన్ను పంపివేయవలెనని వేసిన ఎత్తు ఇది. కాని అది శీఘ్రముగా నెఱవేఱకున్నది. వచ్చితినిగాన బాగుగా కాల్చుకొని తినగాని వెళ్లను, మఱల చాలదినములవఱకు రాలేకున్నను జ్ఞాపకముండవలెనుగదా!"

సురమ—"తాతయ్యా వింటివా, విభ నాచెవిలో ఏమనుచున్నదో—జ్ఞాపకము పెట్టుకొనుటయే నీయుద్దేశమై-నచో ఇప్పటివఱకు నీవు కలిగించినబాధ చాలునఁట, ఇప్పుడు క్రొత్తగా మరి బాధపెట్ట నక్కరలేదఁట."

ఇది వినఁగానే మహానందము కలిగి వసంతరాయలు పకపక నవ్వ నారంభించెను.

"నే నట్లనలేదు. నేనేమియు ననలేదు" అని విభ సిగ్గు-పడుచు నన్నది.

సురమ—"తాతయ్యా, నీకోరిక నెఱవేరినదా? నవ్వు ముఖము చూడవలెనని కోరితివి, చూచితివి; మాట వినవలె-ని కోరినావు మాట వింటివి. ఇఁక నీవు వెళ్లిపోవుట న్యాయము!"

వసంతరాయలు—"వెళ్లలేను తల్లీ, వెళ్లలేను. నేను తెచ్చినవి పదునైదుపాటలు, నెత్తెడు పండువెండ్రుకలు. అవి యిక్కడ ఒప్పఁజెప్పనిదే వెళ్లలేను."

విభ నవ్వు ఆపుకొనలేకపోయినది—"సగము మేర-తప్ప నీతలను వెండ్రుకలే లేవు తాతయ్యా."

తాతగారి సంకల్పము సిద్ధించినది. చాలకాలమైనతరు-వాత కలసికొని నప్పుడు ఎంతోప్రయత్నముపైనగాని విభ నోరు విడునది కాదు. కాని తాతగారిదగ్గఱ విభ నోరొక-మాఱు తెఱచినచో దానిని మూయుట కష్టము. కాని తాత-

గారి ఎదుటతప్ప మఱియెవరియెదుటనుగూడ నెట్టి యవస్థలో-నైన విభను మాటలాడించుట సులభమైన పనికాదు.

వసంతరాయలు బట్టతలపై చేయి త్రిప్పుకొనుచు ననెను, నానెత్తినిండ నెత్తెడువెండ్రుక లుండురోజులు పోయి-నవి. ఆరోజులే ఉన్నయెడల ఇంతదూరము నడచివచ్చియుం-దునా? నాలుగువెండ్రుకలు పండునంతలో మీవంటిరూపసులు పదిమంది నాదగ్గఱకు వచ్చి ఆపండువెండ్రుకలును, వానితో-పాటు పది నల్లవెండ్రుకలును తీసివేయుచుండరా?"

విభ తన నవ్వుముఖము మార్చి, "అది సరేగాని తాతయ్యా, తలనిండ జుట్టుండురోజులలో నీవు ఇంతకంటె అందముగా నుండువాఁడవా?" అని యడిగెను.

ఈవిషయమై విభకు సందేహ ముండకపోలేదు. తాత బట్టతల, ఆమీసములు గీయించిన పెదవులు, వాని ప్రశాంత-మగునవ్వు, పండినమామిడిపండువంటి తాతగారి నిండుబుద్ధి—వీనిలో నొక్క-టైనను లేనట్టూహించినంతమాత్రమున విభ కసంతుష్టికలిగినది తాతకు బట్టతల లేకపోయినయెడల రాణిం-చదు. మీసము లున్నయెడల వికారముగానుండును. అనివిభ తనలోఁ దాననుకొనినది. మీసములున్నయెడల ఎంతవికార-ముగా నుండునో ఊహించుకొని నవ్వాపుకొనలేకపోయినది—'తాతయ్యకు మీసములా! బట్టతలలేని తాతయ్యా!"

వసంతరాయలు—"ఈవిషయములో గొప్పమతభేదము కలదు. నామనుమాండ్రు నాబట్టతల చూచి మోహిత లగుచున్నారు, వారు నాజుట్టును చూడలేదు. నా నాయనమ్మలు, అమ్మమ్మలు, నాజుట్టుచూచి మోహితలగుచుండిరి, వారు నాబట్టతలను చూడలేదు: రెండింటినికూడ చూచియున్న వారు దేనికి అందమధికమో ఇప్పటికిని స్థిరపరచకున్నారు"

విభ—"కాని తాతయ్య కిప్పటికంటె బట్టతల యైనయెడల వికారముగా నుండును."

సురమ—" బట్టతలనుగుఱించి తరువాత వాదించవచ్చును తాతయ్యా, ఇప్పుడు విభనుగుఱించి ఏదైన నుపాయము చూడవలెను."

తొందరతొందరగ విభ తాతగారి దగ్గఱకు జోయి ప్రక్కను నిలిచి "తాతయ్యా—నీ పండువెండ్రుకలను తీయనీయవా?" అనెను.

సురమ—"నే ననునది—"

విభ—"చూడుము తాతా నీ—"

సురమ—"నీవు మాటలాడకుము విభా ఊరకుండుము—!"తాతయ్యా నీవు వెల్లి—

విభ—"తాతయ్యా, నీతలను బండువెండ్రుకలుతప్ప మఱియేమియు లేవే. అవియన్నియుఁ దీసివేసినయొడల దల పూర్తిగా బోడియైపోవునే!"

వసంతరాయలు—"నన్ను, వినయీయక చీకాకుపెట్టిన-యొడల మలయమారుత మాలాపన ప్రారంభించెదను జాగ్రత్త!" ఇట్లనుచు తన చిన్నవీణ శ్రుతివేయుట మొదలుపెట్టెను. విభకు మలయమారుత మనిన చీకాకు.

"అమ్మో న నేను పారిపోయెదను." అనుచు విభ గది-లోనుండి పైకివెళ్లిపోయినది.

అప్పుడు సురమ నెమ్మదిగాఁ జెప్పెను—"విభ నిశ్శబ్ద-ముగ తనలోఁ దాను భరించుచున్న దుఃఖమును తెలిసినయొడల మహారాజుగారికిఁ గూడ దయపుట్టును తాతయ్యా!"

"ఏమిా? ఏమిా? విభ కేమైనది? అని మిక్కిలి యాతు-రతతో నడుగుచు వసంతరాయలు సురమ దగ్గఱకువచ్చి కూర్చుండెను.

సురమ—"అల్లునికి కబురు పంపి పిలిపింపవలెనని మున్నాట అరువదిరోజులలో నొక్కనాఁడైన నెవ్వరికిని తోఁచలేదేమి?"

"నిజమే!" అనెను వసంతరాయలు, ఆలోచించుచు.

సురమ—"భర్త కిట్టి అమర్యాదచేయుచున్నప్పుడు సహించి యూరకుండఁగల స్త్రీలెంద ముందురు, చెప్పుము,

ఈలోకములో? విభ సాధువైనదిగనుక దొంగతనముగా తనలో తానేడ్చుచు కూర్చుండును."

"లోలోపున నేడ్చుచు కూర్చుండునా?" అని వసంత-రాయలు విచారముతో నడిగెను.

సురమ—"సాయంకాలమంతయు నాదగ్గఱ కూర్చుండి ఏడ్చుచుండెను."

"సాయంకాల మేడ్చుచు కూర్చుండి యుండెనా?"

సురమ—"ఏడ్చుచుండెను."

వసంతరాయలు—"విభ నొకమాఱు, పాపము, తీసికొని రమ్ము చూతము!"

సురమ విభను జేయిపట్టుకొని తీసికొనివచ్చినది. వసంతరాయలు ముద్దుతో విభగడ్డము పట్టుకొని అనెను—"ఎందుచేత నేడ్చుచున్నావుతల్లీ? నీకెప్పుడు దేనివలన కష్టము-కలిగినను తాతయ్యతో చెప్పవేల? దానికేదైన నుపాయము చేయుమనెదవా? ఇదిగో ఇప్పుడే వెళ్లి ప్రతాపునితో చెప్పి-వచ్చెదను."

విభ—"తాతయ్యా, నీకాళ్లు పట్టుకొనెదను. ఈవిష-యమై నాన్నతో నేమియు చెప్పకుము, కాళ్లు పట్టుకొనెదను తాతయ్యా!"

విభ ఇట్లనుచుండఁగనే వసంతరాయలు బయటకుఁబోయి ప్రతాపాదిత్యునియొద్దకు వెళ్లి యిట్లనెను— "అల్లు నిన్ని

నాల్గింటికి పిలువకపోవుటవలన ఆయన కమర్యాద చేసినట్లు కనఁబడును. యశోహార పురాధీశుని యల్లునికి తగినమర్యాద నీవతనికి జరుపకపోవుట నీకే యవమానము, దానివలన నీవెట్టి-గౌరవమును పొందవు."

ప్రతాపాదిత్యుఁడు పినతండ్రిమాట కడ్డు చెప్పలేదు, అల్లుని పిలిపింపుమని యాజ్ఞాపించెను.

అంతఃపురమున విభా సురమలయొద్దకుఁ బోయి వసంత-రాయ లుత్సాహముతో వీణవాయించుట మొదలుపెట్టెను.

"తాతయ్యా! నాన్నతో నంతయు చెప్పివేసితివా?" అని విభ సిగ్గుపడుచు నడిగినది.

వసంతరాయ లది వినిపించుకొనక వీణవాయించు-చుండెను.

విభ వీణతీగలపై చేయివేసి పాట నాపి "నాన్నతో నాసంగతి చెప్పితివా?" అని మఱల నడిగెను.

అప్పుడు ఉదయాదిత్యుని చిన్నతమ్ముఁడు, ఎనిమిదేండ్ల వయస్సుగల సమరాదిత్యుఁడు గదిలోనికి తొంగిచూచి, "అక్కా చూచినానులే, తాతయ్యతో మాటలాడుచున్నావు అమ్మతోఁ జెప్పెద నుండుము," అని యనెను.

"ఇటు రారా తాతా, రా ఈలాగున రమ్ము" అనుచు తాతగా రాపిల్ల వానిని పట్టుకొనిరి.

వసంతరాయలును సురమయుఁ గలసి యుదయుని పాడుచేయుచున్నారని యింటి యందఱి యుద్దేశము. అ-

కారణముచేత వసంతరాయ లాయింటికి వచ్చునప్పుడెల్లను అందఱును మహాజాగ్రత్తతో నుందురు. సమరుఁడు తాతగారి చేతినుండి తప్పించుకొనవలెనని చేతులు లాగుకొనుటయు, గంతులువేయుటయు ప్రారంభించెను. తాత వానికి వీణ నిచ్చి, తన సులోచనముల నిచ్చి వానిని తన భుజముమీఁద నెక్కించుకొని, నాలుగునిమిషములలో వానిని పూర్తిగా వశపఱచుకొనెను. తరువాత మనుమఁడు తాతను మఱి విడువలేదు, తాతగారున్నంతసేపును ఆయన వెనుకనే తిరుగుచుండి, తాతగారి వీణను వాయించి వాయించి వీణతీగలలో ఐదింటిని త్రెంచివేసెను; చివరకు వీణవాయించునక్కి తీసికొని తాత కది తిరుగ నీయలేదు.

ఏడవ పరిచ్ఛేదము.

చంద్రద్వీపాధిపతియైన రామచంద్రరాయలు రాజసభా-మందిరమున గూర్చుండియుండెను. ఎనిమిది ఫలకలహాలు ఆయన కూర్చున్నది. దూలములనుండి బట్టలు కప్పియున్న గాజులస్టర్లు వ్రేలాడుచున్నవి. గోడలనుండు గూళ్లలో, ఒక-దానిలోమాత్రము విఘ్నేశ్వరుని ప్రతిమ యున్నది. మిగిలిన-వానిలో వేరువేరు అవస్థలను నిరూపించు శ్రీకృష్ణుని ప్రతిమ-లున్నవి.అవి యారోజులలో ప్రఖ్యాతిచెందినవట.కృష్ణ కుంభ-కారుని స్వహస్తఘటితములు. నలుదిక్కులను తివాసులు పరచియున్నవి, మధ్యను జరీపనిచేసియున్న సింహాసనమున్నది. దానిపైనున్నవి రెండుపదార్థములు—ఒక రాజు ఒక బాలీసు. నాలుగువైపులను జరీ జాలరు వ్రేలఁబడుచున్నది. గోడలను దేశవాళి అద్దములున్నవి. ఈస్వదేశదర్పణములలోఁ జూచు-వారికి ముఖములు సరియైన పరిమాణముతోఁ గనఁబడవు. రాజుగారిచుట్టునున్న మనుష్యదర్పణములుకూడ స్వదేశదర్ప-ణములవంటివే, వానిలో రాజుగారి ముఖము మిక్కిలి పెద్ద-దయి కనఁబడుచుండును. రాజుగారి యెడమప్రక్క నొక పెద్ద హుక్కాదా నున్నది. మంత్రి హరిశంకరుఁ డున్నాఁడు. కుడివైపున రమాయి విదూషకుఁడును, సులోచనములు పెట్టుకొనియున్న ఫర్నాండిజ్ సేనాపతియు నున్నారు.

రాజు—"ఏమోయి రమాయ్"

రమాయి—"చిత్తము మహాప్రభూ!"

రాజుగారు అలసినంతవఱకు నవ్విరి. మంత్రి రాజుగారికంటె నధికముగ నవ్వెను. ఫర్నాండిజ్ చప్పట్లుకొట్టుచు నవ్వ నారంభించెను. రమాయి సంతోషముకొలఁది కండ్లు-చికిలింప నారంభించెను. రమాయిమాటలకు నవ్వకుండుట రసికతలేనట్లని రాజుగారి యభిప్రాయము. రాజుగారు వచ్చు-చున్నప్పుడు నవ్వుట కర్తవ్యమని మంత్రి నమ్మకము. నవ్వఁదగిన సంగతి యేదో అందులో నున్నదని ఫర్నాండిజ్ దొరగారి యూహ. ఇంతేకాక తనమాటలకు నవ్వని యభాగ్యుని నే-డ్పింపకగాని వదలఁడు రమాయి. ఈకారణముచేతప్ప ఎవ్వ-రును రమాయి హాస్యములను విని నవ్వరు. అనాదిగా నవ్వు-చున్నహాస్యములే అవి? భయమువలన కొందఱు, కర్తవ్య-పాలనమునకై కొందఱు—రాజుగారు మొదలు ద్వారపాలకుని వఱకు, అందఱును రమాయిమాటలకు నవ్వుచుందురు.

"సంగతు లేమి రమాయ్?" అని రాజుగా రడిగిరి.

రసికత కనపఱుపవలెనని రమాయి అర్థముచేసికొని "సేనాపతిగారియింటిలో దొంగలు పడ్డట్టు వింటిని," అని రమాయి ప్రారంభించెను.

ప్రాతిపురాణము మఱల విప్పి తన్నెగతాళి చేయఁబో-వుచున్నాఁడని ఫర్నాండెజ్‌కు బోధపడినది. రమాయి రసిక-తను జూచి సేనాపతి ఎంతభయపడుచుండునో రమాయి అంతగా నతనివిషయమైయే హాస్యమాడుచుండును. ఇదిచూచి

రాజుగారు మిక్కిలి యానందించుచుండురు. అందుచేత రమాయి వచ్చినతోడనే ఫర్నాండెజ్‌కు కబురుపంపి పిలిపించుచుండురు. రాజుగారి వినోదము నిచ్చువానిలో ముఖ్యమైనవి రెండుండెను. మొదటిది, గొట్టెపోతులపోట్లాట, రెండవది పర్నాండెజ్ దొరగారిని పిలిపించి ఆపోట్లాట జరుగుచున్నప్పుడు ఎదుటనిలబెట్టుట. ఉద్యోగములో ప్రవేశించినప్పటినుండి సేనాపతి దేహముపై బాణముల దెబ్బలవలన ఒక్కగీటైనను పడలేదు. కాని హాస్యపుగుండ్లదెబ్బలు ప్రతిదినమును ఏడ్పు తెప్పించుచుండెను. రమాయి రసికతలో చాలభాగము వదలకుండ నుదహరించుట సారస్యము వదలుకొనినవారికిగాని సాధ్యముకాదు.

"తరువాత?" అని ప్రశ్నించిరి రాజుగారు కండ్లు చికిలించుచు.

"మనవిచేయుచున్నాను మహాప్రభూ" (పర్నాండెజ్ కుడితినీరుండి తీసి మఱల తగిలించుచుండెను.) మూడు నాలుగురోజులనుండి సేనాపతిగారియింటికి దొంగలరాకపోకలు జరుగుచున్నవి. ఇంటియిల్లాలు దొరవారిని లేపవలెనని ఎంతోప్రయత్నము చేయుచున్నది. కాని దొరవారికి మెలకువ తెప్పించలేకున్నది.

రాజుగారు—"హుఁ హుఁ హుఁ హుఁ"

మంత్రి—"హూఁ హూఁ హూఁ హూఁ హూఁ"

సేనాపతి—"హిఁ హిఁ"

"తెల్లవాతినది, భార్య సాధింపు మతి సహింపలేక ఋణమాపణకోరుకొని దొరవారు "ఈరాత్రి ఏలాగుననైన దొంగను పట్టుకొనెదనని" భార్యతో అనిరి. రాత్రి రెండు-గంటలవేళప్పుడు దొంగ యింట ప్రవేశించెను. "ఇదిగో దొంగ వచ్చుచున్నాఁడు చూచితిరా?"అనెను గృహిణి."ఇంట దీపము వెలుఁగుచున్నది. ఆవెలుతురులో మనము దొంగ కగపడు-దుము. వాఁడు మనలను చూచినతోడనే పారిపోవును" అని దొరవారు ప్రత్యుత్తరమిచ్చి దొంగతో నిట్లనిరి—"దొంగా! నేఁడు బ్రతికిపోతివిరా, ఇంట దీపము వెలుఁగుచుండుటచే నీవు పాతిపోఁగలుగుదువు. రేపు వచ్చినయెడల చీఁకటిలో నేమిజ-రుగునో చూచెదవు రమ్ము."

రాజు—"హా హా హా హా!"

మంత్రి—"హూ హూ హూ హూ హూ!"

సేనాపతి—"హిఃఃః

నేనేమియుఁ జూడలేకున్నాను," అని యనిరి సేనాపతిగారు. భార్య చాలకోపగించినది. భర్త అంతకంటె కోపగించి, "నష్టమునకు నీవే కారణము, దీపము వెలిఁగించి తుపాకితీసికొని రావేల?" అని యనెను. ఇంతలో దొంగ తనపని తానుచేసికొని "అయ్యా నేను చాల అలసియున్నాను, నాకొక చిలుముగుడుగుడు వీల్చనిచ్చెదరా" అనెను. "అహా ఉండుము, గుడుగుడు సిద్ధముచేసి యిచ్చెదను, కాని నాదగ్గఱకు వచ్చినచో ఇదిగో ఇదిచూడుము ఈతుపాకితో నీతల యెగురును, జాగ్రత్త" అని సేనాపతి దొంగను పెద్దగర్జనతో బెదరించెను. గుడుగుడు వీల్చినతరువాత దొంగ "స్వామీ కన్నుమువేయుగునపము ఎంతవెదకినను కనబడకున్నది, మీరు దీపము వెలిఁగించినయెడల నాకును మేలగును" అని యనెను. గాడిద భయపడుచున్నాఁడు, దగ్గఱకు రావలదు, జాగ్రత్త" అని కేకవేసి దొరగారు దీపము వెలిఁగించిరి. దొంగ సావకాశముగ పామానులు మూటగట్టుకొని నిర్భయముగ బయటకు వెడలెను. "గాడిద చాల భయపడెను," అని దొరగారు భార్యతో ననిరి.

రాజు మంత్రులు నవ్వాపుకొనలేకున్నారు. ఫర్నాండిజ్ బలవంతమున నవ్వు లెచ్చుకొని మధ్యమధ్య, 'హిహి' అనుచు బయటకు వెడల ప్రయత్నించెను.

రాజు—"నేను మా అత్తవారియింటికి పోఁబోవుచున్నాను నీ వెఱుఁగుదువా?"

రమాయి—"అసారం ఖలు సంసారం సారం శ్వశుర-మందిరం" (నవ్వి—మొదట రాజుగారు, తరువాత మంత్రి, చివరకు సేనాపతి) "ఆమాట నిజమే. శ్వశురమందిరములో నుండునవన్నియు సారవంతములైనవి—అక్కడనుండు ఆహారము, ఆదరము—అన్నియు సారవంతములే, పాలలోనిమీగడ దొరకు నక్కడ, చేపలకూర తినునప్పుడు చేపతలలు ప్రాప్తించును. అక్కడ దొఱకు నన్నివస్తువులును సారవంతములే (నిట్టూర్పు విడుచుచు) నిస్సారమైనది భార్యమాత్రమే!

"అదియేమి నీ అర్ధాంగి—" అని నవ్వుచు ననుచుండ, రమాయి చేతులుజోడించి జబాబు మొదలుపెట్టెను—"ఆమె నర్ధాంగి యనకూడదు మహారాజా మూఁడుజన్మములపాటు తపస్సుచేసినచో నేను ఆమె యర్ధాంగుఁడ నోదునేమోగాని, నావంటి అర్ధాంగు లేడుగురు కలసిరైనను ఆమెకు సమానము-కాలేము!" (యథావిధి నందఱును నవ్వసాగిరి) ఆహాస్యము-లోని రస మందఱకును బోధపడినదిగాని మంత్రిగారికి మాత్ర-మవగాహనము కాలేదు. అందువలన మంత్రిగారు నలుగురి-కంటె అధికముగ నవ్వవలసివచ్చినది.

రాజు—"మీయింటి యిల్లాలు మహాశాంతస్వభావ-ముగలది యనియు, ఇంటిపనియం దాసక్తిగలది యనియు, నేను వినుచున్నాను!"

రమాయి—"దానివలన ప్రయోజనమేమి మహారాజా! మాయింట నన్నిరకముల చెత్తకు స్థలమున్నది. నాకుమా-

త్రము లేదు. ప్రతిదినమును ప్రాతఃకాలమున నామె యూడ్చిన యూడ్పువలన నేను మహారాజువారి ద్వారముదగ్గఱ వచ్చి పడుచుందును."

ఈసందర్భమున రమాయి భార్య విషయమై కొంత చెప్పవలసియున్నది. ఆమె అతికృశాంగి, రోజుకురోజు మఱింత సన్ననై పోవుచున్నది. రమాయి ఇంటికి వచ్చుసరి కామె యతనికంటి కగపడకుండ నేదో ఒకమూలను దాఁగొనుచుండును. రమాయి రాజసభయందు పండ్లిగిలించువిధము వేఱు. ఇంటికి వచ్చినతరువాత ఇగిలించువిధము వేఱు. గృహిణి యథార్థస్వరూపము వర్ణించిన మనమనస్సులలో హాస్యరస ముదయించుటకుమాఱుగ దుఃఖరస ముదయించును. కావుననే భర్తగారు రాజసభయం దామెను స్థూలకాయగను ఉగ్రచండిగను వర్ణించుచుండును. అది విని రాజును మంత్రియు నవ్వాపుకొనలేకుందురు.

నవ్వాగిన పిదప, "నీవుకూడ నాతో రావలసియుండును రమాయి, నేనాపతినికూడ తిసికొనిపోవుచున్నాను," అని రాజుగారనిరి.

రమాయి తనమీఁద మఱియొకమా ఱతనిశక్తిని ప్రయోగించునని నేనాపతి బోధపఱచుకొని కండ్లకు సులోచనములు తగిలించుకొనెను. చొక్కాకు గుండీలు తగిలించుటయు విప్పటయుఁ జేయుచుండెను

రమాయి—"ఉత్సవస్థానమునకు వచ్చుటకు సేనాపతి దొరగారికి నెట్టి అభ్యంతరమును నుండఁగూడదు, ఉత్సవస్థానము యుద్ధభూమికాదుగదా!"

గొప్ప నవ్వును తెప్పించుమాటలు రమాయి చెప్పఁబోవుచున్నాఁడని నమ్మి రాజును మంత్రియు మిగుల కుతూహలులై "యుద్ధమునకైన నసమ్మతియేల?" అని యడిగిరి.

"దొరగారిముక్కున రాత్రింబగళ్లు సులోచనము లంటియేయుండును. నిద్రపోవునపుడుగూడ దొరగారు అవి పెట్టుకొనియే యుందురు, లేనిచో స్పష్టముగా కలగనుటకూడ కష్టమవును. యుద్ధమునకుఁ బోయినయెడల గుండుదెబ్బను ఆద్దములు ముక్కలయి కండ్లు కన్నములగునేమో యని దొరగారు భయపడుచుందురు. అంతేకదా సేనాపతి మహాశయా?"

సేనాపతి కండ్లు చికిలించి "కాక మఱేమి కాఁగలదు?" అనుచు లేచి నిల్చుండి "మహారాజా! ఆజ్ఞనిండు నేనుపోయెద నిఁక" అని యనెను.

రాజు—"ప్రయాణమునకు సిద్ధముగా నుండుము; నా అనువదినాలుగుగడలయోడ సిద్ధపఱచి యుంచవలెను." మంత్రియు సేనాపతియును బయటికిపోయిరి.

రాజు—"గతపర్యాయము మాయత్తవారియింట పాడుచేసి పంపినారు, నీకంతయుఁ దెలిసియేయుండును రమాణి?"

రమాయి—"చిత్తము మహాప్రభూ, మహారాజువారికి తోఁక యొకటి తగిలించినారు,"

రాజుగారు నవ్విరి-నిజమే; నోటిలోనిపండ్లు మెఱుపువలె ఒక్కపర్యాయము మెఱయుటయు నిజమే, కాని మనస్సునమాత్రము ఘోరాంధకారమువంటి మేఘు మావరించినది. ఆవృత్తాంతము రమాయికిఁ దెలిసినదని వినుటవలన రాజుగారికి సంతోషము కలుగలేదు. ఇంకెవతేకిఁ దెలిసినను రాజుగారికి ఇంతవిచార ముండకపోవును. రాజుగారు తదేకదీక్షగా గుడుగుడు వీల్వ నారంభించిరి.

రమాయి—"తమ బావమరదులలో నొకడువచ్చి నాతో నిట్లనెను, మహారాజా, 'పడకగదిలో ప్రవేశించుపరికి మీ మహారాజుగారికి తోఁకయు ఉన్నదని బయలుపడినది. అయన నిజముగా రామచంద్రుఁడో, రామదాసుఁడో నీవు చెప్పఁగలవా? మును పెన్నఁడును నిట్టిసంగతి నేను వినలేదే!" "నేను దానికి తత్క్షణమే ప్రత్యుత్తర మిచ్చితిని" మును పెట్లు వినఁగలిగియుందురు, అది పూర్వమునుండియున్న వస్తువుకాదు. వివాహమునకై మీదేశమునకువచ్చి 'యస్మిన్ దేశే యదాచారం'గనుక మీయాచారము నవలంబించిరి—"ఏదేశమునను న్న యాదేశాచారముల నవలంభింపవలెనుకదా!"

జబాబు విని రాజుగా రమితానందమును బొందిరి.

రమాయివలన తనసుఖమే కాక తనపూర్వులముఖములు కూడ నుల్లాసముచే వికాసముపొందినవనియు ప్రతాపాదిత్యుని-

లోనుండు ఆదిత్యుఁడు శాశ్వతముగా రాహుగ్రస్తుఁడాయె సనియు రాజుగారికి తోచినది. యుద్ధమనిన నెట్లుండునో రాజుగారెన్నఁడును జూచియుండలేదు, ఇట్టి చిన్న చిన్న ఘటనలనే యుద్ధమని యూహించి సంతోషించుచుందురు. ఈనాఁటివఱకు తనకు జరిగినఘోరావమానము తలఁపునకు వచ్చునప్పుడెల్ల రాజుగారు చావుఁగోరుచుండిరి, కాని నేఁడుమాత్రము రమాయియు సేనాపతియు యుద్ధమునందు జయముపొంది వచ్చిరా యనునంత యానందమును పొందిరి. వినను రాజుగారి మనస్సుననుండి సిగ్గు పూర్తిగాఁ బోలేదు.

రాజు—"రమాయ్, ఈమాఱుకూడ మనము జయముపొంది రావలెను, మనకే జయముకలిగినచో నీ కీయుంగరము బహుమానముగ నిచ్చెదను.

రమాయి—"జయమునిషయమై మీకు సందేహమేల మహారాజా? తమరు రమాయిని అంతఃపురములోనికిఁ దీసికొనిపోఁగలిగినచో అత్తగారిచే నాలుగు చెఱువులనీళ్లు త్రాగింపనిదే అతఁడు విడిచిపెట్టఁడు."

రాజు—"ఆవిషయమై అంత యాలోచనయేల? నిన్నంతఃపురములోనికి అతిసులభముగ తీసికొనిపోఁగలను."

రమాయి—"తమ కసాధ్యమైన దేమున్నది?"

రాజుగారి నమ్మకముకూడ నదియే! తాను చేయలేనిదేమియుండఁగలదు? రాజుగారి యనుగతవర్గములోనివాఁడెవఁడైన వచ్చి 'మహారాజుగారికి జయమగుగాక' యనుచుఁ

'దాసుని ప్రార్థన నెఱవేర్పుము మహాప్రభూ' అనినచో ఆమహా మహిమాన్వితుఁడైన రామచంద్రరాయలుకూడ ఆప్రార్థన నంగీకరించి అట్లేయాఁగాక అని యనుచుండును. తాను చేయ-లేనిపని యేదైన నుండఁగలదని యెవ్వరును ననుకొనఁగూడదు. ఇదియే రాజుగారికోరిక. తాను రమాయిని అంతఃపురము-లోనికి తీసికొనిపోవలెను; అక్కడ, రాజమహిషియైన తన-యత్తగారిని రమాయి యొగతాళిచేయవలెను, అప్పుడే తన-వేరు రామచంద్రరాయలు కాఁగలదు ఈగొప్పకార్యము నెరవేర్పలేనిచో తాను రాజయి యేమిప్రయోజనము?

చంద్రద్వీపాధిపతి యప్పుడు రామమోహనమాలును పిలిపించెను. రామమోహనుడు పరాక్రమమున భీమునివంటి-వాఁడు, సుమారు నాలుగుమూరలజేనెడుపొడవు, చక్కని కండలుపెరిగిన శరీరము. మోహను పెద్దరాజుగారి కాలము-నాఁటివాఁడు. రామచంద్రుఁడు చంటివాఁడుగా నున్నప్పుడతని నాడించుచుండెను. కోటలో నుండునంచలును రమాయిని చూచి జడియుచుందురు, రమాయిని జడిపింపఁగలవాఁడు, రామమోహనమాత్రమే లొక్కఁడే. మోహనునకు రమాయిని జూచిన పరమాసహ్యము. మోహనుఁడు తనను తృణీకరిం-చుచున్నాఁడనుమాట యనుకొనినంతమాత్రమున రమాయి సంకోచమువలన క్రుంగిపోవుచుండువాఁడు, మోహనునిఁ దప్పించుకొని పాఱిపోవుటకు నెట్టి యవకాశమున్నను వదలు-వాఁడుకాఁడు. రామమోహనుఁడు వచ్చి రాజుగారియొద్దట

నిలిచియుండెను. రాజుగారు తమతో నేబదిమంది యసుచరులను దీసికొనిపోవుచున్నారనియు మోహనుఁడు వారికి సర్దారుగా రావలెననియు మోహనునితోఁ జెప్పిరి.

రామమోహనుఁడు "చిత్తము మహాప్రభూ! రమాయి శాస్త్రు*గారుకూడ వచ్చెదరా?" పిల్లికండ్లను, హ్రస్వాకారమునుగల రమాయి శాస్త్రు ఒకమూలను అంటిపెట్టుకొని నిలిచియుండెను.

* 'శాస్త్రులువారు' 'పంతులుగారు' అని మనము పేరునకు కలుపునట్టుగా కలిపిన పదము.

ఎనిమిదవ పరిచ్ఛేదము.

యశోహరపుర రాజ ప్రాసాదమున సౌకరుచాకర్లకు నేడు పనితొందర విశేషముగా నున్నది. అల్లుఁడు వచ్చునని అనేక-విధములైన యేర్పాట్లు జరుగుచున్నది, భోజనపు సరాంజాములుకూడ జరుగుచున్నవి. చంద్రద్వీప రాజవంశము యశోహర పుర రాజవంశముతో సరిపోల్చి మాటాడుటకైనను దగినది కాదు. ఈవిషయములో రాణిమతముకూడ రాజుగారి మతము ననుసరించునదే ఐనను అల్లుఁడు వచ్చునుగదాయని రాణికి నేడు మహానందముగ నున్నది. ఉదయము లేచినది మొదలు రాణి విభకు తనచేతులతో తానే ముస్తాబుచేయుట మొదలు పెట్టినది—దానివలన విభకు చీకాకుగా నున్నది. ముస్తాబుతో సంబంధించిన చిన్నచిన్న విషయములోఁగూడ వృద్ధురాలైన తల్లిరుచి వేఱు యువతియైన కొమార్తె రుచి వేఱు. కాని విభయభిప్రాయములతో పనియేమున్నది, కొమార్తె కేది బాగుగనుండునో తల్లికే కొమార్తెకంటె బాగుగఁ దెలియును గదా! ఆకాశమురంగు గాజులు, మూఁడేసి తొడుగుకొనిన-యెడల తన తెల్లనిలేతచేతు లెంతయో చక్కగ కనఁబడు నని విభ యభిప్రాయము. తల్లి వానికి మాఱుగా చేతికి నెనిమిదిచొప్పున లావైన బంగారపుగాజులు తొడిగించి వజ్రములుతాపిన మోటుకంకణములుపెట్టి ఆచేతులను చూచి భరింపలేని యానందముతో అంతఃపురములోనుండు ముసలివాం-

ను, విభవరాణులను పిలిపించినది. తన చక్కని చిట్టిముఖ-
మునకు నత్తు ఎంతమాత్రము బాగుగనుండదని విభ యెఱుఁ-
గును బిననేమి, తల్లి ఒక పెద్దనత్తు తెచ్చి విభ ముక్కునఁ దగి-
ంచి యామె గడ్డమును క్రిందచేయినుంచి ఇటునుండి అటు,అటు-
నుండి ఇటు త్రిప్పుచు గర్వముతో కొమార్తెముఖము చూచు-
చుండెను. ఇదియంతయు సహించి ఊరకుండినవిభ, తల్లిపెట్టిన
గొప్ప అద్దమున చూచి సహించి ఊరకుండలేక, సురమకడకుఁ
బోయి తనకు నచ్చినట్లు సిగవేయించుకొనివచ్చినది. తల్లి కండ్లు
తత్క్షణమే దానిమీఁద పడినవి; ఇంత చక్కనినుస్తాబంతయు
కేవల మాసిగవలననే పాడైపోయినదని తల్లి యనుకొనినది.
విభ అందముగా నుండుట చూచి యీర్ష్యలేక సురను అంత
చక్కనికొప్పు నసహ్యముగాఁ జేసినదని నమ్మి రాణి విభకు
మెలకువ తెప్పించవలెనని సురను నీచస్వభావమును వర్ణింప
మొదలుపెట్టినది. చాలసేపు సురమను దిట్టినతరువాత రాణి
తనప్రయత్నము సఫలమైనదని కనిపెట్టి విభసిగను విప్పి తన
యిష్టప్రకారము కొప్పు పెట్టినది. ముక్కుననుండు నత్తు తలపై
నుండుకొప్పు, చేతులను నింపియుండుగాజులు, హృదయము
నింపుచుండు ఆనందము—వీనినన్నియు భరించుచు విభ
మిగుల యాందోళన పడుచుండెను. తనహృదయమును నింపి,
ఎంత నొక్కియుంచినను పైకి వచ్చుచుండు నాహ్లాద మిఁక
దాగియుండదని విభ తెలిసికొనినది. లోనుండి తొంగిచూచు-
చుండు మెఱుపా యనునట్లు మధ్యమధ్య విభముఖమున నది

వ్యక్తమగుచుండెను. ఇంటిగోడలు సహితము తన్నిగతాళి చేయుచున్న వా యనున ట్లా మెకుఁ దోఁచుచుండెను. యువరాజు, ఉదయాదిత్యుఁడు వచ్చి సిగ్గుతోను ఆనందముతోను నిండియున్న చెల్లెలిముఖము ముద్దుతోఁ జూచుచు నానందించెను; చెల్లెలి యానందమువలన కలిగినసంతోషమును భరింపలేక తనగదిలోనికిఁ బోయి నవ్వుచు నతిప్రేమతో సురమను ముద్దు పెట్టుకొనెను.

సురమ—"ఏమి జరిగినది?"

ఉదయాదిత్యుఁడు—"ఏమియు లేదు."

అంతలో వసంతరాయలు విభను చేయిపట్టుకొని బలవంతముగ లాగుకొని వచ్చి గదిలో నిలువఁబెట్టి "తాతా ఒక్కమాఱు, మామునలమ్మవైపు చూడుము; సురమా, మీమఱఁదలిముఖ మొక్కమాఱు చూడుము," అనెను. వసంతరాయలు ఆనందపరవశుఁడై నవ్వాపుకొనలేక దేవమంతయు వణఁకునట్లు నవ్వుచువిభముఖముచూచి,"నీకానందముగ నున్నయెడల మనసార ఒక్కమాఱు నవ్వుము తల్లీ చూడవలెనని యున్నది—" అని యనెను.

"ముసలివాఁడ నయిపోతిని, వయస్సు మరలిపోయినది. అట్లుకాకుండిన నీముఖము చూచుచు నిక్కడనే పడియుండి, ఇక్కడనే చచ్చియుందును — ముసలివాఁడ నైపోతి! మరణించువయస్సు దాటిపోయినది. యౌవనమున నుండినచో

ప్రతిక్షణము చావగలిగియుండును, ఇప్పుడు రోగమేదైన రానిదే చావు ప్రాప్తింపదు.

అట్లని యాదరించి తీసికొనివచ్చుట కెవరు వెళ్లినారని బావమఱఁది ప్రతాపాదిత్యుని అడిగెను. "ఏమో" అన్నారు మహారాజావారు. "దారివెంట దీపములు తప్పక వెలిఁగింపింపవలెను" అన్నాఁడు బావమఱఁది. "తప్పక వెలిఁగింపవలెను, అనుదానికి అర్థము లేదు," అనిరి రాజావారు, కండ్లు పెద్దవిచేయుచు బావమఱఁది సంకోచముతో, "సహాబత్ ఏర్పాటు చేయనక్కరలేదా?" అని యడిగిరి. "ఆవిషయముల గుఱించి మీరాలోచింపనవసరము లేదు," అనిరి రాజుగారు—బాజాభజంత్రీలు వాయించి అల్లుని నింటికిదీసికొనివచ్చుట ప్రతాపాదిత్యునిపని కాదు—అది అపలుసంగతి.

మామగారు తన్ను మనఃపూర్వకముగా అవమానపరచుచున్నారని నమ్ముటవలన రాచుచంద్రరాయలలో కోపము, పౌరుషము ఉదయించినవి. ఇంతకుఁ బూర్వము రెండుమాఱులును అల్లుని సన్మానించి తీసికొనిరమ్మని ప్రతాపాదిత్యుఁడు తనరాజధానికి కొంతదూరమున నున్న 'చకదిహి' యను గ్రామమువఱకు తనమనుష్యులను పంపియుండెను. ఈ మాతాగ్రామము ఘాఁటి రెండుకోసు లివతలనున్న "వామనహాటీ" యను స్థలమునకు వచ్చువఱకు దివానుగారు రామచంద్రుని కలియలేదు, సన్మానించుటకు వచ్చిన దివానుగారితో

నిమ్నూటయేఁబదిమంది మనుష్యులుమాత్ర ముండిరి. యశో-హరపురమంతయు వట్టిపోయినదా? ఎంత వెదకినను అంత-కంటె నధికముగ మనుష్యులు దొఱకలేదేమో! అల్లుని నెక్కించి తీసికొనివెళ్లుటకు వచ్చిన ఏనుఁగుకంటె స్థూలకాయుఁడైన దివా నేభారీ విగ్రహమని నిశ్చయించి రమాయి దివానుతో, "ఈ-ఏనుఁగు మీకనిష్టబ్రాత గాఁబోలు" అని యనెను. దివాను చాల మంచివాఁడు, ప్రశ్న విని ఆశ్చర్యపడి "లేదు అది ఏనుఁగు." అని ప్రత్యుత్తరమిచ్చెను.

"మీమంత్రిఏనుక్కుచుండు ఏనుఁగు ఇంతకంటె చాల పెద్దది," అని కోపముతో సెలవిచ్చిరి రామచంద్రరాయలు వారు.

దివాను—"యేనుఁగులన్నిటిని రాజ్యకార్యముల మహారాజావారు పంపినారు. మిగిలియున్నది ఇదిమాత్రమే

తన్నవమానపఱచుటకే ఏనుఁగులను దూరదేశము పంపించియుండురు. మామగారు అని రామచంద్రుఁడూహిం-చెను—అదికాక వేఱుకారణ మేమియుండఁగలదు. రాజాధి రాజగు రామచంద్రరాయలు ముఖ మెఱ్ఱగచేసి, "ప్రతాపా-దిత్యరాయలకంటె నే నేవిషయమున చిన్న?" అని యడిగెను.

రమాయి—"వయస్సున మీరు చిన్న, సంబంధమును-బట్టిచూచిన మీరు చిన్న, మఱేదేనినిబట్టి చూచినను మీరు,

చిన్న కారు,—వారికొమార్తెను మీరు వివాహమాడితిరి కనుకనే..."

రామమోహనుఁడు సమీపముననే నిలిచియుండెను. వా డడి విని సహించి ఊరుకుండలేక, "అనవసరముగ మాటలాడుట మీ కభ్యాసమైపోయినది, మా రాణియమ్మగారి విషయమై మీ రేమియు ననగూడదు ఆమాట కొంచెము జ్ఞప్తియుంచుకొనుఁడు." అని కోపముతో పలికెను.

ప్రతాపాదిత్యుని సూచించుచు రమాయి ఇట్లనసాగెను—"నే నిట్టియాదిత్యుల ననేకులను చూచియున్నాను. ఇట్టి యాదిత్యుని చంకను నొక్కఁగలవాఁడు రామచంద్రునిదాసులలో లేకపోలేదు. అది మహారాజువారెఱుఁగని విషయము కాదు."

రాజుగారు నోటికి అడ్డుపెట్టుకొని నవ్వసాగిరి. రామమోహనుఁడప్పుడు మెల్లఁగ నడుగులువేసికొని రాజుగారియెదుటకు వచ్చి, "ఈబాపనవాఁడు మీమామగారివిషయమై నోటికి వచ్చినదంతయు కూయుచున్నాఁడు, అదిచూచి సహించి ఊరకుండుట నాకు సాధ్యముకానిపని. మీయాజ్ఞయైనచో ఈక్షణమే అతని నోరుమూసెదను," అని యనెను.

రాజుగారు—"ఓర్చు ఓర్చు రామమోహన్!"

రామచంద్రుఁడు నేఁడు అనేకములగు అత్యల్పవిషయములను గూర్చికూడ నాలోచించి ప్రతాపాదిత్యుఁడు తన్నవ-

మానపఱపవలెనని చాలకాలమునుండి ప్రయత్నించుచున్నాఁడని నిశ్చయించెను. ఈనమ్మకము తనగర్వమును మఱింత అధికముచేసినది, తానెంతవాఁడో చాటగలయాకారము ప్రతాపాదిత్యునియెదుట ధరించియుండవలెనని అతఁడు నిశ్చయించుకొనెను.

రామచంద్రరాయలు ప్రతాపాదిత్యుని చూచుటకు వచ్చుసరికి ప్రతాపాదిత్యుఁడు మంత్రులతో కలసి సభచేయుచుండెను. ప్రతాపాదిత్యుఁడు కనఁబడినతోడనే అల్లుఁడాయనకడకుపోయి ఆయనకు ప్రణామమొసరించెను.

ప్రతాపుఁడు కొంచెమైనను సంతోషముగాని చీకాకుగాని కనపఱపక "క్షేమమా?" అని అతి నిశ్చలభావముతో నడిగెను.

'చిత్త'మని రామచంద్రుఁడు మృదుస్వరముతో ప్రత్యుత్తరమిచ్చెను.

ప్రతాపాదిత్యుఁడు మంత్రివైపు చూచుచు, "భాంగామాఢీ పరగణాతహసీల్‌దారుపై వచ్చిన ఫిర్యాదును గుఱించి ఏమిచేసితివి?" అని యనెను.

మంత్రి పెద్దకాగిత మొకటి పైకితీసి రాజావారిచేతికిచ్చెను. రాజవారది చదువ నారంభించిరి. చదువుచు చదువుచు ముఖమును కొంచెమెత్తి "గతసంవత్సరమునకువలె

ఈయేఁటకూడ మీవైపు వరదలు రాలేదుకదా?" అని అల్లుని ప్రశ్నించిరి.

రామచంద్రుఁడు—"చిత్తము లేదు. ఆశ్వీయుజమాసమున నొకమాఱు—"

ప్రతాపాదిత్యుఁడు—"దీని నిక లొకటి ఉంచితివా, మంత్రీ?" అని మంత్రితో ననుచు మంత్రివ్రాసినది చదువుచుండెను. చదువుట పూర్తియైన పిదప "అంతఃపురములోనికి వెళ్లుము బాబూ," అని అల్లునితో ననెను.

రామచంద్రుఁడు నెమ్మదిగ లేచెను, మామగారికి తనకంటె నేది విలువగలవస్తువో పోల్చుకొనెను.

తొమ్మిదవ పరిచ్ఛేదము

రామమోహనుఁ డంతఃపురములోనికి వచ్చి, "విభను నమస్కరించి, "అమ్మా! నిన్ను చూడవలెనను నాశతో వచ్చితిని," అనిచెప్పినప్పుడు విభమనస్సున నెంతయో ఆనంద ముదయించినది, మోహనునియెడల ఆమె కెంతయో ప్రేమ! నానావిధములగు పనులనడుమ సందుచేసుకొని మోహనుఁడు విభను చూచి పోదమని అప్పుడప్పుడు వచ్చుచుండెను. ఎట్టియావశ్యకత లేకున్నను, తనయవకాశమునుబట్టి, విభను చూడవలెననియే కేవలము వచ్చిపోవుచుండువాఁడు. రామమోహను నెదుట విభ కేవిధమైన సిగ్గును లేదు. బలిష్ఠుఁడును, వృద్ధుఁడును, దీర్ఘకాయుఁడునైన మోహనుఁడు "అమ్మా" యనుచు వచ్చి యెదుట నిలిచియున్నప్పుడు వానిలో నుదయించునది అలంకారరహితమగు సరళానురాగము. విభ కట్టి సమయములయందు తాను కేవలము చిన్నబాలిక యని అనిపించుచుండును. విభ రామమోహనుని "నీవింతకాలమువఱకు రాలేదేమి-మోహన్!" అని యడిగెను.

రామమోహనుఁడు— "కుపుత్రుఁ డుండవచ్చునుగాని కుమాత యనువస్తు వుండదుకదా అమ్మా! అమ్మ నన్ను పిలువనంతకాలము వెళ్లనని నాలో నే ననుకొంటిని— ఎంతకాలమునకు నేను మాయమ్మ మనస్సునకు వత్తునో చూడవలెనని

నిశ్చయించుకొంటిని—అయిననేమి, ఎన్నటికిని అమ్మకు నా-మాట జ్ఞప్తికి రాలేదు!"

విభ గొప్పచిక్కులో పడినది. తాను కబురుపంపకుండుటకు కారణము స్పష్టముగ చెప్పలేక పోయినది. కాని కబురు పంపకుండుట మఱచిపోవుట అనువాదములో పొరపాటున్న-దనిమాత్రము తెలిసికొనినది. అయినను అది పొరపాటెట్లో మోహానునకు బోధపఱుపలేకపోయినది.

విభ కంగారుపడుచున్నదని కనిపెట్టి రామమోహనుఁడు "లేదమ్మా రాకపోవుటకు నిజమైనకారణ మదికాదు— నాకు తీరినది కాదు. అందుచేత రాలేకపోతిని" అని యనెను.

విభ—"కూర్చుండుము మోహన్, కూర్చుండి మీ ఊరిమాటలు చెప్పుము."

కూర్చుండి రామమోహనుఁడు చంద్రద్వీపము వర్ణింప నారంభించెను. గడ్డము చేతిపై నానుకొని విభ తదేకధ్యాన-ముగ వినుచుండెను. ఆమాటలు విభమనస్సున నెట్టియూహ-లను పుట్టించుచుండెనో, ఆనాఁడు విభ ఆకాశమున నెన్నెన్ని-మేడలను, ప్రాసాదములను కట్టుచుండెనో చెప్పుట కెవరితరము! మోహా నిప్పుడు గతసంవత్సరపు వరదలమాట చెప్ప నారం-భించెను—తన ఇల్లు వాఁకిలి వరదలలో కొట్టుకొనిపోయినది; తనముసలితల్లిని వీఁపుపై కూర్చుండఁబెట్టి ఈదుకొనిపోయి దేవాలయశిఖరముపై కూర్చుండబెట్టెను, వారిద్దఱు నా-

రాత్రియంతయు నచ్చటనే గడపవలసివచ్చినది___విభ యీకథ మిగుల యాతురతతో వినుచుండ ఆమెలోనుండు చిట్టిగుండె దడదడ కొట్టుకొనసాగినది.

కథ పూర్తియైనతోడనే మోహనుఁడు రెండుజతలు గాజులు బయటికి తీసి "ఇవి నీకొఱకు తీసికొనివచ్చితిని, ఇవి నీవు తొడుగుకొనియుండ నాకు చూడవలెనని ఉన్నది." అని యనెను.

విభ తనచేతినున్న బంగారుగాజులలో నాల్గిటిని తీసి మోహనుతెచ్చినవానిని తొడుగుకొని నవ్వుచు తల్లియొద్దకుఁ బోయి, "అమ్మా మోహనుఁడు నీవిచ్చినగాజులు తీయించి ఈ-గాజులు తొడిగించెను," అని చెప్పెను.

తల్లి కోపపడక నవ్వుచు "మోహను నీకు ముస్తాబు చేయుచున్నాఁడా! అవి నీచేతికి ఎంతయో అందము నిచ్చు-చున్నవి" అనెను.

దీనివలన రామమోహనునకు ఉత్సాహమును, సంతో-షమును కలిగినవి. రాణి వానిని తీసికొనిపోయి తానే స్వయముగా దగ్గరనిల్చుండి వానిచే భోజనము చేయించినది.

మోహనుఁడు కడుపార భోజనముచేయుట చూచి రాణి మిగుల సంతసించి భోజనానంతరము "ఆ 'ఆగమని' లోని పాట పాడుము మోహన్ వినవలెనని యున్నది." అని యనెను.

మోహాను విభవైపు చూచుచు పాట పాడుచుండెను.

రామమోహానుని కనులనుండి నీటిధారలు పడుచుండెను, విభవైపు చూచుచు రాణికూడ కనులు తుడుచుకొనుచుండెను, ఆగమనిపాట వినుటవలన రాణికి తన 'విజయ' మాట జ్ఞాపకము వచ్చినది.

సాయంకాల మగుచున్నది, పురనారీగణముతో నంతఃపురము నిండుచున్నది. అల్లునిఁ జూచుటకును, తమతమసంబంధముల కుచితమగునట్లు అతనిని హాస్యమాడుటకును ఇరుగుపొరుగులవారు ఒక్కొక్కరుగ వచ్చుచున్నారు. ఆనందము, సిగ్గు, సంకోచము—ఇవియన్నియు కలసి "ఏమి కాఁబోవుచున్నదో" యను నొక అస్పష్టభావమును విభవనస్సున కల్పించుచున్నవి, ఆమె ముఖమును రక్తితో నింపినవి; కాళ్లుచేతులు చల్లనగుచున్న ట్లామె కనిపించినది. మనస్సున నున్నది సుఖమో కష్టమో ఆమెకే తెలియలేదు.

అల్లుఁడంతఃపురమున ప్రవేశించినతోడనే రమణీమణులతనిని నాలుగువైపులను ముట్టడించుట మొదలు పెట్టిరి. నవ్వువరదలై పరుగెత్తుచున్నది. నలుదిక్కులనుండియు హాస్యపుమాటలు కోకిలస్వరములతో వచ్చి తగులుచున్నవి, మృణాళహస్తములు మొట్టికాయలు పెట్టుచున్నవి, పుష్పములవంటి వ్రేళ్లచివరనుండు గోళ్లతనిని గిల్లుచున్నవి. రామచంద్రుఁడు ఏమియుచేయలేక ఇటునటుచూచుచు నిలిచియున్న సమయ-

మునసడిమివయస్సునసుండు స్త్రీయొకతె అతనిపక్షమయి దగ్గఱకు వచ్చినిలిచినది. ఈమె నోటివెంట వచ్చుమాటలకు మార్దవము తక్కువ, అవి యంతకంతకు మోహైనవి. చిట్టచివర కామె యొవ్వరును వినరానిమాటలుకూడ పలుకుట ప్రారంభించినది, పుర స్త్రీలనోళ్లుమూసికొనిపోయినవి. 'థాకో దీదీ'*మతి నోరు తెఱవలేక పోయినది, విమల దీదీ నోరుమూసికొని బయటికి వెళ్లిపోయినది. 'మాలతి' తల్లిమాత్రము జోరైన మాటలు నాలుగు వినిపించుచున్నది. ఆమధ్యను గట్టిగాకేకలు వేయుచు "నీముఖమునసుండునది నోరుకాదే, చీపురు," అన్నదిఆక్రోత్తగా వచ్చిన యాడుది. "నీముఖము పెంటకుప్పకంటెతక్కువైనదే, చీపురుతో నెంత తుడిచినను శుభ్రముకాదు" అని యనుచు గదిలోనుండి పైకి వెళ్లినది మాలతితల్లి. ఈవిధమున, ఒక్కొక్కరుగ, గదివిడిచి అందఱును బయటికిపోయిరి, రామచంద్ర రాయలునకు కొంతవిరామము దొరకినది.

అప్పు డాక్రోత్తగా వచ్చినయామె రాణిగదిలోనికి పోయెను. రాణి యప్పుడు దాసివాండ్రనందఱిని నొక్కచోట కూర్చుండబెట్టి వారికి విందుచేయుచుండెను, రామమోహనుఁడుకూడ నొకమూలను కూర్చుండి భోజనముచేయుచుండెను. ఈమె రాణియొద్దకు పోయి, "ఇదిగో రాణి యిక్కడ!" అన్నది ఈమాటలు రామమోహనుని చెపినిపడగానే వాఁడు ఉలికిపడిఅటువైపుచూచెను; తత్క్షణమే విస్తరివిడిచి పెద్దపులివలె

*దీదీ=అక్క.

సుతకి ఆశ్చర్యముగా వచ్చిన యాడుదానిపైఁబడి తన శక్తిసబల మంతయుఁ బ్రయోగించి తనచేతితోనామెచేతులను గట్టిగాపట్టు కొని, "మీరెవతో నేనెఱుఁగుదును రాకూర్," అనెను. అట్లనుచు ఆతలమీదనున్న ముసుగు నూడలాగెను-ముసుగులో నున్నది. వేఱెవ్వరునుకాదు రమాయి రాకూరుగారే! కోపముతలన రామమోహనుని దేహమున వణుకుపుట్టినది, తన మీఁదనుండు కండువాపారవైచి రమాయిని అతిసులభముగా ఆకాశముపైకెత్తిపట్టుకొని, "నేఁడు నాచేతిలోనున్నది నీ చావు," అనుచు అతని రెండుమూఁడుమాఱులు ఇటునుండి అటు, అటునుండి ఇటు వడిగా త్రిప్పెను. రాణి అది చూచి మోహనునొద్దకు పరుగెత్తుకొనివచ్చి, "ఏమి మోహన్, ఏమి నీవుచేయుచున్నది?" అని గడిబిడపడుచు ననెను. రమాయి "శరణు శరణు బాబూ, బ్రహ్మహత్యచేయకుము, నన్ను క్షమింపుము," అని మిక్కిలి భయపడుచు వేఁడుకొనెను. నాలుగు వైపులనుండి కేకలు లేచినవి. రామమోహనుఁడు రమాయిని క్రిందకు దించి కోపముతో వణుకుచు, "ఓరి యభాగ్యుఁడా, నీకు చచ్చుటకు వేఱుస్థల మేదియు దొరకలేదఁటరా, ఇక్కడికి వచ్చితివి?" అని యనెను.

"మహారాజావారు నన్నిక్కడికిపంపినారు," అని రమాయి యనెను. మోహనుఁ డది విని "ఏమంటివిరా, విశ్వాసఘాతకుఁడా! ఆమాట నీనోట మఱియొకతూరి వింటిని యనిన

నీముఖము ఆనేలపై రానెదను," అనుచు వానిదగ్గఱకు పోయి వానిపీఁక పట్టుకొనెను.

రమాయి యప్పుడు మిగుల భీతిఁజెంది కేకలువేయ-నారంభించెను. రామమోహనుఁడు రమాయిని తన కండు-వాతో కట్టిమూటవలె చేతులలోనుండి వ్రేలాడించుచు బయ-టకుఁ బోయెను.

ఈసంగతి ఇంతలో నాలుగువైపుల నల్లుకొనినది. అప్పటికి రాత్రి సదిపదునొకండు దాటినది. భావముఱిది వెల్లి ప్రతాపాదిత్యునితో నల్లుఁడు రమాయిని స్త్రీవేషముతో నంతఃపురములోనికిఁ దీసికొనిపోయెననియు, అక్కడ నావిదూ-షకుఁడు పురరమణులనేకాక రాణినిఁగూడ నెగతాళిచేయ నారంభించెననియుఁ జెప్పెను.

అది విని ప్రతాపాదిత్యుఁ డొక భయంకరరూపమును దాల్చెను. కోపముచే నతని దేహమంతయు వణక నారంభిం-చెను. కేసరములు పొడుచుకొని వచ్చుచున్న సింహమువలె లేచి పఱుపుపై కూర్చుండి 'లక్ష్మన్'* సరదారును పిలుచు-కొనిరమ్ము" అని కేకలువేయుచు దగ్గఱనున్న నౌకరతో ననెను. లక్ష్మణ్ సర్దార్‌తో "రామచంద్రరాయని నఱకి యతనితల నా కీరాత్రియే చూపవలెను," అని రాజాజ్ఞాపిం-చెను. లక్ష్మణ్‌సర్దార్ సలాముచేయుచు "చిత్తము మహా-

* లక్ష్మణ.

ప్రభూ!" అన్నాఁడు. బావమఱఁది రాజుగారికాళ్లు పట్టుకొని, "ఈమింపుఁడు మనోగారా అట్టిపనిచేయఁబోకుఁడు, విభమాట లొంచె మాలోచింపుఁడు" అనెను.

ప్రతాపుఁడు మొదటికంటె భయంకరముగ "నేటిరాత్రి రామచంద్రునితల నేను చూడవలెను." అన్నాఁడు దానికి జబాబుగా. బావమఱఁది రాజుకాళ్లు గట్టిగాపట్టుకొని "వారిద్దఱును అంతఃపురమున పండుకొనియున్నారు. ఈమింపుఁడు మనోరాజా ఈమింపుఁడూ!" అనెను. ప్రతాపాదిత్యుఁడు కొంతసేపేమియు ననక యూరక యుండి, "చూడుము లక్ష్మన్ ఉదయము రామచంద్రుఁడు అంతఃపురమునుండి బయటకు వచ్చుసమయమున అతనిని చంపవలెను—ఆపూచీ నీదే జ్ఞాపకముంచుకొనుము," అని యనెను. తాననుకొన్నదానికంటె కథ చాలదూరము వెళ్లినదని కనిపెట్టి బావమఱఁది విభ గదికడకు వచ్చితలుపుతట్టెను. దూరమున నడిరేయి నహబత్ వాగుచున్నది. ఆనిశ్శబ్దమున దూరమునుండి వచ్చుచున్న నహబత్ ధ్వని మెల్లగా వీచుచున్న దక్షిణవాయువు, చల్లగా కాయుచుండు వెన్నెల,—ఇవియన్నియు కలిసి నిద్రించుచున్నప్రాణులలో స్వప్నమును రేపుచున్నవి. తెఱచియున్న కిటికీలోనుండి వెన్నెల ప్రవేశించి విభ మంచముపైఁ బడుచున్నది, రామచంద్రరాయలు నిద్రించుచున్నాఁడు విభ చేతిపై తలనానుకొని ఏమో యాలోచించుచుఁ బటపుపైఁ గూర్చుండియున్నది. విభ ముఖము వెన్నెలవైపు త్రిప్పియున్నది. కనుల-

నుండి రెండుమూఁడు అశ్రుబిందువులు రాలినవి—తా ననుఁగొనిన శ్లేదియుఁనుజరుగ లేదని, అనుఁగొనుచున్న దేమో! లోపున దుఃఖము పుట్టుచున్నది గాఁబోలు! ఎంతకాలమునుండియో యెదురుచూచుచుండిన దినము వచ్చినదే!

పఱపుమీఁదఁ బరుండినది మొదలు రామచంద్రాయలు విభతో నొక్కమాటయైన నాడలేదు. ప్రతాపాదిత్యుఁడు తన్నవమానపఱచెను—తానెట్లు తిరిగి యతనినవమానపఱచఁగలఁడు?—విభను విడిచి వెళ్లిపోవుటవలననా? రామచంద్రుఁడటుప్రక్కకుఁ దిరిగి పరుండి విభతో నిట్లనవలెనని తలఁచుచుండెను—"నీవు యశోహారపురాధీశుఁడగు ప్రతాపాదిత్యుని కొమార్తెవు. చంద్రద్వీపాధిపతియగు రామచంద్రుని ప్రక్కనెట్లుండఁగలవు? నీనుతగినపదవి యిదికాదే!" ఇట్లనవలెనని నిశ్చయించుకొనెను, కాని ఆప్రక్కకు తిరిగినవాఁడు ఈప్రక్కకు తిరుగనేలేదు. అతని గొప్ప అతనిపౌరుషము—అంతయు విభమీఁదనేగదా! విభ నిద్రలేక కూర్చుండి ఆలోచించుచున్నది, ఒకతూరివెన్నెలవైపు ముఖము త్రిప్పుచున్నది, ఒకతూరి భర్త వైపుతిరుగుచున్నది, అగుండెలలో వణుకుపుట్టుచున్నది, లోపున నెంతయో బాధపుట్టుచున్నది—ఆమె ఉండియుండి పెద్దనిట్టూర్పు విడుచుచున్నది. రామచంద్రుని నిద్రకు హఠాత్తుగ భంగము కలిగినది, చూచుసరికి ప్రక్కను కూర్చుండియున్న విభ కన్నులనుండి నీరు కారుచున్నది. హఠాత్తుగ నిద్రనుండి లేచుటవలన, తత్క్షణమే తనయవమానము జ్ఞప్తికి రాలేదు,

మంచినిద్రవలన మనస్సు మొదటిస్వస్థతనుబొందినది; అందుచేరి-యున్న కోపమంతయు చెదరిపోయినది. అట్టిసందర్భమున అశ్రుధారలతో నిండియున్నవిభ కోమలముఖ మతనికంట-పడినది. అతనిమనస్సు కరిగినది, దయతో నిండినది. అప్పు డాయన విభచేయి పట్టుకొని, "ఏడ్చుచున్నావేల విభా?" అని యడిగెను. విభ ఏమియు జబాబు చెప్పలేక తడబడుచుండెను. విభకంటి కేమియు నగపడలేదు. విభ మాటాడక పరుండఁ బడిపోయెను. రామచంద్రుఁడప్పుడు లేచి విభతలను మెల్లగ తనయొడిలోఁ బెట్టుకొని ఆమె కనులను తుడువసాగెను. అట్టి సమయమున ఎవరోవచ్చి తలుపుకొట్టిరి. "ఎవరది?" అన్నాఁడు రామచంద్రరాయలు. "తలుపు తీయవలెను తక్షణమే" అని జబాబు వచ్చినది బయటినుండి.

పదియవ పరిచ్ఛేదము.

రామచంద్రరాయలు పడకగది తలుపుతీసి బయటకు వచ్చెను. మహారాజుగారి బావమఱిది రమాపతి యతనిని జూచి "నీవు ఈఋణమే పాతిపోవలెను, ఒక్కఋణమైనను, ఆలస్యము చేయఁగూడదు." అనెను.

అర్ధరాత్రివేళ ఆకస్మాత్తుగా ఆమాట వినుటవలన రామచంద్రునికి మతిపోయినట్లైనది, ముఖము తెల్లఁబారిపోయినది, "ఏమి, ఏమి, జరిగినదేమి?" అని యడిగెను.

"జరిగినదంతయు నేనిప్పుడు చెప్పను, నీవుమాత్రము ఋణమైన నాలస్యముచేయక పాతిపోవలెను."

విభ మంచము దిగివచ్చి, "ఏమి జరిగినది మామా? ఏమి జరిగినది?" అని యడిగెను.

"అదియంతయు నిప్పుడు చెప్పిన లాభములేదమ్మా."

విభకు లోపునుండి వణుకుపుట్టినది. వసంతరాయలామెకు జ్ఞప్తివచ్చెనొకమాఱు. ఉదయాదిత్యుఁడు జ్ఞప్తికివచ్చెనొకమాఱు, "ఏమి జరిగినదో చెప్పవు మామా?" అని మఱియొకతూరి యడిగెను.

ఆప్రశ్నకేమియు నుత్తర మీయక రమాపతి రామచంద్రునితో "ఆలస్యము చేయక యిక్కడనుండి పాతిపోవునుపాయ మొకటి చూచుకొనుము" అని యనెను.

చేటాలున విభమనస్సున కొక భయంకరమగు యనుమానము తట్టెను, వెళ్లిపోఁబోవుచున్న మామగారి కడ్డపడి "మామా, నీకాళ్లు పట్టుకొనుచున్నాను, ఏమి జరిగినదో చెప్పవలెను," అని యన్నది.

రమాపతి భీతిఁజెంది నాలుగువైపులఁ జూచుచు, "కేకలు వేయకుమమ్మా, అంతయు నీతోఁజెప్పెద నూరకుండుము," అనెను.

కొంచెము కొంచెముగ రమాపతి జరిగినదంతయు విభతోఁ జెప్పెను. అది విని విభ బిగ్గరగ నేడ్వఁబోవుచుండుట, చూచి రమాపతి యామెనోటిని మూసి, "ఊరకుండుము తల్లీ, అంతయు మంటఁగలసిపోవును జాగ్రత్త" అనెను. విభ రుద్ధశ్వాసముతో నోరు బిగించుకొని యేడ్చుచు నక్కడనే చతికిలఁబడిపోయినది.

రామచంద్రరాయ లాశలేనివానివలె, "నే నిప్పు డేమి చేయఁగలను? పాఱిపోవుటకు దారేదియు లేదే!" అనుచు నచ్చటనే నిలువఁబడిపోయెను.

"ఈరాత్రి అన్నివైపులను పహారా చురుకుగా జరుగుచున్నది. నేను నాలుగుచోట్లను చూచి వచ్చెద, దారేదైనను ండునేమో!" అనుచు రమాపతి అచ్చటనుండి వెళ్లఁబోవుచుండ, విభ యాతనిఁబట్టుకొని "ఎక్కడికి వెళ్లెదవు మామా, నీవు మమ్ములను విడిచిపోవద్దు ఇక్కడనే యుండుము" అనెను.

"విభా, నీకు పిచ్చెత్తినది, నేనిక్కడ కూర్చుండుటవలన నెవ్వరికిని నెట్టిమేలును గలుగదు, నాలుగువైపులకును పోయి స్థితిగతులు చూచివచ్చుట దానికంటె మంచిది."

విభ బలవంతమున లేచి నిలిచినది. ఆమెకాళ్లు గజగజ వణకుచున్నవి, "మామా, నీవు మతికొంచెమునే పిక్కడనే యుండుము నే నొక్కమాఱు అన్నయ్యదగ్గరకుఁ బోయివచ్చెదను," అని యనుచు ఉదయాదిత్యునిగదిలోనికి వెళ్లినది.

క్షీణచంద్రుఁడప్పుడే అస్తమించుచున్నాఁడు, అంధకార మన్నివైపులను గ్రమ్ముకొని వచ్చుచున్నది. ఎటువైపునను చప్పుడు లేదు. రామచంద్రరాయలు గడపపై నిలువఁబడి చూచుచున్నాఁడు—రాజాంతఃపురమున నుండు రెండువరుసలగదులలో నొకదానితలుపైనను దెఱచియుండలేదు, అందఱును నిస్సంశయచిత్తములతో నిద్రించుచున్నారు. ఎదుటనుండు అంగణమున ప్రక్కలనుండు ప్రహరిగోడలనీడ పడుచున్నది, ఒక్కప్రక్కనుమాత్రము వెన్నెలకొంచెమింకను మిగిలియుండెను. అదికూడ క్రమముగా నడిచి పోవుచున్నది. అంధకారము ఒక్కొక్కయడుగువేయుచు సమస్తపృథ్వినిని ఆక్రమించుచున్నది, దూరమున కొబ్బరితోటలయందు వరుసలుతీరియున్న కొబ్బరచెట్లనడుమను జమకూడుచున్నది. క్రమక్రమముగాఁబడలినిదాకునంత దగ్గరకువచ్చుచున్నది. నలుప్రక్కల వ్యాపించియున్న యంధకారమధ్యమున నాకొఱకు కత్తియొకటి ఎక్కడ వేచియున్నను యుండవచ్చునుగదా

యని రామచంద్రుఁడనుకొనుచుండెను. వెనుకనా ముందునాఁ కుడివైపుననా ఎడమవైపుననా? అదిగో ఈమూలను! ఆమూలను ఏదో కదలుచున్నట్లున్నది. ఎవరైన ఆమూలలో నొకమూలను ముసుఁగువేసికొని కూర్చుండియుండలేదు కదా! నాగదిలో నెవరైన దాఁగొనియుండలేదుకదా! మంచముక్రింద నెవఁడైన నుండునేమో లేక గోడమూలను నక్కియున్నాఁడా! ఇదేరీతిని పలుపలువిధముల ననుకొనుటవలన రామచంద్రుని యొడలిని భయముచే పులకరింపు పుట్టుచున్నది, దేహమున చెమట క్రమ్ముచున్నది. మామ యేమైన చేయఁదలఁచుకొని ఈక్కడకు వచ్చెనా యని అతనికి భయమువేసిన దొకమాఱు, కొంచెము ముందునకుఁ బోయి నిలుచుండెను. గాలివలన దీపమారిపోయినది, మనుష్యుఁ డెవఁడో దీప మార్పి యుండును కాఁబోలు! గదిలో నెవఁడో ఉన్నాఁడు కాఁబోలు! అని తోఁచినది రామచంద్రునకు. రామచంద్రుఁడు రమాపతికి దగ్గఱగా వచ్చి యతనిమీఁదచేయివేసి, "బాబయ్యగారూ!" అన్నాఁడు. "ఏమి బాబూ?" అన్నాఁడు రమాపతి. విభ దగ్గఱనుండిన నెంతబాగుగనుండును అనిపించినది రామచంద్రునికి. రమాపతిపై నమ్మకము చాలదతనికి.

విభ అన్నదగ్గఱకు పోయి యేడ్చుచు నేలకూలినది, నోటివెంబడి మాటరాలేదు. సురమ యామెను లేవఁదీసి కూర్చుండఁబెట్టి "ఏమి జరిగినది విభా?" అని యడిగెను. విభ సురమను రెండుచేతులతో గట్టిగా కౌఁగిలించుకొని ఏడ్చు-

చుండెను. నోటితో నేమియుఁ జెప్పలేకపోయెను. ఉదయాదిత్యుఁడు ముద్దుగా విభతలపై చేయివేసి "ఏమి చెల్లీ, ఏమి జరిగినదమ్మా?" అని యడిగెను. అన్న చేతులను పట్టుకొని, నాతో కలిసిరమ్ము, నీకంతయు బోధపడునన్నయ్యా" అన్నది విభ.

ముగ్గురునుకలిసి విభగదిలోనికిఁ బోయిరి. అక్కడ చీఁకటిలో రామచంద్రుఁడు కూర్చుండియున్నాఁడు, రమాపతి నిలుచుండియున్నాఁడు. "జరిగిన దేమి మామా?" అని ఉదయాదిత్యుఁడు గాబరాపడుచు నడిగెను. రమాపతి సమస్తమును సవిస్తరముగఁ దెలియఁజేసెను. తనపెద్దకండ్లను మఱింతపెద్దవిచేసి సురమవైపు చూచుచునుదయాదిత్యుఁ డిట్లనెను—"నేనిప్పుడే నాన్నయొద్దకువెళ్లెదను. ఏమైనను, ఆపనిమాత్రము, నాన్నను చేయనీయను; ఎంతమాత్రము చేయనీయను."

సురమ—"మీరు బోవుటవలన లాభమేమి? అంతకంటె శాతయ్య సక్కడకు పంపుట మేలు, ఆయన యేమైన చేయఁగలుగవచ్చును!"

యువరాజు—"ఔ నది నిజమే!"

వసంతరాయ లప్పు డగాధనిద్రలో నుండెను. కళ్లు విప్పుసరికి నుదయాదిత్యుఁడు కనఁబడెను. తెల్ల వాఅవచ్చినదని యనుకొని వసంతరాయలు లలితరాగముపై పాట మొదలు పెట్టఁబోయెను.

"కొంపమునిఁగినది తాతయ్యా!" అన్నాఁడు, తాతయ్య పాట నాఁపుచు.

వసంతరాయలు పాట నిలిపి గాబరాపడుచు, "హాఁ! ఏమి? ఏమయినది తాతా, ఏమిప్రమాదము!" అని యడిగెను.

ఉదయాదిత్యుఁడు సమస్తమును తాతయ్యతోఁ జెప్పెను. వసంతరాయలు పఱపుమీఁద చతికిలపడెను, ఉదయాదిత్యుని ముఖమువైపు చూచుచు, "ఎన్నఁడైన నటువంటిది జరుగఁగలదా? అట్టిది సంభవమే? అని యనుచుండెను.

వసంతరాయలు ప్రతాపాదిత్యునియొద్దకు వెళ్లి "నిజమేనా నాయనా ప్రతాప్, అట్టి దెన్నఁడైన జరుగఁగలదా?" అని యడిగెను. ప్రతాపుఁడు అప్పటి కింకను శయనగృహమునకుఁ బోలేదు, సభామందిరమందే యుండెను. ఆజ్ఞయిచ్చినతరువాత లక్ష్మణ్ సరదారును కొంచెమాగుమని చెప్పవలెనని ప్రతాపునకు బుద్ధిపుట్టినది. కాని యాఁబోరిక యెంతలో పుట్టినదో అంతలోనే మాయమైపోయినది. రెండుమాటలవాఁడు కాఁడు ప్రతాపుఁడు, ఆజ్ఞయిచ్చిన నోటితోనే ఆయాజ్ఞ నాఁపుట ప్రతాపుఁడు చేయుపని కాదు—ఆజ్ఞలతో పరిహాసమా! కాని విభ మాట యేమి కాను? విభ విధవ యానే! కాని రామచంద్రుఁ డిచ్ఛాపూర్వకముగ కాలుచున్నమంటలోనికి దుమికి చచ్చిపోయినను విభ విధవ కావలసినదేకదా! రామచంద్రుఁడిప్పుడు చేసినదేమి?—ఇచ్ఛాపూర్వకముగ ప్రతాపునిరోషా-

స్నిలోని కుతీకెను, విభ విధవ యగుట దానిఫలస్వరూపమే; అది యతఁ డెట్లాపఁగలఁడు? ఇదియంతయు నింత స్పష్టముగా ప్రతాపునిమనస్సున నుదయింప లేకపోయినను, అప్పుడప్పుడు జరిగినదంతయు కండ్లకు స్పష్టముగఁ గనబడినట్లయి అతనిలో నొకవిధమైన అశాంతియు ఎప్పుడు తెల్ల వారునా యను-కోరికయు మాటిమాటికిఁ బుట్టుచుండెను. ప్రతాపుఁ డట్టి-యవస్థలలోనుండ వృద్ధవసంతరాయలు గడబడపడుచు గది-లోనికి వచ్చి ప్రతాపుని రెండుచేతులను పట్టుకొని, "నిజమే! నాయనా ప్రతాప్, అట్టి దెన్నఁడైన జరుగఁగలదా?" అని ప్రశ్నించెను.

ప్రతాపాదిత్యుఁడు రౌద్రుఁడగుచు, "ఏల జరగఁ-గూడదు?" అని యనెను.

వసంతరాయలు—"వాఁడు కుట్టువాఁడు, ముందు రాఁబోవునది తెలిసికొనలేనివాఁడు—అట్టివానిపై వెళ్లఁ-బుచ్చుఁదగినది కాదు నీక్రోధము"

ప్రతాపాదిత్యుఁడు—"కుట్టువాఁడా! మంటలో చేయి-పెట్టినయెడల చేయి కాలునని తెలిసికొనునటి యీమురా లేదా వానికి! కుట్టువాఁడు, పాపము! మూర్ఖులయెడల పండ్లిగి-లించుకొనుచు హాస్యములుచెప్పి పొట్టపోషించుకొనుచున్న దరిద్రగొట్టు మూర్ఖబ్రాహ్మణుని నొకనిని ఆడు వేషము వేయించి రాణితో నెగతాళిచేయవలెనని తీసికొనివచ్చుటకు తగిన-తెలివిగలవానికి అట్టితెలివివలన గలుగులాభనష్టములు తెలిసి-

కొనుబుద్ధి యేల కలుగలేదు ? బుద్ధి తలలో దూరుసరికి తల దేహమును విడిచి పాతిపోవును ; దుగ్ధకరమైన సంగతి ఇదియే !" ఇట్లు మాటలనుచున్నకొలఁది నతనిదేహమున మతింత వణకు పుట్టుచున్నది, అతనిప్రతిజ్ఞ మతింత దృఢపడుచున్నది, అతని యధీరత మతింత యధికమగుచున్నది.

"పాపము, వాఁడు వట్టికుట్టువాఁడు, ఏమియు నెఱుఁగని పసిబాలుఁడు !" అని తలయూఁచుచు అనుచుండెను వసంతరాయలు.

ప్రతాపాదిత్యుఁడు మఱి యోర్చియుండలేక ఇట్లనసాగెను— "యశోహరపురపురాయలవంశమునకు మానావమానములు దేనివలన కలుగునో ఆజ్ఞానము నీకున్నయెడల నీపండుతలపైని మొగలాయీపాదుషాల పగిడీపెట్టుకొని తిరుగుచుండఁగలిగియుందువా *బాబా ? పాదుషా ప్రసాదగర్వితుఁడవై నీవు తల మీఁదికెత్తి తిరుగుచుండుట చూచి నేను తలవాల్చుకొనవలసివచ్చుచున్నది. యవనులపాదములనుండు మట్టిని తిలకము చేసి నీవు నొసటఁ బెట్టుకొనుచున్నావు. ఆ యవనపాదధూళిమయమగు నీతలను ధూళిపాలుచేయవలెనని నాకు కోరికగానుండెను, కాని విధాత యడ్డుపడుటవలన అది నెఱవేఱలేదు. రాయలవంశమునకు నేఁడెంతయవమానము జరిగినదో నీవు గనుక పోల్చుకొన లేకుంటివి, నీవు గనుక

*పినతండ్రి.

మనవంశము నవమానపఱచినవానిని క్షమింపుమని యడుగు కొనుచున్నావు!"

"నాకిప్పుడు బోధపడినది ప్రతాపా!" అన్నాఁడు వసంతరాయలు. "నీవు కత్తి యెత్తితి వెప్పుడో అది యెవరో ఒకరిపైఁ బడియే తీరవలెను. దానికి గుఱియైన నేను ప్రక్కకు జరిగిపోవుటచేత నాకుమాఱుగా మఱియొకరు నీకు కావలసి వచ్చినది. నీమనస్సులో దయపుట్టక, నీక్రోధముఖ కెవరైన నాహారనుగ కావలసియుండిన, నన్నే ఆహారముగఁ దీసికొనుము. ఇదిగో నీపినతండ్రితల," అనుచు వసంతరాయలు తనతలను వాల్చెను. "నీకిది తృప్తినిచ్చుచో దీనిని తీసికొనుము కత్తిని తీసికొనిరమ్ము—ఈతలపై జుట్టులేదు, ఈముఖమున యౌవనము లేదు. యమునియొద్దనుండి నిమంత్రణపత్రము వచ్చియున్నది, దాని కనుగుణమైన ముస్తాబే ఇప్పు డాతలలో కనఁబడుచున్నది. (వసంతరాయలముఖమున చిఱునవ్వు కన బడుచున్నది) వీడైనను కానిమ్ము, కాని పాలుత్రాగుపసిబిడ్డ యగు మన విభ కంట నీరు—" ఇట్లనుచు వెక్కి వెక్కి వీడ్వ నారంభించెను. "నన్నాఖరుచేసి వేయుము ప్రతాపా, బ్రతికిన సుఖ మింకలేదు, విభ కంట నీరు చూడకముందే నన్ను చంపి వేయుము నాయనా!"

వసంతరాయ లిట్లనినతోడనే ప్రతాపాదిత్యుఁడు మెల్లఁగలేచి బయటకుఁ బోయెను, కథ అందఱకును తెలిసి పోయినదని పోల్చుకొనెను. క్రిందికిఁ బోయి ప్రహరీవాండ్రను

పిలిపించి, కోటసంటియుండు కాలువలో పెద్దపెద్ద దూలముల నడ్డువేయుమని చెప్పెను—ఆకాలువలోనే యున్నది రామచంద్రుని యోడ. ఆరాత్రి అతిజాగ్రత్తగా నుండవలెననియు, కోటనుండి యెవ్వరినిఁగనూడ బయటకు పోనీయఁగనూడదనియు వాండ్రతోఁ జెప్పెను.

vaaradhionline.com

వసంతరాయ లంతఃపురములోనికి తిరిగివచ్చెను. విభ
తాతను చూచినతోడనే యేడ్వనారంభించెను. వసంతరాయలు
మరి, ఉదయునిచేతులు పట్టుకొని "తాతా నీవు దీని కేదైన
నుపాయము కనిపెట్టవలెను," అనుచు మఱి యాపుకొనలేక
ఏడ్వసాగెను. రామచంద్ర రాయలు గడిబిడిపడుచువణకుటకు
మొదలుపెట్టెను. ఉదయాదిత్యుఁడు కత్తి చేతఁబుచ్చుకొని
"మీరు నాతో కలిసి రండు," అనెను. అందఱును వెనుక
వచ్చుచుండుట జూచి ఉదయుఁడు, "విభా నీ విక్కడనే
యుండుమమ్మా, నీవు మాతో రావద్దు" అనెను. విభ వినలేదు,
రామచంద్రుఁడుకూడ, "విభను మనతో రానిమ్ము"అని అనెను.
పాదములెత్తి వ్రేళ్లపైనడచుచు అందఱును అతిభయముతో
నడచుచుండిరి, అన్నివైపులను చిట్టచీఁకటి. అంధకారగర్భము-
నుండి భయంకరమగునదేదో తనచేతులను చాచుచున్నదా
యనిపించుచుండెను. రామచంద్రుఁడు నాలుగువైపులను
జాగ్రత్తగాఁ జూచుచుండెను. రమాపతి జ్ఞప్తికివచ్చి ఆతనిపై
ననుమానించుచుండెను. అంతఃపురమునుండి బయ-
టకుఁ బోవుద్వారముకడకు వచ్చి చూచుసరికి ఆతలుపులు
మూసియున్నవి. "అన్నయ్యా, క్రిందికి పోవుద్వారము
తెఱచియుండునేమో, ఆటుపోయి చూదము," అని భయ-

ముతో వణకుచు నన్నది విభ. అందఱును అటువైపునకుపోవు మెట్లు దిగ వారంభించిరి; చీకటి; ఎంతకును తఱుగనట్లున్నవి మెట్లు. ఈమెట్లు దిగువారికి మఱల వానినెక్కుట కవసరముండదేమో యనిపించుచున్నది రామచంద్రునికి-ఇది వాసుకి నివసించు కన్నమునకు మార్గమా? పాతాళమునకు పోవు మెట్లా ఇవి? అనిపించుచున్నది. మెట్లు దిగి చూచుసరికి ఆద్వారముకూడ మూసియున్నది. అందఱును మరల నామెట్లనెక్కిరి. అంతఃపురముసుండి బయటికిఁ బోవుద్వారము లెన్నియున్నవో అన్నియును మూసియున్నవి. రెండుమూఁడుమారు లందఱును అక్కడనుండు ప్రతిద్వారమునొద్దకును బోయి పరీక్షించిరి ప్రతిద్వారమును మూసియున్నది.

బయటికిఁ బోవుటను దారి యేదియు లేదని తెలిసికొనఁగానే విభ కన్నీటిని తుడుచుకొనుచు భర్తను చేయిపట్టుకొని తన పడకగదిలోనికి తీసికొనిపోయినది, ధైర్యము వహించి ద్వారముకడ శీవిగా నిలుచుండి "నిన్నెవరీగదిలోనుండి బయటికి తీసికొనిపోఁగలరో చూచెదను. నీవెచ్చటకు పోయినను నేను నీయెదుటనే నిలిచియుండెదను, నన్నెవరాపఁగలరో చూచెదను," అని విభ దృఢస్వరముతో నన్నది. ఉదయుఁడు ద్వారముకడ నిలువఁబడి "నన్ను చంపనిదే గదిలో నెవ్వఁడును ప్రవేశింపలేఁడు," అనెను. సురమ ఏమియు మాటాడక భర్తప్రక్కనే నిలుచుండెను. తాతయ్య అందఱికంటె ముందుగ నిలుచుండెను, మామ మెల్లమెల్లగ వెళ్లి-

పోయెను కాని యీ ఏర్పాట్లవలన లాభమున్నదని తోచ లేదు రామచంద్రునకు. "ప్రతాపాదిత్యుడిట్టివాడుకదా, అతడు చేయలేనిదేమున్నది? ఉదయాదిత్యుడును విభయు నడ్డురాగలరనియాశ అంతగాలేదు. ఎట్లైన సీయింటినుండి బయటికిఁ బోయినఁ గాని బ్రతుకాస తక్కువే!" అని యనిపించిన దతనికి.

కొంచెముసేపుండి సురమ మృదుస్వరముతో ననెను, "మన మిక్కడ నిట్లు నిలబడుటవలన లాభములేదు. పైగా అపాయముకూడ కలుగవచ్చును. అడ్డుపెట్టినకొలఁది మీనాన్న గారిసంకల్పము దృఢమౌను—ఈ రాత్రియే కోటవదలి పాఱిపోవుసుపాయ మేదైన కనిపెట్టవలెను.

ఉదయాదిత్యుడు సురమవైపుచూచుచు నేదోయాలోచించుచుండెను. కొన్నినిమిషము లట్లుండి "ఔనది నిజమే! కనుక నేను వెళ్లి బలము ప్రయోగించి చూచెద"నని అనెను.

సమ్మతిని సూచించుచు దృఢముగా నిలఁబడి వెళ్లుమనినది సురమ.

ఉదయాదిత్యుడు తన యుత్తరీయము నచ్చట విసరివేసి వెళ్లిపోయెను. సురమ కొంతదూర మతనితో కలిసి వచ్చి ఏకాంతస్థాననునకు రాఁగానే ఉదయాదిత్యుని తన రెండుచేతులతోపట్టుకొని కౌఁగిలించుకొనెను. ఉదయాదిత్యుడు ముఖము వించి ఆమెను మనఃపూర్తిగ ముద్దుపెట్టుకొని చీఁకటిలోని

కంతర్ధానమాయెను. సురమ కండ్లు నీరుపెట్టుకొని తనపడక-గదిలోనికి వచ్చి చేతులు జోడించి ప్రారంభించినది—"నేనే పతివ్రత నైనచో నీవు నాభర్త నతని తండ్రిచేతులలో పడకుండ కాపాడుము తల్లీ! నిన్ను నమ్మియే నే నతని నిప్పుడు విపత్తులోనికి పంపితిని. నన్ను నీవు ముంచివేసినచో జగత్తున నెవ్వారును నిన్నింక నమ్మరు సుమా!" ఇట్లనుచు వెక్కి-వెక్కి ఏడ్వ నారంభించినది ఆచీఁకటిలోఁ గూర్చుండి సురమ యెన్నో-మాఱులు 'తల్లీ' 'తల్లీ' అనినది, కాని తల్లి కామెమాటలు వినఁబడనట్లున్నది. సురమ తనమనస్సులో తా నాతల్లికి పుష్పాంజలి నిచ్చినది. కాని "తల్లి యాపుష్పముల నంగీకరింపలేదని సురమకుతోఁచినది. "ఏమితల్లీ నేనేమిచేసితినే?" అని యేడ్చుచు ఆడిగినది సురమ, కాని తల్లి యిన్నుజవాబు సురమకు వినఁబడలేదు. నాలుగుదిక్కులను వ్యాపించియున్న గాఢాంధకారమున నాట్యముచేయుచున్న ప్రళయమూర్తియా యనునట్లు సురమకనుల కేదో కనఁబడుచుండెను. సురమ యచ్చట నొంటరిగ కూర్చుండి యుండలేక విభగదిలోనికి వచ్చి చేరుకొన్నది.

"తాత యింకను రాలేదు, ఏమయినదో కదా!" అని జడియుచు వసంతరాయ లనెను.

గోడకు చేరఁబడి నిల్చుండి "ఈశ్వరేచ్ఛ, యేమో-కదా!" అనుచుండెను సురమ.

రామచంద్రరాయలప్పుడు తనయింటి పురాతనభృత్యుఁడైన రామమోహానుని తనమనస్సులో తాను ధ్వంసము చేయుచుండెను. దీనియంతటికిని కారణము వాఁడే. కనుక తనకు చేతనైనన్నివిధముల తనమనస్సులో తాను వానిని శిక్షించుచుండెను. ఉండియుండి తెలివి తెచ్చుకొని, "వానిని శిక్షించు నవకాశము నాకు మఱి చిక్కఁదేమో!" అని యనుకొనుచుండెను.

ఉదయాదిత్యుఁడంతఃపురము దాఁటి వెళ్లిమూసియున్న తలుపులను గట్టిగా తన్ను చు—"ఎవఁడక్కడ?" అని కేక వేసెను.

"నేను మహాప్రభూ, సీతారాముఁడను," అని బయటనుండి వినఁబడెను.

తత్క్షణమే తలుపుతీయుమని యువరాజు దృఢస్వరముతో ననెను.

వాఁడు తత్క్షణమే తలుపు తెఱచెను. ఉదయాదిత్యుఁడు ద్వారముదాటి బయటికిఁబోవుట చూచి వాఁడు చేతులు జోడించి, "క్షమింపుఁడు మహాప్రభూ, నేటిరాత్రి యెవ్వరును అంతఃపురమునుండి బయటికి రాఁగూడదని యాజ్ఞయైనది!"

"సీవుకూడ నాపై కత్తిసేత్తఁ బూనుకొంటివా అట్లైన రమ్ము" అనుచు యువరాజు తనకత్తిని ఒఱనుండి బయటికిఁ దీసెను.

"లేదు మహాప్రభూ, తమపై కత్తియెత్తుటకు నాకు చేయిరాదు, నాప్రాణములను తమరు రెండుసార్లు కాపాడి యుంటిరి—అది నేనెన్నడును మఱవను"అనుచు యువరాజు పాదధూళి తీసి తలనద్దుకొన్నాడు సీతారాముడు.

"నీవు చేయఁబోవునదేదో త్వరగా చేయుము అక్కున వ్యవధిలేదు"

"తమరు రెండుమార్లు కాపాడినప్రాణమును తమరే నాశనముచేయకుండు.నాకత్తి తీసికొనుండు—ఇదిగో, నాకత్తి. న న్నాపాదమస్తకము బంధించి మీరు పొండు, లేనిచో నాబ్రతుకు మఱి యుండదు."

యువరాజు శస్త్రమును దీసికొని సీతారాముని కండువాతీసి దానితో వానిని గట్టిగాకట్టి తాను బయటికిఁ బోయెను. సీతారాముఁ డక్కడనే పడియుండెను. అక్కడికి దగ్గఱగనే ప్రహరీగోడవంటి గోడ యొకటి అడ్డుగ నున్నది. దాని కొక్కటే ద్వారము ఆద్వారము దాటిసయిడల నంతఃపురము దాటినట్లే. ఆతలుపులుకూడ మూసియుండుటచూచి యువరాజు వానిని తెఱవఁ బ్రయత్నముచేయక గుప్పున గోడపై నుఱికెను. ద్వారముపై చేరఁబడి హాయిగా నిద్రపోవుచున్న పహారావానిని జూచి యువరాజు జతిజాగ్రత్తగా గోడదిగి విద్యుద్వేగముతో వానిపైఁ బడెను. వానికత్తిని దూరముగాఁ బాఱవైచి ఏమియు బోధపఱచుకొనలేక కంగారుపడుచుండు ఆపహారావాని కాళ్లుచేతులను కట్టివేసెను. వాని

యొద్దనుండు తాళముచెవిని తీసికొని యువరా జాతలుపును తెఱచెను; అప్పటి కాపవారావానికి పూర్తిగా తెలివివచ్చి, "ఏమి తమరు చేయుచున్నది మహాప్రభూ" అనెను.

"అంతఃపురములోనికి పోవుతలుపులు తెఱచుచున్నాను."

"రేపు మహారాజుగారడిగిన నేనేమి చెప్పగలను?"

"యువరాజు బలము ప్రయోగించి మమ్ములనతిక్రమించి తలుపులు తెఱచెనని చెప్పుడు; అట్లైన మీకేమియు శిక్షకాదు.

అంతఃపురము వెడలివచ్చి యువరాజు రామచంద్రుని పరివార ముండుబసకు వచ్చెను. ఆబసలో నిప్పుడు రామమోహను రమాయిమాత్రమే పండుకొనియున్నారు, భోజనముకాగానే మిగిలినవారందఱును రామచంద్రుని పడవలోనికి వెళ్లిపోయిరి. యువరాజు మోహనునిపై మెల్లగ చేయివేసెను, మోహనుడు దిగ్గునలేచి నిల్చుండి గాబరాపడుచు "ఏమిది! యువరాజా!" అనెను. యువరాజు వానిని బయటకు తీసికొనిపోయి జరిగినదంతయు వానితోడ జెప్పెను.

మోహనుడు పగిడి చుట్టి లాఠీ చేతబుచ్చుకొని రోషముతో ముందిపడుచు "లక్ష్మన్ సర్దార్ ఎంతటివాడో నేనును చూచెదను, మారాజుగారిని తీసికొనివచ్చి నాకొప్పజెప్పుడు. ఈలాఠీతో నూరుమందిని పరుగెత్తింపగలను యువరాజా" అనెను.

"అది నిజమేగాని యశోహారప్రాసాదములో భటులు వందకంటె చాల నధికముందురు. బలము ప్రయోగించి నీవు చేయఁగలిగినది అంతగా లాభింపదు. వేఱుపాయ మేదైన చూడవలెను.

"అట్టిన మహారాజావారిని నాకడకు తోడ్కొని రండు. వారు నాయొద్ద నుండిన నేను నిశ్చింతుఁడ నై యేదైన యుపాయము నాలోచింపఁగలుగుదును." మోహానుఁ డిట్లనిన-తోడనే యువరా జంతఃపురములోనికిఁ బోయి రామచంద్రుని తీసికొనివచ్చెను. మిగిలినవా రందఱును రామచంద్రునితో వచ్చిరి.

రామమోహనుఁడు కంటఁబడగానే రామచంద్రుఁ డిట్లనెను—"నీవు నా కక్కఱలేదిక—పొగము పొమ్ము. నీవు చాలకాలమునుండి యున్నవాఁడవు—నిన్నంతకంటె శిక్షింపలేను, ప్రాణములతో మఱల మిమ్ము చేరుకొనఁగలిగిన నీముఖ మెన్నఁడును మఱి చూపకు—" కోపమువలన మాటాడలేకున్నాఁడు రామచంద్రుఁడు.

మోహనుఁడన్న నాతనికి నిజముగా ప్రేమయే, రామచంద్రుఁడు చంటివాఁడుగా నున్నప్పటినుండియుఁ మోహానుఁడతనికి సంరక్షణ చేయుచుండెను. చిన్నప్పుడు ముద్దుచేయుచు నతని నాడించుచుండెను.

మోహనుఁడు చేఁతులు జోడించి యనెను—"నన్ను పొమ్మనుటకు నీవెవరవు మహారాజా? నాకీ నౌకరీ యిచ్చినది

భగవంతుఁడు. యముఁడు నన్నీ లోకమునుండి తీసికొనిపో-
యినానాఁడే భగవంతుఁడునన్నీ యుద్యోగమునుండి తప్పించఁ-
గలఁడు. నీవుంచినను ఉంచకపోయినను నేను నీ నౌకరునే!"
ఇట్లనుచు మోహనుఁడు రామచంద్రుని యెదుటకు వచ్చి
నిలిచెను.

"మోహనా, ఏమియుపాయ మాలోచించితివి?" అని
యువరా జడిగెను. తమకృప యుండవలెనుగాని నాకుపా-
యము లేకపోలేదు—నాకుండునుపాయము ఈలాఁటిదే—
తల్లి మహాకాళిని నమ్మియున్న నాకిది చాలును!"

"ఆయుపాయ మెందుకును పనికివచ్చునది కాదు," అని
తలయాడించుచు "మీరాజాగారి ఓడ యొటువైపున నున్నది
చెప్పుము." అని యువరా జడిగెను.

"కోటకు దక్షిణపుదిక్కున కాలువలో."

"డాబా పైకెక్కిచూచి వృత్తము రండు" అనెను
యువరాజు.

హఠాత్తుగ నేదో యొకయూహ తట్ట మోహనుఁడు,
"బాగానాను మంచిమాట! అక్కడకు పోయి చూదము రండు"
అని యనెను.

అందఱును డాబామీఁదికి వెళ్లిరి. అడుగున కాలువ
కనఁబడుచున్నది, వారు నిలిచియున్న చోటునుండి సుమారు
దెబ్బదిమూర లుండును; అందులో నున్నది రామచంద్రుని

యలువదిగడల యోడ. రామచంద్రుని వీపునఁగట్టుకొని దాని-పై కుతీకెదనని మోహానుఁ డనెను.

వసంతరాయలు తడఁబడుచు మోహానునొద్దకు పరు-గెత్తి వానిని గట్టిగా పట్టుకొని "వద్దువద్దు నీవట్టి యసాధ్య మైన పని ఎన్నఁడును నూహింపకుము, దానివలన ప్రయోజన ముండదు," అనెను. విభ యులికిపడి భయముతో వణఁకుచు "ఏమిటి మోహన్ నీవనునది!" అన్నది; రామచంద్ర రాయలు, "అసాధ్యమైన దాపని" అన్నాఁడు.

ఉదయుఁడప్పుడు లోనికిఁ బోయి దళసరిపంచెలు,కండు-వాలు దొఱుకినవన్నియు తీసికొనివచ్చెను. వానిని నులిపి ఒక-దానిచివర నొకటి కట్టి పెద్దత్రాఁడొకటి తయారుచేసినాఁడు రామమోహానుఁడు. పడవయుండు వైపునకుఁబోయి అక్కడ-నుండు చిన్న స్తంభమువంటి ఎత్తుదిమ్మకొకదానికి ఆత్రాడును కట్టెను. ఆత్రాడు పడవనందుకొనలేమి. మీఁద కొంతదూరము వఱకుమాత్రము వచ్చినది. "మహారాజా,నీవు నావీఁపుమీఁద నెక్కి గట్టిగాపట్టుకొని కూర్చుండియుండుము. నేనుత్రాడు పట్టుకొని క్రిందికి జారెదను,"అన్నాఁడు మోహానుఁడు. రామ-చంద్రుఁ డడ్డుపెట్టలేదు.మోహానుఁ డప్పు డక్కడనుండువార-దఱకును ప్రణామముచేసి ఒక్కొక్కరి పాదధూళి తీసికొని రామచంద్రుని వీఁపుపై నెక్కించుకొనెను; రామచంద్రుఁడు గట్టిగా వానినిపట్టుకొనికూర్చుండి కండ్లుమూసికొనెను. రామ-మోహానుఁడు దిగుచు, విభవైపు తిరిగి, "నేను వెళ్లుచున్నా-

నమ్మా, నీబిడ్డఁడు బ్రతికియున్నంతకాలము నీవు భయపడకు మమ్మా," అనెను.

రామమోహనుఁడు త్రాడును గట్టిగా పట్టుకొని, మెల్లఁగ దిగుచుండెను. విభ స్తంభమునొద్దకు పోయి దానిని నొక్కి-పట్టుకొని నిలిచెను. వసంతరాయలు కండ్లుమూసికొని, వణకుచు, దుర్గానామస్మరణ చేయుచుండెను. మెల్లఁగా దిగిదిగి, మోహనుఁ డాత్రాడుచివరకు వచ్చెను. ఆత్రాటి-నప్పుడు నోటితో కఱచిపట్టి తనరెండుచేతులతో రామచం-ద్రుని వ్రేలాడవేసి మెల్లఁగా పడవమీఁదికి దించెను. అప్పుడు-తానుగూడ పడవపై నుఱికెను. రామచంద్రుఁడు పడవను చేరుకొనగానే విభ పెద్దనిట్టూర్పు విడిచి మూర్ఛిల్లెను. వసం-తరాయలు కండ్లువిప్పి, "ఏమయినది తాతా?" అని యడిగెను. మూర్ఛిల్లియున్న విభ నెంతో యాదరముతో నెత్తికొని ఉద-యుఁడంతఃపురములోనికి వెళ్లెను. సురమ యుదయుని చేయి-పట్టుకొని "ఇప్పుడు నీకేమానోకదా!" అని భయపడుచు నడి-గెను. "ఇప్పుడు నామాట నే ననుకొనుచుండలేదు" అనెను యువరాజు.

ఈవల పడవకొంతదూరము పోయి నిలిచిపోయినది, కాలువలో పెద్దపెద్ద గుగ్గిలపుదూలము లడ్డుగ పడియున్నవి. ఇంతలో పహరావారు పడవపాఱిపోవుట దూరమునుండి చూచి పడవపై రాళ్లురువ్వ నారంభించిరి. కాని ఒక్క-రా-యియైనను పడవకుఁ దగులలేదు. వాండ్రచేతులలో కత్తు-

న్నవి, తుపాకులు లేవు. వాండ్రలో నొకడు తుపాకి-తెచ్చుటకుఁ బరుగెత్తిపోయెను. వెదుకఁగా వెదుకఁగా తుపాకి యొకటి దొరకినదిగాని కాల్చుటకు చెకుముకి దొరక-లేదు. పహారావారు "ఓరే, మంచెక్కఁడరా? ఓరే గుండ్లెక్కఁడరా?" అనుచు ఒకరినొకరు అడుగుచుండ రామమోహనుఁడు రామచంద్రుని యితరానుచరులతోఁ గలిసి దూలములపై పడవనీడ్చి దాటించుకొని పోయెను. పహారావాండ్రు రామచంద్రుని వెంబడింపవలెనని తమలో నొకనిని పడవనొక-దానిని తెమ్మని పంపిరి. వీఁడు దారిలో 'హరి' దుకాణము-నొద్ద నొకచిలుము గుండాను పీల్చి పండుకొనియున్న రామశేం-కరును లేపి తనకు వాఁడీయవలసినబాకీమాట వానికి జ్ఞాపకము తెచ్చి పడవకై బయలుదేఁతెను, పడవ వచ్చినను లాభములే-దనునంతవేళ యైనతరుఁబాత పెద్దకేకలతోను పాటలతోను, పడవ వచ్చినది. ఆలస్యమగుట చూచి పడవకై వెళ్లినవారినం-దఱును దూషింప నారంభించిరి. "నన్ను గుట్టు మనుకొను-చున్నారా?" అని వాఁడు జబాబు చెప్పెను. ప్రతివాఁడును వానిని నోటికివచ్చిన తిట్లుతిట్టిరి; అందఱివంతును పూర్తి-యైనప్పటికి ఇఁక వెళ్లినను లాభముండదని వారికిఁ దోఁచినది. పడవతీసికొనివచ్చుటలో నింతయాలస్యమైనది నిజమే, గాని తిట్లుతిట్టుకొనుచు దానికి మూఁడంతలాలస్యముచేసిరి. రామ-చంద్రునిపడవ భైరవనది చేరినతోడనే ఫర్నాండిజ్ దొరగారి తుపాకి వేలించిరి. అప్పటికి తెల్లవాఱవచ్చినది, నిద్రిం-

చుచున్న ప్రతాపాదిత్యుఁడు తుపాకిశబ్దమువలన లేచి 'పహారా' 'పహారా' అన్నాఁడు. ఎవ్వరును రాలేదు, పహారావారందఱు నారాత్రియే పాతిపోయిరి. మొదటికంచె బిగ్గఱగా "పహారా!" అని కేకవేసెను ప్రతాపుఁడు.

గట్టిగాఁ బిలిచినను పహారావాఁడు రాకుండుట చూచి ప్రతాపుఁడు వెంటనే మంచము దిగి బయటికి వచ్చి "మంత్రీ" అని పిలిచెను. భృత్యుఁడొకఁడు పరుగెత్తిపోయి మంత్రిని దోడ్కొనివచ్చెను.

"పహారావా రేరీ మంత్రీ?"

"బయటిద్వారము వదలి రాత్రి అందఱును పాఱిపోయిరి," అన్నాఁడు మంత్రి. విషత్తువచ్చి మీఁదఁబడుచున్నదని మంత్రి కనిపెట్టి ప్రతాపాదిత్యునిప్రశ్నకు తిన్ననిజబొబు తత్క్షణమే చెప్పెను—జబొబు చెప్పుట కాలస్యముచేసినను, డొంకతిరుగుడుగా జబాబుచెప్పినను ప్రతాపుఁడు అగ్నిహోత్రుఁడై మండిపడును. "అంతఃపురద్వారముకొద్ద నుండువా రేమైరి మంత్రీ?" అని ప్రతాపుఁ డడిగెను.

మంత్రి—"వచ్చునప్పుడు దారిలో చూచితిని - వారి కాళ్లు చేతులు కట్టియున్నవి—వారు పడియున్నారు." రాత్రి జరిగినకథ యేమియు మంత్రి యెఱుఁగఁడు, కాని ఘోరమైనసంగతి యేదో జరిగినదని మాత్రము ఊహింపఁగలిగెను—ఆవిషయమై రాజుగారినే అప్పు డడుగుట అసంభవము.

"రామచంద్ర రాయ లెక్కఁడ? వసంత రాయ లెక్కఁడ? ఉదయాదిత్యుఁ డెక్కఁడ?" అని తొందరతొందరగా ప్రతాపుఁ డడిగెను.

"వారంతఃపురములోనే యున్నారని తలఁచెదను," అని మంత్రి మెల్లమెల్లఁగ ననెను.

ప్రతాపుఁడు చీకాకుపడుచు, "తలఁచుట నేనును చేయఁగలపనియే, నిన్నేల యడుగవలెను?—కాని తలఁచునదంతయు నెల్లప్పుడును నిజమగునా?" అనెను. మంత్రి మఱి నోరువిప్పక మెల్లఁగా బయటికిపోయెను, రమాపతి చెప్పఁగా రాత్రి జరిగినదంతయు తెలిసికొనెను. రామచంద్రరాయలు పాఱిపోయినాఁడని తెలియఁగానే మంత్రికి భయముపేసినది. బయటికిఁబోవుసరి కక్కడ మఱమువేసికొని కూర్చుండియున్న విదూషకుఁడు, రమాయి, మంత్రి కగపడి, "ఇదిగో జాంబవంతుఁడు?" అని మంత్రిని పలుకరించుచు పండ్లిగిలించెను. వానినవ్వులో కనఁబడునది పండ్లుమాత్రమే, ఆపండ్లముఖమును చూచి రామచంద్రుని సభాసదులు భయపడుచుండలేదు, వారు దానికే రసికత యనుచున్నారు. ఆవిదూషకుని యభినందనము విని మంత్రి యేమియు ననలేదు, వానివైపు చూడనైనను చూడక తననౌకరుతో, "వీనిని తీసికొనిరమ్ము" అనెను. వానిని ప్రతాపాదిత్యుని క్రోధానలమున కాహారముగ నీయవలెనని మంత్రికిఁ దట్టినది—మహారాజుగారి చేతనున్న వజ్రాయుధము నెవరో యొకరిపైఁబడక మానదు, కనుక ఈ అరటిచెట్టుపైఁ బడినయెడల గొప్పగొప్పవృక్షముల కేమియు వానికలుగదని మంత్రి యూహ.

రమాయిని జూచి రాజు అగ్నిహోత్రుఁడాయెను—మహారాజుగారి కానందము కలుగఁజేయవలెనని రమాయి

పండ్లిగిలించుచుదేహమును అష్టవక్రములుగ విఱుచుచుండుట-చూచి మహారాజుగారు సహించి యూరకుండలేకపోయిరి. ఆయన వడిగా సింహాసనమునుండి లేచి రెండుచేతులను విసరుచు, "వీని నవతలకు గెంటుము, ఈక్షణమే వీనిని దీసికొనిపొమ్ము వీని నిచ్చటకు లెమ్మని చెప్పిన దెవరు?" అనెను. కోపముతోపాటు అసహ్యముకూడ ప్రతాపునిలో పుట్టనియొడల రమాయి మరలఁ దనయింటికి వెళ్లి నవసర ముండకపోను—తగినశాస్తి యీయవలెనన్న నెంత అసహ్యకరమైనవానినైనను ముట్టుకొనక తీరదు, కాని ప్రతాపుడు వానిని ముట్టుకొనలేకపోయెను—అంత యసహ్యము కలిగినదాయనకు.రమాయి నాక్షణమే బయటికిఁ బంపివేసెను.

మంత్రి—"మహారాజా, అల్లుఁడుగారు—"

రాజు చీకాకుపడి తలయూచుచు—"రామచంద్రరాయలు—"

మంత్రి—"చిత్తము మహాప్రభూ, వారు రాత్రి మనకోటనుండి వెళ్లిపోయిరి."

రాజు—"వెళ్లిపోయినాఁడా ? పవారావాం డ్రెక్కడికి పోయిరి?"

"బయటిద్వారముదగ్గఱ నుండువారుపాఱిపోయినారు" అని మంత్రి మఱియొకమా ఱనెను.

ప్రతాపుడు పిడికిళ్లు బిగించుకొని, "ఎక్కడకు పారిపోయెదరని" అడిగెను. "ఎక్కడనున్నను వెదకి తెప్పించుము

వారిని. అంతఃపురద్వారములయొద్దనుండు పహారావారిని పిలిపించును తత్క్షణమే," మంత్రి బయటికి వెళ్లెను.

రామచంద్రుఁడు పడవలోనికి దిగునప్పటి కింకను చాలరాత్రి యున్నది. వసంతరాయలు, ఉదయాదిత్యుఁడు, సురమ, విభ—వీరిలో నెవ్వరును రామచంద్రుని విడిచివచ్చి పండుకొనుటకుఁ బోలేదు. విభ నోటివెంబడి ఒక్కమాట-యైనను రాలేదు. కండ్లవెంబడి ఒక్కనీటిబొట్టైనను లేదు—మిక్కిలి యలసటజెందినదానివలె కదలక మెదలక యొకచోట పడియుండెను. సురమ ఆమెయొద్ద కూర్చుండి ఆమెతలపై చేయివేసి మెల్లగ దువ్వుచుండెను. వసంతరాయలును ఉదయాదిత్యుఁడునుగూడ నేమియు మాటలాడుచుండుట-లేదు. చీఁకటిలో నొకరిముఖ మొకరికి అస్పష్టముగ కనఁబడు-చుండెను. ఆగదిలో తమకంప్లకగపడనుండ నెవరో కూర్చుండి-యున్నట్లు వారి కనిపించుచుండెను. దాని నంధకార మన-వచ్చును, భయ మనవచ్చును, అదృష్ట మనవచ్చును—కాని ఏదో కూర్చుండియుండుట నిజము, దాని యూపిరికూడ వారికి వినఁబడుచుండెను. సదానందహృదయుఁడైన వసంత-రాయలు వాలుగువైపులనునుండు నికానందమును జూచి మహాదుఃఖితుఁడయ్యెను. ఎటువైపుతిరిగినను నేమియు బోధ-పడకయున్నది—జరిగినదేమో జరుగఁబోవునదేమో తెలియ-కున్నది. ఇదియంతయు నొకదుస్స్వప్నమా అనిపించుచున్నది, ఏమియుతోఁచక బట్టతలపై చేతిని ద్రిప్పుచు ఉండియుండి,

ఉదయాదిత్యునిచేయి పట్టుకొని, "తాతా!" అనుచుండెను, ఉదయాదిత్యుడు "ఏమి తాతయ్యా?" అని మరల నడుగుచుండెను. దీనికిజవాబేమియు వసంతరాయలనోటినుండి రాలేదు. చారితప్పితిరుగుచున్న వసంతరాయల వ్యాకులహృదయములో వేయిప్రశ్నలుదయించుచున్నవి—వానికిపరిష్కారమైన మాటలు లేవు—ఈమాటలులేని సహస్రప్రశ్నలును ఆ "తాతా"అను ఒక్కపదము మూలమున వ్యక్తముకావలెనని ప్రయత్నము చేయుచున్నవి "ఏమిటిది?" అనుభావము మాత్రమే, ఆయన యడుగవలసిన ప్రతిప్రశ్నలోను నుండునది—ఆయన విశేషించి యడుగవలసిన దప్పుడంతగా లేదు.

నాలుగువైపుల నుండునంధకార మల్లకల్లోలముగ నుండెను. దానిలోనుండి మాట లేవో వినబడుచున్నట్లుండెను వసంతరాయలకు; కాని వానియర్థమేమిటనుబోధపడకుండెను. అట్టిసమయమున ఉదయాదిత్యునిమాట మధ్యమధ్యను వినబడుచుండుటవలన వసంతరాయలమనస్సు కొంత శాంతించుచుండెను. కొంతసేపైనతరువాత వసంతరాయలుదయాదిత్యునిచేయి గట్టిగా పట్టుకొని "తాతా నేనే దీని కంతటికిని కారణము కాబోలు!" అని విచారముతో నడిగెను. ప్రతాపుడు తన్ను జంకులేకపోవుటయే దీనికంతటికిని కారణమని వసంతరాయలకు మాటిమాటికిని తోచుచుండెను. ఉదయాదిత్యుడప్పుడు విశేషముగ మాటలాడు నవస్థలో లేడు, "నీ వెంతమాత్రము కారణముకావు తాతయ్యా"

అనిమాత్రము మృదుస్వరముతో నసుచుండెను. కొంతసేపు గదిలో నెవ్వరును ఒక్కమాటయైనను అనలేదు, వసంతరాయలు చివరకు, "విభా, ఏమియు మాటలాడక కూర్చుండియున్నావేమి తల్లీ!" అనుచు విభయొద్దకుఁబోయి ఆమెకడఁ గూర్చుండెను. మతికొంతసే పూరకుండి వసంతరాయలు, "సురమా సురమా!" అని పిలిచెను. సురమతాతయ్యవైపుముఖమెత్తినది, నోటమెఁబడి మాటమాత్రము లేదు. తనకుఁ దెలియని విషత్తేదో వచ్చి మీఁదపడుచున్న దనుకొనుచుతాతయ్యతలతడవుకొనుచు ఆవిషత్తుకొఱకై ఎదురు చూచుచున్నట్లు కూర్చుండియుండెను. సురమవిభనొసట చేతినుంచి నిశ్చలముగ కూర్చుండియుండెను గాని ఆమెహృదయమందవహళ్ళకోకుండెనో అంత వ్యసనిఁ దెలియకపోలేదు. ఆనీరవక్షణములో సురమ ఒకచూ పుదయమాత్రమ్యనివైపు చూచినది. ఉదయమాత్రమ్యుఁడు గోడను జేరఁబడి ఏదో ఆలోచించుచుండెను. సురమ కనులనుండి నీరు కారుచుండెను, విభరు నెలికము నసుభయముచే సురమ ఆకన్నీటిని తుడుచుకొనుచుండెను.

తెల్లవాఱుచున్న వేళలుగనుకలను వెలుతురు కనఁబడుచున్నది—వసంతరాయలు వెచ్చగా నూరిపినబలుచు బ్రతికితి మనుకొనెను. ఆర్థరాత్రిని యాశ్చర్యము మతినిని విడిచినది. మనస్సును బలముచుకొని వసంతరాయలు రాత్రి జరిగినదానినిగుఱించి ఆలోచించుచు కొంతసేపు కూర్చుండి విభగదినుండి బయటకిఁ బోయెను. అంతఃపురద్వారమున సీతారాముఁడు

కనబడెను. వాని కాళ్లు చేతులు కట్టియుండుట చూచి "చూడుము సీతారామా, ప్రతాపుడు నిన్నడిగినయెడల నేను నిన్ను గట్టినానని చెప్పము, నే నొకప్పుడు మహాబలశాలిని, గనుక ప్రతాపుడానాట నమ్మును" అనెను.

సీతారాముడు ప్రతాపాదిత్యుడడుగునప్పు డేమి-జబాబు చెప్పవలెనో ఇప్పటివఱకు ఎంతయాలోచించినను నిశ్చ-యించుకొనలేకపోయెను. ఉదయాదిత్యునిపేరు చెప్పుటపు-మాత్రమతని మన స్సెంతమాత్ర మొప్పకొనకున్నది. పాటి-చెట్టుప్రమాణము, మూడుకండ్లు వంకరకాళ్లు గలభూతమును పై సీతారాముడపరాధము మోపి నిశ్చయించుకొనుచుండు-సమయమున వసంతరాయలు వానికి దొరకుటచేత నిరపరాధి-యైన భూతమును వాడు పరిత్యజించెను సీతారాముడు వసంతరాయలు చెప్పినసలహా తంగీకరించెను, వసంత రాయ లప్పుడు చెంచల యమ్మ వాని యొద్దకు బోయి "భాగవత్, రాజుగా ప్రతిపత్తో నిన్నుగట్ట నేను అని చెప్పము" అనెను అప్పుడు భాగవతుడిట్లు ప్రత్యుత్తరమిచ్చెను — దానికి ముఖ్యకారణము ఉదయాదిత్యునియొద్ద వీనికి గలకోపము.

"నాకో అయివండ్ జేయు చెప్పబోసుడు. అట్లు చేసిరయెరల పాపము" అన్నాడు భాగవత్.

వసంతుడు హానిపేపుమాట చేయువేసి,—"నామాట నమ్ముము భాగవత్, దీనివలన నేమియు పాపము కలుగదు—

అబద్ధమాడి మంచివానిప్రాణము కాపాడుట పాపమైనచో నేనేల నిన్నీపని చేయుమనెదను?" అని అనుచు, వానిభుజముపై తట్టుచు అనేకవిధముల బోధపఱచెను కాని హఠాత్తుగా న్యాయబుద్ధి పుట్టినవానియిడుట మనయూళ్ళో పనికిరాదు. "లేదు మహారాజా, యజమానులయెడుట అబద్ధమాడుట నాకు చేతకాదు." అన్నాడు రెండవ పహరావాడు.

వసంతరాయలు గడిబిడిపడుచు, "నామాట వినుము-సీకేమియును పాపము కలుగ దీయబద్ధమువలన" అన్నాడు. "నామాటయుంచుము నాయనా నిన్ను తరువాత సంతోష పెట్టెదను, నామాట యుంచుము, ఇదిగో ఇప్పుడు నాదగ్గఱనున్నది. ఇది పుచ్చుకొనుము"

పహరావాడు తత్క్షణము చేయిచాచి వసంతుడిచ్చిన రూపాయలు మొలను దోపెను. వసంతరాయలు కొంత మనశ్శాంతినిబొంది ఇంటిలోనికిఁ బోయెను.

పహరావారి నిద్దఱిని తీసికొనిరమ్మని ప్రతాపాదిత్యుని యాజ్ఞయైనది. మంత్రివారిద్దఱిని దోడ్కొనిపోయెను. లోపలనుండి పుట్టుచున్నకోపము నాపుకొని నిశ్చలుఁడై ప్రతాపుడు హుళ్ళుడియున్నాడు; మాటమాటకు నాగి మాటలతి స్పష్టముగఁ బలుకుచు, "నిన్నరాత్రి అంతఃపురద్వారము తలుపు లెట్లు విడినవి? అని యడిగెను.

సీతారామునకు లోనుండి వణుకు పుట్టినది, చేతులు జోడించి "శరణుమహాప్రభూ! నాతప్పేమియులేదు," అన్నాడు

"అది నిన్నెన రడిగినారు?" అని కండ్లు చిట్లించుచు రాజుగా రడిగిరి.

సీతారాముఁడు—తొందరతొందరగా ఇట్లనసాగెను. "చిత్తము మహాప్రభూ, లేదు,—మహాప్రభూ యువరాజు—యువరాజావారు నన్ను కట్టి అంతఃపురమునుండి బయటికి వెళ్లిపోయిరి." 'యువరాజు' అని వానినోటినుండి చటాలున వచ్చినది. యువరాజుపేరెంతమాత్రము చెప్పఁగూడదని తనలో తాను నిశ్చయించుకొనుచుండెను, కనుకనే కాబోలు, ఆగందర గోళములో అన్నిటికంటెముందు దాపేరే వచ్చినది. నోరు జారిపోయినతరువాత పాపము వాఁడు చేయఁగలదేమున్నది!

ఇంతలో ప్రతాపుఁడు కహారావారినిపిలించుచున్నాఁడని పని వసంతరాయలు గడిబిడిపడుచు ప్రతాపునిగదిలోనికి వచ్చెను—అప్పటికి సీతారాముఁడు యువరాజావారితో నేనెంతయో వద్దని చెప్పుచున్నను వారు వినలేదు," అని చెప్పుచుండెను.

వసంతరాయ లదివిని తొందర తొందరగా, హాఁ హాఁ, సీతారామ్, ఏమంటివిరా, అబద్ధమాడకున్న దేవుఁడు నీకు మేలుచేయును, ఉదయునిదోష మేమియు నందు లేదు," అనెను.

సీతారాముఁడు తడఁబడుచు, "ఔను మహాప్రభూ యువరాజు తప్పేమియులేదు," అనెను.

ప్రతాపుడప్పుడు "నీతప్పా ఆశ్చర్యమా?"అని దృఢస్వరముతో నడిగెను.

"కాదు మహాప్రభూ!"

"మఱి యెవరితప్పు?"

"చిత్తము మహాప్రభూ, యువరాజా—"

అప్పుడు భాగవతుని నడుగగా వాడు జరిగినదంతయు సరిగా చెప్పివేసెను—వాడు చూచినది. తాను నిద్రపోవుచుండె ననుసంగతిమాత్రమే! వసంతరాయల కేమియు నుపాయము తోచలేదు, కండ్లుమూసికొని, 'ఈశ్వరా' 'ఈశ్వరా' అనుచుండెను. మహామంత్రులు పోయినవి—బలము ప్రయోగించి ఎవరైన వాంఛను గట్టినచో అసహాయులై—హాస్యుండువారు మహారాజునిని యెట్లు చేయగలరు? వాంఛాయపరాధమునకై రాజావారు వాంఛకు కొరడాదెబ్బలు విధించిరి.

ప్రతాపుడప్పుడు వసంతరాయల వైపుచూచి "ఉదయుని యపరాధము క్షమింపదగినదికాదు," అని గర్జించెను. ఆయన ధోరణినిఁజూచిన ఆతప్ప వసంతరాయలదే యని చూచువారికి తోచుచుండును. ఉదయాదిత్యునే ఎదుట నిలుచుండఁబెట్టి దూషించుచున్నట్లు ప్రతాపాదిత్యుడు మాటాడెను. ఉదయుని తనకంటె నధికముగ ప్రేమించుచుండుట వసంతుని యపరాధము!

"బాబూ, ప్రతాపా, ఉదయునితప్పేమియు లేదిందులో" అని వసంతరాయలు తక్షణమే అనెను.

ప్రతాపుడు రౌద్రాకారుడై లేచి, "తప్పులేదా!" అనెను. "నీవు తప్పులేదనుటచే వానిని మతాంతరాధికముగ దండించెదను, నీవేల వచ్చి నడుమను దూరుచున్నావు?"

వసంతరాయలుదయాదిత్యునిపట్ల మిగుటవలన ప్రతాపుడు వానికి మతాంతర విపక్షమగుచుండెను. ప్రతాపుడుదయాదిత్యుని శిక్షింపబోవుట వసంతరాయలకు శాస్తినిచ్చుటకే యని వసంతరాయలు కనిపెట్టి, ఏమియు ననక ఊరకుండి తనలోనే దానేదో యాలోచించుకొనుచుండెను.

కొంతసేపటికి ప్రతాపుడు శాంతించి ఇట్లనెను—"ఉదయునికి తనపని ఒక యభిప్రాయము లేదు, నిష్ఠకము లేదు; తాను కోరి ఏపనియైనను చేయఁగలవాడు కాడువాడు; ఎవరియిష్టానుసారము వారు ఏని వాడింపఁగలరు, కేవల మొకనుజ్ఞచేఁగవలన వీనిచే నెవఁడైన నేపనినైన చేయింపఁగలఁడు—ఇది యంతయు నేను పూర్తిగా నెఱుఁగుదును—అట్లు కాసిన్న ఉదయుని రక్షించువాఁడు నేఁ డెవ్వఁడును ఉండకపోవును. పక్కితెక్కలోని వెండ్రుకవలె వీఁడెగురుట కనిపెట్టి ఎవరూదుటవలన వాఁడెగురుచుండెనో తెలిసికొనవలెనని క్రింకికి, చూచితిని, ఉదయునికి శాస్తి నిచ్చుటకు నిచ్చలేకపోవుటకు నిదియే కారణము—శాస్తి పొందుటకుఁగూడ యోగ్యతలేదు వానికి. కాని బాబా నేననునది వినుము, నీవు మతీయొక్క-

తూరియైనను ఉదయనిచూచుటకు యశోహారపురము వచ్చినచో వానిప్రాణమును కాపాడుట ఎవ్వరికిని శక్యము కాదు"

వసంతరాయలు చాలసేపు మతిపోయినవానివలె నచ్చట నూరక కూర్చుండి, తరువాత మెల్లమెల్లగ లేచి "మంచిది ప్రతాప్, ఈసాయంకాలమే నేను పోయెదను," అనెను. మఱి యొక్కమాటయైనను అనక వెలుపలకుఁ బోయెను.

ఉదయాదిత్యునియొడల అనురాగముగలవారిని, ఉదయుఁడెవరెవరికి వశీభూతుఁడో వారిని, ఉదయునినుండి వేరుచేసి దూరముగ నుంచవలెనని ప్రతాపుఁడు నిశ్చయించుకొనెను. "కోడలిని ఇంకి నిచ్చట నుండనీయకూడదు; ఏదో యొకమిషపై ఆమెను పుట్టినింటికిఁ బంపివేయవలెను," అని మంత్రిని బిలిచి రాజనెను. విభయొడల ప్రతాపున కెట్టిసందేహమును లేదు—ఎంతయైనను విభ తనయింటిపిల్లకదా!

పదుమూఁడవ పరిచ్ఛేదము.

వసంతుఁ డుదయాదిత్యుని గదిలోనికి వచ్చి, "తాతా ఇఁక నిన్ను చూచుటకు నాకు ప్రాప్తిలేదు," అనుచు ఉదయుని యొద్దకు వచ్చి వానిని గట్టిగా కౌఁగిలించుకొనెను.

ఉదయుఁడు వసంతుని చేతులుపట్టుకొని, "ఏమి తాతయ్యా, అట్లనుచున్నావేమి?" అని యడిగెను.

వసంతరాయలు జరిగినదంతయు చెప్పి, కంట నీరు పెట్టుకొని, "నీయొడల నాకుఁగల అనురాగమే నీకష్టములకు మూలము, కనుక నీ విక్కడ సుఖముగ నుండిన నేను బ్రతికియుండు నాలుగురోజులు నెట్టిన గడపుకొందును," అనెను.

ఉదయుఁడు తలయూఁచుచు, "అట్లెన్నఁటికిని కానేరదు తాతయ్య," అనెను. "మనము తప్పక కలిసికొనెదము, దానికెవ్వరును అడ్డురాలేరు. నీవు నన్ను విడిచి, వెళ్లిపోయినయొడల నేనెంతమాత్రము బ్రతికియుండను తాతయ్యా!"

వసంతరాయలు—"ప్రతాపుఁడు నిన్ను చంపింపలేదు, దానికి బదులు నిన్ను నాయొద్దనుండి తీసికొన్నాఁడు. తాతా, నేను నిన్నువదలి వెళ్లిపోవునపుడు నీవు నావైపు చూడకుము; తాతయ్య చనిపోయినాఁడని యనుకొనుము."

ఉదయాదిత్యుఁడు తనపడకగదిలోనున్న మరమకడకుఁ బోయెను. వసంతరాయలు విభగదిలోనికిఁ బోయి విభగడ్డము పట్టుకొని, "తల్లీ విభా, ఒక్కమాఱు లెమ్ము తల్లీ!" అనుచు

నామెను లేపి, "నీచేతిని ఈమునిలితలమీఁద నొక్కసారి వేయుము తల్లీ," అనెను. ఏభ తత్క్షణమే లేచి తాత తలమీఁద నుండు పండువెండ్రుకలను తీయ నారంభించినది.

ఉదయాచలుఁడు సురమను సంతయుఁ దెలియఁజేసి, "సురమా, ఈజగత్తులో నాకే రవంత మిగిలియున్నదో అది-కూడ తీసికొనుటను కుట్ర జరుగుచున్నది," అనెను. సురము చేయిపట్టుకొని, "నాచేతులు నులిపి నిన్నెవ్వరైన నాయొద్ద-నుండి తీసికొని పోయెదరాయేమి?" అని ఉదయుఁడనెను.

సురము ఉదయుని రెండుచేతులతో గట్టిగ కౌఁగిలించు-కొని, "ఏది యమునికి సాధ్యము కాఁగలదు, మఱి యెవ్వరికిని సాధ్యముగాదు," అని దృఢస్వరముతోఁ బలికెను.

కాని కొంతసేటినుండి సురమ మనస్సులోఁగూడ నట్లభయమే పుట్టుచుండెను. తనప్రియతముని తనయొద్ద-నుండి లాగుకొనిపోవుటకు క్రూరహస్త మొకటి తనవైపు వచ్చుచున్న ట్లనిపించుచున్నదామెకు. నాప్రాణము పోయినను నేనతనిని వదలను, అనుచు తాను భర్తను గట్టిగాఁ బట్టుకొని యున్నట్లు సురమ యూహించుచుండెను

"నేను బాగుగ నాలోచించి చూచితిని నిన్నెవ్వరును నాయొద్దనుండి తీసికొనిపోలేరు" అని సురమ మరల ననెను. సురమ ఉండియుండి ఈమాటలే యనుచుండెను. ఆమె కప్పుడు గొప్పబలము కావలసియున్నది; భూలోకముననుండు ఎట్ట-ఖలళాలి వచ్చినను దనపట్టును విడిపింపలేనంత గట్టిగాఁ దన

ప్రియతముని దానుపట్టుకొన గలుగవలెను—కనుక మనస్సును బలపఱచుకొనుటకై మాటిమాటికినిఆమాటలనే ఆనుచుండెను.

ఉదయాదిత్యుఁడు సురమముఖమును జూచి నిట్టూర్పు విడుచుచు "సురమా, నాతయ్యను మన మింక నెన్నఁడును చూడము," అనెను.

సురమనూడ పెద్దనిట్టూర్పు విడిచినది.

ఉదయాదిత్యుఁడు—"నాకష్టసుఖవిషయమై నేనంతగా నాలోచిం లేదు సురమా, నాతయ్య కెంత దుఃఖముగా నున్నదో కదా! భగవంతుఁడేమి చేయఁదలఁచియున్నాఁడో కదా!"

ఉదయుఁడు వసంతరాయలనుగూర్చి సురమతోఁ జెప్పుచుఁ గూర్చుండెను

వసంతరాయ లెక్కడెక్క డేమేమిచేసెనో అవియన్నియు ఉదయునికి నేఁడు జ్ఞప్తికి వచ్చినవి. వసంతరాయల కరుణార్ద్రహృదయములోనుండి వచ్చుచుండిన చిన్నచిన్న మాటలను ఆయన దయార్ద్రహృదయముతోఁ జేయుచున్న చిన్నచిన్న పనులను చిత్రరత్నములా యనునట్లు పొగుచేసి ఉదయుఁడు తనహృదయమునఁ దాచి యుంచుకొనుచుండెను. నేఁడవి ఒక్కొక్కటి వెలికితీసి సురమకు చూపించుచుండెను.

సురమ—"ఆహా! నాతయ్యవంటివారింకెవరైన ఉండఁగలరా?"

సురమ ఉదయునితోఁ గలసి విభగడిలోనికిఁ బోయెను

విభ తాతయ్య తలనుండి పండువెండ్రుకలు తీయుచుండెను, తాతయ్య పాట పాడుచుండెను.

ఉదయాదిత్యుఁడగపడినతోడనే వసంతరాయలు నవ్వుచు నిట్లనెను—

"విభ నన్ను విడువసనుచున్నది, చూచితివిరా బాబూ! నేను వెళ్లెదనని విని యేడ్చుచున్నది—ఎవరైన నిట్టు చేయుట చూచితివిరా తాతా! విభ కంట నీరుచూచి భరింపలేను నేను!" ఇట్లని మరల పాట ప్రారంభించెను.

"అదిగో చూడుము, విభ ఏమిచేయుచున్నదో చూడుము!

ఇదిగో విభా ఇటుచూడుము, నీపిన్నేడ్చుచుండిన—" వసంతరాయలు మతి మాటలాడలేకపోయెను. వసంతరాయలు విభకు బుద్ధిచెప్పఁబోయి తనదుఃఖమునే ఆపుకొనలేకపోయెను. చటాలున కండ్లు తుడుచుకొని నవ్వుచు, "సురమ ఏడ్చుచున్నది చూచితివా తాతా!" అన్నాఁడు. "ఇట్లుచేయుట కూడనిపని, జాగ్రత్త ఇట్లైన నేనిక్కడనేఉండిపోయెదను, వచ్చి నీగదిలోఁ గూర్చుండెదను. వీరిద్దఱునులిసి నాతలవిూఁదనుండు పండువెండ్రుకలు తీయుచుందురు, నేను నీచెవిలో నోరుపెట్టి తొక్కిపండ్లనడుమనుండి తుస్సుతుస్సుమని మాటలాడుచుందును. దానివలన నేమిప్రమాదము వచ్చినను నాతప్పుండదు."

ఎవరినోటినిండియు మాటరాలేదు, వసంతరాయ లది కనిపెట్టి దుఃఖతుఁడగుచు వీణను బైకితీసి అతివేగముతో వాయింప నారంభించెను. విభ కనులనుండి కారు కన్నీటివఱదలు వీణపాట కడ్డువచ్చునట్లు కనఁబడెను, వసంతరాయలకనులు నీటితో నిండుచుండెను, అతనికనుల మసక కమ్ముచుండెను. అక్కడనుండువారందఱిని చీవాట్లుపెట్టుచున్నట్లు నటించుచు మాటలకుప్పలతో దుఃఖమును నొక్కియుంచవలెనని వసంతరాయలు గొప్పప్రయత్నముచేసెను, గాని నోరు విడినదికాదు, మాటలు తట్టలేదు, ఆశ వదలి వీణను క్రిందఁబెట్టెను. చివరకు సెలవుపుచ్చుకొను సమయముకూడ దగ్గఱపడినది.

వసంతరాయ లుదయాదిత్యుని గట్టిగాఁబట్టుకొని కౌఁగిలించుకొని చాలసేపటివఱకు వదలక నిలిచియుండెను. "ఇదిగో ఈవీణ ఇక్కడనే ఉంచి పోవుచున్నాను. నేటినుండి నేను మఱి వీణను ముట్టను," అని చివర కనెను సురమను జూచి "నేను కోరినదంతయు నీవు సుఖముగా నుండవలెననియే," అని యనెను. విభవైపు ముఖము త్రిప్పి, "విభా—" అని ప్రారంభించెను కాని మఱియొక్కమాటయైననుపలుకలేకుండెను. కన్నులు తుడుచుకొనుచు పల్లకి నెక్కెను.

పదునాలుగవ పరిచ్ఛేదము.

యశోధరునకు సమీపమున మంగళ నివసించుకుటీర ముండెను. ఆమె జపమాల త్రిప్పుచు కూర్చుండియుండు సమయమున నొకనాడు రాజాంతఃపురముననుండు దాసి యొకతె కూరగాయలబుట్ట చేతఁబుచ్చుకొని అచ్చటకు వచ్చెను.

"సంతకు వచ్చితిని నేఁడు, 'మంగళ'క్కను చూచి చాల-దినములైనది, ఒకమాఱు చూచివత్తునని చటాలున లేచినది. కాని అక్కా, నేఁడుమాత్రము, చాలసే పుండలేను, పని-యున్నది," అని యనుచు దాసి మాతంగ, బుట్టను క్రిందపెట్టి నేల చతికిలఁబడెను. "నే ననిన వాని కెంతో యిష్టము—అని నీ వెఱుఁగనే యెఱుఁగుదువుకదా అక్కా! ఐననేమి, ఎవతెయో మాయలాఁడి యొకఁ డా వానిమనస్సు త్రిప్పివేయుచున్నదని నాకు తెలిసినది. దానికి మూఁడురోజులలో చావుపుచ్చు నుపాయ మేదైన చేయలేవక్కా?"

తిరిగిరాని ఆవులను ఇంటికి రెప్పించుమందున్నది మంగళ యొద్ద, మగలను రెప్పించుమందున్నది, ఆమె వశీకరణమంత్ర మెఱుఁగును. మాతంగ బ్రతికియుండవలెనన్న మాయలాఁడి మూఁడుదినములలో చావవలెనఁట! కాని ఆచావవలసిన మాయలాఁడి సాహాత్తు మంగళయే!

మంగళ తనలోఁ దాను నవ్వుకొనుచు, "ఆమాయలాడి చచ్చుటకు తొందర లేదు. యమధర్మరాజునకు కొంతపని కల్పించినపిమ్మటగాని ఆమె చావదు," అని అనుకొని పైకి ఇట్లనెను- "నీవంటిరూపసిని వదలి మఱియొకరికొఱకై పోవునంత అరసికత యెవరిలోనైన నుండఁగలదా? నీవు భయపడవద్దు మనుమరాలా, నీప్రియునిమనస్సు నీదే యీను నీకంట్లనుండు- మందుకంటె మంచిమందు ఈజగత్తులో లేదు. కనుక నీకంట్లనే మతికొంచెము గాఢముగా ప్రయోగించిచూడుము. దానివలన నేమియు ప్రయోజనము లేకపోయినను నేనిచ్చువేరును వానికి తాంబూలములో పెట్టియిమ్ము," ఇట్లనుచు ఎండిపోయిన వేరొకటి తెచ్చి మాతంగచేతిలోఁ బెట్టినది.

"రాజుగారియింటిలోనివారలేమి మనుమరాలా అని అడిగినది మంగళ.

"వానితో మనకేమి. ని అక్కా!" అన్నది మాతంగ చేతులు త్రిప్పుకొనుచు.

"ఔను మంచిమాట యంటివి తల్లీ, చాల మంచి- మాట," అని మంగళ అన్నది.

తనయభిప్రాయమునకును మంగళయభిప్రాయమునకును సంపూర్ణముగు నైక్యమంత సులభముగఁ గలుగునని మాతంగ ఎన్నఁడును నూహింపలేదు. కావున మాతంగ కొంచె మాశా- భంగము పొంది, "ఏనను నీతో చెప్పుటలో దోషములేదు.

కాని ఇప్పుడు వ్యవధిలేదక్కా మతియొకనాఁడు వచ్చి అన్ని-సంగతులును చెప్పెదను," అనుచు అక్కడనే మతికొంచెము స్థిరముగఁ గూర్చుండినది.

మంగళ—"అట్లైన మతియొకనాఁడు చెప్పుకొంద మా మాటలు,"

మాతంగ చీకాకుపడుచు ప్రారంభించినది—"అట్లైన నన్ను పోనిమ్మక్కా, ఇంత యాలస్య మైనందున ఎన్నితిట్లు తినవలసివచ్చునో!—కాని అక్కా, ఆనాఁడు రాజుగారింటికి అల్లుఁడు వచ్చి, ఎవ్వరినో చెప్పక వచ్చిననాఁటిరాత్రియే పాఱిపోయెను."

మంగళ—"నిజమే! అట్లేలచేసెను చెపుమా! నీచి-తివా మనుమరాలా, నేనన్నది నిజము—మాతంగ కనఁబడని-యెడల నాకు రాజుగారింటిమాట లేవియు తెలియవు"

మాతంగ—"అసలు సంగతి యెఱుఁగుదువా, అక్కా? మాకోడలమ్మ ఉన్నదే, ఆమె రెండుకండ్లతో ఎవ్వరిని చూడ-లేదు ఆమేమి మంత్రమెఱుఁగునోగాని మగఁడు మేకవలె ఆమెవెంబడి తిరుగుచుండును—కాని ఆమాటలన్నియు నాకేల—ఎవ రెక్కడనుండి వినెదరో—చిట్టచివర కీతయు-నామీఁద పడును—అంతయు మాతంగ చెప్పినదే అనెదురు."

మంగళ మతి యాపుకొనలేకపోయినది. మతియొక-ఋణము ఓర్చియున్నయెడల మాతంగ అంతయును తనంతట-తానే చెప్పివేయునని మంగళ యెఱుఁగును, కాని ఓర్చి-

యుండలేక, "ఇక్కడ నెవరున్నారు మనుమరాలా, మనలో మనమనుకొనుటలో దోష మేమున్నది?" అనుచు, "అట్టిన మీకోడలమ్మ ఏమి చేసినది?" అని యడిగెను.

"అల్లునిదగ్గఱకు వెళ్లి అతనిభార్య మీఁద ఏమి కల్పించి-చెప్పినదోగాని రాత్రికిరాత్రి అల్లుఁడు భార్యను విడిచి వెళ్లి-పోయెను. భార్యవీడ్పునకు మఱే అంతములేదు, రాజుగారికి కోపమువచ్చి, పిచ్చెత్తిపోవుచున్నాఁడు, కోడలిని తక్షణమే పుట్టినింటికి పంపివేయుమనుచున్నారు—అదిగోచూచితివా—నవ్వవలసిన దేమున్నది నేనన్న దానిలో, గట్టలేక పట్టలేక నవ్వుచున్నావే!"

రామచంద్రరాయలు పాఱిపోవుటకు నిజమైన కారణము కోటలోనుండు బానిసలందఱును ఘాతుకముగా నెఱుఁగుదురు, కాని ఒకరుచెప్పకథతో మఱియొకరుచెప్పనిది పొందకున్నది.

మంగళ—"కోడలమ్మను పుట్టినింటికి అంత తొందరపడి పంప నవసరము లేదని మీరాణియమ్మగారితో చెప్పుము. నాయొద్ద నొకమందున్నది, దానిని ప్రయోగించినయెడల యువరాజు మనస్సు పూర్తిగా అటునుండి తిరిగిపోవును." ఈలాగున ననుచు పకపక నవ్వసాగినది.

మాతంగ—"మంచిమాట! రాణియమ్మతో చెప్పెదను."

మంగళ—"యువరాజునకు మీకోడలమ్మయెడల మిగుల ప్రేమకదా?"

"దానిమాట అనుకొని యేమిలాభము! ఆమెను చూడకుండగ నొక్కక్షణమైన నుండలేడు; ఆమె 'ఒరే,' అని పిలిచినను వచ్చును."

"సరే దానికి తగినముందు నేనిచ్చెదను—పగటిపూట-కూడ యువరాజు భార్యయొద్దనే కూర్చుండునా?"

"ఆహా!"

మంగళ—"ఓయమ్మ, అదేమే! యువరాజుతో నేమి చెప్పుచుండునో, నీవెన్నడైన వింటివా, దగ్గఱ కూర్చుండి ఏమి చేయుచుండునో నీవెన్నడైన చూచితివా మనుమరాలా?"

"లేకక్కా- నేనెన్నడును చూడలేదు."

"సరొక్కమాఱు కోటలోనికి తీసికొనివెళ్లగలవా నేనది చూచి వచ్చెదను."

"ఆయనవసరమైన బాధయంతయు నీకేల అక్కా?"

"పోను నిజమే, కాని చూచినయెడల నామంత్రము పాఱునో లేదో తెలియును"

"మంచిది, కాని నేటికిక పన్నుపోనిమ్ము" అనుచు మాతంగ బుట్టపట్టుకొని లేచి పోయినది.

మాతంగ వెళ్లిపోయినతోడనే మంగళ పటపట గండ్లుకొరుకుచు కండ్లు పెద్దవిచేసి ఏమేమో పేలుచుండెను.

పదునైదవ పరిచ్ఛేదము

వసంతరాయలు బయలుదేరునప్పటికి చీకటికావచ్చు-చున్నది. విభ డాబామీఁద కెక్కినది. పల్లకి పోవుచున్నది. తాతయ్య పల్లకిలోనుండి తల పైకిపెట్టి వెనుకకు తిరిగి చూచుచున్నాఁడు. పాషాణహృదయమైనకోటలో నెట్టిమార్పును లేదు, దానిలో నించుకయైనను చలనము పుట్టలేదు. దాని చుట్టు ఎత్తుగానుండు పెద్దపెద్దతాతిగోడలు తాతయ్యకంటికి అప్పుడుండుచీఁకటివలనను, అతనికిండ్లు నీళ్లితో నిండియుండుటవలనను నట్టమైననీడలవలె కనఁబడుచున్న విపల్లకి వెళ్లిపోయినను విభనూత్ర మచ్చటనే నిలిచి ఆదారివైపు చూచుచున్నది. నక్షత్రము లుదయించినవి, రోడ్లప్రక్కను దీపములు వెలుఁగుచున్నవి, కాని మనుష్యులుమాత్రము నడచుటలేదు, విభ దూరమునుండుఁ జూచుచు అక్కడనే నిలిచియుండెను. సురమ ఆమెతొడకు డేశెచుంతయు వెడకివెడకి ఎచ్చటను గానక చిట్టచివరకు డాబామీఁదికివచ్చెను. విభ కనఁబడినతోడనే ఆమెయొద్దకుఁ బరుగెత్తికొనివచ్చి, ఆమెభుజముపై చేయివేసి, ఆమెను గట్టిగా కౌఁగిలించుకొని, "ఏమి చూచుచున్నావు విభా?"అని యడిగెను. విభనిట్టూర్పువిడుచుచు, ఏమియులేదు, అనెను. విభ కంఠము శూన్యముగ కనఁబడుచుండెను.

విభ యింటిలోని కేలపోవుచున్నదో,బయటికేల వచ్చు-చున్నదో, ఏల పండుకొనుచున్నదో, ఏల లేచుచున్నదో

మటమధ్యాహ్నమప్పుడు ఈ గదినుండి ఆగదికి ఆగదినుండి యీగదికి ఏల తిరుగుచున్నదో—ఏమియు నామెకే బోధపడకున్నది. ఆమె మనస్సున సుఖ మన్నమాట లేదు. ఆ కాజప్రాసాదములో తన యిల్లు మఱి లేదు; తానుండుగది అచ్చటినుండి పాతిపోయినదని ఆమె కనిపించినది. తనచిన్ననాటి యాటపాటలను, తన నవ్వుఏడ్పులను, చిన్నప్పటినుండి తా ననుభవించుచున్న సుఖదుఃఖములను కలిపి విభ తనహృదయధనమంతయును వంపి నిర్మించిన తనముద్దుఇంటి నెవరు వచ్చి ఒక్కనాటిలో విరుగగొట్టిరోకదా! ఆయిల్లిక విభయిల్లు కాదు. తాతయ్య వెళ్లిపోయినాడు, తాను గృహవిహీనురాలైనది—తన్ను దీసికొనిపోవుటకు చంద్రద్వీపమునుండి ఎప్పుడు భృత్యుడు వచ్చునో! రాఘవమోహనీపాటికి బయలుదేరియుండును-ఇక్కడనుండి వెళ్లినప్పటినుండి వారంరములను ఎక్కడనున్నారోకదా!

ఆనందము పూర్తిగాపోలేదు, ఏచూత్రమో యింకను మిగిలియున్నదని విభ కనిపించుచున్నది.అన్నయున్నాడు. ఆహా ఎట్టిప్రేమ అతనిది! తనప్రాణముతోసమానమైన సురమ యున్నది, కాని సీడవలె ఏదో విపత్తు తనవెనుకనే ఎల్లప్పుడును వచ్చుచున్నట్లు ఏలనోగాని విభకు భయమగుచున్నది. ఇంటిప్రహరీలను ఖేదించుకొని, ఇంటదూరి, కంటి కగపడకుండ, నేమూలనో ఆపదయొకటి నిద్రించుచున్నదని మనకు రాత్రింబగల్లు నిపించుచుండిన, ఆయిల్లు మనయిల్లని ఎట్లుతోచును?

పని పోయి సీతారాముడు చిక్కులలో నున్నాడు

డని ఉదయాదిత్యునకు తెలిసినది. సీతారాముని చేత ఒక్క-దమ్మిడియైన లేదు, కాని వాని పీకచుట్టు కావలసినన్ని ఉరులు: సీతారాముఁడు రాజుగారికోటలో పనిచేయుచు పెద్దజీతము సంపాదించుచుండువాఁడు. వాని మేనత్త మగఁడు దూరదేశ-మున నేదో పనిలో నుండెను. వానిలో నకస్మాత్తుగా భరింప-లేనిప్రేమ పుట్టుటవలన వాఁడు పనివిడిచి భార్య మేనల్లుఁడగు-సీతారాముని యిల్లు చేరుకొని వానిని చూచి "ఆహా! ఇన్నాళ్లకు నాయాఁకలి తీరినది," అన్నాఁడు. అప్పటినుండి సీతారాము-నొద్దనే ఉండెను. పినతండ్రి యాఁకలి తీరినదనుటకు అనేకప్ర-మాణములు కనఁబడుచుండెనుగాని ఆయాఁకలితీరుట సీతా-రాముని చూచుటవలననే యనుటకుమాత్రము తగినప్రమా-ణము లేదు. సీతారాముని కిరుసకు అక్కఁయగుటవలనో యెవరో ఒకరైతే; ఆమెకొకకొడుకుండెను, ఆమె వానినొక్కనిపనిలో పెట్ట-వలెనని ప్రయత్నించుచుండెను. అంతలో, కొడుకును చిన్న-పనిలో పెట్టినయొడల మేనమామ నవమానపఱచినట్లౌనని యామెను హఠాత్తుగా తట్టుటవలన, ఆమె కొడుకును పని-లోనికి వెళ్లనిచ్చినదికాదు. మేనల్లుఁడు చేయుచున్నమానరక్ష-ణము సీతారాముని ఋణమును వృద్ధిచేయుచుండెను, గాని అక్కగారిసౌఖ్యమునకుఁగాని మేనల్లునిసౌఖ్యమునకుగాని లోటులేకుండునట్లు వీర్ఘాటుజయగుచుండెను.ఇదికాక ఇంటిలో సీతారాముని ముసలి విధవతల్లి యున్నది, పెండ్లికావలసి-యున్న పెద్దకూతురొకతె యున్నది. ఈవల, సీతారాముఁడు

చాల సుఖవాసి, ఆమోదప్రియుఁడు, ఆటపాటలు సదా కావలెను. రాముని అవస్థ మాతీసిగాని వాని బంధువుల-బసమాత్రము మాఱలేదు. మేనల్లునివయస్సు పెరుగుచున్నది. దానితోపాటు వానిపొట్ట పెద్దదగుచున్నది, మామమానావ-మానములయెడలగల ఉత్సాహముకూడ నధికమగుచున్నది. రూపాయలసంచి ఖాలీయైనను బంధువులపొట్టలుమాత్రము పెద్దవగుచునేయున్నవి, సీతారాముని సరదాలకుఁగూడ నెట్టి-యాటంకమును కలుగలేదు—అప్పులే వీనికిప్ప డాధారము.

ఉదయాదిత్యుఁడు సీతారాముని దురవస్థనుగూర్చి విని వానికిని, భాగవతునకును మునుపటివలె నెలనెలకు జీతము పంపుచుండెను. యువరాజు పంపుచున్నడబ్బు పుచ్చుకొను-చుండుటకు సీతారాములకు మిక్కిలి సిగ్గుగానుండెను. మహా-రాజావారియొద్దుట యువరాజుపేరువానినోటిలోనుండి వచ్చిన-నాఁటినుండి తాను తరచదృష్టికి, యువరాజు దృష్టికిఁగూడ అప-రాధి అని వానికిఁ దోఁచుచుండెను. ఒకనాఁ డెప్పుడో యువ-రాజు వాని కగపడుట తటస్థించినప్పుడు వాఁ డాయన పాద-ములమీఁదఁ బడి "నీవే నాకు భగవంతుఁడవు, నీవే నాకు జగదీశ్వరుఁడవు, నీవు దయామయుఁడవు," అని ఏడ్చుచు నాయనను క్షమింప వేఁడుకొనెను.

భాగవతునిది అత్యుదాసీనస్వభావము, గుడుగుడు-పీల్చుచు చతురంగమాడుకొనుచుఁ గూర్చుండును, ఇరుగు-పొరుగువారిని స్వర్గమునకు కొంతమందిని నరకమునకు కొంత-

మందిని పంపుచుండును. ఉదయాదిత్యుఁడు పంపినరూపాయ లతనియొద్దకు వచ్చినప్పుడు కినుబొమ్మలు చిట్లించుచు, మూఁతి విరుచుచు "యువరాజు నాకొంపముంచి ఈనాలుగురూపా-యలతో నాను చేసినతప్పు దిద్దుకొనవలెనని చూచుచున్నాఁడు గాఁబోలు" అన్నాఁడు, కాని రూపాయలుమాత్రము తిరుగ-గొట్టలేదు.

పనిపోయిన యిద్దఱునౌకర్లకు మునుపటిజీతము యువ-రాజుమూలమున ముట్టుచున్నదని మహారాజావారికిఁ దెలిసి-నది. పూర్వమిట్టినిషయము లాయనసముఖమునకు వచ్చునవి కావు. ప్రతాపుఁడు కొడుకును మిగుల తృణీకరించుచుండుటచే కొడుకు చేయుపనులనుగుఱించి ఆయనచెవిని పడుట యంతగా-లేదు. ఉదయాదిత్యుఁడు ప్రజలతో కలసిమెలసి యుండునని ప్రతాపుఁ డెఱుఁగును, ప్రజలమీఁదమై తనపువిరుద్ధముగుచుండు-నని యెఱుఁగును, గాని అతఁడు జోక్యము కలుగఁజేసికొను-విషయములు చిన్నచిన్నవగుటచేతను మికిల్కి సామాన్యమైన-వగుటచేతను, తండ్రి వానినిగుఱించి దళలు పుచ్చుకొను-వాఁడు కాఁడు; ఏదో పెద్దవిషయములో యువరాజెప్పుడో దూరినప్పుడుతప్ప యువరాజొకఁడున్నాఁడనియే ప్రతాపునికి జ్ఞప్తికివచ్చుటలేదు. మహారాజావారిప్పుడు మునుపటివలె యువరాజువిషయమై నిర్లక్ష్యముగా నుండకపోవుటవలన ఆయన నౌకర్లిద్దఱికిని జీతముపంపుచున్నట్లు రాజావారిచెవిని తత్క్షణమే పడినది. ప్రతాపాదిత్యుఁడు మిగుల కోపగించి

ఉదయుని పిలిపించి, "సీతారాముని, భాగవతుని, పనిలోనుండి తీసివేయుటకు కారణము రాజకోశములో వారిజీతమునకు తగినధనము లేదనుకొని కాఁబోలు వారికి జీతమును నీవు పంపుచుండుటఁ?" అని యడిగెను.

"దోషిని నేను. వారిని నీవు దండించుటవలన శిక్ష పొందినది నేను, నీవు విధించిన శిక్షప్రకారము ప్రతిమాసమును నేను జరిమానా వారిచేతి కిచ్చుచున్నాను," అని ఉదయుఁడు నెమ్మదిగా జవాబుచెప్పెను.

ఇంతకుముం దెన్నఁడును ఉదయాదిత్యునిమాటలు చెవియొగ్గివినుటకు ప్రతాపాదిత్యుని కవసరము లేకపోయినది. నిశ్చలభావముతోను వినయముతోను ఉదయాదిత్యుఁ డిప్పుడిచ్చినజవాబు వినినప్పుడు తండ్రిమనస్సున కొంతయాశ్చర్యము నానందము పుట్టకపోలేదు. కొడుకు వినినదానికి ప్రత్యుత్తరమీయక, "వారికి నీవెట్టియర్థసహాయమును చేయఁగూడదని నాయాజ్ఞ, ఉదయా!" అని ప్రతాపుఁడనెను.

"మఱింత పెద్దశిక్ష విధించుచున్నావు" అని చేతులుజోడించి ఉదయుఁడనెను—"ఇంత కఠినశిక్ష వహింపవలసినంత యపరాధము నేనేమిచేసితిని? ఏఁడెనమండ్రుమనుష్యులు ఆఁకలిగొని, తిండికిలేక, నిరాశ్రయులై, ఏడ్చుచు, ఱోదిస్తూ తిరుగుచుండఁగా చూచుచు నేనే దానికి కారణమని యెఱిఁగికూడ నేమియుచేయక ఱోదకుండుట నాకెట్లు శక్యమగును? నాకు భోజనమునకుఁ గొదువలేదు, నాకవసరమున్నదానికంటె

పదిరెట్లు సీవిచ్చుచున్నాపు. కాని నావిస్తరిని పలువిధములైన పిండివంటలతో నింపి, ఎదుటను కడుపుమాడుచు వేడ్చుచున్న ఆడపిమందిని చూచ్చుండఁ బెట్టి వారి కొకపిడుచయైనను పెట్ట-నీయక నన్ను భోజనముచేయుమనిన, నేను దినునది నాకు విషమనిపించదా నాన్నా?"

ఉదయుఁడు త్రోడితుఁడై యాడినమాటలన్నియు ఎట్టి-అడ్డును పెట్టక తండ్రివినెను; ఆమాటలుముగిసినతోడనే మెల్లగ నిట్లనెను, "నీవు చెప్పవలసినదంతయు విన్నాను, నేను చెప్పఁ బోవున దిప్పుడు నీవు వినుము. సీతారామునికిని భాగవతున కును జేసము నేను నిలిపితిని, దాని నిప్పుడు మరల నెవరైన నిచ్చినచో ఆయిచ్చువాఁడు నాకు విరోధియగును" స్వా-పునికి లోలోపున చాలకోపము పుట్టినది, ఆకోపమునకు నిజ-మైన కారణము తనకే తెలియదేమో, కాని తనలో తా నిట్లను-కొనసాగెను—"నేనేదో గొప్పఔదార్యముచేసితినా? దయా-మూర్తియైన ఉదయుఁడు దాని ప్రతీకారముచేయవచ్చునా? దయాళువైవాఁడు ఏమిచేయునో నేనును చూచెద! నేను కఠినముగా నుండుచోట దయచూపునాహసమా! ఉదయా-దిత్యుఁడు సుకమయొద్దకుపోయి సమస్తమును ఆమెకు తెలియఁ-జేసెను. సుకమ ఇట్లనెను.—"మొన్న సాయంకాలము సీతా-రామునితల్లి వానిచిన్నకొమార్తె నెత్తుకొనివచ్చి నాయెదుట నేడ్చుచు పూర్చుండెను, రోజంతయు ఇంట నెవ్వరికిని తిండి-లేదట నేపప్పు డేమైన నిచ్చినట్టైన వారింట నాకాత్రి వంట

యానఁట, లేనియెడల పస్తేయఁట. సీతారాముని కూఁతురు పాలుత్రాగుపిల్ల, ఆనాఁడు ఉదయముసుండియు పాలులేవఁట, ఆచంటిదానిముఖము చూచుచు ఎవరూరకుండఁగలరు? వారు మనలను వదలి ఎక్కడికి పోఁగలరు?"

ఉదయాదిత్యుఁడు—"ముఖ్యముగా, వారిని మనకోట-నుండి తరిమివేసితిమని తెలిసినతరువాత నాన్న భయమువలన వారికెవ్వరు పని యిచ్చుటకుగాని,సహాయముచేయుటకుగాని సాహసింపరు. అట్టియవస్థలో మనముకూడ వారిని దూరముగ నుంచినయెడల వారిగతి ఏమికాను? వారికి నేను సహాయము-చేసితీరెదను. దానివిషయమై నీకెట్టి సందేహమునువద్దు, నే నాలోచించుచున్నది, ఆవిషయమైకాను. నాన్న కేవలము సబబులేనివాఁడు, ఆయనకు కోపముతెప్పించుట మంచిదికాదు, అతనికి తెలియకుండ మనకోరిక నెరవేర్చుకొనుమార్గము చూడవలెను"

భర్తచేతులు పట్టుకొని "నీవేవియు చేయనక్కరలేదు, చేయవలసినది నేను చేసెదను,ఆపూచీ నాదిఁక వదలిపెట్టుము నాథా" అనెను. తాను ముందుండి ఉదయాదిత్యుని తన వెనుకనుంచి పనిచేయవలెనని సురమ సంకల్పము. ఉదయా-దిత్యునికి మంచిరోజులు కావివి. భాగ్యదేవత ఉదయాదిత్యుని-చేలి కొప్పఁజెప్పిన పనులన్నియు అతనితండ్రి మతమునకు విరుద్ధములైనవే, ఐనను, సురమవంటిభార్య నిరుత్సాహపఱ-వలసినది ఆపనులలో నొక్కటియైనను లేదు. భర్త ధర్మయుద్ధ-

మునకు పోవలసివచ్చినప్పుడు తనచేతులతో తానే భర్తకు కవచముతొడిగి భర్త వెడలినపిమ్మట ఇంటిలోనికిపోయి మూలకూర్చుండి ఏడ్వవలసినస్త్రీ కాదు సురమ. అడుగడునకు సురమ వణకుచుండెను, గాని అడుగడునకు భర్తకు ధైర్యము చెప్పుచుండెను. ఆపదసమయమప్పుడు పెక్కుమాఱులు ఉదయాదిత్యుడు సురమ ముఖమువైపు చూచియుండెను, సురమ నేత్రములనుండి అశ్రుధారలు కారుచుండెను, గాని యామె పాదములయందుగాని చేతులయందుగాని, వేఱెట్టిభయమును, వణకును కనఁబడలేదు.

ఒక నమ్మకమైన దాసిచేతికిచ్చి సీతాదేవిని భాగవతునిభార్యకును ప్రతిమాసము సొమ్మందఁజేయు ఏర్పాటు సురమ చేసినది. దాసి నమ్మదగినదేగాని ఈకబురు మంగళకు తెలియకుండ సూచవలసిన యవసరము దానికి కనఁబడలేదు, కనుక ఈసంగతి మఱియెవ్వరికిని తెలియకపోయినను మంగళకుమాత్రము తెలియకపోలేదు.

పదునాఱవ పరిచ్ఛేదము.

సీతాదేవునకును, భాగవతునకును జీతము రహస్యముగా వెళ్లుచున్నదని తెలియఁగానే ప్రతాపాదిత్యుఁడు మాటలు వృథా వ్యయముచేయక సురమ పుట్టినింటికి తత్క్షణమే పోవలసినదని అంతఃపురములోనికి వర్తమానము పంపెను. ఉదయాదిత్యుఁడు మనస్సును దృఢపఱచుకొనెను. విభ వీడ్కొనుచు సురమవద్దకు వఱుగెత్తినది; "నీవు వెళ్లిపోయినయెడల నే నీ శ్మశానపురిలో నెట్లుండఁగలను వదినా!" అనుచు సురమ భుజముపై చేయువేసి గట్టిగా కౌగిలించుకొనినది. సురమ విభ గడ్డముపట్టుకొని ఆమెను ముద్దుపెట్టుకొనుచు, "నేనేల వెళ్లెదను విభూ! నేనెక్కడికి వెళ్లెదను; నా కున్నదంతయు నిక్కడనే యున్నదికదా!" అనెను. కాని త్వరలో ప్రతాపాదిత్యుని యాజ్ఞ సురమకందినది, అప్పుడామె యిట్లనినది, "అమ్మగారింటికి వెళ్లుటకు నాకు కారణమేమియు నగపడలేదు. అక్కడనుండి రమ్మని వార్తలేదు, నన్ను తీసికొనివెళ్లుటకు మనుష్యులురాలేదు. నాభర్తయభిప్రాయముకూడ నేనిప్పుడు పోవలెనని కాదు ఎట్టికారణమును లేకుండ హఠాత్తుగా పుట్టినింటికిఁ బోవలసినయవసరము నాకు కనబడకున్నది" ఇది విని ప్రతాపుఁడు మండిపడెను, కాని కొంచె మాలోచింపఁగా కోపమువలన లాభములేదని యతనికి తోఁచినది. సురమను

బలప్రయోగమువలన బయటికి పంపుటకు వీలులేదు, ఒంటబల మంతఃపురములో పనికిరాదు. ఆడువారితో సంబంధించిన-విషయములలో ప్రతాపుడు కేవల మజ్ఞాని. బలవంతులయొడల బలముప్రయోగించుట ప్రతాపుడు బాగుగా నెఱుఁగునుగాని అబలలవిషయములలో ఎట్లుచేయవలెనో అతని తలలోనికి దూరునది దుర్లభం. అతఁడు లావుపాటిమోకులను త్రుంచి పారవేయఁగలఁడు. కాని సన్ననిదారమునఁ బడినముడి విప్పుటకు చేతకాదతనికి. స్త్రీ బోధపఱచుకొనుటకు సులభమైన పదార్థము కాదు, బోధపఱచుకోఁదగిన వస్తువు కాదు. స్త్రీలతో సంబంధించిన వీచిక్కువచ్చినను అది విస్ఫోటకము రాజు రాణిమీఁదవేయును ఆడువారినిగుఱించి ఆలోచించుచుమూర్ఖుండవలెను కోరిక లేదాయనకు; కూర్చుండుటకు సమయములేదు, దానికి తగినయోగ్యతయు లేదు—అట్లుచేయుట కేవలము నిష్ప్రయోజనమైనదని. ప్రతాపుడు రాణిని పిలిపించి "సురమను అమ్మగారింటికి పంపివేయుము," అనెను. "అట్లన నాబ్రహ్మఁడు, ఉదయునిపని యేమౌను" అని దుఃఖముతో రాణి యడిగెను. రాజు చీకాకుపడుచు—"ఉదయుఁడింకను చంటివాఁడుకాఁడు; రాజకార్యములు సులభముగా సాధించుకొనుటకై సురమను అమ్మగారింటికి పంపవలెను—ఇదే నాయాజ్ఞ," అని ప్రత్యుత్తరమిచ్చెను.

రాణి ఉదయునిఁ బిలిపించి "నాయనా, సురమను పుట్టి-

నింటికి పంపివేయనిమ్ము" అని యనెను. "ఎందుచేతనమ్మా, సురమచేసిన యపరాధమేమి?" అని ఉదయాదిత్యుఁ డడిగెను.

రాణి—"నాకేమి తెలియును నాయనా, మేము ఆడువారము మాకేమియు బోధపడదు. కోడలిని పుట్టినింటికి పంపుటవలన రాజకార్యమునకు కలుగులాభమేదో మహారాజావారికే తెలియవలెను."

ఉదయాదిత్యుఁడు—"నన్ను కష్టపెట్టి దుఃఖతునిఁజేసిన రాజ్యమున కెట్లు ఉన్నతికలుగఁగలదో నాకు తెలియకున్నదమ్మా. సహింపగలిగినంతదుఃఖము సహించుచునే యున్నాను. నాకు మఱియొట్టిసుఖమును ప్రాప్తిలేదు, అది నేనెఱుఁగుదును. సురమనుమాత్ర మేమిసుఖమున్నది, ప్రతిదినము నామె భరించుచున్న తిప్లే యామె ధరించు ఆభరణములు, ఉదయము మొదలు రాత్రివఱకు ఆమెను మన మామె నవమానించని రోజులేదు చివరకామె కిక్కడ స్థానముకూడ లేదనుచున్నారు. ఆమెతో మన కెట్టి బాంధవ్యమును లేదా, అమ్మా? ఆమె మనగడపకువచ్చిన ముష్టిదా, మనచిత్తము వచ్చినంతకాలము మనయింటనుంచి మనకిష్టములేనప్పుడు పొమ్మనుటకు? అట్లేయైనచో ఈ రాజప్రాసాదములో నాకుఁగూడ స్థానము లేదు, నానుఁగూడ సెలవిమ్ము, అమ్మా!"

రాణి ఏడ్చుచు నిట్లనెను, "మహారాజుగారికి ఎప్పటి కేబుద్ధిపుట్టునో నాకేమియు బోధపడదు తండ్రీ. కాని కోడలు-

మాత్రము మంచిదికాదు, అదియు నిజమేనాయనా! అది మనయింటిలో కాలుపెట్టినది—ఇంటిలో మతిసుఖమన్న-మాటలేదు—ఆమాట తలఁచుకొనినమాత్రాన లోపున మంటపుట్టును. కనుక నామాట విని రెండురోజులపాటు కోడలిని అమ్మగారింటికివెళ్లనిమ్ము నాయనా, చూతము—మన-యింటి లక్ష్మి తిరిగి మనయింటికి వచ్చునో రాదో తెలియును!"

ఉదయాదిత్యుఁడు తల్లిమాటలకు జబాబీయలేదు. ఊరక కొంచెము కూర్చుండి లేచి బయటికి పోయెను.

రాణి వీడ్కొనువచ్చి ప్రతాపాదిత్యునిమీఁదపడినది—"సురమను పంపివేసినయొడల ఉదయుఁడు మతిభ్రమకుఁడు మహారాజా! కాని వానితప్పేమియులేదు. ఆరాక్షసి వానిని మంత్రముతో కట్టియుంచినది." ఇట్లని వెక్కి-వెక్కి ఏడ్వ సాగెను.

"సురమ పోకుండిన ఉదయుని చెరసాలలో పెట్టియుం-చెదను" అని మహారాజు అతికోపముతో పలికెను

రాణి రాజుగారియొద్దనుండివచ్చి సురమను పట్టుకొని-నది—"నాకొడుకు నేమిచేసితివే నీముఖము తగులఁబడ! నా తండ్రిని నాకిచ్చివేయవే! నీవునాయింట నడుగు పెట్టినదిమొద-లు వానిని పట్టుకొంటివి పిశాచమువలె, వానిని నాశనము చేసితివి పూర్తిగా, రాజకుమారుఁడు వాఁడు, చివరకు వాని చేతులకు సంకెలలువేయించనిదే నీమనస్సునకు శాంతి కలుగ-దట్లే?"

"నావలన ఆయన చేతులకు సంకెలలా ఆత్తయ్యా! అట్టిన నే నిప్పుడే పోవుచున్నాను," అనినది సురమ, భయముతో వణకుచు విభకడకుఁబోయి సురమ ఆమెతో నంతయుఁ జెప్పినది, విభ భుజముపై చేయివేసి ఆమెను కౌఁగిలించుకొని "విభా నేనీక్షణమే పోవుచున్నాను బవళిశేఁ నన్ను మతియిక్కడకు రానీరు" అనినది. విభ యేడ్చుచు సురమపైఁబడినది. సురమ ఆక్కడనే చతికిలఁబడిపోయినది.

ఆమెయెదుటనున్నది అంతములేని భవిష్యత్తు ; ఆభవిష్యత్తున అందరాని అద్దరినుండి ఒక్కమాటమాత్రము వచ్చి సురమచెవిని పడుచున్నది.—"నుతి లేదు!" ఇఁకమతి, నేను రాలేను, నాకు మతి బ్రతకులేదు, ఏమియుఁ బ్రయోజనము లేదు! ఎదుట వ్యాపించియున్నది. భయంకరమగు భవిష్యత్తామెకన్నుల కగపడుచున్నది. ఆమెకు సదా కనబడుచుండెడిముఖము ఆభవిష్యత్తులో కనఁబడదు, మునుపటియాటపాటలులే వందులో, మునుపటి యాదరణములేదు. ఆభవిష్యత్తులో హృదయమునకు హృదయమునకు సంయోగములేదు, ప్రాణమునకు ప్రాణమునకు కలయికలేదు ; ఒకరివైపొకరు చూచుచున్నప్పుడు కన్నులలో అనురాగములేదు, గుండె బద్దలైనంతదుఃఖము కనఁబడుచున్నను, కన్నులలో తడిలేదు, ప్రేమలేదు—ఎంత భయంకరమైనది అట్టిభవిష్యత్తు ! సురమ గుండె గబగబ కొట్టుకొనుచున్నది, తలతిరుగుచున్నది, కన్నుల నీరెండిపోయినది. ఉదయాదిత్యుఁడు గదిలో కాలుపెట్టియుఁ

బెట్టకమునుపే సురమ యతనికాళ్లు పట్టుకొని, ఆపాదముల గుండెపై నుంచుకొని గట్టిగా నొక్కుకొనుచు, గుండెపగులునా యనునట్లు వెక్కివెక్కి ఏడ్వసాగినది. సురమ ఇంతగా నెన్నడు నేడ్వలేదు. అంత గట్టిచిక్కుకొనిన మనస్సైనను నేడు ముక్కలుముక్కలై పోయినది ఉదయుడు తత్క్షణమే నేల చతికిలబడి సురమ తలను ఒడిలో పెట్టుకొని "ఏమి సురమా ఏమైనది?" అని యడిగెను సురమ ఉదయాదిత్యుని ముఖమువైపు చూచుచు, వెక్కివెక్కి ఏడ్చుచున్నది, నోటినుండి మాట రాలేదు—ఏమి జబాబు చెప్పగలదు పాపము! చివరకు అన్నది—"ఆముఖము నాకీకి కనబడదా? సాయంకాలమువచ్చి నీవాకిటికిలో కూర్చుండియున్నప్పుడు నేనాస్థక్కనుండనా? రాత్రి దీపము ముట్టించినతరువాత నీవువచ్చి ఆద్వారమున నిలబడియుండగా నేను చిలుసవ్వనివ్వచు నీరెండుచేతులను పట్టుకొని నిన్నుగదిలోనికి తీసికొనిరానా! నీ విక్కడనే యుందువుగాని నేను ఎక్కడనోగదా!" "ఎక్కడనో" అనుదానిలో నెంత నిరాశయుండెను! అందలేనిదూరము. దాటలేని ఎడబాటు అని అనునట్లామాటవలనం దట్టుచుండెను. "నిన్ను చూచిచుటకుమాత్రము సెలవిచ్చి, అంతకంటె దగ్గఱకు పోరాడదని ఎవరైన నన్నాజ్ఞాపించిన నీవు నాకెంతో దూరమైపోతివని అనిపించుచుండునుగదా, ఆమాత్రమును కూడదన్నప్పుడు అదూర మంత కెన్నింతలో అధికమౌనుగదా, నీకుబుద్ధి నాకు తెలియుటకు కొంతకాలము పట్టు-

ననునంతదూరమున మనముండునప్పుడు అదియే భరింపలేని-దూర మనిపించునుకదా. నీవు నాకు కనబడనియెడల నేను చచ్చిపోయెద ననునప్పుడుకూడ నీవు నాకు కనబడలేనప్పుడు నేను బ్రతికియేల—ఈరెండుకాళ్లను గుండెపై గట్టిగా నొక్కుకొని యీక్షణమే ప్రాణత్యాగముచేయుట పరమ-సుఖము!"

———

vaaradhionline.com

పదునేడవ పరిచ్ఛేదము.

కథాప్రారంభమున సూచింపఁబడిన రుక్మిణియే ఇప్పుడు రంగమున ప్రవేశించిన మంగళ. ఆమె రాయగడు విడిచివచ్చి మాఁవుపేరు పెట్టుకొని యశోహరప్రాంతదేశమున నివాసము-చేయుచున్నది. రుక్మిణిలో నసాధారణగుణ మేమియును లేదు. విషయాపేక్షతోను, ఈర్ష్యతోను, నిండియుండి, నలుగురను లోఁబఱచుకొనఁగోరు నీచస్వభావముగల అతిసామాన్యస్త్రీ యామె. నవ్వు, యేడ్పు లామెకు చేతిలోనిపనులు, అవసర-మైనప్పు డవి ఒక్కక్షణములో బయటికి వచ్చుచుండును,అవ-సరమైనచో ఒక్కక్షణములో మాయమైపోవుచుండును. కోప-మువచ్చునప్పు డామె యొక ప్రచండస్వరూపము ధరించును; ఆకోపమునకు కారణమగువారిని తనగోళ్లతోను, కోరలతోను చీల్చివేయునా యునితోచుచుండును. అట్టిసమయముల నామె అంతగా మాటలాడదు, గజగజ వణకుచుండును, ఆమెకండ్ల-లోనుండి అగ్నిజ్వాలలు పైకివచ్చుచుండును, కరఁగి మరు-గుచున్న ఇనుమువలె కోప మామెహృదయకటాహమందు కుతకుతమని ఉడుకుచుండును ఈర్ష్య పామువలె నామెమన-స్సులో బుస్ బుస్ మనుచు తోక నిటునటు కొట్టుచుండును. ఇది యిట్లుండ నుతీయొక మూలనుండి వ్రతములును తాంత్రి-కానుష్ఠానములును ఆమె సల్పుచుండును. ఆమెతో పరిచయ-

మున్న వా రందఱిమనస్సులను ఆమె అత్యద్భుతముగ పోల్చు-
కొనఁగలఁడు. యువరాజు సింహాసన మెక్కునప్పుడు అతని-
హృదయమునఁ దనసింహాసనమును వేసికొని అతని హృదయ-
రాజ్యముతోపాటు యశోహరరాజ్యమునుగూడ పాలించు-
చుండవలె ననుఘోరిక యామెను స్వప్నములోనైన విడువకు-
న్నది. ఆకార్యము సాధించుట కామె చేయలేనిదని యేమి-
న్నది? రాజప్రాపాదమునసుండు దాసదాసీజనమంతతోఁ ననేక-
దినములనుండి యెంతయో ప్రయత్నముపై స్నేహముకలిపి
యుంచినది. అక్కడ జరుగుచుండు చిన్నచిన్న సంగతులుగూడ
నామె తెలిసికొనుచుండును. సురమముఖ మేమాత్రమైన
వాడినవఁగానే ఆవార్తవచ్చి యామెచెవినిపడును. ప్రతా-
పాదిత్యునిశరీరమున నెట్టి యస్వస్థతగలిగినను ఆమె కానూట
నిమిషములమీఁద జెలియును—వినిఁ ఎంతకాలమున కాశనీ-
శ్వరునకు చాపువచ్చునని యామె యనుకొనుచుండును.
ప్రతాపాదిత్యుని మృత్యువునుగూర్చియును, సురమ మరణ-
మునుగుఱ్ఱియును, నామె ఎన్నియో యనుష్ఠానములు
చేయుచుండెను. గాని నేటివఱకు నొక్కటైనను సఫలముకా-
లేదు. "నేఁడు సురమయో లేక ప్రతాపాదిత్యుఁడో తెల్ల-
వాఱుసరికి మంచముపై చచ్చిపడియుండు" ననుయాశ ప్రతి-
దినమును ప్రాతఃకాలమున నామెలో పుట్టుచుండును చివర-
కంతకంతకు నోర్వుతగ్గి "నామంత్ర తంత్రములన్నియు తగులఁ
బడనీ, కాని వారు నాచేతి కొక్కమాఱు దొఱికినచో నా

కోరికను మనసార నెరవేర్చుకొందును," అని తాను నాలో నాను యనుకొనుచుండెను. ఇట్లనుకొనుచు పండ్లు బిగింపఁబోయి పెదవులు కఱచుకొనుటవలన నోట రక్తముకూడ అప్పుడప్పుడు కారుచుండును.

రాజసేనకును రాణికిని సురసుయొక్కలాలనవిముఖత తెలిసినదనము పెరుగుచుండుట చక్రిణికిఁ జెలిసినది. చివరకు సురమను నగరమునుండి పంపివేయవలె ననుప్రసాదముకూడ జరిగినదని విని యామె అమితముగ సంతోషించినది. ఏలను సురమ అచ్చటనుండి పోకుండుట కనిపెట్టి ఉపాయము మొదలఁబెట్టినది.

అనేకవిధములైన మంత్రములు, తంత్రములు, మందులు ఎఱిగినమంగళ ఆమెవేగల పిలిపించుకొని రాణీబాధను పెరుగుచున్నదని రాణీబాధను పెరుగుచుండుటకు సురమ సచ్చుటకుగాని పంపివేయకి మిగుల్ప్రయత్నము రాజు సేనలను నాపెవద్దనుండి త్రిప్పివేయుట మంచిదని రాణికి తోచి, రాణి దానికి తగినయౌషధము మంగళయొద్దనుండి రహస్యముగ తీసికొనిరమ్మని మాతంగను బంపినది.

మంగళ బహువిధములైన వేళ్ళులను దెచ్చి, వానిని ముక్కలుచేసి, దంచి, నూరి, మంత్రములు చదువుచు రాత్రియంతయుఁ గూర్చుండి, వానినన్నిటిని కలిపి యొకవిషతుల్యమైన యౌషధమును తయారుచేయుచున్నది. ఘోరిబయట ఎటువైపునను కెట్టిశబ్దమును వినఁబడని ఆయర్ధరాత్రివేళ ఆచెట్లనడుమ దాఁగియున్న కుటీరములో అమాంతము దస్తాశబ్దము పుట్టు-

చున్నది. ఆనిశ్శబ్దమగు నడుమరేయి నీశబ్దమొక్కటియే నామెకు తోడు. ఇది యొకతళ మై పిరామములేక వినిపించుచుండుటచే నామెమనస్సు ఏ ఆంతర్యుత్సాహముతో నాట్యము చేయుచున్నది.

ఔషధము తయారగుట కైదుదినములు పట్టినవి. ఆవిషము సిద్ధపరచుట కైదుదినములు పట్టకపోవునుగాని సురమ మ్మూర్ఛతనొందునపుడు ఉదయాదిత్యనిమనస్సున నెట్టిదుఃఖమును పట్టుపండుటలు చేయుటకై మంగళ యనేకమంత్రములు చదువవలసివచ్చెను, నానావిధములైన యనుష్ఠానములు చేయవలసివచ్చెను.

మహారాజుగారింకొంజెప్పగానే సురమ నిచ్చటనే మతికొన్నిదినములు లుండనిచ్చిరి. సురమను పంపివేయుదురని తెలసినప్పటినుండి విభను ఏటుచూచినను మహాసముద్రమువలె నుండి ఆమె ఎల్లప్పుడును సురమతోడనే యుండును, ఏమియు మాటలాడక చూచువలె దినమంతయు సురమవెనుకనే తిరుగుచుండును. ఒక్కొక్కరోజు గడచుచున్నది, సాయంకాలమగునప్పటికి విభను తోలినాటికంటె దగ్గఱకు లాగుకొని గట్టిగా కౌగిలించి పట్టుకొని యుంచుకొనవలెనని సురమకు కోరిక పుట్టుచున్నది. దినములను చీల్చి యామెప్రాణమునుండి వేరుచేసి యెవరో లాగుకొనిపోవుచున్నట్లనిపించుచున్నది సురమకు. ఏటుచూచిన సంధ్యకార మనిపించుచున్నది విభకు సురమకుగూడ నేటుచూచినను శూన్యమే! ఆమె ఉదయా-

దిత్యుని పాదములకడ బడియుండు నొకప్పుడు; ఒకప్పుడతని యొడిలో తలపెట్టి పండుకొనియుండును. మాటాడక యతని-ముఖమువైపు చూచుచుండుటతప్ప మఱియేమియు చేయ-లేదు. ఉండియుండి "ప్రభూ, నాసర్వమును నీచేతి కొప్పజెప్పి-పోవుచున్నానే," అనుచు చేతులలో రెండుకన్నులను నొక్కుకొని వెక్కివెక్కి యేడ్చుచుండును.

సాయంకాలము కావచ్చుచున్నది, మరునాటిప్రాతఃకాలమున సురమను అమ్మగారియింటికి పంపివేయుదును. ఒకొక్కక్షణమా, తనసర్వమును సురమ విభుచేత కప్పజెప్పనది. సురమను తనతోడ నుండుకొనగలిగినపు డే, లేనిచో తానుసుఖాస్పదమునుండి వెలిపోయెదనని దృఢప్రతిజ్ఞ చేసి-కొని ఉదయాదిత్యుడు ప్రశాంతుడై హాయిచ్చుండియుండెను. చిక్కబడగానే సుమకాళ్లలో పరాకు పుట్టినది, తల తిరుగుట మొదలుపెట్టినది. ఆమె నుఱే నిలిచియుండలేక, తనగదిలోనికిఁ బోయి మంచమునై పడిపోయి, "ప్రభూ, ప్రభూ, అన్నయ్య కొకసారి పిలుచుకొనిరమ్ము, ఒక్కనిమిషమైనను ఆలస్యము-చేయకుము," అనెను.

ఉదయాదిత్యుడు గదిలో నడుగు పెట్టగతోడనే సురమ "నాథా, రమ్ము రమ్ము నాకేమైనదో చూడుము," అని రెండు-చేతులను భర్తవైపు చాచెను. ఉదయాదిత్యుడు మంచము-దగ్గఱకు రాంగానే అతని రెండుకాళ్లను పట్టుకొనెను. ఉద-యాదిత్యుఁడామంచముపై కూర్చుండెను, సురమచేతులును,

కాళ్లును, చల్లఁబడిపోవుచున్నది. ఉదయాదిత్యుఁడు "ఏమైనది సురమా, ఏమైనది," అని భయముతో తడఁబడుచు నడిగెను. సురమ ఉదయాదిత్యునివైపు మెల్లఁగ ముఖము నెత్తి "నా-రోజులు పూర్తియైనవి," అనుచు, చేతులు ఉదయాదిత్యుని భుజముపై వేయఁ బ్రయత్నించినది, కాని చేతులు లేవలేదు. ఉదయుఁడు సురమతలను తనరెండుచేతులతో నెత్తఁబోయి, "నన్ను విడిచి నీవెక్కడికి పోవుచున్నావు సురమా ? నీవు లేనిచో నాకు మఱి యెవరున్నారు సురమా?" అనుచు నేడ్వసాగెను.

నిభ మతిపోయినదానివలె శూన్యనేత్రములతో సురమవైపు చూచుచుండెను, సురమయు నా మొవంక చూచుచుండెను.

ఆసమయమున, సురమయు సుదయాదిత్యుఁడును ప్రతిసాయంకాలమును కూర్చుండు కిటికీతలుపు తీసియున్నది. ఆకాశమున నక్షత్రములు కనఁబడుచున్నవి, మెల్ల మెల్లఁగ గాలి వీచుచున్నది, అన్నివైపులను నిశ్శబ్దము. గదిలో చిన్న-దీపము వెలుఁగుచున్నది, దేవాలయమునుండి వచ్చుచుండిన జయఘంటానాదమును, శంఖనాదమును, క్రమక్రమముగా నిలిచిపోయినవి. సురమ మృదుస్వరముతో,"నాకనుల కేమియు నగపడకుండనున్నది, నీనోటితో నేదైన ననుము నాథా," అనెను.

సురమ విషము తిని చచ్చిపోయినదని అంతఃపురములో అనుకొనుచున్నమాట విని, రాణి సురమగదిలోనికి పరుగెత్తుకొనివచ్చెను

అంతఃపురములోని వారందరును నా మివెంటఁబడిరి. రాణి సురమనుజూచి, "సురమా, నాతల్లీ, నీవెక్కడకును పోనక్కరలేదే, నీవు మాయింటి లక్ష్మివమ్మా, నిన్నెవరు వెళ్లుమన్నారు తల్లీ!" అని మొరపెట్టుచు నేడ్వ నారంభించెను. సురము అత్తగారిపాదధూళి తలపై నుంచుకొనెను, రాణి యేడ్పు రెండింతలైనది. "అమ్మా, నీవు కోపముపచ్చి వెళ్లిపోవుచున్నావే, తల్లీ!" అనుచు రాణి ఏడ్చెను. అప్పటికి సురము నోట మఱి మాటలేదు, ఏమో చెప్పఁబోయినదిగాని చెప్పలేకపోయెను అప్పటికి తెల్లవాఱుచున్నది, "అంతయు నైపోయెనా," అనిచెప్పి వైద్యుఁడు పోయెను.

"అన్నయ్యా అన్నయ్యా!" అని ఏడ్చుచు విభ సురను గుండెపైఁబడి, యామెను కౌగిలించుకొనెను. ఇట్లు కొంతసే పైనది తెల్లవాఱినది. ఉదయాదిత్యుఁడు సురమతల నింకను తనయొడిలోనే యుంచుకొని కూర్చుండెను.

సురమ లేనేలేదా ? లేనట్లు విభ కనిపించలేదేలనో? 'సురమ కనఁబడుసు, ఇక్కఁడెక్కఁడనో యున్నది!' అనుకొనుచు తనలోనున్నప్రాణము సురమను వెదకుచు తిరుగుచున్నదా యనునట్లు విభ ఈగదినుండి యాగదికి, ఆగదినుండి యీగదికి తిరుగుచున్నది. సాయంకాలము తలదువ్వుకొనువేళ యగు-చున్నది, సురమవచ్చి మామూలుప్రకారము జడవేయునను-కొని ఆమెకొఱకై కనిపెట్టుకొనియున్నట్లు విభ యూరక కూర్చుండియున్నది. వేళ దాటిపోయినది, చీకటిపడినది, ఐనను సురమ రాలేదే! నేఁడు జడవేయుట మఱి జరగదు. నేఁడు విభముఖ మెంతయో వాడియున్నది,ఐనను సురమ రాలేదేల? సురమ యెన్నఁడును నిట్లు చేయదే! విభముఖమున కొంచెము విచారము కనఁబడుటకి సురమ ఆమెయొద్దకు వచ్చి భుజముపై చేయివేసి యామెను గట్టిగా కౌగిలించుకొని ఏమైనను నామెను వదలక ఆమెముఖము చూచుచు కూర్చుండునదే? నేఁడు?—గుండె బ్రద్దలైపోయినను నేఁడు సురమ రాదు! రాదు! రాదు!

ఉదయాదిత్యుని బలములో సగము తగ్గినది. ప్రాణ-ములో సగము పోయినది. సురమ అతఁడుచేయు ప్రతికార్యము లోను దాఁగియుండు నాశ, ఆమెయే అతని యుత్సాహదాత, ఆమెయిచ్చుసలహాయే అతనికి అన్నిసహాయములకంటె నెక్కువ

సహాయము, ఆమె చిఱునవ్వే అతఁడు పొందఁగోరు బహుమానము—అట్టిసురమ మతీకాదు. అతఁడు తనపడకగదిలోనికిఁ బోయి, ఏమి బుద్ధిపుట్టినదోగాని, నాలుగువైపులను పరీక్షించి చూచును—కాని ఎవ్వరును లేరే! మెల్లఁగఁబోయి కిటికిలోఁ గూర్చుండును కాని సురసు గూర్చుండుస్థలము మాత్రము వెలితిగా నున్నది! నాలుగువైపులను వెన్నెల, ఎదుట నరణ్యము, మునుపటివలెనే గాలి వీచుచున్నది—ఇట్టి రాత్రి సురసు నాకడను రాకుండ నుండఁగలదా? అనిపూర్వదిక్కునకి అనిపించుచుండును కాఁబోలు.

హఠాత్తుగా సురసుసంభాషము వినఁబడిన ట్లనిపించి ఉదయుఁడులేచి చుట్టుచూచును—అరుంధరుని పోలికసినను ఎవరైన నుందురేమో యని కలయఁదిరుగులను చూచును, బిగ్గరగాఁబిలుచుచుండొకఁడు బోయి కిటికిలో చూచును. మునుపు, రోజంతయు ఏకాకిధనుర్ధారియైన చిన్నచిన్నజనులలో తిరుగఁజూచుండుటచేతను, ప్రతిదినమును సాయంకాలము కాఁగానే ఎందరో అనేకవిధములమనులనుచూర్చి యతనిపలుకో కోరుచు వచ్చుటచేతను, ఫలమూలకులాదుల నతనికి ఉపహారముగ నిచ్చువాఁడు, దయువాఁడు వారిసుశీలమునుచూర్చి ప్రశ్నించుచుండువాఁడు. ఇప్పు డట్లుచేయలేకున్నాఁడు, పనిసు సాయంకాలమగుసప్పటికినలసిపోకగదివైపు మరలుచున్నాఁడు. "గతితలుపు లెఱిఁగుపరికి నేఁడు సురస తనకిటికిలో గూర్చుండియుండునా!" అని ప్రతిదినమును హఠాత్తుగ నతనికి తోచు-

చుండును. విభ వాడినముఖముతో ఇటునటు పిచ్చిదానివలె తిరుగుచుండుట చూచినప్పుడెల్లను ఉదయునిగుండె బ్రద్దలగుచుండును. ఉదయుఁడు చెల్లెలిని పిలిచి దగ్గఱకూర్చుండఁబెట్టుకొని ముద్దుతో మాటలాడుచుండును. చిట్టచివరకు మతియాపుకొనలేక విభ యేడ్చుచుండును, ఉదయుఁడుకూడ కన్నుల నీళ్లుపెట్టుకొనును. ఒకనాఁడు అన్నయ్య విభతో, "చెల్లీ, నీకుఁబంటమిగిలిఁయున్న దేమున్నది, నిన్ను మీఅత్తవారియింటికి దిగఁబెట్టునేర్పాటు చేయనిమ్మమ్మా," అనెను విభ యూరకుండుటచూచి, "నాదగ్గఱ సిగ్గెందుకమ్మా, నాతో చెప్పనియెడల నుతీయెవరితో నీమనస్సునందుమాట చెప్పఁగలవు చెల్లీ!" అని ఉదయుఁడడిగెను. విభ యేమియు నుత్తరమీయలేదు; కాని అట్టిప్రశ్న యడుగ ననవసరము. పుట్టినింటనుండుట కెన్నఁడైన బుద్ధిపుట్టునా యేమైనను? ఆమె యుండఁగోరు—ఆచంద్రదివాకరములకు పోవుటకై యామెప్రాణము కొట్టుకొనుచుండవలెను. కాని యామెను తీసికొనిపోవుటకింకను ఎవ్వరును రాలేదేమియోకదా?

విభ నత్తవారియింటికి పంపుటనుగూర్చి ఉదయుఁడు తండ్రితో నొకనాఁడు ప్రసంగించెను. తనకేమియు నభ్యంతరము లేదని తండ్రి యనెను "కాని విభయెడల వారి కెట్టియాదరణమున్నను వారే ముందు కబురు పంపియుందురే అది లేనప్పుడు మనమేల తొందరపడవలయును," అని తండ్రి చెప్పెను.

విభ కనఁబడునప్పుడెల్లను తల్లి యేడ్చుచుండును. భర్తయుండికూడ విధవవలె నుండవలసిన విభనుచూచిన నెవరికి దుఃఖముకలుగదు? ఇదియునుగాక రాణికి అల్లునిపై మిగులదయ. అతఁడు కేవలము కృతఘ్నతముకొలఁది చేసినదాని ఫలమిట్టిది యగుట రాణి కెంతమాత్రము నిష్టములేదు. "విభ నత్తవారియింటికి పంపుము మహారాజా," అని రాణి ప్రతాపుని వేఁడుకొనినది. "అనేకమాఱు లామాట నీనోట వింటిని నాకు పిసుగుపుట్టించకుము, విభను పంపుమని వారు నన్నెప్పుడు వేఁడుకొనెదరో అప్పుడే విభ వారికి లభించును," అని ప్రతాపుఁడు గోపగించుచు ననెను.

రాణి—"అత్తవారియింటికి వెళ్లకి పిల్ల యిక్కడనే చాలకాల మయిండిపోయినయెడల నలుగురు నేమందురు?"

రాజు—"కానుకోరి ప్రతాపాదిత్యుఁడు తనకొమార్తెను పంపినప్పుడు రామచంద్రరాయ లామెను తనయింట ప్రవేశింపనీయక గడపదగ్గఱనుండి తోలివేసినయెడల నలుగురును ననునదేమి?"

మహారాజువారు చేయుపనులకు ఒకొక్కప్పుడు దారియు కొన్నను నుండఁదనుకొనుచు రాణి యేడ్వసాగెను.

పంచొమ్మిదవ పరిచ్ఛేదము

మానావమానములనుగుఱించి రామచంద్ర రాయలకుఁ గలజ్ఞానము మహాసూక్ష్మమైనది. ఒకనాఁటిసాయంకాలము రాజావారు నిమూనారాధ్ధులై బయలువెడలిరి. మూఢులగు సాలెవాండ్రిద్దఱు, దారిప్రక్కను తమగుడిసెయెదుట బట్టలు నేయుచుండిరి. రాజావా రాదారిని పోవునప్పుడు సాలెవాండ్రు లేచి నిలుచుండలేదని, రాజావారు గొప్ప గందరగోళము చేసిరి. ఈయన యశోభిలాషులలో మూఢుఁడొకఁడు సున్నిపిండొకనాఁడు నౌకరుతో నేదో పనిచేయుమని చెప్పెనఁట—పాప మామూఢుఁడు పొరపాటున ఒకఁనికి మఱియొకఁడని చేసికొని వచ్చెనట. పౌరుషశాలియగు రామచంద్ర రాయలు మిగుల కోపగించి అత్తవారియింట తనకుఁ దగినమర్యాద జరగకున్న దనియు, తన్నెవరూ ఆహ్వానించుట లేకున్నను యజమానులయొద్ద నేర్పుకొనుచున్నానియు, సిద్ధాంతీకరించెను మఱియు ముగా, అది జరిగిననాఁటియుదయమే యువరాజు, దేవరయాదిత్యుఁడు, ఆనౌకరుకే యేమియో చెవిలో జెప్పుచుండెను. ఆచెప్పినది రామచంద్రుని యవమానించుటకవలెనని కాకి మఱియేమి కాఁగలదు? ఒకనాఁ డెవరోనలుగురు పిల్లవాండ్రు కలసి మంటసింహాసన మొకటిచేసి, మంటితోనే రాజును మంత్రిని, కొంతమంది సభ్యులను చేసి రాజుదర్బారు—ఆట ఆడుకొను-

చుండిరి. ఈవృత్తాంతము రాజావారు విని ఆబాలకులతండ్రులను పిలిపించి భయపెట్టిరి.

నేడు రాజుగారు సింహాసనమున బాలీసుపైఁజేరఁబడి గుడుగుడు పీల్చుచుఁ గూర్చుండియున్నారు. ఎదుట నిలిచియుండు దరిద్రుఁడు అపరాధి, విచారణ జరుగుచున్నది రామచంద్రరాయలు మామగారియింట నున్నరోజున జరిగినకథనుగురించి వీఁడేదో సందర్భమున నొంతి పని, తరుస్నేహితులతో కలసి ఆఘటనను సూర్చి వాదవచేయుచుండెనఁట— ఈసంగతి వానివిరోధి యెవఁడో విని రాజుగారిచెవిని వేసెను. రాజుగారికి కోపమువచ్చి వానిని పిలిపించి వానికి జాన్వాసు కారాగారవాసమిచ్చుట యుచితమూ లేక వానిని యరతీయించుట మంచిదా యని ఆలోచించుచున్నారు.

"మహా యోగ్యుఁడవురా నీవు!" అని యనుచున్నారు రాజుగారు.

"శరణు శరణు మహాప్రభూ, నేనట్లని చేయఁగలవాఁడనుకాను," అని వీడ్కొను వాఁడు ప్రార్థనచేయుచున్నాఁడు.

ప్రతాపునితో మన మహారాజావారిని సరిపోల్చుట యెంతసాహసమురా నీకి మూర్ఖుఁడా!" అని మంత్రి యనుచున్నాఁడు

దివాను— "ప్రతాపాదిత్యుని తండ్రికి రాజుదవి మొదట లభించినప్పుడు రాజతిలకముపెట్టి రాజ్యాభిషేకము

చేయింపమని వచ్చి అతఁడు మనచుహారాజావారి తాతగారిని ప్రార్థించెను. అతఁ డెంతయో యేడ్చి వేఁడుకొనఁగా తాతగారు తమ ఎడమకాలి చిటికెనవ్రేలితో అతని నొసట తిలకము పెట్టిరి, ఆమాట నీవు వినలేదేమో, మూర్ఖుఁడా!"

రమాయి—"ప్రతాపాదిత్యుఁడు, ప్రతాపాదిత్యుని తండ్రి విక్రమాదిత్యుఁడు—వారివంశములో రాచతిలకము ఈ రెండుతరాలనుండియే. ప్రతాపునితాత వానపాము, వానపాము బిడ్డడు జలగ—ఆజలగ ప్రజలరక్తము పీల్చిపీల్చి ఉబ్బినది. జలగ బిడ్డఁడు తల నేల కొట్టికొట్టి చేటవలె చేసికొని ఆచేటతలను పడగవలె నెత్త నేర్చుకొన్నాఁడు. వంశపారంపర్యముగా మేము రాజసభలలో నుండువారము—పాము మంత్రగాండ్రము మేము, జాతిపా మేదో పోల్చుకొనలేమా?" రాజావారికి మహాసంతోషము కలిగినది. నవ్వుచు గుడుగుడు పీల్చుచున్నారు. రాజసభయందు ప్రతాపుని నేదో కారణముపై తిట్టనిదిన మెప్పుడు లేదు. రామచంద్రుని రాజసభ నలంకరించియున్న సైనికులు ప్రతాపునివీఁపుపై వాగ్బాణములు గురిపించి తనుయష్టులపాదులను ఖాలీ చేయక సభ యేనాఁడును ముగియకున్నది. అది ఎట్లున్నను నేటి యపరాధినూత్రము మిక్కిలి యేడ్వసాగెను; అప్పు డాప్రచండప్రతాపముగల రామచంద్రరాయలు వారు "ఈమూఁఅమూత్రము నిన్ను ప్రాణములతో విడుచుచున్నాను, ఇటుపైని జాగ్రత్తగా నడచుకొనుము" అనిరి.

సభ్యులందరును పోయిరి, మంత్రియు విదూషకుఁడును మాత్రమే సభాస్థలమందున్నారు. ఇంకను ప్రతాపునివిషయమైయే మాటలు జరుగుచున్నవి.

"తమరు యశోధరు విడిచిన తరువాత నక్కడ యశోధరులో పెద్దగొడవ జరిగినది. కొమారై విధవయైనయెడల గాజులును మురుగులును అమ్మి ఖజానా వృద్ధిచేయవలెనని యాశించును ప్రతాపాదిత్యుఁడు. దాని కడ్డువచ్చుచుండు నుదయాదిత్యుఁడు—దీనిని గుఱించి గొప్పగందరగోళమైనది."

రాజుగారు నవ్వుచు, "వహావ్వా" అన్నారు.

మంత్రి—"ప్రతాపుఁ డిప్పుడు మిక్కిలి దుఃఖించుచున్నాఁడని వినుచున్నాను మహారాజా; ఎట్లైన కొమారైనిచ్చుటికి పంపుటకు వీలౌనాయని నిద్రాహారములు విడిచి గాఢంబగ ఆలోచించుచున్నాఁడు.

రాజుగారికి మహాఆనందముకలిగినది, "నిజముగా!" అని నవ్వుచు, గుడాకు వడిగా పీల్వనారంభించిరి.

మంత్రి—"పిల్ల నత్తవారింటికి పంప నవసరములేదు, మామహారాజుగారు మీయింటిపిల్లను పెండ్లాడుటవలన మీపెద్దలు వెనుక నేడుతరములనుండికూడ తరించిరి. మీపిల్లను తమయింటికి తీసికొనిపోయి తమవంశము నింకను నీచముగ చేసికొనునంతపుణ్యము మీరేదియు చేయలేదని నేను చెప్పితిని—నేనన్నది ఎట్లున్నది రమాయ్?"

రమాయి—''ఎట్లున్నదని యడిగెదవేల ! బురదలో కాలుపెట్టినతరువాత ఇంటికి వచ్చి లోనికి ప్రవేశించునప్పుడు కాలు కడుగుకొనక మఱియేమి చేయఁగలరు, మహారాజా!"

ఈవిధమున హాస్యపరిహాసములు జరుగుచుండెను ప్రతాపాదిత్యుఁడును ఉదయాదిత్యుఁడును ఎదుట నిలువఁబడి-యున్న ట్లూహించి వారినవమానపఱచుచుండిరి. ఉదయాది-త్యుఁడు చేసినయపరాధమేమో తెలిసికొనుట కష్టము—అతఁడు తనపై వచ్చిపడునపాయమును లక్ష్యపెట్టక రామచం-ద్రుని ప్రాణములను కాపాడెను,—ఇది మఱచి అతఁడు ప్రతా-పాదిత్యుని కుమారుఁడనిమాత్రము జ్ఞప్తియుంచుకొని ఆయ-పరాధమునకై రామచంద్రుఁడతనిని దూషించుచుండెను, ఎగతాళిచేయుచుండెను. దీనినిబట్టి రామచంద్రునిది క్రూర-స్వభావమని మన మూహింపఁగూడదు, అతనిస్వభావమున నొకవిధమైన లఘుత్వముండెను—లఘుహృదయుఁడనవచ్చు-నతనిని; విశాలతలేని మనస్సతనిది. ఉదయాదిత్యుఁడు తన-ప్రాణమును గాపాడెనని రామచంద్రుని కెట్టికృతజ్ఞతయు లే-దు—అట్లుకాక మఱియెట్లు కాఁగలదు, అట్లు కాకుండిన మిగుల యన్యాయమగునని రామచంద్రునివాదము. రామ-చంద్రుఁ డాపదలోపడియున్నప్పు డందఱును కలసి యతనిని కాపాడుటకాక మఱియేమిచేయఁగలరు? రామచంద్ర రాయల-కాలిలో ముల్లుగ్రుచ్చుకొనిన జగత్తులోనుండు నందఱికును బాధ కలుగక మానదని రామచంద్రుని నమ్మకము ప్రపంచము-

లోనుండు సామాన్యులలో నతిసామాన్యునికైనను తనయా-
పదముందఱి మహారాజాధిరాజైన రామచంద్రరాయల యా-
పదయైనను లెక్కలోనిదికాదని రామచంద్రునికి తట్టలేదు.
స్తుతిపాఠకులు తమచేతులలోఁ బట్టుకొనియున్న తక్కెళ్లలో
తన్నొకప్రక్కను, సమస్తప్రపంచమును మఱియొకప్రక్కను,
వేసి ఎల్లప్పుడు చూచుకొనుచుండు రామచంద్రునిమనస్సులో,
తానే ప్రపంచమంతటికంటెను బరువైన పదార్థమను నమ్మకము
బలపడ్డది, అట్టిమనస్సున నెవరియెడలను కృతజ్ఞత సులభముగ
నుదయింపదు. ఉదయాదిత్యునియెడల కృతజ్ఞత లేకపోవు-
టకు మఱియొక కారణముకూడ నున్నది—ఉదయాదిత్యుఁడు
రామచంద్రుని ప్రాణములను విభక్తాత్మకై నిలఁబెట్టెననియు,
రామచంద్రుని కాపాడవలెనను నుద్దేశము ఉదయునిలో
నెంతమాత్రము లేదని రామచంద్రుని నమ్మకము. అతని
మనస్సున నుదయునియెడల కృతజ్ఞత యుండినను ఉదయుని-
గూర్చి జరుగుచుండు హాస్యపరిహాసముల కడ్డువచ్చుసాహస
మతనిలో లేదు. నలుగురును గలసి నవ్వులాటలు జరుపుచున్న
ప్పుడు—అందులో ముఖ్యముగా రమాయిఎవరినైన నెగతాళి
చేయుచున్నప్పుడు—దానికి అడ్డువచ్చుటకుఁగాని వారితోఁ
గలసి తానును పరిహాసమాడకుండుటకుఁగాని తగినమనోబల-
ము రామచంద్రునిలో లేదు. ఏదిచేయఁబోయినను "ఇట్లు-
చేసిన నందఱు నేమనుకొందురో?" అని ముందుగా ననుకొన-
వలసినవాఁడు రామచంద్రుఁడు.

విభ యనిన నిప్పటికిని రామచంద్రునిలో నాకర్షము-న్నది. ఆమె రూపవతి, యౌవనములో నిప్పుడే యడుగు పెట్టి-నది, రామచంద్రునితో కలసి కొద్దిరోజులుమాత్రమే యుం-డెను. ఆనాఁటిరాత్రి అకస్మాత్తుగా రామచంద్రుఁడు నిద్రనుండి లేచి నూచునప్పుడు, విభ, ప్రక్కను కూర్చుండి వీచ్చుచుం-డెను; అమెముఖముపై వెన్నెల పడుచుండెను ; పైటచెంగు-ప్రక్కకు సగము జారియుండెను,గుండెపైకిలేచి క్రిందికి పడు-చుండెను; జాలిపుట్టించుకన్నులనుండి నీరు వఱదలయి కారు-చుండెను; లేతచిగుళ్లవలెనుండు నామె పెదవులు వణఁకుచుం-డెను. రామచంద్రునిమనస్సున నెట్టిభావము హఠాత్తుగా ఉదయించినదో గాని విభతలను తనయొడిలో పెట్టుకొనియా మె-కనులను తుడిచెను. విభలో నప్పుడే వికాసము పొందుచున్న యౌవన మంతకుముం దతనికంటఁబడలేదు, అతనిలో ఫులక-రింపు పుట్టినది, సగము తెఱచియున్న కనులు తడియైనవి, గుండె వడిగా కొట్టుకొనసాగినది. విభను ముద్దుపెట్టుకొనవ లె ననుకోరికపుట్టి ముఖము దించుచున్నసమయమున తలుపుపై శబ్దము వినఁబడినది, తలుపు తెఱవఁగానే రాంబోవు విషత్తు-సంగతి తెలిసినది. అతనిలో నప్పుడే వాంఛ వ్యక్తమగుచు-న్నది, అతని హృదయమునకు మెలఁకువవచ్చినది—ఎట్టితృప్తి-యు పొందక మునుపే వేరగుటవలన అతనిలో పుట్టినకర్షణము మఱింతప్రబలమైనది. కాని ఇది శాశ్వతముగా నుండవల-సినప్రేమ కాదు, రామచంద్రుని లఘుహృదయమున కట్టిది

సాధ్యముకాదు. కులాసాపురుషునకు విలాసపదార్థముపై మనస్సు హఠాత్తుగా పోవురీతి, రామచంద్రునిలో నట్టియాకర్షణ మకస్మాత్తుగాఁ బుట్టినది. ఎట్లనినేమి, అతని యీవనస్వప్నమున విభ ఉదయించినది, విభనుగూర్చి అభిలాష అతనిలో జన్మించినది. కాని విభను తీసికొనివచ్చిన నలుగురు నేమనుకొనెదరో? భార్యచేతిలో నుండవలసినవాఁడని సభాసదులు తనవిషయమై యనుకొనెదరేమో! మంత్రి యిష్టపడఁడు, రమాయి లోలోపున నవ్వుకొనును. ఇంతియకాక, విభను తీసికొనివచ్చినచో ప్రతాపాదిత్యునికి కాస్తినిచ్చుట యెట్లగును, మామగారిపై నతఁడు పగఁదీర్చుకొనవలసియున్నదే! ఇట్లు పలువిధముల నాలోచించుటవలన విభను తెప్పించుటకు తగినబల మతనిలో పుట్టకుండెను. విభనుగూర్చి జరుగుచున్న హాస్యముల కడ్డువచ్చుటకైన నతనికి సాహసము లేకుండెను, ప్రతాపాదిత్యునిమాట జ్ఞప్తికివచ్చుటవలన అడ్డువచ్చుట కిష్టముకూడ లేకుండెను.

మంత్రియు విదూషకుఁడును బయటికి పోయినతరువాత రామమోహనుఁడు వచ్చి "మహారాజా!" అనుచు చేతులు జోడించి నిలుచుండెను,

"ఏమి రామమోహన్?"

"సెలవిమ్ము మహారాజా, నే నిప్పుడే పోయి రాణియమ్మను తీసికొనివచ్చెదను."

"అదియేమి అక్కీల నడుగుచున్నావు?"

"చిత్తము మహాప్రభూ, నిజమే! అంతఃపురము శూన్యమైయుండుట నేను చూడలేను. లోనికి పోయి చూచునప్పుడెల్ల మహారాజావారిగదిలో నెవ్వరును కానరాక నాకన్ను మిక్కిలి దుఃఖము కలుగుచున్నది. రాణి, నాతల్లి, ఈయింటికి మహాలక్ష్మి, ఆమె నిచ్చటికి తీసికొనివచ్చి నాకనులను సార్థకపఱచుకొననిమ్ము, మహారాజా"

"మోహనా, నీకు పిచ్చియెత్తినది, ఆమెను నాయింటికి రానిచ్చెద ననుకొనుచున్నావా?"

మోహనుఁడు కన్నులు పెద్దవిచేసి, "రాణియమ్మచేసిన యపరాధమేమి మహారాజా?" అని యడిగెను.

"ఏమి నీవనునది మోహన్! ప్రతాపాదిత్యునికొమార్తెను నాయింటికి తీసికొనిరమ్మనుచున్నావా?"

"తీసికొనిరావేల? ప్రతాపాదిత్యునితో నామె కేమి సంబంధము? పిల్ల పెండ్లికానంతసేపే తండ్రిది, పెండ్లియైన పరక్షణమే తండ్రి యధికారముపోవును ఆమెయిప్పుడు మీరాణి. ఆమె నిచ్చటికి తీసికొనివచ్చి తగినమర్యాద మీరు చేయనియెడల మఱియెవరు చేయుదురు?"

"ప్రతాపాదిత్యునికొమార్తెను నేను పెండ్లాడుటయే చాలు చాలు. పైగా ఆమెను నాయింటికి తీసికొనివచ్చిన యెడల నామర్యాద కాపాడుకొనుట యెట్లు?"

"మీభార్యను మీ రితరులయింట విడిచిపెట్టివచ్చితిరి. ఆమెపై మీకెట్టియధికారము లేక, ఎవరియిష్టానుసారమువారధికారము చలాయించుచుండ మర్యాద కాపాడుకొనుట యెట్లయ్యెను?

రాజు—"ప్రతాపాదిత్యుఁడు పిల్లను పంపనియ్యెడల?"

మోహనుఁడు—"ఏమంటిరి మహారాజా? పంపనియ్యెడలనా? పంపకపోవునంతటిసాహస మెవరిది? ఆమె నాతల్లి, మాయింటి మహాలక్ష్మి, ఆమె నిచ్చటికిరాకుండ కట్టిపెట్టఁగలవా రెవరు? ప్రతాపాదిత్యుఁ డెంతగొప్పవాఁడైనను నతనియొద్దనుండి మాతల్లిని తీసికొనివచ్చెదను. ఇదియే మీతోఁ జెప్పుట మహారాజా, నాతల్లిని నేను తీసికొనివచ్చెదను, నాకడ్డుపడుటకు నీ కెట్టయధికారమును లేదు," ఇట్లని రామమోహనుఁడు బయటికిఁ బోయెను.

రాజు తొందరతొందరగా నిట్లనెను—"ఇదిగో ఇది వినుము మోహన్, విననిదే వెళ్లకుము. సరే నీవు రాణిని తీసికొనివచ్చుటకు పొమ్ము, నేను దాని కభ్యంతరపెట్టను—కాని యీమాట ఎవ్వరికిని తెలియఁగూడదు, మంత్రి చెవినిగాని రమాయిచెవినిగాని ఈమాట పడఁగూడదు."

రామమోహనుఁడు, "చిత్తము మహారాజా!" అనుచు బయటికిఁబోయెను.

రాణి ఇచ్చటికి వచ్చినతరువాత ఈపంగతి అందఱికిని తెలిసిపోవును, కాని దాని కింకను కావలసినంతవ్యవధి యున్నది, ఇప్పుడప్పుడే దానికొఱకు సిద్ధపడ నక్కరలేదు. ప్రస్తుతము సిద్ధపడ నవసరము లేకుండఁ జేసికొనిన చాలునని రామచంద్రుని తలంపు.

దేనివలన ఉదయాదిత్యునికి కొంచెము సుఖము కలుగు నో అట్టిపనులు చేయుచుండుటకుమాత్రమే విభ రాత్రింబగళ్లు చేయు ప్రయత్నము. అన్నపనులన్నియు విభ తనచేతులతోఁ తానే చేయుచుండును—అన్నకొఱకు తానే వండును, అన్న భోజనముచేయుచున్నప్పుడు, అతని కెదురుగ కూర్చుండును. ఏవిషయములోనైన ఎట్టిలోటును ఉండనిచ్చునదికాదు. సంధ్యవేళ ఉదయాదిత్యుఁడు చేతులు ముఖమున కడ్డుగపెట్టుకొని తనగదిలో కూర్చుండును—బహుశోకకండ్లనెంబడి నీళ్లు కారుచుండునేమో—అప్పుడు విభ మెల్ల మెల్లఁగవచ్చి అన్న కాళ్లదగ్గఱ కూర్చుండును, దేనినిగుఱించియైనను మాటలాడవలెనని ప్రయత్నించునుగాని మాటలు తోఁచవు. ఇద్దఱిలో నొకరినొకటికూడ మాటలుండవు, మిణుకుమిణుకు మనుచుండు దీపము ఉండియుండి ఘుప్పుఘుప్పున లేచుచుండను. గోడలపై నీడ యాడుచుండును. విభ ఆనీడను చూచుచు చాలసేపు కూర్చుండి కూర్చుండి, గుండెలు బ్రద్దలగునంత పెద్దనిట్టూర్పు విడిచి, మఱి యాపుకొనలేక "ఏది అన్నయ్యా?" అనుచు వెక్కివెక్కి ఏడ్చును. ఉదయాదిత్యుఁడు ఉలికిపడి కనులు తుడుచుకొనుచు విన్నదాని యర్థము తెలియనట్లును బోధపఱచుకొనుటకు ప్రయత్నించుచున్నట్లును విభవైపు చూచును.

అంతలో పూర్తిగా తెలివివచ్చి, కన్నులు తుడుచుకొనుచు, "చెల్లీ, నీకొక కథ చెప్పెదను వినుము తల్లీ," అని విభతో ననును.

వర్షపుదినము—ఆకాశము మేఘములతో నిండియున్నది, రోజంతయు హోరున వర్షము పడుచున్నది, తోటలోనిచెట్లపై నాకాశము నీటిని దిమ్మరించుచున్నది, పగలే చిట్టచీఁకటియై యున్నది. ఉండియుండి పెద్దగాలితో ఇంటిలోనికి జల్లు వచ్చుచున్నది. ఆకాశమున ఉఱుములు ఉఱుముచున్నవి, దూరమున మెఱపు మెఱయుచున్నది. ఉదయుఁడు ఊరక కూర్చుండియున్నాఁడు. ఆచీఁకటిలో విరామములేకుండ కురియుచున్న వర్షపుహోరు "లేదు, సురము లేదు," అనుచున్నట్లున్నది. చినుకులతో తడిసియున్నగాలి మాటిమాటికిని ఝుంకారముతో "ఏదీ, సురము ఏదీ," అనుచు లోనికి తోసికొనివచ్చుచున్నట్లున్నది. విభ నెమ్మదిగా దగ్గఱకువచ్చి, "అన్నయ్యా!" అనును. అన్నయ్య దానికేమియు జబాబీయలేక ముఖము చేతులలోఁ బెట్టుకొని తెరచియున్న కిటికీపై వ్రాలునుతలమీఁద చినుకులు పడుచుండఁగను. రోజంతయు నిట్లు గడచినతరువాత సాయంకాలమగును, చీఁకటిపడును. రాత్రి కాగానే విభ అన్న భోజనమున కేర్పాటు చేసి వచ్చి "అన్నయ్యా వడ్డించుటయైనది భోజనమునకు కూర్చుండుము," అనును. ఉదయాదిత్యుఁ డేమియు ఉత్తరమీయక కదలక మెదలక కూర్చుండును. చాలరాత్రి యగును. విభ గద్గదస్వరముతో, "ప్రొద్దు-

పోయినది లెమ్ము అన్నయ్యా!" అనును. ఉదయాదిత్యుఁడు తలయెత్తి చూచుసరికి యేడ్చుచుండు విభముఖ మతనికంట బడును-అతఁడప్పుడు త్వరత్వరగా లేచి విభకనులను తుడిచి భోజనమునకు కూర్చుండును. కాని బాగుగ భోజనము చేయ-లేదు, అది చూచి విభ పెద్దనిట్టూర్పువిడిచి పండుకొనుటకు వెళ్లిపోవును—ఆమె విస్తరిదగ్గఱకు పోనైనపోదు.

విభ యేదో యొకటి మాట్లాడుచుండి అన్నమనస్సున నుండుభారమును కొంచెము తగ్గింపవలెనని మహాప్రయత్నము చేయుచుండును గాని మాటలాడలేకుండును, ఉదయాదిత్యుని మనస్సునకు సుఖమునిచ్చుట నెట్లో తెలియక మాటిమాటికి "ఆహా, ఇట్టిసమయమున తాతయ్య లేఁడే!"అనుకొనుచుండును.

ఉదయాదిత్యునిలో నిప్పు డొకవిధమైన భయము పుట్టి నది. అతఁడు ప్రతాపునికి జడియుచున్నాఁడు, మునుపటిసాహస మిప్పుడు లేదు. విపత్తును గడ్డిపరకతో సమానముగ నెంచి ప్రాణముల నిచ్చుటకైనను సిద్ధుఁడై దౌర్జన్యము నెదిరించుచు నిలువఁబడుశక్తి అతనిలో పూర్వముండెను. ఇప్పుడది పోయి-నది. ఏపనిచేయఁబోయినను సంకోచించుచుండును, తడబడు-చుండును.

ఆసమీపమునన్నున్న 'ఛాప్రా' జమీందారుగారి కచేరీలకు రాత్రివేళ బాణాకట్టలతో మనుష్యులను పంపి కచేరీలు లూటీచేసి ఇండ్లకు నిప్పు ముట్టించి రమ్మని ప్రతాపాదిత్యుఁడు తనమనుష్యులను పిలిపించి చెప్పుచుండగా ఉదయాదిత్యుఁ

డొకనాఁడు వినెను. యువరాజు తనగుఱ్ఱమును తయారుగా నుంచుమని యాజ్ఞాపించి, బట్టలువేసికొనుట కంతఃపురము లోనికి వెళ్లెను. పడకగదిలోనికిపోయి ఏదో యాలోచించుచు నాలుగువైపులను చూచుచు నిలుచుండెను. పరధ్యానముతో నిటునటుపోవుచు దుస్తులు మార్చుకొని బయటికివచ్చెను. భృత్యుఁడు వచ్చి, "గుఱ్ఱము తయారుగానున్నది మహాప్రభూ, ఎక్కడికి పోవలసియున్నది?" అని యడిగెను. యువరాజు పరధ్యానముగా వానివైపు కొంతసేపుచూచి చివరకు, "ఎక్కడకును పోనవసరములేదు, నీవు గుఱ్ఱము తీసికొనిపొమ్ము," అనెను.

ఒకనాఁ డెవఁడో యేడ్చుచున్నట్లు వినఁబడి యువరాజు బయటికి వచ్చి చూచెను, రాజుగారి భటుఁ డొకఁ డెవనినో చెట్టున కట్టి కొట్టుచుండెను. పాప మామనుష్యుఁడు యువరాజు వైపుచూచి "రక్షింపుము మహాప్రభూ!" అని యేడ్చుచు ప్రార్థించెను. యువరాజు వానిబాధ చూడలేక ఇంటిలోనికి పాఱిపోయెను. పూర్వ మెన్నఁడును ఇట్లు చేయగలవాఁడు కాఁడు! నౌకరుపై తిరగఁబడి ఆమనుష్యుని విడిపించియుండును.

భాగవతుసీతారాములజీతములు నిలచిపోయినవి. రహస్యముగగాని బహిరంగముగగాని యువరాజు వాండ్రకు సహాయముచేయ సాహసింపలేదు. వాండ్రు చిక్కులలో నున్నారని వినఁగానే తక్షణము వాండ్రకేమైన పంపవలెనని యను-

కొనునుగాని పరక్షణమే భయము పుట్టును, పంపుట మతి జరుగదు.

తనప్రాణమున కెట్టియాపదవచ్చునో యనుభయము ఉదయాదిత్యుని ప్రవర్తనమునకు కారణమని ఎవ్వరును అనుకొనఁగూడదు. మునుపటికంటె ప్రాణముపై నతనికి అధికాసక్తిగలిగినదనుట నిజముకాదు ఉదయునిలో నంధ భయమొకటి పుట్టినది. ఏమియు బోధపడనిభయము మనస్సున దూరిన మనకెట్లుండునో అట్లుండెను యువరాజునకు. ప్రతాపాదిత్యుఁడే ఆబోధపడనిభయము. తనయదృష్టము, తనభవిష్యజ్జీవనములోని స్థితినము, ప్రతిక్షణముగూడ ప్రతాపాదిత్యుని పిడికిలిలో నున్నదని ఉదయునకు తోఁచుచుండెను. ఉదయాదిత్యునిజీవితములో చివరక్షణము సమీపించి అతఁడు మృత్యువు నాలింగనముచేయుటకు సిద్ధపడుచున్నను, ప్రతాపుఁడు కండ్లు చిట్లించి యాజ్ఞాపించినయెడల ఉదయుఁడు వెనుకకు తిరుగవలసివచ్చును.

ఇరువది యొకటవ పరిచ్ఛేదము

రుక్మిణి, అనఁగా మంగళయొద్ద కొంత నగదుండెను ఆరూపాయలు వడ్డీకిచ్చి దానితో నామె కాలక్షేపముచేయుచుండెను. రూపు, రూపాయలు—ఈ రెండిటిబలమువలన ననేకులను వశపఱచుకొనియుండెను సీతారాముఁడు కులాసాపురుషుఁడు, కాని ఇంటిలో నొక్కదమ్మిడియైనను లేదు కనుక రుక్మిణిరూపును రూపాయలును వీని నాకర్షింప మొదలుపెట్టినవి. ప్రాయ్యిలో నిప్పుండదు, గాని సీతారాముఁడు పలుచని కండువా వేసికొని, కట్టి చేతిలో పట్టుకొని ఛాతీవిఱుచుకొని రోడ్డుమీఁద కనబడువాఁడు,—రుక్మిణి యింటికి పోవుటకు బయలుదేఱియుండవచ్చును. ఎటువంటిచింతయు, ముఖమున కానరాదు, "క్షేమమా సీతారామ్, రోజులేలాగు గడచుచున్నవి?" అని ఎవరైన నడిగినచో అత్యుల్లాసముతో, "హాయిగా నున్నాను, రేపు మాయింటవిందు నీవు రావలెను?" అనును. సీతారాముసిమాటలు మునుపటికంటె దీనములైనవి కాలేదు, పైగా అతనిస్థితి తగ్గుచున్నకొలఁది మాటలపరిమాణము అధికమగుచుండెను. సీతారామునకు చాల పాడురోజులు వచ్చినవి. అతనిమామ, అనఁగా మేనత్తమగఁడు, తన ఆనరరీ మామ పదవిని విడిచిపెట్టి తనఁడొరునకు పోవలెనని నిశ్చయించుకొనెను.

అవస్థ మఱీంత పాడై సీతారాముఁడు రుక్మిణియింటికి వచ్చెను. వచ్చి యామె చెవిదగ్గర ముఖము పెట్టి పద్య మొకటి చదివెను. ఆపద్యమువలన, తనకు కావలసినది బంగారు వెండి కాదు ప్రేమ యని తాత్పర్యమగును. కనుక ప్రస్తుతసందర్భమున కది కుదురలేదని కనిపెట్టి, "లేదమ్మా, పద్యము కుదిరినదికాదు, ప్రేమకాదు నా కిప్పుడంతగా కావలసినది, అది కావలసినప్పుడు తెలియఁజేసెదను గాని, తక్షణము కొన్నిరూపాయలుండినగాని కథనడవదు," అని యన్నాఁడు.

"నీకు రూపాయ లవసరమున్నప్పుడు నీకీయక మఱెవరి కిత్తును?" అని అతిప్రేమతో అన్నది రుక్మిణి

సీతారాముఁడు—"అబ్బే అంత యవసరమని కాదు నేననునది. కాని జరిగినదేమన,—నారూపాయలన్నియు మాఅమ్మయొద్ద నుంచుచుందును, నాయొద్ద నేమియు నుంచుకొనను; నేఁడుదయమే లేచి మాయమ్మ జోడాఘాటునకు, తన అల్లునియింటికి వెళ్లిపోయినది; ఖర్చునకు రూపాయలు ఉంచుట మఱచినది, తోడే అప్పు తీర్చివేసెదను."

మంగళ తనలో తాను నవ్వుకొనుచు నిట్లన్నది, "అంత త్వరగా నిచ్చుటేల, నీకు వీలైనప్పు డీయవచ్చును. రూపాయలు నీచేతి కిచ్చుచున్నానుగాని ఏ యేటిలోనో చెఱువులోనో పారవేయు లేదే!" కాని అట్లు పారవేసినయెడల ఒకప్పుడు మళ్లీ దొఱకవచ్చును, ఇతని కిచ్చినయెడల ఆరూపాయ లెన్నటికి తిరిగిరావు—ఇది రెండిటికిని భేదము.

ప్రేమసూచకమగు నీభావము మంగళమాటలలో వ్యక్తమైనతోడనే సీతారాముని లోపల ప్రేమ పొంగి పొరల నారంభించినది. అతఁడు కొంతరసికత కనఁబఱచవలెనని ప్రయత్నించెను. చేతిలో దమ్మిడి లేకుండ నబాబ్‌గిరీ చేయుటయు, హాస్యరసము రవంతయైనను లేకుండ రసికత కనపరచుటయు సీతారామునికి స్వభావసిద్ధములే. నోటికివచ్చినదెల్ల పలుకుచుండును సీతారాముఁడు, పై వారు నవ్వినను నవ్వకపోయినను తానుమాత్రము నవ్వుచుండును—అతని నవ్వును చూచి నలుగురును నవ్వుదురు. వీఁడు రాజుగారియింట నౌకరుగా నున్నప్పుడు ఇతనికి తక్కిన నౌకర్లకు తఱచుగా పోట్లాట జరుగుచుండెను—సీతారాముఁడు హాస్యములనుకొనునవి యితరులకు హాస్యములు కావు—ఆపోట్లాటలకు ముఖ్యకారణ మిదియే! ఒకనాఁటిరాత్రి హనుమాన్‌ప్రసాద్ తేవారి యను నౌక రొకఁడు పహారా ఇచ్చుచు నిద్రవలన జోగుచుండెను. సీతారాముఁడు మెల్లగ వెనుకనుండివచ్చి అతనివీఁపుమీఁద గట్టిగా నొక గ్రుద్దుగ్రుద్ది బిగ్గరగ నవ్వ నారంభించెను. తేవారిమాత్రము నవ్వలేదు. అతనికి వీఁపుననేకాక లోపునకూడ మంటపుట్టి గ్రుద్దునకు హాస్యరసమునకుఁగల సంబంధమునకంటె గ్రుద్దుకు దుఃఖరసముతో దగ్గఱసంబంధమున్నదని ఉదాహరణపూర్వకముగ చూపించెను. సీతారాముని రసికత తెలియఁజేయుపనులు ఇట్టివి లెక్కలేనన్ని యున్నవి.

సీతారాముఁ డిప్పుడు ప్రేమపరవశుఁడై రుక్మిణి కతి

సమీపముగ వచ్చి "నీవు నాసుభద్రవు, నేను నీజగన్నాథుఁడను," అనెను.

"పశువా అటుపొమ్ము, సుభద్ర జగన్నాథునిచెల్లెలు." అన్నది.

సీతారాముఁడు "అది ఎట్లు కాఁగలదు? అట్లైన సుభద్రాహరణమున కర్థమేమి?"

రుక్మిణి పకపక నవ్వనారంభించెను. సీతారాముఁడు ఛాతీ విరుచుకొని "అట్లనవ్వినంతమాత్రమున నేనొప్పుకొనను, సుభద్ర చెల్లెలైనయెడల 'సుభద్రాహరణ' మెట్లు కాఁగలదో అది నాకు బోధపఱచుము" అనెను.

తా నిట్టియుక్తి ప్రయోగించినతరువాత ఎవ్వరును మఱి మాటాడలేరని సీతారాముని సమకము.

"ఓ మూర్ఖుఁడా!" అన్నది రుక్మిణి అతిమధురస్వరముతో.

సీతారాముఁడు—"ఔను నేను మూర్ఖుఁడనే సందేహమేమి? నీవు నన్నెల్లప్పుడును వీఁగఁగొట్టుచునే యున్నావు, నేను నీకడ నతిమూర్ఖుఁడను." అట్లని ఆమెకు తగినజబా బిచ్చితినని సీతారాముఁడు తనలోఁదాను మహాసంతోషించెను, ఈనాఁడు సంభాషణ మంచితమాపాగా జరుగుచున్న దనుకొనుచుండెను.

సీతారాముఁడు మరలప్రారంభించుచున్నాఁడు—"సరే, నేనన్నది నీకు బాగుగలేదు గనుక ఆప్రసంగము విడుచుచు-

న్నాను నిన్నేమని పిలువుమనెదవో చెప్పుము, ఏమని పిలిచిన నీకు సంతోషము కలుగును?"

రుక్మిణి నవ్వుచు "రాణీ యనుము."

సీతారాముఁడు "రాణీ!"

రుక్మిణి—"ప్రేయసీ యనుము,"

సీతారాముఁడు—"ప్రేయసీ!"

రుక్మిణి—"ప్రాణేశ్వరీ యనుము."

సీతారాముఁడు—"ప్రాణేశ్వరీ!"

"అట్లైన ప్రాణేశ్వరీ నీవు నాకు బదులిచ్చినరూపాయల కెంతవడ్డీ పుచ్చుకొనెదవు?"

రుక్మిణిముఖము చిట్లించుకొనుచు "పొమ్ము,అటుపొమ్ము! ఇదియే కాఁబోలును నీప్రేమ! ఏమఁుఖముతో వడ్డీమాట యడుగుచున్నావు?" అనెను.

సీతారాముఁడానందముతో పొంగిపోవుచు "ఛీ ఛీ నేనెప్పుడైన నట్టిదనఁగలను! నేను హాస్యమాడితిని. ఆమాత్రము పోల్చుకొనలేఁపోతివే! ఛీ ప్రాణేశ్వరీ ఇటురమ్ము!" అనెను.

సీతారామునితల్లి కేరోగమువచ్చినదో తెలియదుగాని ఇటీవల మాటిమాటికి అల్లునియింటికి పోవుచున్నది, పోవుసప్పుడు ఇంటిఖర్చులకు డబ్బిచ్చి పోవలెనన్నమాట ఆమెకు జ్ఞప్తికిరాకున్నది. కనుక సీతారాముఁడు తఱచుగా రుక్మిణి-

యొద్దకు రావలసివచ్చుచున్నది. ఈనడుమ సీతారాముఁడును రుక్మిణియు కలసి రహస్యముగ నేదో యాలోచనచేయుచుండిరి. ఇట్లునేకదినములు గడచినవి, చివరకొకనాఁడు సీతారామునినోటివెంబడి యీమాటలు బయటకు వచ్చినవి—"అంతపని నాచేత కాదమ్మా, భాగవతునిసహాయము లేనిదే నే నాపని చేయలేను."

ఆనాటిసాయంకాలము తుపాను ప్రారంభమైనది. రాజుగారికోటలో నాలుగువైపులను తలుపులు ధూబ్ ధాబ్ మని కొట్టుకొనుచున్నవి. గాలి అతి భయంకరముగ వీచుచుండెను, తోటలోని పెద్దపెద్దచెట్లు కొమ్మలుకూడ ఊగి భూమికి తగులుచున్నవి. ఏటివఱదలకు కొట్టుకొనిపోవుచున్న గ్రామములవలె మేఘములు తుపానుగాలిలో కొట్టుకొనిపోవుచున్నవి. ఆకాశము మేఘగర్జనములతోను మెఱుపులతోను నిండియున్నది. నాలుగుతలుపులను బిడాయించుకొని గదిలో కూర్చుండియున్నాఁడు ఉదయాదిత్యుఁడు. అతనియొడిలో ఒకచిన్న బాలికయున్నది. దీపమూరి గది చిట్టచీఁకటిగా ఉదయునియొడిలోనిపిల్ల నిద్రపోవుచున్నది. సురమ కీపిల్లయొడల చాలముద్దు. సురమ మృతినొందినప్పటినుండి తల్లి యీపిల్ల నీయింటికి పంపుటలేదు. బాలిక ఇన్నిదినములకు నేఁడు కోటలోనికివచ్చినది. ఉదయుఁడు హఠాత్తుగా నామె కంటఁబడగానే 'బాబా, బాబా' అని కేకలువేయుచువచ్చి ఆతనికాళ్లను కౌఁగిలించుకొనినది. ఉదయుఁడామెనెత్తుకొని గట్టిగా కౌఁగిలించు-

కొని తనపడకగదిలోనికి తీసికొనివచ్చెను, ఉదయనిమనస్సున నొకవిధమగు భ్రమ పుట్టుచున్నట్లుండెను. "సురను కీబిడ్డయెడల మహాప్రేమ, ఈమెను చూచుట కొకసారి వచ్చునేమో! అంతముద్దు చేయుచుండెనుగదా, ఆమెను చూచుట కొకసారి రాకుండ నెట్లు నుండఁగలదో సురమ?" "బాబా కక్కా యేదీ?" అని పిల్ల మికమా అడిగినది.

"కక్కా నొకమాఱు పిలువుమమ్మా!" అని యుదయుఁడనెను. అతనికంఠములోనుండి మాట సరిగ రాలేదు. పిల్ల "కక్కా, కక్కా" అని పిలిచినది. 'అదిగో ఎవరో జేబాబు ఇచ్చుచున్నా' రనిపించినది ఉదయనకు; 'వచ్చునున్నానమ్మా ఇదిగో నే!' అనుచున్న ట్లతనికి తోఁచినది. 'ఆముద్దుబిడ్డ పిలుపునిని ఎట్లు రాకుండ నుండగల దాప్రేమపూరితమైన హృదయము? వచ్చి యాబిడ్డను కౌఁగిలించుకొననిదే యుండలేదుపాపము' అని ఉదయాదిత్యుఁడనుకొనుచుండెను. ఇంతలో పిల్ల అతనిఒడిలో నిద్రపోయినది. ఉదయుఁడు గదిలోనిదీపమార్పి ఆచీఁకటిలో నిద్రించుచున్న ఆపిల్లను ఒడిలోపెట్టుకొని ఒంటరిగా కూర్చుండెను. అవతల హోరుమని తుపానుశబ్దము; అక్కడక్కడ టకటకమని శబ్దమగుచున్నది—"అది యడుగులచప్పుడు కాదా? అడుగులచప్పుడే సందేహము లేదు." కాని లోపునుండి గుండె దబ్బుదబ్బుమని కొట్టుకొనుచున్నది, ఆయడుగులచప్పుడు వినినీయకుండ నున్నదే! "అంతలో తలుపులు చటాలున విడి లోపున దీపము వెలుతురు వడినది"— నిజమే!

అట్టిది, నిజముగా జరుగఁగలదా" దీపము చేతఁబుచ్చుకొని స్త్రీవిగ్రహ మొకటి లోనికి వచ్చుచున్నది—ఉదయునికండ్లు-మూసికొనిపోయినవి—"ఎవరది సురమయేనా!" అనుమాట లతనినోటినుండి వచ్చినవి. "కండ్లు విప్పిచూచిన సురమ వెళ్లి-పోవునా! సురమ కాదేమో!"

ఆరమణి దీపము క్రిందనుంచి, "ఏమయ్యా, నేను మతి మీకు జ్ఞప్తికిరానేమో?" అన్నది.

ఆమాటలు పిడుగువలె వినఁబడి ఉదయాదిత్యుఁడులికిపడి కండ్లు విప్పిచూచెను ఒడిలోనిపిల్ల లేచి భయ-పడుచు 'బాబా' 'బాబా' అని యేడ్వసాగెను. ఆబిడ్డను పఱుపుపై పరుండబెట్టి ఉదయాదిత్యుఁడు లేచి నిలుచుండెను. ఏమిచేయవలెనో ఎచ్చటికి పోవలెనో ఎంత ఆలోచించినను తట్టనట్లు చూచుచుండెను. రుక్మిణి మఱికొంచెము దగ్గరఱకు వచ్చి తలయూఁచుచు "బాగానాను, నేనెఱుఁగుదును! ఇప్పుడు జ్ఞప్తికే రాను! అల్లన ఆశపెట్టి ఒకప్పుడు నన్నాకాశముపై కేల నెత్తవలెను?" అనెను. నోటమాటలేక ఉదయాదిత్యుఁడూరక నిలిచియుండెను.

అప్పుడు రుక్మిణి తనయొద్దనుండు బ్రహ్మాస్త్రము బయటికి-తీసి ఏడ్చుచు, "నేనేమి యపరాధము చేసితిని నాముఖము నీవు చూడలేకుండుటకు? నాకొంపముంచినది నీవే! యువరాజు-నకు తనదేహామును ప్రాణమును ఈయఁగలదానిగతి నేఁడేమై-నది? ముట్టిదానివలె ఇచ్చట నచ్చట తిరుగుచున్నది. భగవం-తుఁడు దాని నొసట వ్రాసినదింతేనా!" అని యన్నది.

ఈదెబ్బ ఉదయాదిత్యునకు తగిలినది, ఆమె దురవస్థకు తానే కారణ మైయుండవచ్చునా యని అప్పుడతఁడనుకొనుట మొదలుపెట్టెను. పూర్వమెన్నఁడో జరిగిన వృత్తాంత మతఁడు పూర్తిగ మఱచిపోయెను. యౌవనమున నతఁడు ప్రమత్తావస్థలో నున్నపు డతనిచుట్టు నామె మాయాజాలముఁబన్ని, మాటిమాటికి నతనియొద్దుటకు వచ్చి అతనిమనస్సు నాకర్షింప ప్రయత్నించినది, నుడిలో చిక్కుఁబడినవానివలె నతఁడామె చేతులలోఁ దగులుకొనెను; నుడివలె నామె యతనిని ఒక్క నిమిషములో పాతాళములోని కీడ్చుకొనిపోయి అచ్చట నుండు నంధకారమునఁ గూర్చుండఁబెట్టినది—యువరా జిది యంతయు పూర్తిగా మఱచిపోయెను. కళ్లుమిప్పి చూచుసరికి రుక్మిణి చింకి ముఖీకిగుడ్డయొకటి కట్టుకొని ఏఁడ్చుచు నెదుట నిలుచుండియున్నది. మరుక్షణమున యువరాజు "ఏమి నీవు కోరునది?" అని యామె నడిగెను.

రుక్మిణి—"నేను కోరునది నీయనురాగము—నాకు మఱియేమియు నవసరములేదు. నీవా కిటికీలో కూర్చుండియున్నప్పుడు నేను నీకొఁగిటిలో నుండవలెనని నాకోరిక, నీగుండెపై ముఖముపెట్టుకొని నిన్ను నారెండుచేతులతో పట్టుకొని కూర్చుండియుండవలెనని నేనుకోరునది—సురమ ముఖముకంటె ఈముఖము నలుపని యూహించుచున్నావా? నలుపే యైనచో, నీవే దానికి కారణము-రాత్రింబగళ్లు నేను తిరుగుచుండుట నీకొఱకేకదా, నాముఖమున మును పీనలుపు లేదే!"

ఇట్లనుచు రుక్మిణి ఉదయాదిత్యుని పఱుపుపై గూర్చుండఁ బోయెను. ఉదయుండు మఱి యూరకుండలేక, "ఆపఱుపుపై కూర్చుండకుము, కూర్చుండకుము" అని గద్గదస్వరముతో ననెను.

దెబ్బతగిలినపామువలె భుస్సుమని తలయెత్తి "ఏల కూర్చుండఁగూడదు?" అని రుక్మిణి యడిగెను.

ఉదయాదిత్యుఁడామె కడ్డువచ్చి, "వద్దు నీవీ ప్రక్క-మీఁద కూర్చుండవద్దు నీకేమి కావలెనో చెప్పుము, అది నీ కీ-క్షణమే యిచ్చెదను," అనెను.

"అట్లైన నీవ్రేలునకున్న యుంగరము నా కిమ్ము,"

ఉదయాదిత్యుఁడు తత్క్షణమే వ్రేలినుండి ఉంగరముతీసి ఆమెమీఁద పాఱవైచెను. రుక్మిణి దానిని పట్టుకొని యక్షణమే బయటికి పోయెను. "నామంత్ర మిప్పటికిని పాఱుచున్నది, నుఱి-కొంతకాల మిట్లు గడవనిచ్చిన మంత్రము ఫలించును," అని-యనుకొనుచు రుక్మిణి యింటికి పోయినది. ఉదయాదిత్యుఁడు పఱుపుపైపడి, "సురమ యేదీ నాసురమ? నాహృదయము దగ్ధ-మయిపోవుచున్నది. ఎవరిప్పుడు దానికి శాంతినీయఁగలరు?" అనుచు చేతులపై ముఖమునుంచి యేడ్వసాగెను.

—

ఇరువది రెండవ పరిచ్ఛేదము.

భాగవతునిరోజులుకూడ బాగుగలేవు. కొద్దిదినముల నుండి ఏమియు మాటలాడక యొకచోట నూరక కూర్చుండి గుడుగుడు పీల్చుచున్నాఁడు. భాగవతుఁడు తదేకధ్యానముగా గుడుగుడుపీల్చుట మొదలుపెట్టఁగానే ఇరుగుపొరుగులవారికి భయము పుట్టుచుండును. అతని నోటినుండి నల్లని పొగ ఎప్పుడు చుట్టలుచుట్టలుగ లేచుచుండునో అప్పుడే అతని మనస్సులోనుండు కార్ఖానాలోకూడ పని ప్రారంభమగుచున్నదని అందఱు నెఱుఁగుదురు. కాని భాగవతుఁడు మహాధర్మనిష్ఠగలవాఁడు. అతఁడెవరితోను అంతగా కలియువాఁడు కాఁడు—ఇదియే అతని కుండుదుర్గుణము—ఎవరితోను అంతగా మాటలాడఁడు, ఎల్లప్పుడును జపతపావళము త్రిప్పుకొనుచు కూర్చుండును, ఒకరిసంగతులలో దూరఁడు. కాని గొప్పచిక్కులో తగులుకొనినవారికిమాత్రము భాగవతుని వలె సలహాయీయఁగలవాఁ డింకొకఁ డుండఁడు. కోరి ఎవ్వరికిని యపకారము చేయువాఁడు కాఁడు భాగవతుఁడు, తన కపకారముచేయువానిని ఈజన్మములలో మఱవఁడు—వానిపై పగతీర్చుకొననిదే హుక్కాగొట్టమును నోటినుండి క్రిందికి దిగనీయఁడు. భాగవతుఁ డెట్టివాఁడో ఒక్కమాటలో చెప్పమనిన మంచివాఁడనియే చెప్పవలసియుండును—ఇట్టివారినే

లోకములో మంచివారందరును. గ్రామస్థులందరును భాగవతుని మన్నించువారు. రోజులు మంచివికాక భాగవతుఁ డొక మా అప్పుచేసెను, కాని బిందె చెంబు అమ్మి అప్పుతీర్చివేసెను.

ఒకనాఁ డుదయము సీతారాముఁడు భాగవతునిదగ్గఱకు వచ్చి "అంతా క్షేమమా అన్నా?" అని అడిగెను.

"ఏమి క్షేమము!" అన్నాఁడు భాగవతుఁడు.

"ఆలా గనుచున్నా వేమన్నా?"

భాగవతుఁడు కొంతసేపు మాఁకాఁ బోరుగా పీల్చి చివరకు గొట్టము సీతారాముని కిచ్చుచు "గడచుట బహుకష్టముగా నున్నది, రోజులు బాగుగలేవు" అన్నాఁడు.

సీతారాముఁడు—"నిజముగా! అది యెట్లు సంభవించినది?"

భాగవతునకు లోలోపున కొంచెము కోపమువచ్చి "ఎట్లనుచున్నావా? అది నీకుకూడ బోధపడుచువలెనా? నీవుకూడ నాయవస్థలోనే నున్నావని నే ననుకొనుచుంటినే" అన్నాఁడు.

సీతారాముఁడు కొంచెము తెల్లఁబోయి, "అది కాదన్నా నేనన్నది," అని దిద్దుకొనుచు, "అప్పుచేసితివికావేలనని నే నడుగుచుంటిని," అనెను.

భాగవతుఁడు—"అప్పుచేసినయొడల తీర్చవలెనుకదా! అమ్మివేయుటకుగాని తాకట్టుపెట్టుటకుగాని వస్తువులుకూడ వంతగాలేనప్పుడు అప్పుతీర్చుట ఎట్లు?"

"నీకెంత అప్పుకావలెనో చెప్పుము నేనిచ్చెదను," అని సీతారాముఁడు దర్జాగా ననెను.

"నిజమే ! ఒకపిడికెడురూపాయలలో వచ్చునదేమి పోవునదేమి యనునవస్థలో నున్నట్లున్నావే ! నామీద నొక-పదిరూపాయలు పాఱవేయుమన్నను—కాని మొదటనే చెప్పుచున్నాను, అప్పుతీర్చుశక్తిమాత్రము నాకు లేదు!"

సీతారాముఁడు—"తీర్చుటనిషయమై నీ వాలోచింప నక్కరలేదు."

సీతారాముని ప్రేమచూచి భాగవతునిమనస్సున సం-తోషముపుట్టిన దనుకొనలేము. హుక్కాలో మఱికొంచె-ము గుడాకువేసి భాగవతుఁడు, గుడుగుడు పీల్చ నారంభిం-చెను.

సీతారాముఁడు మెల్లమెల్లగ ప్రసంగము మొదలు-పెట్టెను—"కాజీగారు మన కన్యాయముచేసి మనయన్నము పడఁగొట్టిరి," అన్నాఁడు.

"ఏదీ నీధోరణిబట్టి అట్లు కనఁబడదే!" అన్నాఁడు భా-గవతుఁడు; సీతారాముని దర్జాసహించుట యతనికి కష్టముగా నున్నది, లోలోపున కోపము పుట్టుచున్నది.

సీతారాముఁడు—"నేనేదో మాటవరుసకనినంతమా-త్రాన నీవట్లచున్నావేమి అన్నా? ఇప్పటి కేలాగునలో గడచు-చున్నను మఱి పదిరోజులైన తరువాత కష్టము రాకమానదు కదా!"

భాగవతుఁడు—"రాజుగా రన్యాయము చేసినప్పుడు మనమేమి చేయఁగలము!"

సీతారాముఁడు—"యువరాజునకు రాజ్యము వచ్చినప్పుడు యశోధరులో రామరాజ్యము ప్రారంభమగును—ఆహా అంతవఱకు మనము బ్రతికియుండఁగలిగిన మనకేమియు లోటుండదుకదా!"

భాగవతునకు కోపమువచ్చి అన్నాఁడు—"అట్టిమాటలతో మాకేమి పని బాబూ? నీవు పెద్దవాఁడవు ఇంటిలో కూర్చుండి రాజులను వజీరులను చంపుచుందువు పుట్టించుచుందువు—ఆపని నీవంటివానికి శోభించును, నేను నిరుపేదను నా కంతసాహసములేదు!"

"కోపమేల యన్నా, నే ననునది మనస్సిచ్చి వినవైనను వినవే!" ఇట్లనుచు సీతారాముఁడు భాగవతునికి దగ్గఱగ వచ్చి చెవిలో నేదో చెప్పనారంభించెను.

భాగవతునకు మహాకోపమువచ్చి "నాదగ్గఱ నటువంటిమాటలు నోటివెంబడి రానీయకుము, నీతో స్పష్టముగా చెప్పుచున్నాను, ఎన్నటికిని మఱవకుము" అనెను.

సీతారాముఁడానాఁడు మఱి భాగవతునికడ నుండలేదు. ఆనాఁడంతయు భాగవతుఁడు తదేకధ్యానముగ దేనినిగుఱించియో ఆలోచించుచు కూర్చుండెను. ఆమఱునాటి యుదయము తానే సీతారాముని యింటికి వచ్చి అతనితో, "నీవు నిన్నను చెప్పితివే—అది చాలబాగుగ నాలోచించి చెప్పినమాటవలె నున్నది," అనెను.

"నేను చెప్పలేదా!" అని మిగుల గర్వముతో సీతా-రాముఁ డనెను.

భాగవతుఁడు—"ఆవిషయమునుగుఱించి మాటలా-డుటకే ఇప్పు డిక్కడికి వచ్చినాను"

సీతారాముని గర్వము కొంచె మధికమైనది. ఆనాటి-నుండి కొన్నిదినములవఱకు ప్రతిరోజు వారిద్దఱును కలసి రహస్యముగా మాటలాడుకొనుచుండిరి.

ఇన్నిరోజులును వారిద్దఱును కలసి యాలోచించి నిశ్చయించినది దొంగదరఖాస్తొకటి తయారుచేయవలెనని. ప్రతాపాదిత్యుఁడు చక్రవర్తిగారికి ద్రోహముచేయ ప్రయ-త్నించుచుండ ఉదయుఁ డది కనిపెట్టి చక్రవర్తికి తెలుపుచు-న్నట్లుండవలెనఁట యాదరఖాస్తు. అది నిజముగా యువరాజు-నొద్దనుండియే పోవుచున్నదరఖాస్తని నమ్మకము పుట్టించునటుల దానిపైని యువరాజు సీలుండవలెను; యువరాజుంగరము రుక్మిణి యొద్దనుండుటచేత సీలువేయుటకు తగినయుపాయ మామెచేతిలో నుండెను.

దొంగదరఖాస్తు యువరాజుగారిసీలుతో తయారైనది. తెలివిమాలినసీతారాముని కిట్టపని బప్పఁజెప్పిన నపాయము కలుగవచ్చును. గాన భాగవతుఁడే దానిని తీసికొనిపోయి దిల్లీశ్వరునిచేతఁ బెట్టవలెనని నిశ్చయమైనది.

భాగవతుఁడు దానిని చేతఁబుచ్చుకొని దిల్లీవైపునకు పోవుటకు మాఱుగా ప్రతాపాదిత్యునియొద్దకు పోయెను.

పోయి "మహాప్రభూ యీదరఖాస్తు యువరాజుగారి నౌకరొ-కడు కొనిపోవుచుండ నేనెట్లో పోల్చుకొని వానియొద్దనుండి దానిని తీసికొంటిని, ఆనౌకరు దేశముపిడిచి పాఱిపోయెను, నే నాదరఖాస్తుపట్టుకొని మహారాజావారి సముఖమునకు వచ్చితిని." అనెను. భాగవతుఁడు సీతారాముని పేరెత్తలేదు, దరఖాస్తు చదివినపై ని మాహారాజావారి కెట్లుండెనో చెప్పనక్కరలేదు. భాగవతునికి మరల రాజప్రాసాదమున పని దొరకినది.

ఇరువది మూఁడవ పరిచ్ఛేదము

విభజీవితమున నంధకార మాక్రమించుకొని వచ్చుచున్నది. గుండెలు బ్రద్ధలు చేయునంత దుఃఖమును, నిరాశయు తనకొఱకే కనిపెట్టుకొనియుండి ప్రతిక్షణమును దగ్గఱకు వచ్చుచున్న ట్లనిపించుచున్నది విభకు, తనకిక నెట్టిసుఖము నుండదనుభయము పుట్టుచున్నది. కనఁబడుదానినెల్లను మ్రింగుచు జీవమును శూన్యముచేయుచుండు అపారదురదృష్ట మొకటివచ్చి తనమీఁద పడఁబోవుచున్నట్లున్నది,—దానిచ్ఛాయయే వచ్చి విభప్రాణములో పడినట్లుండి, ఆమెకు చెప్పనలవికాని దుఃఖమువచ్చుచున్నది. ఒంటరిగా మంచముపైపరుండియున్నది విభ, దగ్గఱ నెవ్వరును లేరు, నిట్టూర్పులు విడిచి విడిచి చివరకు యేడ్చుచు, "అట్లైన నన్ను విడిచిపెట్టితివా, నేనేమి యపరాధముచేసితిని?" అనుచుండెను; వెక్కి-వెక్కి యేడ్చుచు ఉండియుండి "నేనేమి యపరాధముచేసితిని?" అనుచుండెను. తలగడ గుండెపై వేసికొని, రెండుచేతులను ముఖముపైనుంచి యేడ్చుచు మాటిమాటికి, "నేనేమి యపరాధముచేసితిని?" అనుచుండెను. "ఒక్కఉత్తరమైనను లేదు, మనుష్యునినైనను పంపలేదు, సమాచారము చెప్పువా రెవ్వరును లేరు ! నేనేమి చేయఁగలను ! గుండె బ్రద్దలైపోవుచున్నది, ఇక్కడినుండి యక్కడికి అక్కడినుండి యిక్కడికి రోజంతయు నేడ్చుచు

తిరుగుచున్నాను, ఎవ్వరును నీసంగతి నాతో చెప్పరు, నీపేరు ఎవరినోటను వినరాదు. ఎంతకాల మిట్లుండఁగలనే అమ్మా నేనేమి చేయఁగలను?" అని యేడ్చుచుండును. ఇట్లెన్నో రోజులు గడచినవి,—ఎన్నో ఉదయములు, ఎన్నో సాయంకాలములు, ఎన్నో రాత్రులు ఆరాజప్రాసాదమున సంగతీసుకోరాలై, శూన్యమైయున్న ఆగదులలో ప్రొద్దుటిమొదలు నిర్జీవియైన ఛాయవలె దినదినమును విభ తిరుగుచుండెను.

ఇట్లుండ నొకనాటిప్రాతఃకాలమున రామమోహనుఁడు వచ్చి, "అమ్మా జయము జయము!" అని ప్రణామముచేసి ఎదుట నిలుచుండెను సుఖమే ఒకపిడుగై తనపైఁబడఁబోవుచున్నదనునట్లు, విభ ఉలికిపడి "నీవేనా, మోహనా!" అన్నది—విభ కనులనుండి బొటబొట నీళ్లు కారుట మొదలుపెట్టినది.

"ఔనమ్మా నేనే చూచితిని—తల్లి మమ్ములను మఱిచిపోయినది—ఆమె కొకసారి జ్ఞాపకము తేవలెననుకొని వచ్చితిని."

ఏమేమోసంగతు లెన్నియో యడుగవలె ననుకొన్నది విభ. కాని సిగ్గువలన నడుగలేకపోయినది; అడిగెద నడిగెద ననుకొనుచుండెను కాని అడుగలేదు; అక్కడిసంగతులు వినుటకు ప్రాణము కొట్టుకొనుచుండెను.

రామమోహనుఁడు విభముఖము చూచుచు, "నీముఖము వాడియున్నదేమమ్మా! నీముఖము మాడిపోయి నల్లనై-

పోయినదే! ముఖాన ఆనందము లేదు, జుట్టు చింపిరిచింపిరి, రమ్మమ్మా మనయింటికి రమ్ము—ఇక్కడ నీకు సంరక్షణచేయువారెవ్వరును లేరు," అని యనెను.

విభ తెచ్చుకొని కొంచెము నవ్వినది. ఏమియు మాటలాడలేదు. ఎండిపోయిన చెక్కిళ్లపై కన్నీరు వఱదలై పారుట మొదలుపెట్టినది, విభ మఱి దాని నాపలేకపోయినది. అనేకదినము లాదరము లేక పడియుండి హఠాత్తుగ నొకనాఁ డెవరైన మనలను ముద్దుచేయ వచ్చినచోఁ బట్టశక్యము కాని దుఃఖము ఆనందము మనలో పుట్టునుగదా? భక్తితోను ప్రీతితోను నిండియున్న రామమోహనునిమాటలు వినగానే విభ దుఃఖము మాపుకొనలేకపోయినది. "ఇన్నాళ్లైనతరువాత నేను జ్ఞప్తికి వచ్చితినా?" అని విభ తనలో తా ననుకొనినది.

రామమోహనుకూడ కండ్లనీరు పెట్టుకొని, "ఛా, ఛా, అదియేమమ్మా; నీవు మామహాలక్ష్మివి, నవ్వుముఖముతో మాయింటికి రావలెనమ్మా. నేఁడు శుభదినము కనులు తుడుచుకొనుమమ్మా!" అనెను.

అల్లుఁడు కొమార్తెను తీసికొని వెళ్లఁడేమో యని రాణికి లోలోపల అతిభయముగ నుండెను. విభను తీసికొనివెళ్లుటకు రామమోహనుఁడు వచ్చెనని విని యామె మిక్కిలి సంతోషించినది. రాణి రామమోహనుని పిలిపించి దగ్గఱ కూర్చుండఁబెట్టుకొని అల్లునియింటి క్షేమసమాచారము లడిగినది, తానే దగ్గఱనుండి ఆనందముతో నతనికి విందుచేయించినది,

భోజనమైనతరువాత మోహనుచెప్పినవార్తలు వినుచు దిన మత్యుల్లాసముతో గడపినది. విభ వెళ్లుటకు మరునాడు మంచి రోజు, మరునాటియుదయమే బయలుదేఱుటకు నిశ్చయించిరి. ప్రయాణమునుగుఱించి ప్రకాశాదిత్యుడుకూడ నేవిధమగు నాటంకమును కలుగఁజేయలేదు.

ప్రయాణము స్థిరమైనతరువాత విభ యొకమాఱు అన్నయొద్దకు వెళ్లినది. ఉదయాదిత్యుఁడొంటరిగా కూర్చుండి ఏమో యాలోచించుచుండెను.

విభను చూచి ఉదయుఁడులికిపడెను. తరువాత "విభా, అత్తన నీవు వెళ్లెదవమ్మా? మంచిమాట చెల్లీ! అక్కడికి వెళ్లిన నీవు సుఖముగా నుండఁగలవు" అనెను. "నన్నాశీర్వదింపనిమ్ము చెల్లీ!—నీవు కీర్తిలక్ష్మివై భర్తయింటికి కాంతి నిచ్చుచుండుము!"

విభ ఉదయాదిత్యుని కాళ్లకడ్డపడి యేడ్వ నారంభించినది. ఉదయుని కనులనుండికూడ బొటబొట నీళ్లు కారుచున్నవి. చాలితలమీఁద చేయువేసి "ఏమువేలనమ్మా" అని ఉదయుఁడు "చెల్లీ!" అనెను. "నీ కిక్కడ నేమున్నది విభా? ఎటుచూచినను దుఃఖము, కష్టము, శోకము ఈ చోటునుండి బయటకు వెళ్లఁగలిగిన బ్రతుకుదువు చెల్లీ!"

విభ లేవఁగానే ఉదయాదిత్యుఁడు మఱల ఖిన్నుఁడైనుఁ "వెళ్లుచున్నావు చెల్లీ! మంచిది వెళ్లుమమ్మా! అత్తవారియింటికి వెళ్లి మమ్ములను కేవలము మఱచిపోనుము, జ్ఞాపకముంచుకొని

అప్పుడప్పుడు క్షేమసమాచారములు తెలుపుచుండుము చెల్లీ."

విభ రామమోహానునొద్దకు వచ్చి నా నిశ్చయము లేదని చెప్పినది.

"అదేమమ్మా?" అని యాశ్చర్యపడుచు రామమోహా-నుఁ డడిగెను.

"నే నిశ్చయము రాలేను, అన్నయ్య నొంటరిగ నిచ్చట వదలిపెట్ట నేను లేను. నాదుఃఖముకంటె అధిక మన్నయ్య దుఃఖము నాకష్టముకంటె అతనికధికము. అన్నయ్య నొక్క-నినే ఇక్కడ నుంచివేసి సుఖమనుభవించుటకు నేను పోగల-నా? రవంతయైను దుఃఖ మన్నయ్యమనస్సులో నున్నంత-కాలము నే నతనిని విడిచి పెట్టను, నావలనతనికి సంతోష-చేయువా రెవరు మోహానా?" ఇట్లనుచు విభ ఏడ్చుచు లోనికి పోయినది.

అంతఃపురమున గోలపుట్టినది. రాణివచ్చి కోపగించినది, చీవాట్లుపెట్టినది, భయపెట్టినది, సలహాయిచ్చినది. విభ యెంత-మాత్రము వినలేదు—"లేదమ్మా నేను పెళ్లి లేను," అని మాటిమాటికి ననుచుండెను.

రాణికి ఎసుగుపుట్టినది, కోపము వచ్చినది. ఏడ్చుచు-రాజుగారితో పెళ్లి జరిగినదంతయు చెప్పినది. రాజుగా రంత-యు విని, "మీను బాగుగనే యున్నది, ఇష్టము లేనప్పు డామె యేల పోవలెను?" అని అతిశాంతముగ ననిరి.

రాణి నిశ్చేష్టురా లాయెను చుక్కాను వదలి చేతులు త్రిప్పుకొనుచు, "మీయిష్టమువచ్చినట్లు చేసికొనుడు నాయనా, నాపూచీ దీనిలో నేమియు లేదు," అనుచు బయటికి పోయినది.

ఉదయాదిత్యుడు విషయమంతయు విని ఆశ్చర్యముపొంది, విభకడకు వచ్చి ఎంతో బోధపఱచెను. విభ బోధపఱచుకొనలేదు, మాటాడక కూర్చుండి యేడ్చుచుండెను

రామమోహనునిముఖము వాడిపోయినది, "అల్లిన నేను పోయెదనమ్మా, రాజుగారితో నేమని చెప్పమనెదవు? అని నిరాశతో నడిగెను.

విభ యేమియు నుత్తరమీయక చాలసే పూరక మూర్ఛించెను.

మోహనుడు "నాకు సెలవీయుము తల్లీ," అనుచు ప్రణామముచేసి లేచి వెళ్లుచుండెను. విభ పట్టరానియేడ్పు ఏడ్చుచు "మోహనా" అని పిలిచినది.

మోహనుడు "ఏమమ్మా" అనుచు తిరిగి వచ్చెను.

విభ—"క్షమింపుమని మహారాజుగారితో చెప్పుము. వారు కబురుపంపినప్పుడుకూడ నేను రాలేకపోవుట కేవలము నాదురదృష్టము తప్ప ఇంకొకటి కాదు."

రామమోహనుని ముఖమున నెత్తురులేదు, "చిత్తము" అనుచు మకల సెలవుపుచ్చుకొని పోయెను. రామమోహనుడు విభమాటలను బోధపఱచుకొనలేదు, అది చూచి విభ

మిక్కిలి దుఃఖించినది. ఎచ్చటికి పోవలెనని యామె ప్రాణము-
లొట్టుకొనుచుండెనో అచ్చటి కామె వెళ్ళలేకపోయినది. పైగా
రామమోహనుఁడు నేఁడు కోపముతో తిరిగి పోవుటకూడ
జరిగినది—రామమోహనుని యొడల నిజమైన యనురాగ
ముండెను విభకు! విభ యవస్థ ఎవ్వరును తెలిసికొనలేరు కాదా!

విభ యిచ్చటనే యుండిపోయినది—కినులు తుడుచు-
కొనుచు గుండెలపై కూర్చుండియున్న భారమును వహించుచు
అన్నశగ్గరనే యుండిపోయినది. శుష్కించి మాడి, ప్రాణము-
లేని నీడలవలె నోటవెంట మాటలేక ఇంటిపనులన్నియుఁ
జేయుచుండెను. ఉదయాదిత్యుఁడు ముద్దుచేయుచు నేవైన
మాట యనునప్పుడు విభ కినులు వాల్చి కొంచెము నవ్వు-
చుండును సాయంకాలము అన్నపాదములకడ కూర్చుండి
మాటలాడ ప్రయత్నించుచుండును. తల్లి యేదో వంకను
తిట్టినప్పుడు దూరక నిలువఁబడి విని, చివర కొక నీడవలె మతీ-
యొకిచోటికి మెల్లగ పోవుచుండును. ఎవ్వరైన నామెగడ్డము
పట్టుకొని, "ఏమి తల్లీ, ఇంతనీరసు మైపోతివేమి?" అని అడిగిన,
ఏమియు జవాబుచెప్పక కొంచెము నవ్వును,

వీరీయవస్థలో నున్నప్పుడా దొంగదరభాస్తు ప్రతాపుని
చేతఁబడినది. ప్రతాపుఁడగ్నిహోత్రుఁడయ్యెను, చాల-
యోచనచేసి చివరకు ఉదయుని బైటులో నుంచవలసినదని
యాజ్ఞాపించెను. మంత్రి నివారించెను;—"యువరా బిట్టిపని
చేయఁదు; విన్నవారంవరకును నాలుక కఱచుకొని 'అట్టిమాటలు

నాతోఁజెప్పకుము' అనుచున్నారు. యువరాజ్ఞిపని చేయుపని ఎంతమాత్రము నమ్మదగిన మాటకాదు." అని మంత్రియనెను. "నేనుకూడ నంతగా నమ్మను," అని ప్రతాపాదిత్యుఁడు జబాబిచ్చెను. "కాని భేదులో పెట్టుటవలన తప్పేమి? అక్కడ నతని కేవిధమైనకష్టమును లేకుండఁజేసిన చాలునుకదా? రహస్యముగ నేమియు చేయకుండునటుల పహారా మాత్రముండును."

రామమోహనుడు వచ్చి రామచంద్రుని పసుఱుమున చేతులు జోడించుకొని నిలువఁబడెను. మోహనుఁ డొక్కఁడే తిరిగివచ్చెను, అతనితోఁగూడ సేవ్యకును లేరు. అది మొదలు రామచంద్రుని సర్వాంగముల మీఁద ప్రుట్టుచుండెను, అతఁడు కోపముచే నగ్నిహోత్రుఁ డగుచుండెను. విభ వచ్చినతోడనే ప్రాణాపాయమునిమిత్తమును, అతని సంగమునిమిత్తమును అతిభూషితనివి నాలుగు నూటలాడి వనితలకొరవలెనని కిని పెట్టుకొనియుండెను. ఏమేమి యనవలెనో, ఏవిధమున ననవలెనో నిశ్చయించుకొని కూర్చుండెను. మూఁడుకాండ్లు రామచంద్రుఁడు, మొండిబట్టుబట్ట ట్లైన విభను బొగఁబెట్టనలెనని కాదు అతని యభిప్రాయము. మాటమాటకు అప్పుడప్పుడు వైత్తి విభను సిగ్గులెప్పించవలయుఁనుట మనందఱను విందుచుండెను. ఆయాసంగములలో డుండుటచేతనే విభవచ్చుట కెట్టయెదుట రావచ్చునను మాట అతనికి తట్టనైనతట్టలేదు. అట్టి యవస్థలో నతఁడున్నప్పుడు రామమోహనుఁ డొక్కఁడే తిరిగివచ్చుట చూచి మిగుల నాశ్చర్యపడుచు, "ఏమి, రామమోహన్, ఏమి జరిగినది?" అని యడిగెను.

"అంతయు నిష్ఫలమైనది."

"తీసికొని రాలేకపోయితివా?" అని రాజు జులికిపడుచు నడిగెను.

"లేదు మహారాజా, నేను బయలుదేరినది మంచిముహూర్తము కాదు."

రాజు కోపముతో గర్జించుచు ఇట్లనెను—"బ్రాహ్మణుడా! నిన్ను వెళ్లుమనినవాడెవడు? వెళ్లవద్దని నీతో చెప్పకూడదు లనలేదు! భాతీ పిరుచుకొని గర్వముతో వెళ్లుచుంటివానాడు—నేడు—"

మోహనుడు నవ్వుకొనుచు, "నా అదృష్టము వంకర మహారాజా!" అనెను.

రాజు మఱింతకోపముతో, "రామచంద్రరాయలునకు కాదా అయినమానము! మూర్ఖుడా, నీవు నాపేరును బిచ్చపెట్టుటకు పోయితివి, ప్రతాపాదిత్యుడు ముష్టివేయుక పొన్నుగొనెను ఎన్నడైనను నింత ఘోరావమానము మావంశమున నెవ్వరికిని కలుగలేదు!" అనుచు గర్జించెను.

వాహ్వాయున్న శిరస్సెత్తి రామమోహనుడు గర్వముతో ఇట్లనెను—"అట్లనబోకుము మహారాజా! ప్రతాపాదిత్యుడు ధీమనియెడల బలవంతముగ నేను తీసికొనివచ్చియుందును. అట్లని నీతో చెప్పియేయుంటిని. నీ యాజ్ఞపాలించుటకై పోవునప్పుడు ప్రతాపాదిత్యునికి జడియవలసినవాడను కాను నేను. ప్రతాపాదిత్యుడు రాజు, నిజమే, కాని నారాజుకాడతడు!"

"అస్మిన సాధింప లేకపోయితివేల?" అని రాజడిగెను.

రామమోహనుడు కొంతసేపటివరకును జవాబు చెప్ప - లేదు, వాని కండ్లనుండి బొటబొట నీరు కారుచుండెను.

"త్వరగాఁ జెప్పుము!" అని ఆతురతతో రాజనెను.

రామమోహనుడు చేతులు జోడించుకొని, "మహా-రాజా—" అని ప్రారంభించుచుండెను.

మహారాజు—"ఏమైనదో చెప్పుము."

"రాణియమ్మ గానన్నది." రామమోహనుని కిరులనుండి నీటిబొట్లు పడుచున్నవి—ప్రేమవలన గలిగినగర్వము బిడ్డడ-గుమోహనుని హృదయమును నింపియుండుటవలన పుట్టిన-కన్నీరది. 'మాయప్పయందు నాకుగల నమ్మకము కొలఁది నేను ఛాతీ విరుచుకొని అమ్మకు తోడుగానిచ్చెదనని అహ్మాయంకము-తో బయలుదేఱితిని, గాని అమ్మవచ్చినది కాదు, అమ్మ నా-పేరువు నిలిపినది కాదు!' అని రాబోలు నతని దుఃఖము ఆవృద్ధుఁ-డైన రామమోహనుని మనస్సున నిర్భీభావమునఁబుట్టించుచుం-డెనోగాని కన్నీరుమాత్ర మతఁడాపుకొనలేకపోయెను.

రాజుగారు లేచి నిలుచుండి కోపముతో గ్రుడ్లు నిటునటు త్రిప్పుచు "కాదా మఱి!" అన్నారు, చాలసేపటివఱకును నోటి-నుండి మఱి యేమాటయు రాలేదు.

"ఔను, ఏలవచ్చును? పొమ్ము, మూర్ఖుఁడా, పశువా, నాయెదుట నిలిచియుండకుము పొమ్ము, తక్షణమే పొమ్ము."

రామమోహనుఁ డేమియు నుత్తరమీయక బయటికిఁ పోయెను దోషమంతయు తనదే యని రామమోహనుని నమ్మకము, కినుక దానికితగినశిక్షయింతయుఁ తనపైఁబడుట అన్యాయమని వానికి తోచలేదు.

పగతీర్చుకొనుటకు మార్గమేదియు రాజుగారికి కనఁబడలేదు. ప్రకాశాదిత్యు నేమియుఁ జేయలేఁడు, విభయైనను తనచేతికి చిక్కలేదు, కోకిలతో నిటువంటి ప్రచారుచేయసాగెను.

ఈమాట రెండుమూఁడురోజులలో అనేకరూపములు ధరించి నలుదిక్కులను వ్యాపించినది, దానికి ప్రతీకారముగ నేమైనచేసినఁగాని రామచంద్రునకు మానము నిలఁబెట్టుకొనుట కష్టమగుఁ ననుశ్రయమిచ్చి పచ్చిరి. ప్రజలకుఁగూడ కోపము వచ్చినది; 'మామహారాజుగారికా యవమాన' మనుచు, జరిగినయవమానమును తమకే యనునట్లు పగతీర్చుకొనవలెనని గొందరపడుచుండిరి. పగ స్వభావసిద్ధముగ కావలసినంత యుండెను రామచంద్రునిలో, ఇఁకనేమి 'పగతీర్చుకొనినియెడల ప్రజలేమనుకొనెదరు? భృత్యులేమనుకొనెదరు? రమాయి యేమనుకొనును?' అనుభయమును మిగిలెను. ఈవిషయమునుగూర్చి రమాయి ఇతరులతో వేళాకోళము చేయుచున్న ట్లూహించి నప్పుడెల్ల రాజుగారికి మిగుల కోపమువచ్చుచుండెను.

రాజసభలో నొకనాఁడు రాజుగారు రెండవపెండ్లిచేసికొనిన తాగుగనుండునని మంత్రి యనెను.

రమాయి—"ఔను, ప్రతాపాదిత్యునికిమాత్రమే వన్నగారితో, నుండిపోనిండు."

రాజుగారు రమాయివైపు చూచి నవ్వుచు, "మంచిమాట యంటివి" అనిరి. రాజుగారు నవ్వుట చూచి సభయందుండువారందఱును నవ్వసాగిరి. ఫల్గుండెవరూ మాత్రము నవ్వలేదు, చిరాకుపడుచుండెను. రాజచంద్రరాయలువంటివాడు మర్యాద నిలువఁబెట్టుకొనుటకై మహాప్రయత్నము చేయుచుండును, కాని జేనిని మర్యాద యుండవలెనో, అది యెట్లు నిలువఁబెట్టుకోవలెనో వారికిఁ దెలియదు.

శివాను—"మంత్రి చెప్పినది యంచిసలహా. మొట్టమొదట ప్రతాపాదిత్యునికిని ఆమనికొమాత్తెరకు తగినబుద్ధి చెప్పినవార మగుదుము"

రమాయి—"తమ యిష్టము మీమునగారికిగూడ నొక శుభలేఖ వ్రాసిపంపుటయుఁగూడదు, లేనియెడల ఆయన దుఃఖింపవచ్చును" ఇట్లనుచు రమాయి కిందిపెదవి చికిలించెను. సభాసదులందఱు నవ్వసాగిరి. వెనుకను దూరమునవున్నవారి రమాటలు వినఁబడలేదు, కాని వారైనను నవ్వి నాపుకొనలేకుండిరి.

రమాయి—"వరుఁడు పెండ్లియింట ప్రవేశించునప్పుడాదరించుటకువచ్చు నిల్లాండ్రలో మీయత్తగారినికూడ ఉండుమనికోరుచు యశోహరపురమునకు కబురు పంపుఁడు మహారాజా 'మృష్టాన్న మితరే జనాః' గనుక ప్రతాపాదిత్యుని

కొమార్తెకు మృష్టాన్నము పంపునప్పుడు దానితోపాటు రెండుకొబ్బెరకురిడీలుకూడ పంపుడు.

రాజుగారు పకపక నవ్వుచుండిరి, సభ్యులు నవ్వలేక నవ్వలేక నోట గుడ్డలు కుక్కుకొని ముఖములు ప్రక్కకు త్రిప్పుకొనిరి. ఫర్నాండిజ్ సందుచూచుకొని బయటికి వెళ్లిపోయెను.

దివాన్‌జీ కొంచెము రసికత కనపఱుపబోయి "మృష్టాన్నమితరే జనాః' అనచో మృష్టాన్నమంతయు యనోహరపురమునకే ఖర్చైపోవును, మృష్టాన్నము తినెడు అదృష్టముగలవాడు చంద్రద్వీపమున నెవ్వరును నుండరు!" అనెను.

ఈమాటలు విని యెవ్వరును నవ్వలేదు, రాజుగారు గుడుగుడు పీల్చుచు ఏమియు నినక కూర్చుండిరి, సభ్యులలోఁ గూడ నెవరును నేమియు ననలేదు. రమాయి ఆశ్చర్యపడుచు దివాన్‌జీవై పాకమాఱు చూచెను. అమాత్యులలో నొకఁడు "అట్లంటిరేమి దివాన్‌జీ, మహారాజావారి వివాహమప్పుడు మృష్టాన్న మంత కొంచెము చేయుదు మనుకొంటిరా?" అనెను. దివాన్‌జీ తలగోసుకొనుచు ముఖము వాల్చుకొనెను

రెండవపెండ్లి నిశ్చయమైనది.

ఇరువది యైదవ పరిచ్ఛేదము.

ఉదయాదిత్యుని నుంచినస్థలము మామూలు వైదు కాదు, అది కోటకు తగిలియున్న ఒకచిన్న మేడ. మేడకు కుడివైపున రాజమార్గ మొకటియుండెను, దానికి తూర్పు-వైపున పెద్దప్రహరీ యుండెను, ఆప్రహరీపైని పహారావాండ్రు ఇటునటు పచారిచేయుచు పహారా యిచ్చుచుండిరి ఉదయా-దిత్యునిగది కొకచిన్నకిటికీమాత్ర ముండెను ఆకిటికిలోనుండి ఆకాశమున రవంతమేరయును, వెదురుపొద యొకటియు, ఒకశివాలయమును కనబడుచుండెను. ఉదయుడు మొట్ట-మొదట నాస్థైదుగదిలో ప్రవేశించునప్పుడు సంధ్యదాటినది; లోనికివెళ్లి యతడు కిటికీదగ్గఱ తలనుంచుకొని నేల కూర్చుం-డెను. అప్పుడు వర్షకాలము, ఆకాశము మేఘావృత మై-యున్నది. దారులు నీటితో నిండియున్నవి. గాత్రిపేళ నాదా-రిని నడుచుట తటస్థించిన బాటసారుల యడుగులచప్పుడు కస్సుకస్సుమని వినబడుచున్నది. కాగాగారహృదయకంపనము-వలె తూర్పుదిక్కునుండి పహారావాండ్రయడుగులచప్పుడు విరామములేకుండ వచ్చుచున్నది. పహారావాండ్రు వేయుకేకలు జాముజాముసరు వినబడుచున్నవి. ఆకాశమున నొక్కనక్షత్ర-మైనను లేదు, ఉదయునికి కనబడుచుండు వెదురుపొద మెరుగుడుపురుగులతో పూర్తిగా కప్పబడియున్నది. ఉదయుడు

డాక్టరు లేవరుండలేదు, విశ్రామములేకుండ వచ్చుచుండు ఆయడుగులచప్పుడు వినుచు నాకిటికీయొద్దనే కూర్చుండెను.

విభ యాసాయంకాల మంతఃపురముననుండు ఉద్యానములోని కొకమాఱు పోయెను. ఇల్లు దాసదాసీజనముతో నిండియున్నది. ఎటుచూచినను పినతల్లులు పెత్తల్లులు, "ఏమి సమాచారమమ్మా! ఏమిజరిగినదమ్మా?" అని యడుగుచుందురు, కంటినుండి కారు నీటిబొట్టు నీటిబొట్టునకు కారణము చెప్పుచుండవలెను. కడచిననిష్ఠూరాపు నిష్ఠూరపునకు మఱచినదంతయు జ్ఞాపకముతెచ్చుకొని సమాజాయిషి చెప్పుచుండవలెను. ఇదియంతయు భరించుశక్తి లేక విభ ఉద్యానమునకు వెళ్లిపోయెను. సూర్యుడు డానాడు మేఘములలోనే ఉదయించి మేఘములలోనే అస్తమించెను ఎప్పుడు దిన మంతమయి సంధ్య ప్రారంభమునయినదో తెలియలేదు. పశ్చిమాకాశమున కనబడిన సున్నపురేఖ దినము ముగిసినయు ముగియకముందే మాయమైపోయినది. చీకటి అంతకంతకు నధికమగుచున్నది. దిగంతముసుండి దిగంతమువఱకు నంధకార మావరించినది. దట్టముగానున్న సంగీతపుచెట్ల నంధకార మతిగాఢముగ జమకూడి చెట్టుచెట్టునకు నడుమనుండు నెడములేకుండచేసినది. నిస్తబ్ధాంధకారము సర్వమును వ్యాపించి వేయికాళ్లపై నిలిచియున్నదా అనిపించుచున్నది. రాత్రి యగుచున్నకొలఁది రాజభవనమున దీపములు ఒక్కొక్కటిగ నారిపోవుచున్నవి. విభ సంగీతపుచెట్లక్రిందను కూర్చుండియున్నది. ఆమె స్వాభా-

వికముగా భయముగలది కాని నే డామెకేమియు భయము-
వేయలేదు. కాని యంధకార మధికమగుచున్నకొలది పృథ్వి
నెవరో తనచేతులనుండి లాగి తీసికొనిపోవుచున్నారని ఆమెకు
తోచినది, జగత్సంసార కోలాహలమునుండి యెవరో తన్ను త్రోసి
వేయుచున్నారని తోచినది. సుఖమునుండియు శాంతినుండియు
తన్ను దూరముచేయుచున్నారని తోచినది. ఆమె అడుగందని
యంధకారసముద్రమునఁబడ్డది, క్రమక్రమముగ మునిఁగిపోవు
చున్నది, పైనున్నయంధకారము గాఢమగుచున్నది, అడుగున
భూమిలేదు కాళ్లు నిరాధారముగ నిలిచియున్నవి, ఎటుచూచి
నను దరికానరాదు, ఆశ్రయములేదు, జగత్సంసారకోలాహలము
నుండి ఆమె అంతకంతకు దూరమగుచున్నది. తనయెదుట పెద్ద
అడ్డుగోడ లేచుచున్నదని ఆమెకనిపించుచున్నది, దానికవతల-
వైపున సెన్నియో యున్నవి, ఆమెమనస్సులో గొప్పయశాంతి
పుట్టుచున్నది. అవతలనుండునదంతయు నామెకగుపడుచున్న
ట్లనిపించుచున్నది, అక్కడి సూర్యకాంతి, యాటపాటలు,
ఉత్సవములు,—అన్నియుం గనఁబడుచున్నవి, కాని యెవఁడో
తక్రూరహస్తములతో నామెను బట్టుకొని వదలకున్నాఁడు,
ఆమె తనగుండెలోనిశిరలను పీకి వానిపై పాఱవైచినను
నతఁడు తన్ను వదలఁడని ఆమెకు తోచుచున్నది. విభకు
నేఁడు దివ్యచక్షువు కలిగినది. సమస్తమును నిండియున్న-
గాఢాంధకారముపై విధాత తనభవిష్యత్తును వ్రాయుచు-
న్నాఁడు, ఆయనంత జగత్సంసారమున విభ యొంటరిగఁ

గూర్చుండి ఆవ్రాతను చదువుచున్నది; కనుకనే ఆమెనేత్రములు నిర్నిమేషములైయున్నవి, దేహము నిష్పందమైయున్నది.

అర్ధరాత్రియైనతరువాత గాలి ప్రారంభించినది, చీకటిలో చెట్లరుంకారము వినవచ్చుచున్నది, అతిదూరమున గాలి పసిబిడ్డయేడ్పువలె శబ్దముచేయుచున్నది. దూరమున ఎంతో-దూరమున—సముద్రతీరమునఁ గూర్చుండి తనముద్దుబిడ్డలు ఏడ్చుచున్నా రనిపించుచున్నది విభకు. ఆందోళనపడుచు వారీమెను పిలుచుచున్నారు, తల్లి యొడిలోనికి రావలెనని వారు చేతులు చాచుచున్నారు, కాని తల్లియొద్దకు వచ్చుదారి కానకున్నారు. ఆవేయియోజనములో లక్షయోజనములలో దాటివచ్చి ఆయేడుపు విభచెవిని పడుచున్నది.

"ఎవరమ్మా మీరు?" అని విభ దుఃఖించుచు నడుగుచున్నది.

"ఎవరమ్మా మీరు? ఏడ్చుచున్నా రేల? ఎక్కడనున్నారు?" అని యడుగుచున్నది. ఆయేడ్పు వినీవినునంతట తనలో తానిట్లడుగుచు విభ ఆలక్షయోజనముల యంధకారమార్గమున బయలుదేరినది వేయిసంవత్సరములనుండి ఎడతెఱపిలేక నడుచుచున్నానని అనిపించిన దామెకు, కాని ప్రయాణము తుదముట్టలేదు, దారిలో నెవ్వరును కానరాలేదు. వినబడుచున్నదంతయు ఆనాబ్దహీనమును, వాయుహీనమును, దినరాత్రిహీనమును, జనశూన్యమును, తారా-శూన్యమును దిక్కిగంతశూన్యమును నైన ఆక్రందనము-

మాత్రమే! దూరమున ఆగాలిచేయుచున్న శిశురోదన మొక్కటే యామె చెవిని పడుచున్నది.

రాత్రియంతయు నిద్రలేదు విభకు కారాగారమున-నున్న యన్నదగ్గఱకుపోవలెనని మరునాఁ డెంతయో ప్రయ-త్నముచేసినది, కాని సాధింపలేకపోయినది, లోనికి పోఁగూడ-దని రాజుగారు నిషేధించిరి. రోజంతయు నేడ్చుచుండి; విభ చివరకు ప్రతాపాదిత్యునికడకుపోయి ఆయన పాదములు మీఁదఁ బడినది. ఎంతయో కష్టముపైని తండ్రి సెలవుపుంచా-దించినది. మరునాఁడు తెలతెల్లవాఱుచుండ ప్రక్క-మీఁదనుండి లేచినతోడనే కారాగారమున ప్రవేశించెను. అన్న-పఱపుపైఁ లేఁడు; నేలమార్చుండి కిటికీపైఁ తలనుంచుకొని నిద్ర-పోవుచుండెను. విభ గుండె బ్రద్దలైపోయినది, లోనుండి ఏడ్పు వచ్చుచుండెను. ఎంతో కష్టముపైఁ ఏడ్పు నాపుకొని మెల్లగ వచ్చి యన్నకు దగ్గఱగ చప్పుడుచేయక కూర్చుండెను మెల్ల-మెల్లగ తెల్లవాఱుచున్నది, దగ్గఱనుండువనమునుండి పక్షుల పాటలు వినఁబడుచున్నవి. బోటసారులు ప్రక్క-నుండు రాజ-మార్గమున పాటలుపాడుచు పోవుచుండిరి, రెండు గాత్రులు నిద్రలేక యలసియున్న మహారాష్ట్ర వెలుఁగుర కినఁబడిన తోడనే కూనురాగములుతీయుట మొదలుపెట్టిరి అనతిదూర-మునసుండు నాలయమున ఘంటవాగుచున్నది, శంఖము వినఁ-బడుచున్నది. ఉదయాదిత్యుఁ డులికిపడిలేచి విభనుజూచి "ఇది-యేమి చెల్లీ, ఇంత ప్రొద్దుట వచ్చితివే" అనెను; పూర్తిగ

కనులువిప్పి నాలుగువైపులను చూచుచు, "ఇదియేమిది, నేనెక్కడనున్నాను విభా?" అని యాశ్చర్యపడుచు నడిగెను. కాని ఒక్కనిమిషములో తానెక్కడనున్నదియును పోల్చుకొనెను. విభవైపుచూచి నిట్టూర్పువిడుచుచు, "ఆహా విభా, నీవు వచ్చితివవ్మా! నిన్న నొక్కమాత్రైనను నిన్ను చూడలేదు, మీ రెవ్వరును మతినాకు కనబడరని జడియుచుంటిని." అనెను.

విభ అన్నదగ్గఱకు జరిగి కనులు తుడుచుకొని, "నేల పరుండియున్నావేమి అన్నయ్యా? మంచముమీద పరుపు పరిచియున్నను నీవొక్కమాత్రైనను మంచముదగ్గఱకు పోనట్టున్నది! నీ రెండుదినములు నేలనే కూర్చుండియున్నావా అన్నయ్యా!" అనుచు ఏడ్వనారంభించినది.

ఉదయాదిత్యుడు నెమ్మదిగ ప్రారంభించెను, "మంచముపై పరుండినయెడల నాకాశము కనబడదు విభా. కిటికీయొద్దకూర్చుండి చూచుచుండినయెడల ఆకాశమున నెగురుచుండుపక్షులు కనబడి, ఎప్పుడో యొకనాడు పంజరమునుండి విముక్తుడనై నేనుకూడ బయటికివత్తునని యూహపుట్టుచుండును. నేనుకూడ ఆపక్షులవలె ఆయనంతాకాశమున మనసార విహారముచేసెదనని యాశపుట్టుచుండును. ఈకిటికీ విడిచి అటుపోయినయెడల అన్నివైపుల నంధకార మగపడుచుండును,ముందొకనాడు ముక్తిపొందఁగలననుమాట తట్టనే తట్టదు, నాచుట్టునుండు నావరణ ఎన్నఁడైన విరుగఁగలదని

తట్టదు, ఈ నాదునుండి విడుదల పొందఁగలఁచని నాను తట్టదు. ఈ నాదులో, కిటికీయొద్దనుండు నీ రెండుమూరలస్థలములో కూర్చుండియున్నప్పుడుమాత్రమే నాకు స్వభావసిద్ధముగ స్వేచ్ఛగనున్న ధనియు, పరాజైనను, ఎట్టిరాజాధిరాజైనను నన్ను బంధించియుంచలేఁడనియు తోఁచుచుండును అక్కడనున్నప్పు డైశ్వర్యనిధిపుఁ, బంటయే నాకు దు."

నేఁడు మాత్రాత్తుగ విభ కనఁబడఁగానే యుదయాదిత్యునకు మిగుల నానందము కలిగినది, నాదు చ్వాసములన్నియు ఒక్కమాఱుగ విడిచినవని యనిపించినది. విభను దగ్గఱగ కూర్చుండఁబెట్టుకొని ఆత్మోల్లాసముగ ప్రసంగించుచుండెను, ఆ దులో కడకిముందిరాఁబోవుచున్నదును చెప్పినట్లో నింతగా మాటలాడినముండఁడు. ఉదయాదిత్యుని ఆనందమునకు కారణము విభ పోల్చుకొన్నది. ఒక జీవుఁడు లోనుండి మరియొక జీవుఁడు లోనికి వాస్తవ లెట్లుపోవునో మనమెఱుఁగముకదా! ఒక హృదయమున పుట్టుతరంగములు మఱియొక హృదయమునకట్లు తరంగితముగఁజేయునో మనకు తెలియదుకదా! విభ హృదయమున పులకింపు పుట్టినది, అనేకదినములనుండి చేయుచున్న ప్రయత్నము నేఁడు సఫలమైనది. విభ సామాన్యబాలిక, ఉదయాదిత్యునికి కానానందము కలుగఁజేయఁగలదనినేఁడా కె ఆకస్మాత్తుగ కనిపెట్టినది. ఆమె హృదయమునకు బలముకలిగినది. నేఁటివఱకు నా మెకు నలుదిక్కుల సంధ్యకారమే కానవచ్చుచుండెను. ఎటువైపును దరి కానరాలేదు, నిరాళా-

భారమువలన క్రుంగిపోవుచుండెను. తనపై తనకే నమ్మకము లేకయుండెను. అనవరతము ఉదయాదిత్యునికొఱకే వేదో యొక పనిచేయుచుండెను. కాని అన్నను సుఖపెట్టగలననిమాత్రము ఎన్నఁడు నాశింపలేదు. నేఁడకస్మాత్తుగ నొకమార్గ మామెకు కనఁబడినది, ఇంతకాలమునుండి పడుచుండుశ్రమ ఆమె మఱచినది. ప్రాతఃకాలమున కనఁబడుశిశిరమువలె అశ్రుజల మామెకంట కనఁబడినది, తేటయైన చిరున వ్వామె పెదవులపై వికసించినది. ఇప్పు డొకవిధముగ విభకూడ పైదీయైపోయినది. కిటికీలోనుండి వెలుతురు వచ్చియుండకమునుపే, ఱాతులుపులు విడి విభయొక్క విమలవిగ్రహము అన్నగారియెదుట కనఁబడుచుండెను. భీతము పుచ్చుకొనునొకర్ల నేమియుఁ జేయనిచ్చునదికాదు విభ, అన్నకు కావలసినదంతయు తనచేతులతో తానే చేయుచుఁ జేసెను—తానే అన్నకొఱకు వంటచేసి తానే ఆహారము నన్నయొద్దకు తీసికొనివచ్చును, తానే అన్నగది అంతయు సవరించి సిద్ధముచేసియుంచును. విభ చిలుక యొకదానిని తీసికొనివచ్చి అన్నగదిలో నుంచినది, ప్రతిదినమును పూలతోటనుండి పూలు కోసితెచ్చి అన్నగదిలోను ఉదయమున నుంచుచుండెను. గదిలో మహాభారత మొకటియుండెను, అన్న చెప్పినలను తనదగ్గఱ కూర్చుండఁబెట్టుకొని అది చదివి వినిపించుచుండును.

ఉదయాదిత్యునిమనస్సునకు బాధకలిగించుచున్న దొక్కటి మాత్రముండెను. తానుమునిఁగిపోవుచున్నాఁడు—అది

నిశ్చయము. తనయసంపూర్ణసుఖము, సఫలమగుచుండునాశ ఆసుకుమారివిభ నాశ్రయముచేసికొనినది. తపతోపాటు విభనుకూడ ముంచివేయుచున్నాఁడేమో యనుభయ మతనిని మిగుల బాధించుచుండెను. ఈమాఱు విభ వచ్చినప్పుడు భీక నీవిక్కడ నుండకుమమ్మా, పొమ్ము, అని చెప్పవలెనని ప్రతిదిన మనుకొనుచయాతిత్యుఁడనుకొనువాఁడు. ఉపసు చేయుపట్టుకొని ప్రభాతవాయువుతోఁ విభ ప్రతిదినము నాకాగారమున ప్రవేశించి అతిమధురస్వరముతో ప్రేమనొలకించు మాట-లాడుచు వచ్చి తపద్గ్ అ కూర్చుండఁగానే ఉదయనిమనస్సు కరగిపోవుచుండును. "విభా నీవు పొమ్ము నాకొఱ నుండకుము, నాయొద్దకు వచ్చుచుండకుము నేను నిన్నిక చూడ-ను," అని ఎంతనినో సుం డేయెట్లు వఁగిలదు! రేపు చెప్పెద-నని ప్రతిదినమును అనుకొనుచుండును, కాని ఆరేపెన్నటికిని రాకున్నది. ఆపుకొనకనాఁడు దృఢప్రతిజ్ఞచేసికొని విభ గది-లోనికి వచ్చినతోడనే ప్రారంభించెను—"విభా నీవిఁక నిక్కడ నుండకుమమ్మా, నీవు వెళ్లినఁగాని నాకెట్టిశాంతియు కలుగదు. ప్రతిదినమును సాయంకాలముకాఁగానే ఎవరో వచ్చి చీఁక-టిలో నిలిచి, 'విభవిపత్తు దగ్గరపడుచున్నదని చెప్పుచున్నాఁడు. అందఱును నాయొద్దనుండి పొండు విభా, నేను శనిగ్రహ మును, నే నగపడినతోడనే దోషమునసుండు విపత్తులన్నియు నలుదిక్కులనుండి పరుగెత్తుకొనివచ్చును. నీవు మాయత్తవారి-యింటికి పొమ్ము తల్లీ! అప్పుడప్పుడు నీక్షేమము తెలియఁ-

జేయుచుండుము. అదియే నాకు చాలును విభా!" విభ మాటాడక దూరక మూర్ఛించెను.

ఉదయాదిత్యుఁడు తలవాల్చి విభముఖమువైపు చాలసేపు చూచుచుండెను. అతనికనులనుండి నీళ్లు బొటబొట కార నారంభించినవి. తాను విడువలపొందనిదే విభ తన్నెంతమాత్రమును విడిచిపోదని ఉదయునికి బోధపడినది. కాని తానెట్లు విముక్తుఁడు కాఁగలఁడు?

vaaradhionline.com

ఇరువది యారవ పరిచ్ఛేదము.

తండ్రియాజ్ఞయు, అన్నప్రేరేపణయు విభ తనయొద్దకు రాకుండుటకు కారణములని రామచంద్రరాయల యభిప్రాయము. విభ తానే కోరి ఉండిపోయినదని రామచంద్రుడొప్పుకొనడు, అట్లైన స్వాభిమానమునకు భంగము కలుగును. ప్రతాపాదిత్యుడు తన్నవమానింపగోరి విభను తనయొద్దకు పంపకున్నాడని రామచంద్రుడు నిశ్చయపఱచెను. కాని 'నేను దానికి ప్రతీకారము చేయలేకున్నానేమి? మీసుమారైనను నేను విడిచిపెట్టితిని, ఆమెను చంద్రదీపమునకు సుతో పంపవద్దు' అని మామగారిపేర నొకలేఖ వ్రాయలేకున్నాడేమి? అనేకవిధములు నాలోనించి నలుగురిలహా తీసికొని తుది కాధ్యోపవిష్టులో జాబువ్రాసి ప్రతాపాదిత్యునికి పంపెను. ప్రతాపాదిత్యుని కీర్తిని వ్రాయుట సామాన్యసాహసమైన కార్యము కాదు. కనుక రామచంద్రునకు లోలోపల కావలసినంతవణకు పుట్టుచుండెను. కాని యేటవాలుగనుండుకొండ దిగుచుండువాడుఏంతభయపడుచున్నను నడుము నాగలేడు, అట్టియవస్థలో నున్నాడిప్పుడు రామచంద్రుడు. హఠాత్తుగ నొకసాహసకార్యమున దిగియున్నాడు, ఆపని తుదముట్టినగాని ఊరకుండలేడు. రామమోహనుని పిలిచి ఆపత్రము యశోహరునకు తీసుకొనివెళ్లుమని చెప్పెను. "క్షమించుము మహారాజా, నేనాపని చేయలేను,"

అని మోహనుఁడు ప్రత్యుత్తరమిచ్చెను; "మతీయొన్నఁడును యశ్శోధనకు పోకూడదని నిశ్చయించుకొంటిని. పోయి మా రాణియస్థను తీసికొనిరమ్మని నీవుకోరినయెడల మతీయొకమా రక్కడనుపోవ టకభ్యంతరములేదు, కాని యీజాబు తీసికొని వెళ్లుటమాత్రము నేను చేయఁగలఁడనికాదు," రాజుగారు మో-హానుసితో మతీయేమియు నన్నక, వృద్ధుఁడగు నయన్‌చంద్ చేతి కాజాబు నిచ్చిరి. జాబుపట్టుకొని యశ్శోధనకు బయలుదేఱెను.

నయన్‌చంద్ జాబుతీసికొనివెళ్లెను, నిజమే; కాని వానికి ప్రాణములుమాత్రము లేవు, ఆజాబు రాజుగారిచేతఁబడిన నెట్టి ప్రమాదమైన జరుగవచ్చును. అనేకవిధముల నాలోచించి చివ-రకు దానిని రాణిచేతికియ్యవలెనని వాఁడు నిశ్చయించుకొనెను. అప్పుడు రాణి యవస్థ మిగుల శోచనీయముగనుండెను. ఒకి-మూలనుండి విభనుజూచి కష్టము నొందుచుండెను, మతీ-యొకిమూలనుండి పెదయునిమాట యనుకొని బాధఁబడుచుం-డెను. ఆదుఃఖము ఆబాధ ఆమెమనస్సును చిల్చివేయుచున్న ట్లుండెను. ఉండియుండి ఆమెకన్నులనుండి అశ్రుధారలు పడు చుండును సంసారముపై నామెకు ధ్యాసము లేకుండెను ఆమె యిట్టియవస్థలో నుండునప్పుడు ఆజాబామెచేతఁ బడెను. రాణి కేమిచేయను తోఁచలేదు. విభ కాసంగతి చెప్పుటకు వీలులేదు, అది తెలిసినచో విభ మరి బ్రతుకిదు. మహారాజుగారికి దాని మాట తెలిసినయెడల నెట్టియుపద్రవమైనను జరుగవచ్చును. కాని యిట్టిదురవస్థలో నున్నను ఎవ్వరితోనైన నేమియు నన్నక,

ఎవరి సలహాను నీరక బాధపడుచు రోజులు గడపుటకంటె చేపు మేలనిపించినది. రాణికి ఎటుచూచినను మహాసముద్రమే—భరింపలేక చివరకు ప్రతాపాదిత్యునియొద్దకుఁ బోయి విభ కేదియో దారిచూడవలసినదని చెప్పినది.

ప్రతాపాదిత్యుఁడు—"అట్లనుచున్నా వేమి?"

రాణి—"ఏదో జరిగినదని కాదు నేననుదానియర్థము. కాకపోయినను విభ నెప్పుడో అత్తవారింటికి పంపవలెను గదా!"

రాజు—"అది నాకు తెలి..ను; కాని ఆపంగతి ఇంతకాల మైన పిమ్మట హఠాత్తుగ ప్రస్తుతించుటకు కారణమేమి?"

రాణి భయపడుచు నిట్లనెను—"అన్నమాట మీరు పదలకు, అదే మీతో నుండుచిక్కు ఏమైన జరిగినదని నేనన..లేదే! కాని జరిగిన యెడల—"

"జరిగినయెడల జరుగును. అంతకంటె సభకమేమి కాగలదు," అని చికాకుపడుచు రాజుగారనిరి.

"అల్లుఁడు, విభ నాకు మతియక్కరలేదు, ఆమెను పదలిపెట్టవేసితిని అనుకోమో!" అనియనుచు రాణి యేడ్వసాగెను.

కోపముచలన ప్రతాపాదిత్యునికన్నులనుండి నిప్పులు రాలుచుండెను.

రాజుగారి రౌద్రస్వరూపమును జూచి రాణి తొందర తొందరగ కినులు తుడుచుకొని, "అల్లుఁడు నిజముగా విభను

మతి పంపవద్దని వ్రాసెనని నేనన లేదు, కాని ఎప్పుడైన అతడట్లు వ్రాయ నిశ్చయించుకొనవచ్చునని నేననునది," అని యనెను.

రాజు—"అప్పుడు జరుపవలసినది జరిపెదను, దాని విషయమై యాలోచించుట కిప్పుడు వ్యవధి లేదు."

రాణి మరల నేడ్వనారంభించినది— "నీపాదములపై పడుచున్నాను మహారాజా! నామాట ఈఒక్కటిమాత్రము నిలుపుము. విభగతి యేమికాగలదో ఒక్కమారాలోచించి చూడుము. నేను గుండె రాయిచేసికొని కూర్చుండియుండగా బ్బ్బిగాని ఎంతదుఃఖపెట్టగలదో అంతదుఃఖపెట్టితిని నన్ను. రాజపుత్రుడు నాబిడ్డడుగదాని తీసికొనిపోయి సామాన్యాపరాధివలె ఖయిదులోనుంచితివి. నాముద్దుబిడ్డడు వ్యసనయమాయికుడు, ఎవ్వరికిని ఎట్టి యపకారమును చేయడు ఎట్టి విషయములోనైనను దూరడు. వాని కేమియు బోధపడదు, రాజకార్యములు నేర్చుకొనడు, ప్రజలను లొంగుబాటులో నుంచలేడు, వానికి బుద్ధిలేదు—ఇదియే వానిదోషము. కాని భగవంతుడు వాని నట్లుచేసిన వానితప్పేమున్న దందులో?" ఇట్లనుచు రాణి మతి యేడ్వసాగెను.

"ఈమాటలు చాలమాట్లు లయినవి. నీవు మతి యేదియో అనుచుంటివి, దానినిగురించి కానిమ్ము," అని చీకాకుపడుచు రాజనెను.

రాణి తల చేతులతో మొత్తుకొనుచు నిట్లనెను— "చెప్పవలసినదేమున్నది, నావ్రాత బాగుగ లేనప్పుడు? చెప్పి-

నను నీవు వినెదవు గనుకనా? విభవై పొక్క-మాఱు చూడుము రాజా! అది యొవ్వరితోను ఏమియును అనదు, రోజుకు రోజు కృశించిపోవుచున్నది. కేవల మొకఛాయవలె నయిపోయినది, దాని కేదియో దారిచూడుము మహారాజా!"

ప్రతాపాదిత్యుఁడు చీకానుఁడుచుండెను. రాణి తా ననవలసినమాట లని లోనికి వెళ్లిపోయినది.

vaaradhionline.com

ఇరువది యేడవ పరిచ్ఛేదము.

ఇంతలో నొకచిన్నసంగతి జరిగినది. ఉదయాదిత్యుని ఖయిదులోఁ బెట్టరని తెలియఁగానే సీతారాముని కాళ్లుచేతులు మఱియాడలేదు. వసఁగానే వాఁడు తిన్నగ రుక్మిణియింటికిఁ బోయి నోటికివచ్చిన మాటలన్నియు ననుచు దానిని గొట్టఁ బోయెను. "నీయింటికి నిప్పంటించి యువరాజును విడిపించక పోయిన నాపేరు సీతారాముఁడు కాదే పిళాచీ," అనెను. "ఇప్పుడే బయలుదేరి రాయగడ వెళ్లుచున్నాను; అక్కడి-నుండి రాఁగానే నీపాడుముఖమును ఆరాళ్లపై రాచి, ముఖ-మునకు మసిపూసి, సున్నిపుబొట్లుపెట్టి ఊరినుండి నిన్ను వెళ్లఁ-గొట్టెదను. అప్పుడివఁకను ఒకగ్రుక్కెడు నీరైనను త్రాగను."

రుక్మిణి కొంతసేపు తెరపియైనను వేయక సీతారాముని-వైపు చూచుచుండెను. కండ్లు పెదవులు బిగించి పిడికిళ్లుబిగ్గి నిలుచుండెను, కనుబొమ్మలపై నల్లనిమేఘములు కూడుచుం-డెను. డాపిరి నిలిచిపోయెను. మఱికొంతసేపటికి ఆమె పెదవులు వణఁక నారంభించినవి. కాళ్లలోను చేతులలోను వణకుపుట్టినది, కనులలో మెఱుపుపుట్టినది, కనుబొమలాడుట మొదలు పెట్టినవి, జుట్టు పైకి తన్నుకొనివచ్చినది. క్రౌర్యమే రూపమును ధరించి స్థూలమగుకాయముతో తనతలపైఁబడవచ్చుచున్నదని యని పించి, సీతారాముఁడు తక్షణమే ఆ కుటీరమునుండి బయటికి

పరుగెత్తెను. కొంతసేపటికి రుక్మిణిలో పుట్టినవణకు తగ్గినది; పిడికిళ్లు వదులైనవి; పెదవులు విడినవి. అక్కడనే కూర్చుండి స్వారంభించినది—"ఔనౌను, యువరాజు నీకే యువరాజు! యువరా జాపదలోపడెనని నీకు బహుకష్టముగనున్నది! యువరాజు నాకేమియు కాడు కాబోలు! పాపం, నీవెంతగవు కాబోలు యువరాజు నాయువరాజని! అతనికి కష్టమైన మేలైన నేను చేయగలను నాయువరాజును నీవు ఖండిదునుండి విడిపింపగలనా! చూచెద నీవెట్లనని సాధించెదవా!"

ఆనాడే బయలుదేరి సింహారాముడు రాయగడవెళ్లెను.

సాయంకాలమగుచున్నది, వసంతరాయలుగుమ్మడం గూర్చుండియున్నాడు. ఎదుట పెద్దబయలొకటియున్నది. దానియంచున కాలున కవతలియొడ్డున నుండు మామిడితోటలో సూర్యుడు మునుగుచున్నాడు. వసంతరాయని చిరసహోదరుడగు వీణ యిచ్చు శతనిచేత మఱి లేదు. అయ్య స్తమించుచున్న సూర్యునివైపు చూచుచు ఆవృద్ధుడు తనలోదానుపాడుకొనుచున్నాడు.

ఆయన ఆపాటయేల పాడుచుండెనోకదా! "పాడుచున్నానుగాని ఎవరికొఱకై పాడుచున్నానో వారిక్కడలేరే!" అని యనుకొనుచుండవచ్చును. "పాట దానియంతట నదే వచ్చుచుండును, కాని పాటవలన మనస్సునకు మునుపటి సుఖము లేదు. "ఇప్పటికిని ఆయానందము కొంచెము కొంచె-

ముగా వచ్చుచుండును, "కాని యానందము పుట్టినప్పు డెవరినిఁ గౌగిలించుకొనవలెనని నామనస్సున కోరికపుట్టుచుండునో వారేరి? ఆతాటిచెట్టుపై మేఘకులుచేరిననాఁడు నామన స్సానందపరవశమై నాట్యముచేయసాగినది. ఆనాఁడే యశో-హారునకుపోతిని—ఎవరికొఱ కచ్చటికి పోతినో వారిని మఱి-చూడలేనా! ఇప్పటికిని అప్పుడప్పుడు మునుపటివలె నానం-దము పుట్టుచుండును, కాని, ఆహా!—" ఈ విధముగ నాలోచించుచు కాఁబోలు వసంతరాయల కంఠమునుండి పాట దానియంతట నదియే వచ్చుచున్న దీ సాయంకాలము!

అట్టిసమయమున ఖాకసాహేబ్ వచ్చి అతిభక్తితో సలాముచేసెను. వానిని జూడఁగానే వసంతరాయలు అపరిమిత సంతోషముతో, "రమ్ము, ఇటురమ్ము ఖాన్‌సాహేబ్" అనెను; మఱికొంచెము దగ్గఱకువెళ్లి కొంచెము కలతఁజెందుచు, "నీముఖము నేఁడంత వాడియున్నదేల? కులాసాగా నున్నావా?" అని యడిగెను.

ఖాన్—"ఎట్లున్నామని యడుగకుఁడు మహారాజా, మీముఖము వాడియుండుట చూచి మా కానంద మెట్లుండఁ-గలదు? మాలో నొకసామెత యున్నది రాత్రి యనుఁటఁ 'నాలో నేమియు లేదు, కాని నాతలపై చంద్రుని నుంచుకొంటిని, ఆచంద్రునితోనే నావికాసము, ఆచంద్రుఁడు వాడినప్పుడే నేను వాడుదును!' మాలో నున్నదేమి మహారాజా? మీ ముఖమున నవ్వులేనప్పుడు మాముఖములు వాడియుండక మఱి

యెట్లుండును? మాకిక నెట్టిసుఖమును లేదు, మహాప్రభూ!"

"నాకేమియు జబ్బుచేయలేదే, అట్లనుచున్నావేమి? నన్నుజూచి నేనే నవ్వుచుందును, నాలో నేనే ఆనందించుచుందును—నాకెట్టిజబ్బును లేదే సాహేబ్!" అని వసంతరాయలాతురతతో ననెను.

"మునుపటి మీపాట యేది మహారాజా?" అని సాహేబడిగెను.

"నాపాట వినవలెనని యున్నదా?" అని కొంచెము గాంభీర్యమువహించి యడుగుచు బాట ప్రారంభించెను.

"మీవీణావాద్య మేది మహారాజా? మీవీణయేది?" అని సాహేబడిగెను.

వసంతరాయలు కొంచెము నవ్వి జబాబు చెప్పెను—"వీణ లేకపోలేదు. వీణ యున్నది, దానితీగెలుమాత్రము తెగిపోయినవి, కంఠము దానితో కలియకుండనున్నది." ఇట్లని తలతడవుకొనుచు మామిడితోటవైపు చూడసాగెను.

కొంచెమునే పూరకుండి "ఖాన్‌సాహేబ్ నీవొక పాటపాడుము— ఎవీ ఆ "తాజ్ బె తాజ్ నాబె నా!"

ఖాన్ పాట ప్రారంభించెను:—

"తాజ్ బె తాజ్ నాబె నా"

సాహేబ్‌పాట వినుచు ఒక్కనిమిషములో వసంతరాయలు ఒడలుమఱచినవాడయి మతిహరించుండి యుండలేక పోయెను. లేచి నిలుచుండి వానితోఁ గలసి పాడ నారంభిం-

చెను, చేతులతో తాళమువేయుచు ఒక్కచరణమే పదిమార్లు పాడుచుండెను. వీరిద్దఱు నిట్లు పాడుచుండ సూర్యుడస్తమించి, చీకటి యగుచుండెను. గొల్లపిల్ల వాండ్రింటికిబోవుచు సీపాటవిని తామును పాట మొదలుపెట్టిరి. ఇట్టిసమయమున సీతారాముఁడువచ్చి వసంతరాయలకు దండముపెట్టెను. వసంతరాయలులేకపడెను; పాట నిలిపి సీతారాముని కెదుర్గొనగవచ్చి వానిమీఁద చేయివేసి ప్రశ్నింప మొదలుపెట్టెను—"బిడిగో! సీతారామ! కులాసాగా నున్నావా? రాత్రి యేలాగున నున్నాఁడవు? నిద్ర యొక్కఁడ! అంచఱును యేమయినా?"

సాయిబు అప్పటినుండి వెళ్లిపోయెను. "ఒక్కొక్కటి మనవిచేయుచున్నాను. మహారాజా!" అనుచు సీతారాముఁడు వృత్తాంతము చెప్ప మొదలుపెట్టెను. యువరాజు వ్యసనములో పడుటనుగుఱుతించి రోషావేశముగఁ జెప్పుకొని వచ్చెను. కాని మొదటినుండి చివరవఱకును జరిగినదంతయు జరిగినట్లుగఁ జెప్పలేదు, యువరాజు కాగబద్దు డగుటనుఁ గారణ మంతస్పష్టముగఁ దెలియపఱచలేదు.

వసంతరాయలతల్లి పడుగుపడినది, సీతారాముని చేయిగట్టిగాఁ బట్టుకొని నిలుచుండెను; కన్నులు పెద్దవిచేసి నోరు తెఱచుకొని కనుబొమలెత్తి, చెప్పవేయకుఁ జూచుచు, "హఁ! నిజమే!" అని యనుచుండెను.

"ఔను మహారాజా!" అనెను సీతారాముఁడు.

కొంచెముసే పూరకుండి వసంతరాయలు "సీతారామ!" అని యనెను.

సీతారాముఁడు—"మహారాజా!"

వసంతరాయలు—"అల్లుని తాత యిప్పు డెక్కఁడ?"

సీతారాముఁడు—"[illegible]దులో మహాప్రభూ!"

వసంతరాయలు తలతిప్పుకొనుచు నిలుచుండెను. ఉదయాదిత్యుఁడు కారాగారమున నున్నాఁడనునూఁటి అతని తలలో నిలువకున్నది. ఎంత యత్నించినను మూఁడుఁడాల కున్నాఁడు. మఱియొకనిమిష మూరకుండి "సీతారామ!" అని మరల ననెను.

సీతారాముఁడు—"ఏమి సెలవు మహారాజా!"

"అల్లుని తాత యిప్పు డేమి చేయుచున్నాఁడు?"

"నుటకే యేమి చేయఁగలఁడు, [illegible]దులో నూర్పుండియున్నాఁడు"

"అంటకును గలసి యతనిని [illegible]దులో పెట్ట నాళెము వేసిరా?"

"చిత్తము మహాప్రభూ!"

"ఎవ్వరును నతనిని బలాత్కారమును బయటికిఁ దీయరా?"

"లేదు రాయలు మహారాజా!"

"ఒక్కఁడే [illegible]దులో నూర్పుండియుండునా?"

ఈప్రశ్నలు వసంతరాయలు తనలో నా ననుకొనుచున్నవి, విశేషించి ఎవ్వరినిఁ నడిగినవి కావు సీతారాముఁడా

మాట గ్రహింపఁజాలక "ఔను మహారాజా," "లేదు మహాప్రభూ" అని యుత్తర మిచ్చుచుండెను.

"తాతా నీవు నాదగ్గఱకు రారా నాయనా! నిన్నెవ్వరును పోల్చుకొనలేకుండిరి!" అని వసంతరాయ లనెను చివరకు.

ఇరువది రెండవ పరిచ్ఛేదము

ఎవరి యాజ్ఞయు లక్ష్యముచేయక వసంతరాయలు మరునాఁడే బయలుదేఱి యశోహారమునకు వచ్చెను. వచ్చి తిన్నగ ప్రాసాదాంతఃపురములోనికిఁ బోయెను. హఠాత్తుగ తాతయ్య కనఁబడుటవలన విభకేమియు బోధపడలేదు, కొన్ని నిమిషములవఱకు నేమిచేయవలెనో తెలియక చూచుచున్న-దానివలె నుండెను—కోటినుండి మాటలేదు, కదలక మెదలక నిలిచియుండెను, కనులలో విస్మయమును ముఖమున సా-నందమును కానఁబడుచుండెను. కొంచెముసేపట్టు నిలుచుండి తాతయ్య కాళ్లకు నమస్కరించినది, తాతయ్యచేతులు తీసికొన్నది.

వసంతరాయలు లేకాగ్రచిత్తముతో విభను చూచుచు "విభా!" అనెను, "విభా!" అనుమాట తప్ప మఱేమియుఁ తాతయ్య నోటివెంటరాలేదు. సీతారామునిడు చెప్పినది నిజము-కాకపోవచ్చు ననునాశ కొంచెముండెను కాఁబోలు తాతయ్య మనస్సునకాని స్పష్టముగ ప్రశ్నించినచో నిజము బయలుపడి-పోవునని భయపడుచుండెనేమో! ఆప్రశ్నకు విభ జబాబీయ వలెనని యతనికోరిక కాదు. కనుక నతఁడతిభీతితో విభనుఖము చూచుచు, "విభా" అనిమాత్రము ప్రశ్నించెను; కనుకనే యతఁడేకాగ్రచిత్తముతోవిభముఖమునుజూచుచుండెను. విభ అడిగెయెఱుఁగును, కనుకనే తాతయ్యప్రశ్న కుత్తరమీయలేక

పోయినది. తాతయ్యను జూచినతోడనే యామెలోఁబుట్టిన-యానంద మంతలో మాయమైపోయినది; పూర్వము తాతయ్య అచ్చటికివచ్చురోజు లామెకు జ్ఞప్తికివచ్చినవి. ఆహా, ఎ! యానంద మప్పటికి! ఉత్సవముపవలె నుండెను తాతయ ఎప్పుడువచ్చినను. సురమ వేళాకోళము చేయుచుండును, విభ నప్పుచు దగ్గఱకూర్చుండును, అన్నయ్య శాంతస్వరూపుఁడై తాతయ్యసాట విని యానందించుచు ప్రక్కను కూర్చుండును. నేఁడు తాతయ్య వచ్చియున్నాఁడు, కాని తాతయ్య యొద్ద కెవ్వరును రాకున్నారు; ఆయంధకారప్రపంచమున నుండువిభ యొక్కతెమాత్రము వచ్చినది తాతయ్యదగ్గఱకు, ఆసుఖపూరితమైన ప్రపంచము సుక్కలైపోగా మిగిలినది ఈవిభ యొక్కతేకదా! తాతయ్య వచ్చినతోడనే యానందధ్వ-నిలో నుండియుండిన నాసురమగాని నేఁడిట్లున్నచేమి! అంధ కార-మయము! ఊరఁటలోనన్నఁ బొట్టయినను లేదు; 'అంతయు శూన్యము' అనుచున్నట్లున్నది తాతయ్యను జూచినతోడనే ఆగదియేడ్చు నాయనిపించుచున్నది. ఎట్టకేలకైనా తాతయ్యతో తెలియదుగాని వసంతలక్ష్మియలోకమాత్రానికినగ్గఱకుఁ బోయెను. కొంచెముసే పచ్చట నిలిచి నుండి, లోనికివంగి నాలుగువైపుల నాకమాఱు చూచెను. తత్క్షణమే మళ్ల వెనుకకుతిరిగి గుండెఁ బద్దలుచే-యుకంటిముతో "విభా, ఊరటలో నెవ్వరును లేరా!" అనెను.

విభ యేడ్చుచు "ఎవరును లేరు తాతయ్యా" అని యనినది

"మనుషుండు వారెవ్వరును లేరు," అని లోపునుండి ఆగది యనుచుండునట్లుండెను.

వసంతరాయలు చాలసే పేమియు మాటాడక యూరక నిలుచుండెను, చివరకు విభ చేయిపట్టుకొని మెల్లమెల్లగఁ బాడు-కొనెను.

వసంతరాయలు ప్రతాపాదిత్యునియొద్దకుఁబోయి యిట్లు వేఁడుకొనసాగెను—"బాబూ ప్రతాప్, ఉదయుని మీరేల కష్టపెట్టుచున్నారు, వాఁడు మీకేమిచేసినాఁడు? మీకంటికి వాఁడు మాటిమాటికి నపరాధియగుచు, మానియెడల మీ కనిష్టముగనున్నచో మాని నీముంగలివానిచేతి కిచ్చివేయుఁడు. నేను తీసికొని వెళ్లిపోయెద, నాచగ్గఱనే యుంచుకొని, మీకు ముఖి కనఁబడకుండఁజేసెదను.

ప్రతాపుఁ డోర్పుతో వసంతరాయలు చెప్పినదంతయు విని తుద కిట్లనెను—"బాబయ్యగారూ, నేను చేసినదేదో బాగుగ దలంచి చేసితిని, ఈవిషయములోమాత్రము నే నెఱుఁగునంత మీరెఱుఁగరు. మీరు దేశంచుటకు వచ్చినా-రుగాని మీయుపదేశము వ్యర్థమగును."

వసంతరాయలు ప్రతాపాదిత్యునికి దగ్గఱగవచ్చి అతని చేయిపట్టుకొని యిట్లనెను—"నీవు ద్రష్టవిలేదా ప్రతాప్, చిన్నప్పుడు నిన్ను నాయొడిలో నుంచుకొని పెంచి పెద్దవానిని జేసినాను! అన్నయ్య నిన్ను నాచేతి కప్పుఁజెప్పి మృతినొందిన నాఁటినుండి నిన్నొకనాఁడైనను కష్టపెట్టితినా? కేవల మసహా-యుఁడవై నీవు నాచేతిలో నుండియున్నప్పుడు తండ్రిలేనివా-నివలె నీకొక్కనాఁటకైన ననిపించినదా? నే నెట్టియపరాధము

చేసితినో చెప్పుము ప్రతాప్, నన్నీ వృద్ధవయస్సున నిట్లు కష్ట-పెట్టుచుంటివిగదా! నేను నిన్ను పెంచి పెద్దవానినిచేసితిని గనుక నాఋణము తీర్పుమనికాదు నేను చెప్పునది—నిన్ను పెద్దవానినిఁ జేయుట మాయన్న ప్రేమ ఋణముతీర్చుకొనఁ బ్రయత్నించుట, నిన్ను బాకీతీర్పుమని నే నడుగలేదు, ఎన్నఁడును నడుగను, ప్రార్థించి కేవలము నిన్నడుగుకొనుచున్నాను, నాప్రార్థన సఫలముచేయవా?"

వసంతరాయలు కనుల నీరుపెట్టుకొనెను. ప్రతాపుఁడు రాతివిగ్రహమై కూర్చుండెను.

కొంతసే పూరకుండి వసంతరాయలు తిరిగి ప్రారంభించెను—"నామాట వినవా ప్రతాప్? నాప్రార్థన యంగీకరింపవా? నే నడుగుదానికి ఉత్తరమీయవా?" అటుకొంతసే పూరకుండి పెద్దనిట్టూర్పు నిడిచి, "సరియే, నాది వినఁదగిన కోరిక యున్నది, అడిగెదనను నేరపెట్టుము—ఉదయము నొకమాఱు చూడవలెనని యున్నది, నన్నెన్నవసను అడ్డుపెట్టకుండును ట్లాజ్ఞాపింపుము"

ప్రతాపుఁడు దానికైనను ఒప్పుకొనలేదు. తనయిచ్ఛకు విరుద్ధముగ నుదయాదిత్యునియెడల ననురాగము వసంతరాయలు చూపించుట ప్రతాపునకు రుచింపలేదు. లోకులు తనపైన మోపుచుండునపరాధ మధికముగుచున్నకొలఁదిని, ప్రతాపునిప్రవర్తన వంకర యగుచుండును.

వసంతరాయ లంతఃపురములోనికి మరల పోయెను, అతనిముఖము వాడిపోయినది, ఆముఖముచూచి విభకు

అపరిమితదుఃఖము వచ్చినది. విభ వసంతరాయలని చేయిపట్టుకొని "తాతయ్యా నాగదిలోనికి రమ్ము," అనెను, తాతయ్య విభతోడగలసి గదిలోనికి మెల్ల మెల్లగఁబోయెను. తాతయ్యను సహాస్రుండనిచ్చి ఆయన జుట్టులో వ్రేళ్లను చొట్టి దువ్వుచు, "తాతయ్యా, నీపండువెండ్రుకలు తీయనిమ్ము," అనెను. "ఆ పండువెండ్రుక లిక లేవమ్మా విభా! అటువంటివన్నియు వయస్సునుడుగనన్నాళ్లే, అప్పు డడుగుచుంటని పండువెండ్రుకలు తీయుమని, ముసలివాఁడ నైపోతి నిప్పుడు, పండువెండ్రుకలు మఱిలేవు," అని వసంతరాయ లనెను.

విభముఖము వాడిపోయినది, కనులనీరు గిరగిర తిరుగుచుండెను, తాతయ్య ఆసంగతి కనిపట్ట విభను దగ్గఱకుఁ దీసికొని నవ్వుచు నిట్లనెను.—"రమ్మమ్మా విభా నిమ్ము, పండువెండ్రుకలు నాలుగు తీయుదునుగాని, కాని పండువెండ్రుకల సరబరాయి నేనిఁక చేయలేనమ్మా ముసలివాఁడ నైపోయినాను, మీరు మఱిపొకతలను చూచుకొనుఁడు, నాఁడిదోగము విడిచి పెట్టుకొనుచున్నాను, ఇదియే నాదరఖాస్తు!"

ఆసమయమున దాసి యొకతెవచ్చి "మహారాణియమ్మ మిమ్మును దయచేయుమనుచున్నారు. మహాప్రభూ," అని చెప్పెను.

వసంతరాయలు రాణిగదిలోనికి వెళ్లెను.

రాణి వసంతరాయలకు ప్రణామముచేసినది, "ఆయుష్మతీభవ," అని వసంతరాయ లాశీర్వదించెను.

రాణి, "అట్టియాశీర్వాదము మఱి యెన్నఁడును చేయకుఁడు మామయ్యా, నా కిప్పుడు చావే బ్రతుకగును," అనెను.

వసంతరాయలు—"నారాయణ నారాయణ! అటువంటి మాట నోట రానీయకూడదు."

రాణి—"మరి యేమనుమనెదరు, మామయ్యా! నాకు శనిపట్టినది నాసంసారమునకు శనిపట్టినది"

వసంతరాయలకు మిక్కిలి బాధకలిగినది.

రాణి—"విభమాట అనుకొనుసరికి నాకోటికి అన్నము పెళ్లకున్నది. అడిగినయొడల నేమియు చెప్పదు, దినదినము కృశించిపోవుచున్నది. ఏమిచేయవలెనో నాకేమియు తోచకున్నది.

వసంతరాయలమనస్సు కొట్టుకొనిపోవుచుండెను, "చూడుఁడు మామయ్యా కొంప ముంచు జాబొకటి వచ్చినది," అనుచు అతనిచేత పత్రమొకటి పెట్టెను.

వసంతరాయ లాపత్రము చదివియు జదువకమునుపె రాణి యేడ్చుచు మొదలుపెట్టినది—"దేనిని జూచి నన్ను సుఖపడుమందురు చెప్పుఁడు. నాబిడ్డఁడుదయుఁడేమియు నెఱుఁగఁడు, అట్టివానిని మహారాజుగారు—వానిలో రాజలక్షణాలేమియు లేవట, వీనను గర్భమున భరించితిని నాబిడ్డఁడే కదా, వాని నొకసారి చూచుటకైనను నాకు సెలవీయరు!" కొన్నిదినములనుండి రాణి యేమాట యెత్తినను వానిలోని కుద-

యునిమాట వచ్చినూరుచున్నది. ఆదుఃఖము రాత్రిగాని పగలుగాని ఆమెను వదలకున్నది.

జాబుచదివి వసంతరాయలు నిశ్చేష్టుండయ్యెను, ఏమియు మాటలాడలేక యక్కడనే చతికిలబడి చేతులతో తలతడవుకొన నారంభించెను. కొంతసేపయినతరువాత "ఈజా బెవ్వరికిని చూపలేమగదా!" అని రాణి నడిగెను.

రాణి "ఈజాబుమాట తెలిసినయెడల మహారాజుగారు నిలువనిత్తురా? విభ కీసంగతి తెలిసినయెడల ఆమెప్రాణములు నిలుచునా?"

వసంతరాయలు—"మంచిని చెసితివమ్మా! ఈజాబిక నెవ్వరికిని కనబఱచకుమమ్మా. విభను త్వరలో నత్తవారియింటికి పంపునేర్పాటు చేయుము, మానావమానములసంగతి యాలోచింపకుము."

రాణి—"నేనును ఆలాగుననే యనుకొంటిని, మర్యాదయాలోచించుట కిదికాదు సమయము. నాబిడ్డ సుఖముగనున్న నదియే నాకు చాలును కాని అక్కడకుబోయినతరువాత వారువిభను కష్టపెట్టరదేమో యని నాకు భయమగుచున్నది"

వసంతరాయలు—"విభను కష్టపెట్టరకా! ఆమెహృదయమున నుండునది ఎక్కడకుబోయిన నక్కడనే యాదరముపొందును. అట్టిమహాలక్ష్మి స్థితియొక్కడనైన గలదా! అల్లుడు

మీమీఁద కోపగించి వ్రాసినజాబది. మీరామెను నచ్చటికి పంపఁగానే ఆకోపము చల్లారిపోవును." వసంతరాయల సరళ హృదయమునకు బోధఁడిన దిదయే, రాణికూడ నట్లే యను-కొనెను.

"విభను బంధుమని కోరుచు నల్లుఁడు జాబు వ్రాసెనని ఇంటిలో నలుగురికి తెలియఁజేయము, అట్లన వెళ్లుటకు విభ కొట్టియభ్యంతరము నుండదు," అని వసంతరాయలు రాణికి సలహా యిచ్చెను.

ఇరువది తొమ్మిదవ పరిచ్ఛేదము.

సాయంకాలమైనది, నుందింట వసంతరాయలొంటరిగా గూర్చుండియుండెను, సీతారాముఁడు వచ్చి ఆయనకు దండము పెట్టెను.

"ఏమి సీతారామ్, ఏమిసంగతి?"

"అదియంతయుఁ దరువాత చెప్పెదను, మొదట మీరు నాతో రండు."

"ఎక్కడికి సీతారామ్? ఏల?"

దగ్గఱకు వచ్చి సీతారాముఁడు వసంతరాయల చెవిలో నేమో చెప్పెను వసంతరాయలు కనులు పెద్దవిచేయుచు, "నిజమే!" అని ఆశ్చర్యపడుచు నడిగెను.

"అవును మహాప్రభూ!" అనెను సీతారాముఁడు.

వసంతరాయలు లోలోపున ఆందోళనపడుచు, "ఇప్పుడే రావలెనా?" అని యడిగెను.

"చిత్తము మహాప్రభూ!"

"ఒక్కమాఱు విభును జూచి రావచ్చునా?"

"మఱి వ్యవధిలేదు మహారాజా!"

"ఎక్కడికి పోవలెను?"

"నాతో రండు, నేను తీసికొనిపోయెద."

వసంతరాయలు లేచి నిలుచుండి, "ఒక్కమాఱు విభను, చూచి వచ్చిననేమి?" అని యడిగెను.

"వద్దు మహారాజా, ఆలస్యమైనచో కోపమునుగును." అని సీతారాముఁడనెను.

"అట్లైన వెళ్లెను" అని వసంతరాయలనెను; ఇద్దఱును కలసి బయలుదేఱిరి; నాలుగడుగులు వేసిన తరువాత, "ఒక్కనిమిషమాలస్యమైన ప్రమాదమేమున్నది?" అని మరల వసంతరాయలడిగెను.

"ఆలస్యమైన నాపద సంభవింపవచ్చును మహారాజా," అనెను సీతారాముఁడు.

దుర్గానామస్మరణము చేయుచు వసంతరాయలు రాజప్రాసాదమునుండి బయటికి వచ్చెను.

వసంతరాయలు వచ్చిన ట్లుదయాదిత్యుఁడెఱుగనే యెఱుగఁడు. ఆయనవచ్చినట్లు విభ అన్నతోఁజెప్పలేదు. తాతయ్య అన్నను జూచుటకు సెలవుదొరకదని విభ యెఱుఁగును, అట్టి యవస్థలో తాతయ్యవచ్చిన ట్లన్నయ్యకుఁ దెలియఁజేయుట అన్నదుఃఖమును వృద్ధిఁజేయుట యని విభ తలఁచినది.

చీఁకటిపడినతరువాత విభ అన్నయ్యయొద్ద సెలవుపుచ్చుకొని కారాగారము విడిచి బయటికి వెళ్లినది. దీపము దగ్గఱపెట్టుకొని ఉదయాదిత్యుఁడు సంస్కృతగ్రంథ మొకటి చదువుచుండెను. కిటికీలోనుండి వచ్చుగాలివలన దీపము కదలఁ-

చుండెను, అక్షరములు బాగుగాఁ గనఁబడకుండెను. పురుగులు వచ్చి దీపముమంటలోఁ బడుచుండెను, దీపము ఘుప్పుఘుప్పున లేచి ఆరిపోఁబోవుచుండెను. ఇంతలో నొకమాఱు గాలి బోరుగా కొట్టి దీపమారిపోయినది. ఉదయాదిత్యుఁడు పుస్తకము మూసి మంచముపైఁ కిపోయి నిద్రించెను. ఒక్కొక్కటిగ నెన్నియో సంగతులతనికి జ్ఞప్తికివచ్చుచుండెను. విభమాట యనుకొనఁగనే నాఁకంభించెను. నేఁడు విభ కొంచెమాలస్యముగ వచ్చినది; మామూలుకంటె కొంచెము త్వరగాఁ వెళ్లిపోయినది. నేఁడామెముఖము ప్రతిబింబమునకంటె వాడియున్నది. ఆమాటయే ఉదయుఁడు తనలోఁ తా ననుకొనుచుండెను ఈలోకము లోనతనికి విభతప్ప మఱియొక్కరును లేరనిపించినది. రోజంతయు విభతప్ప మఱిదేనొక్కరు నతనికిఁ గానరాఁగా, అతఁడు యోచించుచుండఁదగినది విభయొక్కతే, అతఁడు యోచించుచుండవలసినది విభయొక్కతే! విభయాడు ప్రతిచిన్నమాట, ఆమె ప్రతిచిన్ననవ్వు ఉదయుఁడు తనహృదయమున దాచియుంచును, దప్పికగొనినవాఁడు తనముందరికిని పానీయమున నొక్కబిందువున్నైనను నసుభవింపక విడిచిపెట్టఁడు, అట్లే చెల్లెలిప్రీతిని హేలియఁజేయు ప్రతిచిన్ననవ్వును నుదయుఁడు మనసార అనుభవించుచుండును కనుకనే నేఁడీచిన్నచీఁకటిగదిలో నొంటరిగఁ గూర్చుండి ప్రేమమూర్తియగు నావిభనుగుఱించియే యోచించుచుండెను. "ఆమెముఖము మాడియున్నది" ఆయంధకారమధ్యముననుండి ఒకమాట తీట్లనుకొనెను—"విభకు

క్రమక్రమముగ విసుగుపుట్టుచున్నదేమో! విచారించుచు చీఁకటిగదిలో నొంటరిగా బసచేసికొనియు నన్ను సేవచేయుచు కాలముగడుపుట కష్టముగ నున్నదేమో! రాను రాను నే నామెసుఖమున కడ్డుపడుచున్నానని యనుకొనునా? నేనామె సంసారపథమున కడ్డుగానున్న ముండ్లకంపయని యనుకొనునా? నేఁడు ఆలస్యముచేసి వచ్చినది. రే పింతకంటె నాలస్యముగ-వచ్చునేమో! మతికొన్నిదినము లైనతరువాత—రోజంతయు నేను కనిపెట్టుకొని యుండవలసివచ్చునుగాఁబోలు; మధ్యాహ్నమగును, సాయంకాలమగును, రాత్రిపడును, ఐనను విభ రాదు—ఆమరునాఁటినుండియు అసలే రాదేమో!" ఇట్లు మనస్సునకు దట్టుచున్నకొలఁది లోపల దుఃఖ మధికమగుచుండెను. శూన్యమగు ప్రపంచమున తానొక్కఁడే యుండునట్లు ఉదయముఁడు భవిష్యత్తు నూహించుకొనుచుండెను. తనసుఖమును నాశనముచేసిన యన్నపు విభ యను రాగపిశాచమైన నేత్రములతోఁ జూచుదినము వచ్చునని అశనియూహకుఁ దట్టినది, ఊహ తట్టినంతమాత్రాన తని హృదయమున నాందోళన పుట్టుచుండెను. "నే నెంత స్వార్థపరుఁడను? ఆమెయొడల నా కనురాగమున్నది గదా యని నే నామె కెంతయపకారము చేసితిని! పరమశత్రువైన నామె కట్టియపకారము చేయలేదే!" అని యుదయునకుఁ దోఁచుచుండెను. "ఇఁక విభ మీదనే భారమంతయు మోపియుండను," అని మాటిమాటికి శపథము-చేయుచుండును. కాని విభ తన్ను వదలిపోయినదని యూ-

హించుకొనునంతమాత్రమున నతనిబల మెగిరిపోవుచుండును; నడుసముద్రమునబడి కొట్టుకొనుచున్న వానివలె నతఁడగుచుండును; నీటిలోఁబడి మునిఁగిపోవుచు చావ సిద్ధముగానున్న వానివలె విభ్రమాహించుకొని యామెను గట్టిగాఁబట్టుకొని తనప్రాణములను గాపాడుకొనఁ బ్రయత్నించుచుండును.

ఉదయాదిత్యుఁడు తనలో దా నిట్టి యాందోళనపడుచుండు సమయమున, "అగ్గి—అగ్గి" అని బయటినుండి కేకలు వినఁబడినది. ఉదయునిగుండె కొట్టుకొన నారంభించినది. వందలకొలఁది గొంతులు లొక్కలాడిగ వినఁబడుచున్నవి. బాధతోను, భయముతోను వేయుచుండు నానావిధములైన కేకలును, పరుగెత్తుచుండు అడుగులచప్పుడును వినఁబడుచుండెను. ప్రాసాదమునకు సమీపమున నెక్కడనో నిప్పుపుట్టినదని ఉదయాదిత్యుఁడనుకొనెను. బయటి గందరగోళ మిట్లేయున్నది, ఉదయుఁడు మనస్సులో కలతఁజెందుచున్నాఁడు, హఠాత్తుగ ఖైదుగది తలుపుతెరచి ఎవరో ఆచీఁకటికొట్టులో ప్రవేశించిరి ఉదయుఁడులేచినఁడి, "ఎవరది?" అని యడిగెను.

"నేను, సీతారామ్, మీరు బయటికి రండు మహారాజా!" అని జవాబు వినఁబడినది

ఉదయుఁడు—"ఏల" అని యడిగెను.

సీతారాముఁడు—"ప్రమాదము నిర్ణయించుకొన్నది, మహారాజా, మీరు తక్షణము బయటికిరావలెను," అనుచు నించుమించుగ నాయన నెత్తుకొని బయటికి మోసికొనిపోయెను.

చాలదినములైనతరువాత ఉదయుఁడు నేఁడు బహిఃప్రపంచములోనికి వచ్చెను. వలుదిక్కులను వ్యాపించియున్న ఆకాశము మీఁద కనఁబడినది, గాలి తనవాసమును విరివిగఁ జేయుచున్నదా యని అతనికి అనిపించినది. ముఖమునకడ్డుగ అన్నివైపులను నుండుగోడలు నీడిపోయినవి. ఆ చీఁకటిరాత్రి, మీఁదనుండి లెక్కలేనినక్షత్రములు చూచుచుండ ఆలేత-గడ్డిపై నాబయలున నిలుచుండియున్న ఉదయాదిత్యనిహృదయమునఁ బట్టనానియానంద ముదయించినది. ఆనందపరవశుఁడై కొంతసేఁ కదలకయుండి తరువాత సీతారాముని "ఏమిచేయవలెను, ఎచ్చటకుఁ బోవలెను?" అని యడిగెను. అనేకదినములాచిన్నగదిలో నైదీగానుండి హఠాత్తుగ నేఁడా బయలులోనికి వచ్చుటవలన ఉదయాదిత్యునకు తాను కేవల మసహాయుఁడ-నని అనిపించి, "ఏమి చేయవలెను, ఎచ్చటకుఁ బోవలెను!" అని సీతారాముని నడిగెను. "రండు నాతో రండు" అని సీతారాముఁ డనెను.

వెనుతల అగ్నిబిస్తర మగుచుండెను. ఆనాఁడు రెండవ-పూట పురజనులలో కొందఱు యజమానులతో నేదో వినవి. చేసికొనవలెనని వచ్చి ప్రాసాదప్రాంగణమున నందఱు నొక్క-చోట చేరియుండిరి. ఇండ్లలో వండుచున్నవని మొసలి కేకలు వీరినోట వచ్చినవే. పహారావాండ్రకుగాను కాగారమున కంటికిమ్మగుయుండిన యిండ్లవరుస యొకటియుండెను—వానిలో-నేఁ పహారావాండ్రమంచములు, పీటలు, పాత్రసామాను, బట్టలు పాతలు మొదలగున వన్నియు నుండును. "అగ్ని అగ్ని" అని

వినఁగానే ఏమాత్రము చేతనైనవారైనను తత్క్షణము పరుగెత్తి పాఱిపోయిరి. చేతకానివారు కాళ్లుచేతులు కొట్టుకొనుచుండిరి. ఉదయాస్తమ్యనిద్వారముదగ్గఱకూడ నిద్దఱు పహారావాండ్రుండిరి, నిజమే; కాని అక్కడ కలిగినపహారాయవసరముండునని కాదు, ఏర్పాటుప్రకారము, ఉండవలెను గనుక నెవరో ఉండువారు. ఉదయాస్తమ్యుఁడు ప్రతిశాంతముగ నెల్లప్పుడు నొక్కచోటనే కూర్చుండువాఁడు, ఊఁ, చెన్నపట్టైన పాఱిపోవునని గాని, పాఱిపోవలెనుకోరిక యతనిలో నుండునని గాని ఎవ్వరికిని తట్టలేదు కనుక నతని ద్వారముకొద్ది నుండుమారు, అందఱికంటె ముందుగ నుదయాస్తమ్యుఁడే పాత్ర యగుచున్నది, నిప్పంకను వారసున్న ఇంకొందఱాయిష్టమండి సామానులు మోసికొనివచ్చుచుండిరి. ఇంకొందఱు నీళ్లు పోయుచుండిరి ఏమియుఁ జేయుకి నూచుచు గొణఁగుచునూతప్పుధికముచేయుచుండినారుగాని లేచిపోలేదు నిప్పారివెత్తుచు-నాత శాబాష్ శాబాష్ అని అందరికంటె మొట్టమొదటివీరే! అందఱును గడబిడపడుచున్నసమయమునుని నాగాభట్లు ఆసంపులోనికివచ్చి ఏమో చప్పబోవుచుండెను, కాని యాగిం-దరగోళములో నామెను వినువారెవరు? ఆమెను తిట్టువారు కొందఱు, ఆమె పటువ్యాసివేయువారు కొందఱు ఇటువ్యాసి-వేయువారు కొందఱుకాని యామెపాటను వినువా-రెవ్వరు లేకుండిరి. కనిన ఒకరిద్దరి నోటవెబడి వచ్చిన మాటలివి:— "యుధాజి పాఱిపోయిన నాకేమినష్టము— నీకుమాత్ర మేమి నష్టము? ఆపూచీ దయాసింగనది నాది

కాదు—నాయిల్లు వదలుకొని నన్నిప్పుడు రమ్మనుచువ్నావా?" ఇట్లనుచు భటు లాగుంపులో మాయమగుచుండిరి.

ఈరీతిని మాటిమాటికి ప్రతిహతయగుచు నాయాఁడుది ఉగ్రస్వరూపిణి యయ్యెను. చివరకు తనచేతికి దొరకిన వాని నొకనిని గట్టిగాఁబట్టుకొని ఇట్లనసాగెను— "మీ ముఖములు తగులబెట్టా! మీకు కండ్లులేవా? రాజుగారి యన్నము తినుచుండి ఆమూత్రము జ్ఞాన మక్కరలేదా! రేపు రాజుగారితోఁ జెప్పి గోతిలో మోకాలిలోతు ముండ్లలో మిమ్ములను పాతిపెట్టించి మఱి వదలెదను—యువరాజు పాఱిపోయినాఁడు

"మంచిపని చేసినాఁడే! అయిన నీ కేమైనదే?" అనుచు వాఁడుదానిని నాలుగుతిట్లుతిట్టి బొగుగబుద్ధిచెప్పెను—ఇండ్లకు నిప్పుమట్టించినవాండ్రలో వీఁడొకఁడు. తిట్లుతిని యూరమణి భీషణాకారము ధరించినది — క్రుద్ధవ్యాఘ్రినేత్రములవలె నాసొకనులు మెఱియుచుండెను, జుట్టు పైకి పొడుచుకొని వచ్చుచుండెను. పటపట పండ్లు కొఱుకుచునున్న ఆమెముఖముపై నాయగ్నిజ్వాలల కాంతిపడి ఆమె కొకవిధాచిరూపము వచ్చినది. మండుచు నెదుటనుండు కొఱకంచు నొకదానిని చేతఁబుచ్చుకొనినది అపిశాచి—చేయి కాలుచున్నను దానిని బాఱవేయుక తన్ను తిట్టినవానివెంట పరుగెత్తినది; ఎంత ప్రయత్నించినను వానిని బట్టుకొనలేక, తుదకాకొఱకంచు వానివైపు విసరినది.

ముప్పదియవ పరిచ్ఛేదము.

యువరాజును దోడ్కొని సీతారాముఁడు కాలువ-యొడ్డునకు వచ్చెను ఆక్కడ పెద్దపడవ యొకటి కట్టియుం-డెను. అపడవయెదుటను వచ్చి యిద్దఱును నిలుచుండియుం-డిరి వారిరాకనుజూచి పడవలోనుండి యెవరో బయటికి-వచ్చి "వచ్చితివా తాతా?" అని యనెను ఉదయాదిత్యుఁ డదివినఁగానే ఉలికిపడెను—చిన్నప్పటినుండి తాను వినుచుం-డినకంఠ మిప్పు డతఁడు వినినది; అతని బాల్యస్మృతులతోను, యౌవనసుఖదుర్ఘములతోను కలసియున్నకంఠస్వరమది; ప్రపం చములో నేరవంతసుఖము, ఆనందము అతనికి మిగిలియు-న్నవో వానితో నేకమైయున్న స్వరమది! అతఁడు భేదులో-నుండురోజులలో రాత్రివేళ నప్పుడప్పుడు నిద్రలేక కూర్చుండి యుండుసమయమున కలలో వినఁబడువేణువువలె కంఠస్వర మొకటివిని యతఁడులికిపడి లేచుచుండెను—ఇప్పు డుదయుఁడు వినినది ఆకంఠమే! ఉదయునివిస్మయము పూర్తిగ పోకమునుపే వసంతరాయ లతనిదగ్గఱకువచ్చి అతనిని కౌఁగిలించుకొనెను. ఇద్దఱికనులు నీళ్లతో నిండిపోయినవి, ఇద్దఱును నాగడ్డిపై నచ్చటనే కూర్చుండఁ బడిపోయిరి. చాలసేపైనతరువాత ఉదయాదిత్యుఁడు "తాతయ్యా!" అనెను. "ఏమి తాతా?" అని వసంతరాయలు ప్రత్యుత్తరమిచ్చెను—మఱేమాటలు లేవు.

మఱికొంతసేపైనతరువాత ఉదయాదిత్యుఁడు కనులు పూర్తిగ విప్పి మొదట నాలుగువైపులను చూచెను, తరువాత ఆకాశము వంక కనుల నెత్తెను. తుదకు వసంతరాయలముఖముపైఁ బ్రసరించుచు, "తాతయ్యా, నాకు నేఁడు స్వాతంత్ర్యము దొరకినది, నీవు దొరకితివి, నేను కోరఁదగిన దింకేమున్నది? ఈసమయము మొంతసేపుండును తాతయ్యా?" అని యడిగెను.

మఱికొంచెముసేపైనతరువాత సీతారాముఁడు దగ్గఱకు వచ్చి "పడవలోనికి రండు యువరాజా!" అనెను.

యువరాజు—"పడవలోని కేల?"

"ఇక్కడనుండినయెడల వహారావాండ్రు వత్తురు." యువరాజు శ్రద్ధగ్యాఁడుచు నప్పుడు వసంతరాయలను "మనము పాఱిపోఁబోవుచున్నామా?" అని యడిగెను

వసంతరాయలుదయాదిత్యునిచేయిఁబట్టుకొని ప్రత్యుత్తరమిచ్చెను. "ఔను, నాయనా, నేను నిన్ను దొంగలించుకొని పోవుచున్నాను. ఈదేశమునసుండువారివి పాషాణహృదయములు, నీయెడలనను రాగములేదు వారికి, ఇదివ్యాధదేశము, అందుండు హరిణశిశువవు నీవు. నిన్నుతీసికొనిపోయి నాహృదయమధ్యమున దాచియుంతును. అచ్చటి క్లేశాపదయురాదు" ఇట్లనుచు ఉదయుని ఈఏయావిహీనమగు ప్రపంచమునుండి తీసికొని పేమ సాద్యమునఁ గట్టిపెట్టియుంచఁగోరుచుండునట్లు వసంతరాయలతనిని ఎగ్గఱగ లాగుకొని గట్టిగా పట్టుకొనెను.

ఉదయాదిత్యుఁడు చాలసే పాలోచించి, "తాతయ్యా, నేను పాఠశాలకుఁ బోవఁజాలను," అనెను.

వసంతరాయలు— "ఏమి తాతా! ఈముసలివానిని మఱచిపోతివా?"

ఉదయుఁడు— "నేను నాన్నదగ్గఱకు పోయి ఆయన పాదములపైఁబడి క్షమింపఁవేఁడుకొనెదను నేను రాయగడునకు పోవుటకు నాన్న అనుమతి నీయవచ్చును."

వసంతరాయలు భీతుఁడగుచు— "నామాట వినుము తాతా, అచ్చటకు పోవద్దు, నీప్రయత్నము నిష్ఫలమగును," అనెను.

"అట్లైన నన్ను వ్వదులోనికే మఱలపోనిమ్ము," అని నిట్టూర్పువిడుచుచు ననెను.

వసంతరాయలు లేనిచేతులు గట్టిగా బట్టుకొని, 'ఎట్లు పోఁగలవోపోమ్ము చూతము, నేను నిన్ను విడువను," అనెను.

ఉదయాదిత్యుఁడు— "ఈయభాగ్యుని దగ్గఱనుంచుకొనిన నాపదను పిలిచి తెచ్చుకొనుటయే తాతయ్యా! నేనుండుచోట ఒక యణువాత్రమైనను శాంతియుండనేరదుకదా!"

వసంతరాయలు— "నీవలన విభకూడ కారావాసిని యైపోయినది తాతా. ఇంత చిన్నవయస్సునసే యీమె సుఖమునకు నీళ్లొదారయా? అట్లగుచుండుట చూచి నీ పూరనుండఁగలవా?"— ఇట్లనుచుండు వసంతరాయల నేత్రములనుండి అశ్రుధారలు పడుచుండెను.

"ఔను తాతయ్యా నీవనునది నిజమే! పోదము పద, అక్కున" అని తొందరతొందరగ ఉదయుఁడనెను. తరువాత సీతారాముని వైపుచూచి, "కోటలోనికి మూఁడుజాబులు పంపవలసియున్నది," అనెను.

సీతారాముఁడు—"పడవలోనే కలము సిరా యున్నది, తెచ్చియిచ్చెదను త్వరగా వ్రాయుము యువరాజా, వ్యవధి లేదంతగా."

తమింపుచుని వేఁడుకొనుచు ఉదయుఁడు తండ్రి కొకజాబు వ్రాసెను

తల్లి కిట్లు వ్రాసెను—"అమ్మా, నన్నుకని నీవెన్నఁడును సుఖంపలేదు. కాని ఇఁక నీవు నిశ్చింతగ నుండవచ్చును నేను తాతయ్యయొద్దకు పోవుచున్నాను. అచ్చట నేను సదా సుఖముగా నుందును, ఎల్లప్పుడు నసురాగమున మునిఁగియుందును నీ కెట్టిదుఃఖమును నుండగూడ దిఁక."

విభకు:—

చిరాయుష్మతీ భవ,—నీకేమివ్రాయఁగలనమ్మా, జన్మజన్మములఁ నీవు సుఖముగనుండుము. అత్తవారియింటికి వెళ్లి సుఖముగ కాఁపురముచేయుచు, నీసమస్తదుఃఖములను సకలకష్టములను మఱచిపొమ్ము!" వ్రాయుచుండ ఉదయునికనులు నీళ్లతో నిండెను.

ఈమూఁడుజాబులను సీతారాముఁ డొకపడవవానిచేతి కిచ్చి కోటలోనికిఁ బంపెను. అందఱును పడవనెక్కిరి—ఆసమ-

యమున నెవతెయో యాపడవపై పరుగెత్తుకొనివచ్చుచుండుట అందఱకును కనఁబడినది. ఆమెను జూచి సీతారాముఁ డుత్సాహముతో కేకలిడి, "ఇదిగో ఆనూయలాడి, ఆనుంగులమ్మగారి, ఆపిళ్ళాచివలె నున్నదే!" అనెను. అంతకంతకు దగ్గఱపడుచుండిన యావిగ్రహము రుక్మిణిదే! ఆమెజుట్టు విరగఁబోసికొని యున్నది, ఆమె పైట జారిపోవుచున్నది, కనులనుండి నిష్కణములు బయటపడుచున్నట్లుండెను. మాటిమాటికినామె వాంఛల కడ్డుగ నేదో వచ్చుచుండుటచేతను, పగతీర్చుకొనవలెనుకోరిక ఆమెలో నెంత తీవ్రముగనున్నను అది సఫలము కాకపోవుటచేతను, లోపల పుట్టుచుండు బాధ ఆమెను ఇటునటు నూపివేయుచున్నది. ఎదుట నెవఁడు కనఁబడిన వానినే చీల్చి ముక్కలుముక్కలుగఁజేసి కోపము చల్లార్చుకొనఁగోరుచున్నదా యని చూచువారికి తోఁచుచుండెను.

ఇండ్లు కాలుచుండుచోటు చూలతిట్లును పోట్లును తిని, రుక్మిణి వెట్టెత్తినవానివలె కోపముతో కోటవైపునకు పరుగెత్తిపోయెను. తిన్నగ ప్రతాపాదిత్యుని గదిలోనికి వెళ్లవలెనని అనేకప్రయత్నములు చేసినది; కాని సాధింపలేకపోయినది. పహరావాండ్రీమె వెట్టిదని భావించి కొట్టి వెనుఁ బెట్టుచుండిరి. అప్పుడామెభరింపలేని బాధతో కోటనుండి పరుగెత్తుకొనివచ్చి వ్యాఘ్రివలె నుదయునిపై నురుకవలెనని ప్రయత్నించెను. కాని మధ్యను సీతారాముఁ డడ్డుకొనెను. రుక్మిణి యాసీతారాముని పైఁబడి రెండుచేతులతో వానిని గట్టిగాఁ

బట్టుకొనెను. సీతారాముని కేకలువిని పడవవాండ్రు పరుగెత్తు-కొనివచ్చి వానిని విడిపించిరి.ఆత్మఘాతియైన వృశ్చికము సర్వాం-గములను తనతోకతో కుట్టుకొనుచుండునట్లు, రుక్మిణి తన-గుండె నప్పుడు గోళ్లతో చీరుకొనుచు, జుట్టును పీకుకొనుచు, "ఏమిగతు చేయలేకపోతిని, ఏమియు కాలేదు— నేను ప్రాణత్యాగము చేయుచున్నా నిదిగో! ఈస్త్రీహత్యా పాతకము మీదే!" అనికేకలు వేయుచు ననెను. ఈశాప మాయంధకార-మున నలుదిక్కులను ప్రతిధ్వనించుచుండెను. ఇట్లు శపిం-చుచు తత్క్షణమే ఆనీటిలో కుతికిపడెను వర్షకాలమగుటచే నిండుగా పారుచుండు కాలువలో నెక్కడనో యడుగున చేరుకొనియుండును. సీతారాముని భుజమునుండి రక్తము కారుచుండెను బట్ట నీటిలో ముంచి వాఁడా గాయముపై కట్టెను. ఉదయాదిత్యనిముఖము చెమటతో నిండిపోయినది. అతనికి కాళ్లు చేతులు చల్లఁబడిపోయి మతితప్పిన ట్లయ్యెను. వసంతరాయలుగూడ దారితప్పినవానివలె నిశ్చేష్టుఁడై నిలు-చుండియుండెను. పడవవాండ్రిద్దఱు వారిద్దఱిని నెత్తుకొని-పోయి పడవపై నెక్కించి పడవను తత్క్షణమే విడిచిపెట్టిరి. సీతారామునిమనస్సున భయముపుట్టి "బయలుదేరుసమయమున నెట్టి యమంగళము జరిగినది!" అని తనలో తా ననుకొను-చుండెను.

ముప్పది యొకటవ పరిచ్ఛేదము

ఉదయాదిత్యునిపడవ కాలువదాటి నదిని జేరఁగానే సీతారాముఁడు యువరాజునొద్ద సెలవుపుచ్చుకొని పడవ విడిచి మరల నగరమున కేగెను. వచ్చునప్పుడు యువరాజు నడిగి ఆయన కత్తిని పుచ్చుకొనెను.

ఉదయుఁడు వ్రాసిన మూఁడుజాబులును సీతారాముఁ డొకనిచేతికిచ్చి ప్రాసాదమునకుఁ బంపెను.నిజమే, కాని ఆజాబు లెవ్వరికిని నీయవద్దని వానితో రహస్యముగా నొక్కి-నొక్కి-చెప్పెను. పడవనుండి వచ్చి సీతారాముఁడాయుత్తరములను మరల వానియొద్దనుండి తీసికొని రాణియుత్తరమును, విభయుత్తరమునుమాత్రమునుంచి మూఁడవయుత్తరము చించి-వేసెను.

నిప్పు మఱింత వ్యాపించినది. వింత చూచుటకు నిద్రమాని యనేకులు వచ్చి చుట్టును చేరియున్నారు. దానివలన మంటలార్పుట మఱింత కష్టమగుచున్నది.

ఈయగ్నికాండలో సీతారాముని కిఁ గూడ నొకవంతుండైనని చెప్పుట యనవసరము. ఉదయాదిత్యునియెడల ననురాగముగల పురజనులు కొందఱు ప్రాసాదభృత్యులు కొందఱితోఁ గలసి జేసినపని యిది. అయిదారిండ్లు సాయంకాలమప్పు డొక్కమూఁఅంటుకొనుట దైవికముగా జరిగినపని

కాదన్నైన. అదేవిధముగ, ఇంతసేపార్చుచున్నను నిప్పారికూడ నారకుండుటకును కారణము లేకపోలేదు. నిప్పార్పుటకు బయలుదేరినగుంపులలో నిద్దఱేసి ముగ్గురేసివంతున సీతా-రాముని జట్టుగాండ్రున్నారు. నిప్పలేనిచోట నీళ్లు పంపుచు-న్నారు, నీళ్లకుపోయినవారు మఱిరానున్నారు, అతిచమత్కా-రముగా కుండలు విరుగుచున్నవి, వీడు వెళ్లి వానిమీఁదను వాఁడు వచ్చి వీనిమీఁదను పడుచున్నారు, గొప్పగందర-గోళము జరుగుచున్నది, నిప్పమాత్రము ఆరకున్నది.

ఈవల ఈగందరగోళ మిట్లుండుసమయాన, సీతారా-ముని జట్టులోనివాండ్రువచ్చి ఉదయాదిత్యుని రాజాన్యకార-గారమునకు నిప్పంటించిరి. క్రమక్రమముగా తలుపులకు, ద్వారమునకు, కిటికీకి, దూలమునకు, కర్రలకు నిప్పు వ్యాపించినది, అన్నియు కాలుట మొదలుపెట్టినవి. ఆయింటికి నిప్పంటు-కొనఁగలదని యెవ్వరును కలలోనైన ననుకొనలేదు, కనుక నెవ్వరిదృష్టియు నటువైపునకు పోలేదు. సీతారాముఁడు వచ్చుసరికి ఇంట్లన్నియు జ్వాలామండితములై కాలవలసినరీతిని గాలుచుండెను. ఏదో యొకశపథము తలయుఁ గొన్ని యొమకలును సంపాదించి, ఇవియుఁ దనతోఁదెచ్చిన యుద-యాదిత్యునికత్తియు నాపైదుగదిలోనికి విసరెను.

ఆవల ప్రహరీశాలకు నిప్పార్పుచుండువారికి హఠాత్తుగ కారాగారమువైపునుండి కేకలు వినఁబడినవి. ఉలికిపడి "అది యేమి? అది యేమి?" అని యందఱును నొక్కమాఱుగ ననిరి.

ఎవఁడో అటువైపునుండి పరుగెత్తివచ్చి వైదుగదికి నిప్పంటుకొనినదని చెప్పెను. పహారావాండ్రదేహములను రక్తము నీరై పోయినది, దయాల్ సింగునకు తలతిరుగుట మొదలుపెట్టినది. ఆతని చేతిలోనున్నకుండ క్రిందపడి ముక్కలుముక్కలైనది. ఇంతలో నటువైపుననుండి మఱియొకఁడు వచ్చి, "యువరాజు గదిలోనుండి కేకలు వేయుచున్నాఁడు—వినఁబడుచున్నది" అనియెను. వీనిమాటలు పూర్తికాకమునుపే సీతారాముఁడచ్చటకు పరుగెత్తుకొనివచ్చి "ఓరీ, త్వరగా రండు, యువరాజు గదిపైనుండుడాబా విరిగి పడిపోయినది, కేకలువేసి పిలిచినను ఆయనయొద్దనుండి జవాబురాకున్నది," అని అన్నాఁడు. అందఱు నచ్చటకుఁ బరుగెత్తిరి. డాబా కూలి పడియున్నది, ఎటువైపుచూచినను మంటలు, లోనికి ప్రవేశించుమార్గము కానరాలేదు. ప్రతివాఁడును మఱియొకనిపై నేరముమోపుచు అందఱును ఆమంటలచుట్టు నిలుచుండి, ఎవరియొద్ద అగ్నత్తవలన నిది సంభవించినదో నిర్ధారణచేయుటకు మొదలుపెట్టిరి. ఘోరమైన వివాదము జరిగినది— తిట్లతో ప్రారంభమై కొట్టుకొనుటవఱకు వచ్చినది.

ఇల్లంటుకొని, యువరాజు చనిపోయెనన్నవదంతి పుట్టించి కొంతకాలమువఱకైనను నిశ్చింతగా నుండువచ్చునని సీతారాముఁడు తలంచెను. నాలుగువైపులను నిప్పంటుకొని యిల్లు నిరాటంకముగా కాలుచుండుట చూచి సీతారాముఁడు మిగుల సానందించుచు తలకు కండువా యొకటి చుట్టుకొని తనయింటి

వైపు బయలుదేరి కోటనువదలి కొంతదూరము వచ్చెను. అప్పటికి చాలరాత్రియైనది; తానుతప్ప దారిపోవువా రెవ్వరును గానరాలేదు; నలుదిక్కుల నిశ్శబ్దము; ఉండియుండి వెదురాకులను కదలించి శబ్దముచేయుచు దక్షిణవాయువు వీచుచున్నది. మనస్సున నుల్లాసముపుట్టి, సీతారాముఁడు సరసమైన పాటయొకటి మొదలుపెట్టెను. ఆనిర్జనపథమున నొంటరిగా పాడుకొని పోవుచుండుపాంథుని మనస్సున కప్పుడొకయూహ తట్టినది. "నేను యశ్శోరువిడిచి వెళ్లిపోకతీరదు, అట్లైన శ్రమపడకుండ గొరకునప్పుడు కొంత డబ్బేల సంగ్రహించుకొని పోగూడదు? మంగళ చచ్చినది, పాడుముండ—శని నిరుగుడైనది! దానియింటి కొకసారిపోయి చూచిన బాగుగనుండును, కావలసినంత డబ్బుండెను దానియొద్ద; ఈమూఁడులోకములలో నొక్కఁడైనలేఁడు దానికిఁ గావలసినవాఁడు, ఆరూపాయలు నేను తీసికొనిన తప్పేమి? నేను తీసికొనినిచో నింకెవరైన తీసికొందురే! ఈవిధముగ తనలో తానునుకొనుచు మంగళ కుటీరమువైపు తిరిగెను, ఉల్లాసముతో మనస్సు నాట్యమాడుచుండ మరల పాడ నారంభించెను. ఆదారిని పోవుచున్న యభిసారిక యెవరో యొకతె సీతారాముని కంటఁబడెను—సీతారామునకు తెలియకుండ నిట్టివి యెన్నఁడును జరుగనేరవుగదా! రసికత కనఁబఱచుచు నాలుగుమాటలాడవలెనని యనివార్యమైన కోరిక పుట్టినది సీతారామునకు; కాని యిప్పుడు వ్యవధిలేదని

జ్ఞప్తి యుంచుకొని ఆవాంఛ నణచుకొనుచు త్వరత్వరగా వెళ్లిపోయెను.

సీతారాముఁడు రుక్మిణి కుటీరమునకుఁ బోయి చూచు-సరికి, తలుపు తెరచియుండెను. అతిసంతోషముతో వాఁడాకు-టీరములో ప్రవేశించి, యొకమూఁ నాల్గువైపులను జూచెను.. ఘోరమైన యంధకారము; ఏమియు కానరాకుండెను, చేతులు చాచి తడవుకొనుచు లోనికిఁబోయెను, కాలికి పెట్టియొకటి తగిలి వాఁడు నేలఁబడిపోయెను, వానితలను గోడతగిలెను. అతనికి మిగుల భయమువేసినది ఇంటిలో నెవరో యున్నట్లును, డూపిరితీయుట వినఁబడుచున్నట్లును, అతని కనిపించినది మెల్ల మెల్లఁగ ప్రక్కగదిలోనికిఁ బోయెను. పోయి చూచునప్పటికి రుక్మిణి పడకగదిలోనుండి వెలుఁపలికి వచ్చుచుండెను

దీప మిప్పటివఱకును వెలుఁగుచుండుట కనిపెట్టి సీతా-రాముఁడు మిగుల సంతోషించుచు ఆగదివై పునకు వడివడిగాఁ బోయెను. ఎవరది! ఎవరాగదిలో! ఎవతెయో స్త్రీయొక తె గజ-గజ వణకుచుఁ బండ్లు పటపటకొరుకుచుఁ గూర్చుండియుండెను. కట్టుకొనియున్నది తడిబట్ట, సగము జారియున్నది. కప్పియున్న జుట్టునుండి టప్పటప్పున నీటిచుక్కలు పడుచున్నవి. గదిలో చిన్నదీప మొక్కటిమాత్రముండెను మినుకుమినుకుమనుచుండు నాదీపపుకాంతి తెల్లఁబారిపోయిన యారమణి ముఖమువైఁ బడుచుండెను. వెలుకగోడపై పెద్దనీడ పడియుండెను కళలేక బూడిదవలెనుండు నామె ముఖమువై ఖరి, ఆనీడ, ఆనిశ్శబ్దత —

గదిలోఁ బ్రవేశించినతోడనే వీనివలన సీతారాముని దేహము చల్లఁబడిపోయినది. ఆజుట్టు విరుగఁబోసుకొని తడిబట్టతోఁ గూర్చుండియున్నది మంగళవలె గనఁబడఁగానే అది యామె భూతమేమో యని సీతారామునకు భయమైనది—ముందునకు వెళ్లలేకపోయెను. ధైర్యము తెచ్చుకొని వెనుకకుఁ దిరిగిపోలేకపోయెను. సీతారాముఁడు వట్టి పిరికివాఁడు కాఁడు, రెండు నిమిషము లట్లు నిలుచుండి ధైర్యము నటించుచు, "నీవెక్కడనుండి వచ్చితివే, నీవు చావలేదా?" అని పరిహాసముచేయుచట్లామెను బ్రశ్నించెను రుక్మిణి ముఖమెత్తి సీతారాముని వైపు చూచినది; సీతారాముని ప్రాణము లెగిరిపోయినవి. రుక్మిణి యట్లు కొంచె మతనివైపు చూచి, "ఔను! మిమ్ములను నాశనముచేయుటకే నేను చచ్చిద ననుకొంటిరా!" అనెను. లేచి చేతులు విసరుచు మరల ప్రారంభించినది, "నేను యమలోకమునుండి తిరిగివచ్చితిని; నిన్నును యువరాజును బూడిదచేసి, ఆబూడిద నాదేహమున పూసికొనినఁగాని యమునికోరిక నెరవేర్పఁబోను—అంతవఱకును నాకు యమలోకమున స్థానము లేదు."

రుక్మిణి కంఠము విని సీతారామునకు ధైర్యమువచ్చినది. సీతారాముఁడామెయెడల ననురాగము కనఁబరచి స్నేహముచేసికొందమని ప్రయత్నమారంభించెను. మిక్కిలి దగ్గఱగఁబోకపోయినను మొగటికంఠము సవరించి కోమల స్వరముతో నిట్లనెను—"నీ కేకణమున కేమతివచ్చుకో

పోల్చుకొనుట నాతరముగాదు తల్లీ, అందుచేతనే నిన్నుఁ జూచిన నా కప్పుడప్పుడు కోపము వచ్చుచుండును. నాయెడల నీవింత అప్రసన్నురాలవగుటకు నేను జేసిన యపరాధమేమి? ఇది యంతయు నటనే నేనెఱుగుదును! నన్నాపాట పాడనిత్తువా?"

సీతారాముఁడిట్లు వాత్సల్యము నటించుచున్నకొలఁది. రుక్మిణికి కోపము మధికమై యాపాదమస్తకము దేహమున మంటపుట్టుచుండెను. సీతారాముఁడు తనతలమీఁదనుండు జుట్టు యుండినను మంగళ వానిని పీకి ముక్కలుముక్కలుగఁ జేసియుండును, వాఁడు తన కనులై యుండినను చేతులతో పొడిచి పైకిలాగి నేలనువేసి కాళ్లతో నలిపివేసియుండును. ఇటునటు చూచినను మంగళచేత కేమియు దొరకలేదు. పండ్లు పటపట కొరుకుచు "నీపీక యిప్పుడే కోయుచున్నాను, ఒక్క నిమిష మక్కడ నిలిచియుండుము," అనుచు మంగళ కత్తిపీట తేవలెనని ప్రక్కగదిలోనికిఁ బోయెను. మంగళ యుద్దేశించుచున్నది నిజమైన చావే యని కనిపెట్టి కత్తిపీట దెబ్బవలన నిప్పుడు చచ్చుటకు సిద్ధముగా నుండని సీతారాముఁడు సందు దొరకఁగానే కుటీరమునుండి బయటికిఁబోయెను. రుక్మిణి కత్తిపీట తెచ్చునప్పటికి సీతారాముఁడాగదిలో లేఁడు; వానికి కొట్టవలసినదెబ్బలన్నియు నామె నేలకు కొట్టినది.

రుక్మిణి యిప్పుడు చచ్చినదానితో సమానమే—యువరాజు విషయమై ఆమెకు గలయాశ పూర్తిగా బోయినది, ఆమెకోరిక ఆమె యొత్తులు—అన్నియుఁ బూర్తిగ మంటఁ

గలసిపోయినవి. మునుపటి తీవ్రమైనవవ్వి రుక్మిణిముఖాన మఱి లేదు, వజ్రవర్షమును గురిపించు చూపులుకూడ నందు లేవు, మునుపు సదా కనఁబడుచుండు జాహ్నవీతరంగోచ్ఛ్వాసము-వంటి కలకల కూడ లేదు. రాజుగారికోటనుండి వచ్చుచున్న భృత్యులందఱితోఁ బోట్లాడి, తిట్టి నేడు వాండ్రను తోలి-వేయుచున్నది.దివాన్ జేష్ఠపుత్రుఁడు తమలపాకులు నమలుచు నేఁ డామెతో బొంతరసికత జరుపవచ్చెను, వానికి నేఁడు రుక్మిణిచీపురుకట్టయే ప్రాప్తియయ్యెను! అందఱికిను మిగుల భయమైనది, ఆయూరివాండ్రివ్వరును రుక్మిణిదగ్గఱకు రాఁజాల కుండిరి.

ఆఘటీరమునుండి బయటికివచ్చి సీతారాముఁడాలో చింప మొదలుపెట్టెను. "యువరాజు పాఱిపోయెనను సంగతి మంగళ యొయ్యఁగును, ఆమెవలన నంతయు బయలుపడును, ఆపిశాచిముండను వీకనులిపి యేల చంపవైతిని!" అని వాఁ-డనుకొనుచుండెను. "ఏమైననుసరే, యశ్శోధరుని నుండుట నాకిఁక శ్రేయస్కరము కాదు, నే నీక్షణమే పాఱిపోవలెను," అనుకొనెను. సీతారాముఁడు సపరివారముగ నారాత్రియే యశ్శోధరు విడిచి గాయగడునకుఁ బాఱిపోయెను.

రాత్రి యంత్యభాగమున మేఘము క్రమ్మి వర్షము ప్రారంభమైనది, నిప్పారిపోయినది. యువరాజు చనిపోయెనను వదంతి ప్రతాపాదిత్యునిచెవినికూడఁ బడ్డది. రాజుగారీమాట వినఁగానే సభాగృహమునకు వచ్చి కూర్చుండిరి. మహారావాం-

ద్రను బిలిపించిరి. మంత్రియు మరియిద్దరుముగ్గురు సభాసదులునుగూడ వచ్చిరి. అతిభయంకరముగ నిల్లు కాలుచుండు సమయాన యువరాజు కిటికీలోనుండి కనబడెనని యొకడు సాక్ష్యమిచ్చెను, యువరాజుకేకలు తాము వినిరని కొందఱు సాక్ష్యమిచ్చిరి. మంటలలో కాలి దొరకిన యువరాజు కత్తిని దీసికొనివచ్చి రాజు నెదుట బెట్టెను మరియొకడు. పినతండ్రి యొక్కడ నని ప్రతాపాదిత్యుడడిగెను—ఇల్లంతయు వెదకిరిగాని వసంతరాయలు కానరాలేదు.

ఇల్లు కాలుచుండుసమయాన నాయనకూడ యువరాజుతో గారాగారమునఁ గాన్పించెనని ఎవఁడో యనెను. "లేదు, లేదు, ఇల్లు కాలి, యువరాజు మృతినొందెనని రాత్రి వెలియఁ గానే యశ్శోరు విడిచి వెళ్లిపోయెను," అని మరియొకఁడు చెప్పెను. ఈనానావిధములగుసాక్ష్యములు వినుచు ప్రతాపాదిత్యుఁడు సభాగృహమందుఁ గూర్చుండియుండ,ద్వారముకడఁ గోలాహల మొకటి లేచినది. ఎవఁ తెయో స్త్రీయొకతె రాజసభలోనికి రాఁబోవుచుండ ద్వారపాలకు లామెను రానీయకున్నారఁట. అది వినినతోడనే యామెను లోనికి వదలుఁడని రాజుగారి యాజ్ఞయైనది భృత్యుఁడొకఁడు రుక్మిణిని దీసికొని లోనికి వచ్చెను. "నీ కేమి కావలెను," అని రాజుగా రడిగిరి.

రుక్మిణి చేతులు విసరుచు బిగ్గరగ నిట్లనెను—"నాకు కావలసినది మరియేమియు లేదు—మీ మహారావాంద్రందఱను నారేసివూసములు పైదులో కుళ్లఁబెట్ట చివరకు

నూరికుక్కలచే వాండ్రను తినిపింపుడు మహారాజా; ఇది కనులార చూడనిదే నాకు తృప్తికలుగదు! వీండ్రకుఁ దమ యెడల భయభక్తులున్నవని ఎన్నటికిని నమ్మకుఁడు."

ఈమాటలు వినినతోడనే అచ్చటినుండు భృత్యులంద-అును కేకలువేయ నారంభించిరి, రుక్మిణి వెసుకకుఁ దిరిగి కనులు పెద్దవిచేసి ఇటునటు త్రిప్పి, "నోళ్లు మూయుఁడు, మీరు ఘో-రమైన దొంగలు," అనుచు వాండ్ర వదల్చినది. "నిన్న రాత్రి మీ కాళ్లుసేతులు పట్టుకొని యెన్ని యెసారులు మీ యువ-రాజు రాయగడు తాతగారితో పారిపోవుచున్నాఁడని మనవి-చేసికొన్నాను; నామాట మీరు చెవినిబడనీయలేదు రాజు-గారియింటనౌకర్లు మీరు, మీకు గర్వముబలిసినది, పాములకు నాలుగేసి కాళ్లు మీకు కనఁబడుచుండును! చెదపురుగునకు రెక్కలు వచ్చుట చచ్చుటకొఱకే!"

ప్రతాపాదిత్యుఁడు — "జరిగినవంతయు పూర్తిగాఁ జెప్పుము!"

రుక్మిణి — "చెప్పవలసినది మఱియేమున్నది! యువరాజు-వసంతరాయలతో నిన్న రాత్రి పాఱిపోయెను."

ప్రతాపాదిత్యుఁడు — "ఆ యింటికి నిప్పెవరంటించిరో నీవెఱుఁగుదువా?"

రుక్మిణి — "మఱియెవరు మీసీతారాముఁడే! యువ-రాజునకును, వానికిని పరమమైత్రి; యువరాజునకు వాఁడే సర్వమును, వాఁడుతప్ప మఱియెవ్వరును లేరట్లే అతనిధోరణి.

ఇది యంతయు సీతాగాముని పని. ఆమునిరాజు, సీతాగాముడు, యువరాజు కలసి యాలోచించి చేసినది యిది, అని నేను స్పష్టముగా చెప్పగలను."

కొంతసేపటివఱకు ప్రతాపుడేమియు మాటలాడలేదు, చివరకు, "నీ కాసంగతి ఎట్లు తెలిసినది?" అని యడిగెను.

రుక్మిణి—"అదియంతయు చెప్పిన లాభములేదు. ఇద్దఱుమనుష్యులను నాను సహాయమిచ్చు. నేనే స్వయముగఁ బోయి యువరాజును వెనకి తీసికొనివత్తును. ఇట్టపని మీనాకర్లకుఁ జేతకాదు, వాండ్రు వట్టిమేకలవంటివాండ్రు!"

రుక్మిణికి మనుష్యుల నిచ్చి ప్రతాపాపాత్యుఁడు పహారా వాండ్రపై శిక్షవిధించెను. సభాగృహమునుండి ఒక్కొక్కరు బయటికిఁ బోయిరి. చివరకు రాజును మంత్రియు మిగిలిరి. రాజుగారు తనతో మాటలాడుదురని మంత్రి యనుకొనెను. కాని రాజుగారేమియు ననకుండుట చూచి ఏదో చెప్పవలెనని యుద్దేశించి, "మహారాజా!" అని ప్రారంభించెను. కాని రాజుగారదివినింపుకొనకుండుటచూచి మెల్లమెల్లఁగ మంత్రికూడ బయటికిఁ బోయెను.

ఆనాఁడే సాయంకాలము ఉదయుఁడు పాతిపోవుటను గూర్చి ప్రతాపుఁడొక్కఁడాలరివానినోటివెంట వినెను—పడవెక్కి పోవుచుండ వాఁడు యువరాజును జూచెనఁట ప్రతాపాపాత్యుఁడితరులవలనఁగూడ క్రమక్రమముగ నా వార్తయే వినుచుండెను రుక్మిణితోఁ గలసివెళ్లియుండిన భృత్యు

ఒక వారము దినము లైనతరువాత తిరిగివచ్చి యువరాజును రాయగడులోఁ జూచితిమని చెప్పిరి.

ప్రతాపుఁడు—"ఆమె యేదీ?"

భృత్యులు—"ఆమె తిరిగి రాలేదు, అక్కడనే యుండిపోయినది."

అప్పుడు ప్రతాపాదిత్యుఁడు ముక్తియార్ ఖాన్ అను పఠాన్ సేనాపతి నొకనిని బిలిపించి వానితో రహస్యముగ నేదియో చెప్పెను. అతఁడు దివిని రాజుగారికి సలాముచేసి సెలవుపుచ్చుకొని వెళ్లిపోయెను.

ముప్పది రెండవ పరిచ్ఛేదము.

ఉదయాదిత్యుఁడు వెళ్లిపోయెనని ప్రతాపాదిత్యుని-కంటె రాణికిని విభళకును ముందుగనే తెలిసినది. రాజుగారీసంగతి వినితోడనే యేమిచేయుదురో యని వారిద్దఱును మిగుల దిగులుచెందుచుండిరి. ప్రతిదినమును నెవరో క్రొత్తగ నాసంగతినే చెప్పవచ్చుచుండిరి, వినినకొలఁది వీరికి భయమధికమగుచుండెను. ఇట్లొకవారము గడచినది, రాజుగారికి నిశ్చయమైనసంగతి అప్పుడు తెలిసినది. కాని రాజుగా రేమియుఁ జేయలేదు; వారికి కోపమున్నట్లు పైకెట్టి నిదర్శనమును లేకుండెను. రాణి మఱియూరకుండలేక రాజుగారియొద్దకుఁ బోయినది కాని చాలసేపటివఱకు నుదయునిమాట యడుగుటకు సాహసింపలేదు. రాజుగారుకూడ నామాట యెత్తలేదు. చివరకు రాణియే మఱి యాగలేక యిట్లనెను—"ఈసారికి ఉదయుని క్షమింపుము మహారాజా! నాప్రార్థనను నిలుపుము. పిల్లవాని నింకను కష్టపెట్టలేవన్న నేను విషముతిని ప్రాణత్యాగము చేసెదను.

"నీవు మొదటనే ప్రారంభించినావు—నేనేమియుఁ జేయనే లేదే!" అని చీకాకుపడుచు రాజుగారనిరి.

రాజుగారిమనస్సు మరల వంకరకావచ్చునని జడిసి ఆవిషయమై మఱియేప్రశ్నను వేయుటకును రాణి సాహసింప

లేదు; చెల్ల మెల్లఁగ నతిభయముతో బయటికి వెళ్లిపోయినది. ఒకదినము గడచినది, రెండుదినములు గడచినవి, మూఁడుదినములు గడచినవి. కాని రాజుగారియుద్దేశమున నెట్టిమార్పును గలిగినట్లు కానఁగా లేదు. ఇది చూచి విభయు, రాణియు కొంత కలఁతజెందిరి కాని ఉదయాదిత్యుఁ డచ్చటనుండిపోవుటవలన రాజుగారిమనస్సు కొంతచులకనైనది కాఁబోలు ననియూహించిరి

మనస్సున దిగులులేక రాణి కొన్నిదినములు గడపినది.

రామచంద్రరాయలు విభను బంపుమని జాబువ్రాసెనని యింతకుఁ బూర్వమే రాణి విభతో చెప్పినది, ఆమాటయే ఇంట నలుగురకు దెలియఁజేసినది. ఇది వినినప్పటినుండి విభకు మహానందముగ నుండెను. తాను రామమోహనునితోఁ బోక వాని నొంటరిగఁ బంపివేసినప్పటినుండి యామెమనస్సున కెట్ల విశ్రామమును లేకుండెను. నడుమ నెప్పుడైనను మనస్సున కొంచెము శాంతికలిగినతోడనే తనమాట తలఁపునకు వచ్చుచుండెను— "అయన యేమనుకొనుచున్నారోకదా! నాయవస్థ నాయన సరిగా బోధపరచుకొనఁగలిగిరా? ఆయనకు నాపై కోపమువచ్చినదికాఁబోలును? ఆంతయు నాయనకు బోధపరచి చెప్పిన నాయన నన్ను క్షమింపరా? ఆహా పరమేశ్వరా, నేనెప్పుడాయనను చూతునోకదా, ఎప్పుడాయనకు నంతయు బోధపరతునోకదా!" విభ యీమాటలే వెనుకముందులుగ చేయుచు నెల్లప్పుడును ననుకొనుచుండెను. భయమొకతాయియై రాత్రింబవ ళ్లామెమనస్సునఁ గూర్చుండియుండెను

తల్లిమాట వినఁగానే విభ కపరిమితానందము కలిగినది, మనస్సును నొక్కియుంచుచుండిన భారము తక్షణమే తొలఁగిపోయినది సిగ్గువిడిచి నవ్వినది; ఏడ్చినది, ఏమియు మాటలాడక తల్లివక్షమున దనముఖమును దాఁచుకొని చాలసేపూరకుండెను తల్లి కేడ్పువచ్చినది. భర్త తనవిషయమ్మై పోరపాటుపడలేదని. తెలియఁగానే విభ కీప్రపంచమంతయు నొకనందనవన మనిపించినది, తనభర్తహృదయమువంటిహృదయ మెక్కడనోగాని యుండదనిపించినది. ఆయన యనురాగముపై నెంతయో నమ్మక ముదయించినది. 'నాప్రాణేశుని ప్రేమయే ఈప్రపంచమున నానిత్యాశ్రయము,' అని యా మెకు నమ్మకముపుట్టినది. 'నేనొకకోమలమగులతవంటిదానను, బలిష్ఠుఁడగు పురుషునిహస్తములను జుట్టుకొని, ఎట్టభయమును లేకయున్నాను. నానమ్మకమునుండి నాయాశ్రయమునుండి నన్నెవరు వేరుచేయఁగలరు?' లోపున నిర్భీభావముండుటచే విభ ఆనందముతో వికసించుచుండెను. మేఘవిముక్తమగు శరదాకాశమువలె నామెప్రాణము నిర్మలతయు, విస్తారతయుఁ గాంచెను. చిన్నపిల్లవలె విభ యిప్పుడు తనచిన్నతమ్ముఁడు సమరాదిత్యునితో నాడుకొన నారంభించెను. చిన్నముద్దుబిడ్డవలె అమ్మను ఇది యది యడుగుచుండును. దుఃఖభరితమై వాగ్రహితమగు ఛాయవలె విభ యిటునటు తిరుగుచుండెను మునుపు—ఇప్పు డావైఖరి పోయినది; లోపున ప్రఫుల్లితమగుచుండెడిహృదయము ఆమె సర్వాంగములయందును పరిస్ఫుట ప్రఖ్యాతమువలె ప్రకాశిత మగుచుండెను.

మునుపటిసంకోచము మునుపటివిచారము పోయి, తల్లితో నేమేమియో మాటలాడుచుండెను, మునుపు ఇట్టిమాటలనుట కెన్నఁడును బుద్ధిపుట్టలేదు, బుద్ధిపుట్టినను సిగ్గువలన అని యుండలేకపోవును. బిడ్డయానందము చూచి తల్లి కెంతయో అనురాగము కలుగుచుండెను. లోలోపల తల్లికి గొంత సంశయము లేకపోలేదు, కాని విభ కనుమానమునకైనను సందీయలేదు. తల్లియయ్యో నట్టి నిర్మలమైన నవ్వును ఎట్లు వాడఁగొట్టఁగలదు పాపము! కనుక బిడ్డ ప్రతిదినము దనకనుల యెదుటనే నవ్వుచు నాటపాటలను సల్పుచుండ తల్లికూడ నవ్వుచు నాయాటపాటలను విసుగుచెందక చూచుచుండెను.

రాణిమనస్సున గొంచెము భయమును సందేహమును నుండుటచేత నేఁడు రే పనుచు గడపుచున్నదిగాని విభ న త్త-వారియింటికిఁ బంపలేకున్నది. ఇట్లు ఒకటి రెండు వారములు గడచినవి, ఉదయాదిత్యునివిషయమై యొకవిధముగ నిశ్చింత కలిగెను. విభవిషయమైమాత్ర మేమిచేయవలెనో నిశ్చయించు కొనలేకున్నది. ఇట్లు మఱికొన్నిదినములు గడిచినవి. ఆలస్య మైనకొలఁది విభ తొందరపడుచున్నది, ఆలస్యమగుచున్నకొలఁది భర్తకంటికి తనయపరాధ మధికమగుచుండునని యామెకుఁ దోఁచుచున్నది. 'ఆయన కిబురుపంపినతరువాతఁగూడ నాలస్య మేల! ఒకమాఱప్పుడే క్షమించిరి, మరల—'

ఇట్లు మఱికొన్నిరోజులు గడచినవి, విభ యేమియు నన-లేదు. తుదకొకనాఁడు మఱి పట్టియుంచుకొనలేక తల్లియొద్దకు

వచ్చి తల్లిని కౌగిలించుకొని, ఆమెముఖము చూచుచు, "అమ్మా," అని ప్రారంభించినది. "అమ్మా" అనుసరికి తల్లి కంతయు బోధపడిపోయినది; విభను రెండుచేతులతోఁబట్టు-కొని, "ఏమి తల్లీ!" అన్నది. విభ కొంచెముసే పూరకుండి, "అమ్మా నన్నొపుదు పంపెదవు" అన్నది. ఈమాటలు నోటినుండి రాఁగానే విభముఖము సిగ్గుచేత ఎఱ్ఱనై పోయినది. తల్లి చిరునవ్వు నవ్వుచు, "ఎక్కడకు విభూ?" అని యడిగినది. విభ మరల, "చెప్పుమమ్మా!" అని తల్లిని వేఁడుకొనుచు నడిగినది.

"మఱికొన్ని రోజు లోర్చియుండుముతల్లీ, త్వరలోనే పంపెదను" అని తల్లి యనెను—ఇట్లనుచుండఁగనే ఆమె కనుల వెంట నీళ్లు కారుట మొదలు పెట్టినవి.

———

ఉదయాదిత్యుఁడుచాలకాలమైనతరువాత మరలరాయ-
గడునకు వచ్చెను, కాని మునుపటియానంద మిప్పుడు మతి-
పొందలేదు. తాతయ్యచేసినపని ఫలమెట్టిదగునో యనుభయ-
మువలన ఉదయాదిత్యునిమనస్సున కెట్టిశాంతియు లేకుండెను
"నాన్న అంతసులభముగా వదలిపెట్టువాఁడు కాఁడు—ఆహా,
నేనెట్లు అవలగ్నమందు పుట్టితినోకదా!" అనుకొనుచు యువ-
రాజు కలతఁజెందుచుండెను. ఉదయుఁడు వసంతరాయలకడకుఁ
బోయి, "నేను యశోధరునకుఁ బోయెదను తాతయ్యా," అనెను.
మొదట తాతయ్య ఆమాట వినిపించుకొనక నవ్వుచు పాట
మొదలుపెట్టెను. కాని ఉదయుఁ డూరకుండక, ఆమాటలనే
మరలమరల ననుచుండుట చూచి తాతయ్య మనస్సునకు కష్ట-
మైనది. పాట నిలిపి వసంతరాయలు "నేను దగ్గఱనున్న నీకు
కష్టమేల?" అని యడిగెను. ఉదయుఁ డాపైని మఱియేమియు
ననలేకపోయెను.

ఉదయాదిత్యుఁడు పరధ్యానముగ నుండుటచూచి
తాతయ్య అతనికి సంతోషము కలిగింపవలెనని రాత్రింబగళ్లు
ప్రయత్నము చేయుచుండెను—అప్పుడప్పుడు వీణవాయించు
చుండును. ఉదయునితోఁ గలసి ఇటునటు విహారముచేయుటకు
పోవుచుండును. దీనివలన వసంతరాయలరాజ్యకార్యమంత-

ము నిలిచిపోయినది. ఉదయాదిత్యుఁడు తనతో నుండునట్లు చేయలేనేమో యని తాతయ్యకు భయమగుచుండెను. ఉదయుఁడుయశోహరమునకు మరలఁబోవునేమో యని వసంతరాయలు భయపడుచుండెను, రాత్రింబవ ళ్లుదయునిపై కన్ను వేసియేయుంచెను.

"ఆదేశమునసుండునది పాషాణహృదయము నిన్నాదేశమునకు తిరిగి పోనీయను తాతా," అని వసంతుఁడు మాటి మాటికి నసుచుండెను.

కొన్నిదినము లిట్లుండ నుదయునిమనస్సున నుండుభీతి చాల తగ్గిపోయినది.ఇన్నాళ్లైనతరువాత తనకు స్వేచ్ఛదొరకినది. తానిరుకుకొన్నరాతిగోడలు వదలినవి, తాతయ్య కోమలహృదయమున బసదొరకినది, ఇప్పుడు తనకాశ్రయమైయున్నది వసంతరాయుని అసీమప్రేమ. ఇన్నాళ్లకు నాలుగువైపులను చెట్టుచేమలు కనఁబడుచుండెను, మీఁదనుండు నాకాశము చూడఁగలుగుచుండెను, దిగంతములవఱకు వ్యాపించియున్న యుషారాగము చూడఁగలుగుచుండెను, పక్షులపాటలు వినఁగలుగుచుండెను, దిగంతములనుండి వచ్చుగాలి యతనిసర్వాంగములకుఁ దగులుచుండెను, రాత్రికాఁగానే ఆకాశమునిండ నక్షత్రములు కనఁబడుచుండెను, విభావరుల జ్యోత్స్నాప్రవాహమున మునుఁగుచుండెను. ఇక్కడ ఉదయుఁడెక్కడకుఁ బోవలెనన్నఁ బోఁగలఁడు, ఏపనిచేయవలెనన్నఁ చేయఁగలఁడు--అతని కిచ్చట నెట్టియడ్డును లేదు.

చిన్నప్ప డుదయాదిత్యుని నెఱిఁగినవారనేకులు దూర-దూరములనుండి అతనిని జూచుటకు వచ్చుచున్నారు. గంగాధరుఁడు వచ్చెను, ఘటిక్ వచ్చెను, హబీచాచాకరీ ముల్లాతోఁ గలసి వచ్చియుండెను, మథురుఁడు తనముగ్గురు పిల్లలను తీసికొనివచ్చియుండెను, పరాణు, హరి—ఇద్దఱున్న దమ్ములును వచ్చిరి, శీతల్‌సర్‌దారు అయిదుగురు గరిడీవాండ్రతోఁ గలసి ఆటచూపవలెనని వచ్చెను—ప్రతిదినమును యువరాజుదర్శనమునకై ఎవరో కొందఱు వచ్చుచుండిరి. యువరాజు వారితోఁ మసమాచారమును దెలిసికొని వారి ననేకవిధముల ప్రశ్నించుచు కాలము గడపుచుండెను. ఉదయాదిత్యుఁ డిప్పటికిని తమ్మును మఱవకుండుట చూచి వా రమితానందము పొందిరి. మిక్కిలి యాశ్చర్యపడిరి.మథురుఁడు తన పెద్దకొడుకును కనపరచుచు, "మహారాజా, మీరు రాయగడనను వచ్చిననాఁడు వీనిపుట్టుక, మీరు వచ్చి వానిని చూచియుంటిరి, తరువాత మీ యాశీర్వాదమువలననే ఆయిద్దఱును పుట్టిరి." అనెను. ఇట్లని వాండ్రనుదయాదిత్యునికి దగ్గఱ తీసికొనిపోయి ప్రణామముచేయుమనెను వాండ్రు యువరాజుపాదములకు మ్రొక్కిరి. పరాణ్ వచ్చి "మీరిక్కడనుండి యశోశ్వరునకు పోవునప్పుడు మీపడవను నడపినది నేనే మహారాజా," అనెను. "మీరిక్కడ నుండునప్పు డొకనాఁడు నాలాతీవిద్య చూచి ఆనందించి మీరు నా కినామిచ్చితిరి మహారాజా, నేఁడు నాకొడుకులవిద్య మీకుకనపరపవలెనని కోరికగానున్నది.

మహాప్రభూ,"అనుచు సీతల్‌సర్‌దారు యువరాజునెదుట వచ్చి నిలుచుండెను. ఈవిధముగ యువరాజును జూచుటకు రాయగడుప్రజ ప్రాతఃకాలముమొదలు సాయంకాలమువఱకు గుంపులుగుంపులుగ వచ్చి అందఱును ఒక్కచోట చేరి మాటలాడుచు మిగుల సంతోషముగఁ కాలముగడపుచుండిరి.

అన్నివైపులను నుండుచెట్లు చేమలవలనను, ప్రేమవలనను, ఆనందమువలనను, సంగీతమువలనను, ఉదయాదిత్యునిమనస్సులో నుండుదిగులు సహజముగ చాలభాగము తగ్గిపోయినది."నాన్నకు కోపమురాలేదు కాఁబోలు! ఆయన సంతోషముకూడ కిలిగియుండునేమో! లేనియెడల నింతకాలమువఱకు నిట్లూరకుండునా?" అని యువరాజు కండ్లుమూసికొని తనలోఁదా నప్పుడప్పు డనుకొనుచుండెను.

కాని యీమిథ్యానందమువలన మనస్సు ననేకదినములు భ్రమలో నుంచలేకపోయెను. తాతయ్య కేమగునో-యనుభయము ఉదయుని వదలలేదు.'తాను యశోహరమునకుఁ దిరిగి వెళ్లిపోవుటను' గుఱించి తాతయ్యతోఁ బ్రశంసించుట నిష్ప్రయోజనమనియు, ఆయనతోఁ జెప్పకయే దొంగతనముగ నెప్పుడో పోవలెననియు నిశ్చయించుకొనెను. అట్లు నిశ్చయించుకొనఁగానే ఆకారాగారము జ్ఞప్తికి వచ్చినది. ఈయానందము, ఈస్వేచ్ఛ యెక్కడ, ఎన్నటికిని ఎట్టిమార్పును-జెందక విసుగు తెప్పించు ఆకారాగారవాస మెక్కడ? హృదులో గడపిన ప్రతినిమిషమును ఒక్కొక్కసంవత్సర మనిపించినది

అతనికి. ఆనిర్జనకారాగార మతనికనులకు కట్టినట్లైనది. వెలుతురులేదు, గాలిలేదు, తలుపులు మూసియున్నవి. తలఁచుకొనినంతమాత్రాన దేహమున పులకరింపు పుట్టుచుండెను. ఏవనెన్నఁడో ఒకనాఁ డాకారాగారమునకే పోవలెనని నిశ్చయించుకొనెను, కాని "నేఁడే పోయెదను," అని మాత్రము నిశ్చయించుకొనలేకపోయెను, ఒకనాఁడు 'పోయెదను'అనుకొనుచు నిశ్చింతుఁడాయెను.

నేఁడు బృహస్పతివారము—వర్జ్యము; నేఁడు పోవుట మంచిదికాదు, రేపు పోయెద...నేఁడు రోజు బాగుగలేదు; ప్రొద్దుటమొదలు ఒక్కొవరుసను చినుకులుపడుచున్నవి, ఆకాశము కనఁబడుటయేలేదు మేఘము పూర్తిగా కప్పియున్నది. ఏవను ఈసాయంకాలము తప్పక రాయగడు విడువవలెనని ఉదయుఁడు నిశ్చయించుకొనియుండెను. నేఁడు, ఉదయుఁడు తాతయ్యకు ఉదయమునఁ గానరాఁగానే తాతయ్య ఉదయుని కౌఁగిలించుకొని, "తాతా రాత్రి నేను కలగంటిని,అది మిక్కిలి పాడుకల—ఆకల స్పష్టముగ జ్ఞప్తికి రాకున్నది, కాని నీవు నన్ను విడిచిపోవుచున్నావఁట, ఎన్నటికిని మఱి నాకు కనఁబడవట!" అనెను.

ఉదయుఁడు తాతయ్యచేయి పట్టుకొని, "నేను నిన్ను విడిచి పోవచ్చునుగాని, తాతయ్యా, ఎన్నఁటికిని కనఁబడుకుండుట ఎట్లు కాఁగలదు?" అని అనెను.

వసంతరాయలు మఱియొకవైపు చూచుచు, ఏదో

యాలోచించువానివలె, "ఏల కాఁగూడదు, ఇఁక నెంతకాలము బ్రతికియుండఁగలను, ముసలివాఁడనై పోతినిగదా!" అనెను.

గతరాత్రి తాను కన్నికల ఇంకను వసంతరాయలమన్ననప్రతిధ్వనించుచుండుటచే నతఁడు పరధ్యానముగ నేదో యాలోచించుచుండెను.

ఉదయుఁడు కొంచెమునే పూరకుండి, "తాతయ్యా, మనకిద్దఱికును మరల నెడఁబాటు వచ్చిన నేమగును?" అని యనెను.

వసంతరాయలుదయుని భుజముపైఁ జేయివేసి అతనిని దగ్గఱకు లాగుకొనుచు నిట్లనెను— "ఎడఁబాటులవచ్చును తాతా? నన్నువిడిచిపోకుము నాయనా! ఈముసలికాలములో ననొంటరిగ వదలిపెట్టకుము తాతా!"

ఉదయునికనులు నీళ్లతోనిండినవి, ఉద్దేశ మింకను దనమనస్సులోనే యుండ తాతయ్య కెట్లు దానిజాడ దొరికినదో? యని ఆశ్చర్యపడుచు నిట్టూర్పువిడిచి, "నేను దగ్గఱనుండినయెడలనే నీకుఁ గీడు సంభవింపఁగలదు తాతయ్యా!" అనెను.

వసంతరాయలు నవ్వుచు నిట్లు ప్రత్యుత్తమిచ్చెను— "ఎట్టకేఁడు తాతా? ఈవయస్సున విపత్తునకుజడిసెదనా! మృత్యువుకంటె గొప్పవిపత్తు లేదుకదా! అట్టిమృత్యువుకూడ నాపొరుగుననే బసచేసియున్నది, మృత్యు విప్పుడు సదా నాసమాచారమును కనుఁగొనుచుండును, దానికి నేను భయపడను.

అన్ని విపత్తులను దాటి పెద్దవయస్సువచ్చువఱకు బ్రతికియుండఁగలిగినవాఁడను నేను. ఒడ్డుచేరినతరువాత పడవ మునిగిపోయినను నేమి?"

ఉదయుఁడు నేఁడు దినమంతయుఁ తాతయ్యతోనే యుండెను. రోజంతయు చినుకులు చిటపట పడుచునే యుండెను.

సాయంకాలమయి చినుకులు కొంచె మాగఁగానే ఉదయుఁడు లేచి నిలుచుండెను. "ఎక్కడికి తాతా?" అని వసంతరాయలు తక్షణమే అతనిని ప్రశ్నించెను.

ఉదయాదిత్యుఁడు—"కొంచెము బయట పచారుచేసి వచ్చెదను."

వసంతరాయలు—"నేఁడు పోకున్న నేమి తాతా!"

ఉదయుఁడు—"అట్లనుచున్నా వేమి తాతయ్యా?"

వసంతరాయలు—"నేఁడు బయటకిఁ బోవద్దు తాతా, నేఁడు నన్ను విడిచి పోకుము!"

"దూరముపోను తాతయ్యా, ఇప్పుడే మరల వచ్చెదను," అనుచు నుదయుఁడు బయటకిఁబోయెను

ఉదయాదిత్యుఁడు ప్రాసాద సింహద్వారముకడకు రాఁగానే పహారావాఁ డొకఁడతనినిఁ జూచి, మీతోఁగూడ నన్ను రానిండు మహారాజా" అనెను.

ఉదయాదిత్యుఁడు—"అవసరము లేదు."

పహారా—"మహారాజావారిచేత అస్త్రమేదియు లేదు."

"అస్త్రమేల?" అనుచు యువరాజు బయటికివచ్చెను; ఎదుటనున్న పెద్దబయలుచేరి అచ్చట పచారుచేయ నారంభించెను. క్రమక్రమముగ సంధ్యయై వెలుతురు తీసించి చీకటి కాసారంభించినది. ఎన్నో సంగతులు యువరాజుమనస్సునకు వచ్చుచుండెను. ఉదయుండు లక్ష్యవిహీనమును, ఉద్దేశ్యరహితమును నైన తనజీవితమునుగుఱించి యోచించుచుండెను. ఎట్టిస్థిరతయు లేనియవస్థ అతనిది, ఆఉత్తరక్షణమే ఏమైనను కావచ్చును. అతనివయస్సు స్వల్పము; జీవితముంతయు ముందుకే యున్నది; ఎక్కడను ఇల్లువాకిలిలేక, స్థిరమైన సంసారములేక ఎట్లు భవిష్యత్తునంతయు గడపఁగలనోకచాయని యువరాజు తనలోఁ దా ననుకొనుచుండెను.

విభమాట యప్పుడు జ్ఞప్తికివచ్చినది— "విభ యిప్పుడెక్కడ నున్నదోకదా? ఇంతకాలమును సుఖసూర్యుఁడామెపై నుదయింపకుండ అడ్డుగ నిలుచుండియున్నది నేనే! ఇప్పుడు విభ సుఖముగ నున్నదా?" ఇట్లనుకొనుచు నామె నెన్నో మాఱులు తనలో తాను దీవించెను.

గొల్లపిల్లవాండ్రు ఎండవేళఁగూర్చుండుటకై బయలునడుమ నొక చెట్లగుం పేర్పరుపఁబడియున్నది. అందు రావిచెట్లు, మఱ్ఱిచెట్లు, ఖర్జూరపుచెట్లు, పోకచెట్లు ఉన్నవి. ఉదయుండచ్చటికి వచ్చునప్పటికి చీకటిపడినది. తాను పాతిపోవలెనని నిశ్చయించుకొనినదినము నేడు. ఆసంకల్పము విషయమైయే ఇప్పుడతఁడాలోచించుచుండెను. తాను పోయెననుసంగతి

విన్నప్పుడు వసంతరాయలెట్టియవస్థలోఁ బడునోకదా! అతనికి గుండె బ్రద్దలౌనుగాఁబోలు—అతిదుఃఖముతో "హాఁ! తాత నన్నువిడిచి పాతిపోయెనే!" అనుచుండును గాఁబోలు! ముఖము ఆదృశ్యము ఉదయునికి కనులకుఁగట్టినట్లు కనఁబడుచుండెను.

ఆసమయమున బహుకఠినస్వరముతో "ఇదిగో ఇక్కడ! ఇక్కడ! మీయువరాజు!" అనుచు స్త్రీకంఠ మొకటి వినఁబడెను. దివ్వటీలు చేతఁబుచ్చుకొని సైనికు లిద్దఱు వచ్చి ఉదయాదిత్యునియెదుట నిలిచియుండిరి. చూచుచుండఁగనే ఆసైనికులసంఖ్య యధికమైనది, వాండ్రువచ్చి యువరాజును ముట్టడించఁగా ఆరమణి యువరాజును సమీపించి, నన్నుఁబోల్చుకొనఁ గలవా? ఇటుచూడుము, ఇటుచూడుము! అనెను. ఆదివ్వటీల వెలుఁగునయువరాజునకురుక్మిణిముఖము కనఁబడినది. రుక్మిణి ధ్వోరణిచూచి సైనికు లామెను 'దూరముండుము' అనుచు నదల్చిరి. రుక్మిణి యామాటలు వినుపించుకొనక ఇట్లన సాగెను— ఇదియంతయు నెవరుచేసిరో యెఱుఁగుదువా? చేసినది నేను! ఈసైనికుల నందఱను నిచ్చటికి తీసికొనివచ్చినది యెవరు? నేను! నీకొఱకై నేనెంతోచేసితిని—నీవో, యువరాజవు--వెనుకకుందిరిగినిలుచుంటివి నావైపు చూడనైన చూడక! సైనికులు రుక్మిణిని బలవంతముగ లాగుకొనిపోయిరి. అప్పుడు ముక్తియార్ఖాన్ యువరాజునకు సలాముచేయుచు నెదుటికి వచ్చినిలిచెను. యువరాజాశ్చర్యపడుచు, "ఏమిసమాచారము ముక్తియార్ఖాన్?" అని యడిగెను.

"మహారాజావారియాజ్ఞను తీసికొనివచ్చితిని మహాప్రభూ," అని యతివినయముతో ముక్తియార్ ప్రత్యుత్తరమిచ్చెను.

యువరాజు—"రాజావారియాజ్ఞ యేమి?"

మహారాజావారి స్వహస్తలిఖితపత్ర మొకటి ముక్తియార్ యువరాజుచేతిలోఁ బెట్టెను.

యువరాజాపత్రమును జదివి యిట్లనెను—"దీనికొఱ కింతసైన్యమేల? నాకొక ఆజ్ఞ తెలియఁజేయుచు నాకొకజాబువ్రాసిన నేనే వచ్చియుందునే! నాయంతట నేనే రావలెనని నిశ్చయించితిని, రాఁబోవుచుంటిని. అట్లైన నాలస్యమేల? ఇప్పుడే పోదము రండు, ఇప్పుడే యశోశ్మరునకు బయలుదేరుదము!"

"తత్క్షణమే రాలేను" అని ముక్తియార్ చేతులుజోడించి మనవిచేసికొనెను.

"ఏమి?"

"మహారాజావారియాజ్ఞ మఱియొకటి ఉన్నది, అది పాలింపనిదే రాజాలను."

"ఏ మాయాజ్ఞ?"

"రాయగడు ప్రభువుపై మహారాజావారు ప్రాణదండము విధించిరి!"

"అబద్ధము, రాజావా రెన్నఁడు నట్టియాజ్ఞ నీయరు."

"అబద్ధముకాదు యువరాజా ! మహారాజావారు స్వహస్తముతో వ్రాసియిచ్చినపత్రము నాయొద్దనున్నది."

"నీవు పొరపాటుపడుచున్నావు సేనాపతీ," అనుచు యువరాజతాత్కాలికముగ ముక్తియార్‌ఖాన్ చేతులుపట్టుకొనెను. "యువరాజు దొరకనిపక్షమున నని రాజావారి యాజ్ఞ — నేనెఱుగుదును. నాయంతట నేనే వచ్చుటకు సిద్ధముగా నున్నప్పుడు నీవు చేయవలసిన దేముండును? నన్నిప్పుడే తీసికొనిపొండు, తక్షణమే తీసికొనిపొండు. కాళ్లు, చేతులుకట్టి నన్నీక్షణమే తీసికొనిపొండు, ఆలస్యముచేయకుండు."

"నేను పొరపాటుపడలేదు యువరాజా, రాజావారు స్పష్టముగా నాతోడ జెప్పిరి," అని ముక్తియార్‌ఖాన్ జబాబిచ్చెను.

యువరాజు కలతజెందుచు నిట్లనెను — "నీవు పొరపాటుపడుచున్నావు, సందేహములేదు. నాన్న యభిప్రాయమదికాదు. అట్లైన యశ్శోరునకుఁ బోదమురమ్ము రాజుగారినోట నీకు సరిగాబోధపడునట్లు చెప్పించెదను. నీవనుకొనుదే సరియైనదని వారన్నచో అప్పు డాయాజ్ఞ నాలింపవచ్చును."

"క్షమింపుడు మహారాజా, మీయాజ్ఞ మన్నింపఁజాలను."

"ముక్తియార్, నేనొకనాఁడు సింహాసన మెక్కఁబోవు-

న్నాను, ఆమాట నీవెఱుఁగుదువు, నామాట నిలుపుము, న్ను సంతోషపెట్టెదను," అని తడబడుచు యువరాజనెను.

ముక్తియార్ జబాబీయక నిలిచియుండెను.

యువరాజుముఖమున రక్తములేదు, నొసట చెమట చుక్కలు కూడుచుండెను. యువరాజు ముక్తియార్‌చేయి గట్టగాఁ బట్టుకొని,"సేనాపతీ, ఆయన పుణ్యాత్ముఁడు, వృద్ధుఁడు, నిరపరాధి; అట్టివానినిఁ జంపిన నీకు నరకమునందైన స్థానము-దొరకదు," అని యనెను.

"యజమానులయాజ్ఞ పాలించిన పాపములేదు," అన్నాఁడు సేనాపతి.

"అసత్యము, అట్లుచెప్పు ధర్మశాస్త్రము మిథ్యాధర్మ-శాస్త్రము. పాపపుటాజ్ఞను బాలించుట పాపమని నీవెఱుఁ-గుదువు ముక్తియార్," అని యువరాజు గొంతెత్తి అతితీవ్ర-ముగా ననెను.

సేనాపతి ఏమియు జబాబుచెప్పక నిలిచియుండెను.

యువరా జప్పుడు నాలుగుదిక్కుల నొకమాఱు చూచి "అల్లన నన్ను విడచిపెట్టుము, నేను కోటలోనికిఁబోయెద నీ-సైన్యమును దీసికొని యుద్ధమునకు రమ్ము. యుద్ధమున గెలిచి తరువాత ఆయాజ్ఞను పాలింపుము," అని యనెను.

సేనాపతినోట మాటలేదు. సైనికు లంతకంతకు దగ్గ-ఱకు వచ్చి యువరాజును చుట్టుఁబెట్టిరి. యువరాజునకు నుపాయమేమియుఁ గానరాలేదు, కేవల మసహాయుఁడై

యాయంధకారమున "తాతయ్యా జాగ్రత్త!" అని బిగ్గరగ నరచెను. ఆవనమున గంపముపుట్టినది, ఆమాటలు ఆపెద్ద-బయలులోనికివెళ్లి అచ్చట హరించిపోయినవి. సైనికులు మఱింత దగ్గఱకువచ్చి యువరాజును బట్టుకొనిరి ఉదయుఁడు "తాతయ్యా జాగ్రత్త!" అని మఱియొకతూరి కేకవేసెను. ఆదారినిబోవు బాటసారియొకఁ డామాటలు విని, "ఎవరది?" యనుచు దగ్గఱకు వచ్చెను. యువరాజు వానిని చూచి. "వెళ్లుము, వెళ్లుము, త్వరగా పఱుగెత్తుకొని కోటలోనికి-పోయి మహారాజుగారిని జాగ్రత్తగ నుండుమనుము," అని తొందరతొందరగఁ జెప్పెను. సైనికు లాబాటసారిని బోనీయక పట్టుకొనియుంచిరి; ఆమ్మెదానముమొఱపోవు బాటసారులేఁ. దఱు కనఁబడుచుండిరో వారందఱినిగూడ నాసైనికులు పట్టి బంధించిరి.

సైనికులలోఁ గొందఱు ఖైదీగానున్న యువరాజునొద్ద నుండిరి; ముక్తియార్ఖానును మిగిలినసైనికులును తమసైనిక-వేషమును విడిచి యస్త్రశస్త్రములను దాఁచియుంచి మామూలు మనుష్యులవలె కోటవైపునకు బయలుదేరిరి. రాయగడుకోటకు నూటికిమించినద్వారములు,ఆద్వారములో-నుండి సైనికు లాకోటలోఁ బ్రవేశించిరి.

అప్పుడు వసంతరాయలు సంధ్యారాధనచేయు చున్నాఁడు. ఆవల, రాజప్రాసాదదేవాలయమున సంధ్యాపూజ జరుగుచున్నది, శంఖనాదము వినవచ్చుచున్నది, జయఘంట మ్రోఁగుచున్నది.

ఆ రాజప్రాసాదము అంత పెద్దదైనను నెట్టికోలాహలమునులేక నిశ్శబ్దముగ నున్నది. వసంతరాయ లేర్పరచిన చారముప్రకారము నౌకర్లలో చాలమంది యాసమయమున తమతము యిచ్ఛానుసారము బయటికిఁబోయిరి, కొంతసేపటికిగాని తిరిగిరారు.

వసంతరాయల యారాధన యింకను బూర్తికాలేదు, నడుమ నకస్మాత్తుగ నాపూజాగృహమున ముక్తియార్ ఖాన్ కనఁబడెను. వసంతరాయలు కొంచె మసంతుష్టుఁడగుచు, "ఈగదిలోనికి రాఁగూడదు ఖాన్‌సాహేబ్, పూజ ముగించి నేనిప్పుడే బయటికిఁ దెచ్చెదను," అన్నాఁడు.

ముక్తియార్ బయటికిఁబోయి గడపదగ్గఱనే నిలిచి యుండెను. పూజకాఁగానే వసంతరాయలు బయటికివచ్చి ముక్తియార్ వీపుపై చేయివైచి "క్షేమమా ఖాన్‌సాహేబ్?" అని యడిగెను.

ముక్తియార్ సలాముచేయుచు అతిశ్లేష్మముగా "చిత్తము!" అన్నాఁడు.

"భోజనమైనదా?"

"చిత్తము."

"అక్కున నీబస కేర్పాటుచేసివచ్చెదను."

"అవసరములేదు, మహారాజా! పని పూర్తిచేసికొని ఇప్పుడే తిరిగిపోవలెను."

"అట్లు వీలులేదు ఖాన్‌సాహేబ్! నేను వదలను ఈరాత్రి నీవిక్కడ నాయతిథిగా నుండియేతీరవలెను."

"వీలులేదు మహారాజా, తక్షణమే పోవలెను."

"అస్లీల? ముఖ్యమైనదని ఏదో ఉండవలెనన్నైనను! ప్రతాపుడు క్షేమమా?"

"మహారాజావారు క్షేమముగానే యున్నారు"

అట్లని నంతతోందరగాఁ బోవలసినంత జరూరుపని యేమున్నది, చెప్పుము ఖాన్‌సాహెబ్, నాకుఁ గొంచెము భయమగుచున్నది. ప్రతాపుఁ డేపైన నాపదలోనున్నాఁడా?"

ముక్తియార్—"అట్టి దేమియు లేదు. మహారాజావారి యాజ్ఞను పాలించుటకై యిక్కడికి వచ్చితిని."

వసంతరాయలు—"ఏమి ఆయాజ్ఞ?"

ముక్తియార్ ఖానొక యాజ్ఞాపత్రమును బైకిదీసి వసంతరాయలచేతి కిచ్చెను. వసంతరాయలు దానిని దీసుకడకుఁ దీసికొనిపోయి చదువసాగెను అంతలో సైనికులంరనుసు ఒక్కొక్కరుగ ద్వారముదగ్గఱను వచ్చిచేరిరి.

ఆపత్రమును జదివి వసంతరాయలు ముక్తియార్ దగ్గఱను మెల్లమెల్లఁగవచ్చి "ఇది ప్రతాపుడు వ్రాసినదేనా?" అని యడిగెను.

ముక్తియార్ "చిత్తము!"

"ఇది ప్రతాపుడు తనచేతితోఁ దానే వ్రాసెనా?" అని వసంతరాయలు మరల నడిగెను.

"అది రాజాజ్ఞ స్వహస్తముతో వ్రాసినదే, మహారాజా!"

వసంతరాయలు కనుల నీరుపెట్టుకొని "వానిని నేను నాచేతులతో పెంచి పెద్దవానినిజేసితిని ఖాన్‌సాహేబ్!" అనెను, మొంతసే పూరకుండి మరల బ్రారంభించెను— "ప్రతాపుడు చంటివాడుగానున్నప్పుడు వాని కేయింబవలు నెత్తుకొనియుండువాడను, ఒక్కక్షణమైనను నన్ను విడుచువాడుకాడు. ఆప్రతాపుడే పెద్దవాడైనాడు, అతనికిం బెండ్లిచేసితిని, సింహాసనమున్నై గూర్చుండబెట్టితిని. వానిబిడ్డలను ఆడించుచు నెత్తుకొని ముద్దులాడుచుంటిని — అట్టిప్రతాపుడు మీపుత్రముసుం తనచేతితో జాసే ఖానేసాహేబ్!"

ముక్తియార్‌కనులు తడియైనవి, ముఖము వాల్చుకొని మౌనుకి నిలిచియుండెను.

"తాత యొక్కడ! ఏకాకి యవయావిత్యుడు!" అని వసంతరాయలు లడిగెను.

"యువరాజా! మాయ బందిగానున్నారు, మహారాజా-వారియొద్దను విచారణకై గొనిపోవుచున్నాము," అని ముక్తియార్ చనెను.

"ఉదయుడు బందిగా నున్నాడా? బందిగా నున్నాడా ఖాన్‌సాహేబ్? తాత నొకమాటు చూడనిమ్ము."

"లేదు మహాప్రభూ, రాజావారి సెలవు లేదు."

వసంతరాయలు కనుల నీరుకార్చుచు ముక్తియార్ చేతులుపట్టుకొని, "ఒక్కమాటు తాతను చూడనీయవా ఖాన్‌సాహేబ్!" అని వేడుకొనెను.

"ఆజ్ఞను పాలించుభృత్యుఁడనుమాత్రమే నేను."

వసంతరాయలు పెద్దనిట్టూర్పు విడిచి "దాక్షిణ్యమెవ్వరకును లే దీప్రపంచములో! సాహేబ్, రమ్ము, వచ్చి నీ ఆజ్ఞాపాలన చేసికొనుము!" అనెను.

ముక్తియార్‌ఖాన్ వంగి భూమిని తాకి సలాముచేసి చేతులుజోడించి, "నన్ను క్షమింపుఁడు మహారాజా, నేను నాప్రభువు నాజ్ఞను పాలించుచున్నాను, ఇందు నాదోషమేమియు లేదు," అనెను.

వసంతరాయలు—"నీ తప్పేమున్నది ఖాసాహేబ్? నీదేమియు తప్పులేదే! ఇందు సిన్ను క్షమిం వలసిన్ దేమియు లేదు." ఇట్లనుచు ముక్తియార్ దగ్గఱకుఁబోయి అతనిని కౌఁగిలించుకొనెను.

వసంతరాయలు—"ప్రతాపునితో నేనతనిని దీవించుచు ప్రాణత్యాగముచేసితినని చెప్పుము సాహేబ్. ఉదయుని భారమంతయు నీమీఁదనే విడిచిపెట్టి చనిపోవుచున్నాను, జ్ఞాపక ముంచుకొనుము ఖాసాహేబ్. ఉదయుఁడు నిరపరాధి. అన్యాయపువిచారణవలన వానికి కష్ట మధికము కాకుండ చేయుభారము నీదే!"

ఇట్లని వసంతరాయలు కనులుమూసికొని ఇష్టదేవతను

స్మరించుచు తలవాల్చుకొనెను; "ఇక నీపని చేసికొనుము" అని ముక్తియారుతో ననుచు జపతావళము త్రిప్పసాగెను.

ముక్తియార్‌ఖాన్ "అబ్దుల్!" అని పిలువఁగానే వరతీసినకత్తి చేతఁబుచ్చుకొని అబ్దుల్ వచ్చెను. ముక్తియార్ ముఖ మటు త్రిప్పుకొని అక్కడినుండిపోయెను, ఆపరక్షణమే అబ్దుల్ రక్తముకారుచున్నకత్తితో బయటకి వచ్చెను. గది రక్తధారతో నిండుచుండెను.

———

ముప్పది నాల్గవ పరిచ్ఛేదము

సైన్యములో చాలభాగము రాయగడలోనే యుంచి యుదయాదిత్యునిదీసికొని ముక్తియార్ ఖాన్ యశోహరమునకు బయలుదేరెను దారిలో రెండురోజులును ఉదయాదిత్యుఁ డెట్టియాహారమును గాకలేదు. ఎవరితోనైన నొక్కనూట యనలేదు—ఏదియో యాలోచించుచు కదలకమెదలక రాతి విగ్రహమువలె నుండెను—అతని కనులకు నిద్రలేదు, రెప్పపాటులేదు, అశ్రువులులేవు, దృష్టిలేదు—కేవల మేదియో యాలోచనతప్ప మఱియేమియు నతనిలో గానరాలేదు. ఉదయుఁడు పడవనెక్కును, పడవలోనుండి ముఖముచాచి నీటి వైపుచూచుచున్నాఁడు, పడవ నడుచుచున్నది, తెడ్లశబ్దము వినఁబడుచున్నది, నీళ్లకలకల చెవిని బడుచున్నది,—వినను, నేమియు నతనికి వినఁబడలేదు, ఏమియు నతనికిఁ గనఁబడలేదు; ఏమియో యాలోచించుచున్నాఁడు. రాత్రియైనది, ఆకాశము నక్షత్రములతో నిండినది, పడవను కట్టిపెట్టి పడవవాండ్రందఱును నిద్రించుచున్నారు. నీటిశబ్దముమాత్రము వినఁబడుచున్నది, చిన్నచిన్న అలలువచ్చి పడవకుఁ దగులుచున్నవి ఎదుటను బహుదూరమువఱకు వ్యాపించియున్న తెల్లని యిసుకదిబ్బలవైపు తెరిచినదృష్టిగ నుదయుఁడు చూచుచు నేమియో యాలోచించుచున్నాఁడు.

తెల్ల వాటుజాముస పడవవాండ్రులేచి, పడవను విప్పిరి. చల్లనిగాలి వీచుచున్నది, తూర్పుదిక్కున అరుణరాగము కనబడుచున్నది, యువరా జేదియో యాలోచించుచున్నాడు.

మూడవనాడు ఉదయాదిత్యుని కనులవెంట బొట బొట నీరుకారుట మొదలుపెట్టినవి; ఆయన ముఖమును జేతులపై నానుకొని నీటివైపు చూచుచున్నాడు, ఉండియుండి నాకాశమువైపు చూచుచున్నాడు. పడవ నడచుచున్నది. ఒడ్డునసుండు చెట్లు కంట్లకెదుట మేఘములవలె కనుగెట్టి పోవుచున్నవి, ఉదయుని నేత్రములనుండి యశ్రువులు సహస్రధారలై కారుచున్నవి.

చాలసే పైనతరువాత సమయముచూచుకొని ముక్తియార్ ఖాన్ మిగుల దుఃఖితుడగుచు యువరాజు నొద్దకు వచ్చి, అతివిచారముతో, "ఏమాలోచించుచున్నారు యువరాజా!" అని యడిగెను. యువరా జులికిపడి, నిశ్చేష్టుడై ముక్తియార్ వైపు చూడసాగెను. కొంతసే పట్లుచూడగా వానిముఖమునం గొంత జాలియున్నదని తోచి యువరా జిట్లనెను.

"భూమిపై జన్మమెత్తి నేను జేసినమహాకార్యమేమి, అని యాలోచించుచున్నాను ముక్తియార్! నావలన నెంత ప్రమాదము సంభవించినది! ఆహా, పరమేశ్వరా! బలము లేనివా రీలోకములో నేలపుట్టిరో కదా! తమస్వాశక్తివలన నీలోకములో బ్రతికియుండలేక, అడుగడుగునకు నితరుల

సహాయముపై నాధారపడునట్టివారివలన నీపృథ్వికి జరుగు నుపకారమేమి? అట్టివా రెవరిని యంటిపెట్టుకొని బ్రతుకఁ గోరుచుందురో వారినే ముంచివేయుదురు, ప్రతికార్యమున కును నడ్డుపడుచుందురు, తమంతట తాము నిలుచుండలేరు, ఇతరులనెత్తిపై బరువై కూర్చుందురు.—నేను బలహీనుఁడను పిరికిపెద్దమ్మను భగవంతుఁడు నన్నే ప్రాణముతో నుంచి, ఈప్రపంచమున కానందమగువానిని, ఈలోకమున నెవ్వరి కైనను సహాయముచేయఁగలవానిని, నాకొఱకై చంపివేసెను. నాకిఁక నేమియు నక్కరలేదు తండ్రీ, నే నీలోకమునుండి సెలవు పుచ్చుకొనెదను.

ఉదయాదిత్యుని శ్లోకదీవ లెఁ దీసికొనివచ్చి ప్రతాపాదిత్యు నెదుట నిలుచుండఁబెట్టిరి. ప్రతాపుఁడతనిని అంతఃపుర మున నొకగదిలోనికి కొనిపోయెను, తలుపుకు గడియపెట్టి, ప్రతాపుఁడు కయునిదగ్గఱకు రాఁగానే ఉదయునిశరీరమున గగుర్పాటుపుట్టినది, అతనికి పట్టరానియసహ్యము కలిగినది. అతనికి దేహమంతయు ముడుచుకొని పోవుచున్నట్లుండెను, అతఁడు తండ్రిముఖమువైపు చూడలేకుండెను.

"నీకుఁ దగినశిక్ష యేది?" అని నిశ్చలభావముతోఁ దండ్రి యడిగెను.

"తమరాజ్ఞాపించునదే!" అని అతిశాంతముగ నుదయుఁడు ఉత్తరమిచ్చెను.

ప్రతాపుఁడు—"నారాజ్యమున కర్హుండవు కావునీవు!"

ఉదయుఁడు "కాను మహారాజా, తమరాజ్యమునకుఁ దగినయోగ్యత నాకులేదు. తమరాజ్యము నాకక్కరలేదు. తమసింహాసనమునుండి నన్ను విముక్తునిఁజేయుఁడు—ఇదియే నాప్రార్థన"

ప్రతాపుఁడు కోరునదికూడ నదియే—కావున "నీ వన్నది నిజముగా నీమనస్సున నుండుకోరిక యని నాకుఁ దెలియుటెట్లు?" అని యడిగెను.

ఉదయాదిత్యుఁడు—"నేను బలహీనుఁడనై జన్మ-మొందితిని నిజమే, కాని నేటివఱకు స్వలాభమునకై యెన్నఁడును నొక్కయబద్ధమైన నాడలేదు. తమకు నామాటయందు నమ్మకము లేనిచో కాళిగుడికిపోయి తల్లిచరణములు ముట్టు-కొని శపథముచేసెదను—నాను తమరాజ్యమున సూదిమొన-యంత భూమియైన నక్కరలేదు తమరాజ్యమున కుత్తరాధి-కారి సమరాదిత్యుఁడే!"

"అట్లైన నీవు కోరున దేమి?"

"నేనుకోరునది మఱియేమియులేదు మహారాజా—నన్ను కేవలము దొడ్డిలో పెట్టియుంచిన పశువువలె ఇనుప కమ్ములనడుమ నిదిగా నుంపకుఁడు. నన్ను విడిచిపెట్టుఁడు, నేనిప్పుడే కాశికిఁబోయెద ఇదికాక నాప్రార్థన మఱియొకటి యున్నది—నామం గొంచెము డబ్బిచ్చిన నేను కాశిలో తాతయ్యపేర నొకయతిథిశాలయును, ఒకదేవాలయమును కట్టించెదను."

ప్రతాపుడు—"దానికి నేను సమ్మతించెదను."

ఆనాఁడేఉదయుఁడు కాళీమందిరమునకుఁబోయి ప్రతాపాదిత్యునిసముఖమున నిట్లు శపథముచేసెను—"తల్లీ, కాళీ, నీపాదములుముట్టుకొని శపథముచేయుచున్నాను, నీవు నాకు సాక్షివి. నేను బ్రతికియున్నన్నాళ్లెన్నఁడును యశోహరమున రవంతమేరయైనను నాది యనను. యశోహరసింహాసనమున నేను గూర్చుండను, యశోహరరాజదండము నేనుస్పృశింపను, అట్లున్నఁడైన నేను చేయఁగోరినచో ఈతయ్య హత్యాపాపము నామెడను చుట్టుకొనునుగాక!" ఈమాటలనఁగానే ఉదయుని దేహమున పులకరింపు పుట్టినది

ఉదయుఁడు కాశీకిఁబోవుచున్నాఁడని వినినతోడనే రాణి కొడుమునొద్దకువచ్చి, "నాయనా ఉదయా, నన్నుఁగూడ నీతో కాశికి తీసికొనిపొమ్ము" అనెను.

ఉదయాదిత్యుఁడు—అట్లంటవేమమ్మా! నీకు సమరాదిత్యుఁడున్నాఁడు, నీసంసారమంతయును నిక్కడనే యున్నది. నీ వికక్కడనుండి వెడలిపోయినయెడల యశోహరరాజ్యలక్ష్మి కూడ నాశ్రయమే యంతర్ధానమగును

రాణి—"నీ వింతచిన్నవయస్సున సంసారమువిడిచి వెళ్లిపోవుచున్నప్పుడు నే నెట్లమనస్సుతో నివియన్నియు ననుభవించుచు నుండఁగలను. నీవు రాజ్యము సంసారము వదలి సన్యాసివై వెడలిపోవుచున్నావు, అక్కడ నీకు సంరక్షణ చేయువారెవరు నాయనా? మీతండ్రిమనస్సు తాయి, అట్లని నన్నుకూడ నిన్ను విడచియుండుమనిన నేనెట్లుండఁగలను?"

రాణికి బిడ్డలలో నందరికంటెను ఉదయునియెడల నధికానురాగము, ఉదయునిమాట తలఁచుకొని గుండె బ్రద్ధలైన ట్లేడ్వసాగెను.

ఉదయుఁడు కంట నీరు పెట్టుకొనుచు తల్లిచేయిపట్టుకొని "అమ్మా నీవెఱుఁగుదువు, ఇక్కడనుండినయెడల నేను అడుగడుగునను భయపడుచుండవలసియుండును, కనుక నే నిక్కడనుండి వెళ్లి, ఎట్టియాపదయు భయమును లేక నిశ్చింతుని చరణములకడ యుందును, నీవు దుఃఖింపకుమమ్మా" అని యనెను.

ఉదయుఁడు విభయొద్దకుఁబోయి ఇట్లనెను—"నేను కాశికిపోకముసుపు నిన్ను సుఖనంతురాలుగఁజేసి పోవలెనని యున్నది. నిన్ను నేనే స్వయముగ తీసికొనిపోయి మీ అత్తవారియింట విడఁబెట్టిపోయెద—ఇదియొక్క కోరికతీర్చుమా!"

"తాతయ్య మెచ్చుకొనునా?" అని విభ యడిగినది.

"తాతయ్య మెచ్చుకొనుగాక యున్నాఁడు" అని యనుచు నుదయుఁడు తక్షణమే అచ్చటనుండి వెళ్లిపోయెను.

ముప్పది యైదవ పరిచ్ఛేదము.

విభయు నుదయాదిత్యుఁడును బ్రయాణమగుచున్నారు. విభ తల్లిని గట్టిగా కౌఁగిలించుకొని యేడ్చుచున్నది. అంతఃపురమున నెక్కడెక్కడ నున్న వారందఱును వచ్చి అత్తవారియింటికిఁ బోవుచున్న విభను జూచి నానావిధములైన యుపదేశము లీయసాగిరి.

తల్లి యుదయుని లోనికిఁబిలిచి "నాయనా చెల్లెలను తీసికొనివెళ్లుచున్నావుగాని వారు విభ నాదరింపక కష్టపెట్టెదరేమో!"

ఉదయుఁడులికిపడి, "కష్టపెట్టెదరేల అమ్మా? వీల యాదరింపరు?" అని యడిగెను.

రాణి—"వారికి విభపైఁ గోపము వచ్చినదేమో!"

ఉదయుఁడు—"లేదమ్మా, ఎంతమాత్రమట్లు కానేరదు. విభ చిన్నపిల్ల. దానిపై నెవరు కోపముంచుకొనఁగలరమ్మా?"

రాణి—"జాగ్రత్తగ నాలోచించి తీసికొనివెళ్లుము నాయనా, వారి మెయిడల నిర్దయులైయున్నయెడల, విభ మతీబ్రతుకదు.

ఈమాటలు ఉదయాదిత్యునిమనస్సునభయముపుట్టించినవి. ఎవ్వరైన విభను కష్టపెట్టఁగలరన్నమాట ఇంతకుముం చెన్నఁడు నుదయునకు దట్టలేదు. ఉదయుఁడు తనప్రాయశ్చిత్తము పూర్తి

వెళ్ళిపోయినదని యనుకొనుచుండెను, కాని యది యింకను పూర్తికాలేదని యతని కిప్పుడు తెలియుచున్నది. విభను తా నాశ్రయముచేసికొనియుండెను, దీనికి ఫలస్వరూపముగ విభ యదృష్టమున నేమున్నదో కదా!

బయలుదేరిపోవుసమయాన ఇద్దఱును తల్లిదగ్గఱకువచ్చి ప్రణామముచేసిరి. ప్రయాణమునకు విఘ్నముకలుగునేమో యని తల్లికంట నీరు రానీయలేదు, వారు గడపదాటఁగానే అమె నేలఁబడి దొరలుచు నేడ్వ నారంభించినది. ఉదయుఁడును విభయు తండ్రికి ప్రణామమును చేసిరి, ఇంటనుండు పెద్దలందరకు ప్రణామముచేసిరి. ఉదయుఁడు సమరాదిత్యుని నెత్తుకొని ముద్దుపెట్టుకొని "నీవు సింహాసనమున కూర్చుండఁబోవు చున్నావుగాని మానిళ్ళకు నిన్ను తాకకిపోవునుగాక!" అని తెనఁతో శాను తెప్పునసి దీవించెను అక్కడనుండిన నౌకర్లు. చాకిర్లు—అందఱకును సురయాదిత్యునియెడల చాల నను-రాగము, వాండ్రొక్కొక్కరువచ్చి ఉదయునకు ప్రణామము-చేసి ఏడ్వసాగిరి. చివరకు వారిద్దఱును ఆలయమునకుఁబోయి తల్లికి మ్రొక్కి బయలుదేరిరి.

శోకము, విపత్తు, దౌర్జన్యము-వీనికి రంగస్థలమగు ప్రదేశము వెనుకపడుచున్నది, కాశాగారము వెనుకనుండిపోయినది. జన్మ మున్నంతవఱ కెన్నఁడును ఈయింటికి మఱి రానని ఉదయుఁడు తనలోఁదాను నిశ్చయించుకొనెను వెనుకకొక్కమాఱు తిరిగి చూచెను-రక్తపిపాసతో నిండియుండు రాజభవనము దైత్యుని

వలె తలయెత్తుకొని నిలిచియున్నది, దానిలోనున్నది పాషాణ హృదయము కుట్ర నిరంకుశాధిపత్యము, రక్తలాలస దుర్బలులను పీడించుట, అసహాయుల నేడ్పించుట—ఇవియన్నియు వెనుకనుండిపోయినవి—ముందు నుండు అనంతస్వాధీనత, ప్రకృతియందుండు నికలంకసౌందర్యము, మానవహృదయములనుండు స్వాభావికకోమలత, ప్రేమ—ఇవియన్నియు నతని నాలింగనముచేయుఁగోరి చేతులు చాచుచున్నవి. అప్పుడే ప్రాతఃకాలమైనది. నది తూర్పుగట్టుననుండు వనమధ్యముననుండి సూర్యకిరణములు పొడుచుకొనివచ్చుచున్నవి; పృథ్వీశిఖరములపై ఆప్రాతఃకాలపు సువర్ణకాంతిపడుచున్నది. గ్రామవాసులు లేచి తమతమపనులపై నిటునటు పోవుచున్నారు. పడవవాండ్రు ఉల్లాసముతో పాటలుపాడుచు, పడవనువిప్పి తెరచాప నెత్తిరి. ప్రకృతియొక్క ఈనిమల, ప్రశాంత, పవిత్ర, ప్రభాత-ముఖశ్రీ గని ఉదయునిహృదయము ఓషులతోడ గలసి స్వేచ్ఛాగానము సలుపఁ జొరంభించినది. "జన్మజన్మములకు స్వతంత్రుడవై నీ ప్రకృతియొక్క పవిత్రతలోను నవీనతలోను విహరించుచుండఁ గలభాగ్యమే నేనుకోరుచున్నది," అని ఉదయుఁడు తనలో దానుకొనుచున్నాఁడు

పడవ నడచుచున్నది పడవవాండ్ర పాటలును, నీటి కిలకిలను వినుచు నిద్దఱును బ్రయాణముచేయుచున్నారు. ఉషఃకాంతివలె నానందము విభ్రాంతియుని వ్యాపించుచున్నది, అమృతదీప్తితో కన్నులును ముఖమును నిండుచున్నవి.

ఎన్నాళ్లకు విభ, దుఃస్వప్నము చెదరి తెలినివచ్చినదానివలె, కనఁబడుచున్నది.

విభ ప్రయాణమైపోవుచున్నది. ఎవనియొద్దకు బోవుచున్నది? ఎవ రామెనుబిలుచుచున్నారు! అనంతప్రేము ఆమెను పిలుచుచున్నది. పతీపిల్లవలె నామె రెక్కలుముడుచుకొని అయనంతప్రేమలో నెట్టిచింతయు లేక సుఖముగా నుండును. బ్రతుకుచాలినను విభకు నేడు కనఁబడునది ప్రేమసముద్రమే! విభను దగ్గఱఁజూర్చుండఁబెట్టుకొని కడయుఁడు నీలాకలకలవంటిమృదుస్వరముతో నెన్నియో కథలామెకు చెప్పుచున్నాఁడు, వీనినిన వినియే యానందదాయకముగ నున్నది, విభకు.

కడివ రామచంద్రరాయలరాజ్యమునఁ బ్రవేశించి ప్రయాణముచేయుచున్నది. నలుదిక్కులను జూచుచుండు విభమనస్సున నెన్నఁడు ననుభవింపని యానంద మొకటి యుదయించుచున్నది. ఎటువైపుచూచినను ఏమియాశోభ! అకుటీరములును, మనుష్యులును విభకంటఁబడుచుండ వారందఱు నెంతయో సుఖముగ నున్నారని యామెకు తోచుచున్నది. అకనఁబడువారిని పిలిచి రాజుగారిని గుఱించి యడుగవలెనని విభకుఁ గోరికపుట్టుచున్నది. ఆరాజ్యపుప్రజలు కనఁబడగానే ఆమె మనస్సున నపూర్వముగు ప్రేమభావ మొకటి పుట్టుచున్నది, కనఁబడువారందఱు కడుమంచివారని ఆమెను తోచుచున్నది. నిరుపేదలవలె నుండినవాండ్రు ముష్టివాండ్రు. అక్కడక్కడ

కనఁబడుచున్నారు. విభ వాండ్రనుజూచి "పాపము వాండ్ర కీదశయేలయొకదా!" అనుకొనుచు విచారించుచుండును; "నే నంతఃపురములోనికిపోయి వీండ్ర రప్పించెదను, వీండ్రదుఃఖము తొలఁగు నేర్పాట్లుచేయించెదను," అని తనలోతా ననుకొను-చుండును. ఆమెకు వాండ్రందఱును తనవారని తోచుచున్నది. ఆరాజ్యమున దారిద్ర్యముగాని దుఃఖముగాని యుండుట చూచి యామె సహింపలేకున్నది. ఆరాజ్యపుప్రజ లామెకడకు వచ్చి ఆమెను, "అమ్మా" అని పిలువవలెనని యామెకు కోరిక పుట్టుచున్నది. వారు తమతమకష్టములను నామెతో చెప్పు-కొనిన నామె వానిన్నిటిని తొలఁగించును

రాజధానికి సమీపముననున్న గ్రామమున నుదయుఁడు పడవను నిలిపెను. తమురాకను దెలియఁజేయుచు మనుష్యు నొకనిని రాజప్రాసాదమునకుఁ బంపనచో వారుచితమర్యాదలను జేసి రాజప్రాసాదమునకు తమ్ముఁ గొనిపోదురని యుదయుని నమ్మకము. పడవ నాపునప్పటికి సాయంకాలమైపోయినది, మఱునాఁ డుదయమే సమాచారము తెలియఁజేయవలెనని యుదయుఁడు నిశ్చయించుకొనెను.

మనుష్యులందఱు నానాఁడు తొందరపనిమీఁద నిటునటు తిరుగుచున్నట్లు కనఁబడుచుండెను. బాజాబజంత్రీలతో ఊర నేదియో యుత్సవముజరుగుచున్న ట్లుండెను. విభలోఁ బుట్టుచున్న యానందము ఆవాద్యములు వినఁగానే పొంగి పైకి వచ్చుచుండెను. ఈయానందము అన్నయ్యకుఁడ బయలుపడు-నేమోయని ఎంతోప్రయత్నముచేసి నవ్వునుఁగూడ నాపుకొను-చుండెను ఉత్సవచిహ్నములుచూచి సమాచార మేమియో కనుఁగొనవలెనని ఉదయుఁడు నగియొడిసి నడచుచు పూరి-లోనికి బయలుదేరెను.

కొంతసే పైనతరువాత ఒడ్డునుండి యెవఁడో, "ఎవరి దాపడవ?" అని యడిగెను. రాజభటుఁడు పడవమీఁదనుండి వానినిజూచి "ఎవరది, రామమోహనుఁడా? రమ్ము, రమ్ము!" అనెను. రామమోహనుఁడు తొందరతొందరగ పడవలోనికి వచ్చెను. విభ యొకతెయే పడవలో గూర్చుండియుండెను, వానిని జూచినతోడనే సంతోష మామెలోపలినుండి పొంగి పొరలివచ్చినది; పట్టలేనియానందముతో "మోహన్" అని యామె యన్నది.

రామమోహనుఁడు—"అమ్మా!"

నవ్వుచు ఆనందముతోఁ బరిపూర్ణతఁపొందిన విభముఖ-
మును చూచుచు చాలసేపట్లు నిలిచియుండి చివరకు మోహా-
నుఁడు, "నీవు వచ్చితివా తల్లీ!" అని యనెను.

"వచ్చితిని మోహన్! ఇంతలో మహారాజువారికి నా
రాకమాట తెలిసినదా? నీవు నన్నుఁదీసికొనిపోవుటకు వచ్చి-
తివా?" అని విభ యడిగెను.

"అంత తొందరపడకుమమ్మా, నేఁడుకాదు మఱియొక-
నాఁడు నిన్ను కొనిపోయెదను," అని మోహానుఁ డనెను.

రామమోహానునిధోరణివలన విభముఖము హఠాత్తుగ
వాడిపోయినది. "నేఁడేల పోఁగూడదు మోహన్?" అని ఆమె
యడిగెను.

మోహానుఁడు— "నేఁడు ప్రొద్దుపోయినది, నేఁడు
పోవద్దమ్మా!"

"ఏమిజరిగినది మోహన్ నిజముగా చెప్పుము," అని
మిక్కిలి భయపడుచు విభ యడిగినది.

మోహానుఁ డూరకుండలేకపోయెను— దాఁచియుం-
చుకొను స్వభావముకాదు వానిది. ఏడ్చుచు వాఁడక్కడనే
చతికిలఁబడిపోయి యిట్లనెను—"నీరాజ్యములో నేఁడు నీకు
స్థానములేదమ్మా! నీరాజప్రాసాదమున నీకిల్లులేదు తల్లీ! రాజు-
గారికి నేఁడు వివాహము!"

విభముఖమున రక్తములేదు, కాళ్లుచేతులు చల్లఁబడిపో-
యినవి. రామమోహానుఁ డేడ్చుచు ఉండియుండి మాటలాడు-
చుండెను—"నీబిడ్డఁ డియధముఁడు నిన్ను బిలువవచ్చినప్పుడు

నీ వేలవచ్చితివికావుతల్లీ? అప్పుడు నీమనస్సు తొయిరైయుండెను, నీవు నన్ను తిరుగఁగొట్టితివి. రాజుగారికి నాముఖము చూపింపలేకపోతిని, నాగుండె బ్రద్దలైపోయినది. ఐనను, నీవు నాతల్లివి. నీకు విరుద్ధముగ నొక్కమాటయైనను చెప్పలేకపోతిని.

విభ తెలివితప్పి పడిపోయినది రామమోహనుఁడు ఎరుగెత్తుకొనిపోయి నీళ్లుతెచ్చి ముఖముపైఁ జల్లెను కొంతసేపటికి తెలివివచ్చి విభ లేచి కూర్చుండినది. ఒక్కనెబ్బతో నామె ప్రపంచమంతయు ముక్కలై పడిపోయినది, భర్తరాజ్యముచేరి, భర్తరాజధానిలో బ్రవేశించి తృషార్తహృదయముతో రాజద్వారమునకువచ్చి నిలిచియుండువేళకు ఆమె యాశయంతయు మరీచికవలె మాయమైపోయినది.

"మోహన్, ఆయన నన్నురమ్మని కబురుపంపిరే, నేను చాల నాలస్యముచేసితినా!" అని దుఃఖముతో విభయడిగెను.

"ఆలస్యమైనది, సందేహమేమి తల్లీ!"

"నన్ను మఱిక్షమింపరా?" అని కలతజెందుచు నడిగినది విభ.

"క్షమించుటేమి మఱి" అని మోహనుఁడనెను.

"నే నాయన నొకమాఱుచూచిమాత్రము వచ్చెదను మోహన్?" అని అనుచు విభ వెక్కివెక్కి యేడ్వసాగెను.

"నేఁడు వద్దుతల్లీ!" అనుచు మోహనుఁడు కనులు తుడుచుకొనసాగెను.

"లేదు మోహన్, నేను నేఁడే ఒక్కమాఱు చూచి వచ్చెదను."

"యువరాజు మొదట గ్రామమునుండి తిరిగిరానిమ్ము."

"లేదు మోహన్ నేనిప్పుడే ఒకమాట వెళ్లివచ్చేశ". ఉదయాదిత్యుడి వినిచో చెల్లెల కవమాన మగునని భయపడి ఆమెను బోనీయఁడేమో యని విభ యోచించెను.

"అక్కున నొకపల్లకీ తెప్పించెద నుండుమమ్మా," అని మోహనుఁ డనెను.

"పల్లకీ యేల? నేను రాణినైనఁగదా పల్లకీ అవసర మగుటకు? నే నొకసామాన్యస్త్రీవలె వెళ్లెదను, ఒకబిచ్చపు-దానివలె పోయెదను—నాకు పల్లకీ యవసరము లేదు." అని విభ యన్నది.

"నాలో ప్రాణ ముస్నంతసేపు నే నట్టిదిమాచి భరింప-లేనమ్మా," అన్నాఁడు మోహనుఁడు.

విభ మిక్కిలి జాలిపుట్టించు స్వరముతో "నీకాళ్లు పట్టుకొనెదను నా కడ్డురాను మోహన్, ఆలస్యమైపోవు చున్నది," అని వానిని వేడుకొనెను.

"అట్లే కానిమ్మమ్మా!" అనుచు మోహనుఁడు దుఃఖ-ముతో నూర్పొకొనెను

విభ సామాన్యస్త్రీవేషముతో పడవనిగినది. పడవాం ధ్రదిచూచి ఆశ్చర్యపడుచు "ఇదియేమి కుహారాణీ! యిట్టి దుస్తులతో నెక్కడికి పోవుచున్నావమ్మా?" అని యడిగిరి

"ఈ రాజ్యము తల్లిదే! తన రాజ్యములో ఎచ్చటికైనను, ఏవేషముతోనైనను పోవచ్చునుకదా!" అని మోహనుఁ డుత్తరమిచ్చెను.

భృత్యు లడ్డుపెట్టుచుండిరిగాని మోహనుఁడు వాంధ్ర నందఱను దరుమఁగొట్టెను.

ఎటుచూచిను జనసమూహము! ఇంతకుముం దెన్నఁడైన నిట్టిది జరుగకపోను, విభ అందఱితియెదుట నట్లు కనఁబడవలసినచో సిగ్గువలన ప్రాణములను విడిచియుండును, కాని నేఁ డామెకంటి కేదియు గానరాకున్నది ఏకొంచె మామె కనుల కగపడుచుండెనో అది యామెకు మిథ్య యనిపించుచుండెను: నాలుగువైపులను గనఁబడుచుండు కోలాహల మయమగు జనసమ్మర్దము స్వప్నదృశ్యమని ఆమెకు తోచుచుండెను, కనఁబడునదెల్ల శూన్యము! నాలుగువైపులను జనులమూక, అన్నివైపులను కలరవము—అంతే! దేనికిని నెట్టియర్థమును లేదు.

ఆజనసమూహములోనుండి త్రోసికొని విభ రాజద్వారముకడవచ్చి చేరుకొనెను. అక్కడి ద్వారపాలకుఁ డొకఁడు ఆమెను జేయిఁబట్టుకొని బయటికి త్రోసిపెట్టగా నామె వెనుకనుండుమనుష్యులమీద పడిపోయినది; సిగ్గువలన సగము ప్రాణములుపోయినది, ముసుఁగు జారిపోయినది, ఆముసుగు నామె తనోత్తరీయమే మరల మీఁదికి లాగుకొనినది ముందునఁ బోవుచుండు రామమోహనుఁడు వెనుకకుఁ దిరిగిచూచెను; రెప్పపాటులో నంతయు తెలిసికొని యతఁడు ద్వారపాలకునివైపు కండ్లెఱ్ఱజేసి చూచెను. ఆసమీపమున నిల్చియున్న ఫర్నాండిజ్ అచ్చటికివచ్చి వానికిఁ దగినకట్న మిచ్చెను. విభ

యితరదాసీదాసులవలె ప్రాసాదమునఁ బ్రవేశించినది—ఎవ్వరును నామెకు తగినమర్యాద చేయలేదు.

ఒకగదిలో రాజుగారును రమాయియు గూర్చుండి యుండిరి. విభ ఆగదిలోఁ బ్రవేశించి రాజుముఖముచూచి ఆయనపాదములకడ నేలపైఁబడెను. రాజు తడఁబడుచు నిలిచి "ఎవరే నీవు? బిచ్చపుదానవా—బిచ్చముకావలెనా నీకు?" అని యడిగెను.

విభ వాల్చియున్నముఖమునెత్తి, అశ్రుపూర్ణనేత్రములతో "లేదు, మహారాజా, నాసర్వమును దానముచేయుటకు నేనువచ్చితిని, నిన్ను పరహస్తముల కొప్పఁజెప్పి సెలవ్ర తీసికొనిపోవలెనని వచ్చితిని," అని యనెను.

రామమోహనుఁ డదిభరించి యూరకుండలేక దగ్గఱకు వచ్చి, "ఆమె మీరాణి మహారాజా, యశోహారపుర రాజకుమారియామె! అనెను.

నిద్రానిమగ్నమై రామచంద్రునిలో నున్నమన స్సులికిపడిలేచినది—కాని రమాయి తక్షణమే నవ్వి రామచంద్రునివంక జూచుచు, "ఏమిది, అన్నగారు మఱి యక్కరలేదా?" అని అతికఠోరస్వరముతో నడిగెను

రామచంద్రునిహృదయమున కొంచెముదయొ పుట్టుచుండెను. ఐనను రమాయి మాటవిఁగానే అతినిర్దయునివలె నవ్వసాగెను—విభ కిప్పుడు దయచూపినచో నలుగురును తెన్నుఁజూచి నవ్వుదురని ఆయనకు భయమైనది.

vaaradhionline.com

విభ నెత్తిపై పిడుగుపడినది, ఆమె కండ్లుమూసికొని తల్లీ, వసుంధరా, నీవు రెండుభాగములై నన్ను నీగర్భమందు దాచుకొనుము, "అని తనలోఁదాను ప్రార్థించినది, కనులు తెరచి నాలుగువైపులను జూచినది, అసహాయురాలగు నామె రామమోహానునికి నులపడినది.

రామమోహనుఁ డాశ్చర్యమే రమాయియొద్దకుఁ బరుగెత్తికొనిపోయి వానిని మెడపట్టి బయటికి గెంటెను.

నాయెదుటనే నింతదౌర్జన్యము, ఇంతసాహసము చూపించుచున్నావు!" అని రాజుగారు కోపముతో ననిరి.

"ప్రభువు మహారాజా, నేను దౌర్జన్యము కనపరచితిని మీ రాణిని నాతల్లిని అతఁడవమానించినాఁడు—వాని తల గొరిగించి సున్నముబొట్లు పెట్టి డోలేగించి వానిని యూరినుండి వెడలగొట్టకపోయినయెడల నాపేరు రామమోహన్ కాదు మహారాజా!" అన్నాఁడు మోహన్.

రామచంద్రుఁడు మోహనునదల్చుచు "ఎవరు నా రాణి, ఈమె యెవరో నేనెఱుఁగను!" అని యనెను.

విభనుముఖము నల్లనైపోయినది, ఆమె వణకుచు నోట చీరచెంగు కుక్కుకొన్నది, మితితప్పి నేలఁబడినది.

విభకు తెలివిరాఁగానే రామమోహనుఁడు చేతులు జోడించి రాజుగారితో నిట్లనెను—"మహారాజా, ఇప్పటికి నాలుగుతరములఁబట్టి మేము మీసేవచేయుచున్నాము. చిన్నప్పుడు నిన్నెత్తుకొనుచుంటని, పంచకన్యలసీతని నేడు

నాతల్లిని, మహాలక్ష్మిని, నీవవమానపరచితివి, నీ రాజ్యలక్ష్మినితగ మగొట్టితివి. నేడు నేనుఁగూడ నీచాకిరీ విడిచిపోవుచున్నాను. మాతల్లి సేవచేయుచు కాలము గడుపుకొనెదను; బిచ్చమెత్తుకొని కాలక్షేపముచేసెదనుగాని నీయింటినీడనైనను మఱి తొక్కను.'' ఇట్లనుచు రామచంద్రునకుఁ బ్రణామముచేసి విభతో ''అమ్మా ఇంకరమ్ము! తక్షణమే బయలుదేరిపోదము; ఇక్కడ నీక నొక్కనిమిషమైన నుండరాదు,'' అనెను. అని విభను బట్టుకొని బయటికి తీసికొనివచ్చెను. విభకు మతిపోయినట్లైనది. బయటనుండు పల్లకీలలో నొకదానిలో విభను గూర్చుండఁబెట్టి మోహానుఁడామెను పడవయొద్దకు తీసికొని వచ్చెను.

విభ ఉదయాదిత్యునితోఁగలసి కాశికి వెళ్లిపోయినది. అక్కడ దానధ్యానములు చేయుచు దేవసేవచేయుచు, భ్రాతృసేవచేయుచు కాలము గడపుచుండెను. బ్రతికియున్నంతకాలము రామమోహానుఁడు వారితోఁ గలసియే యుండెను. సీతారాముఁడుకూడ సపరివారముగ కాశికివచ్చి ఉదయు నాశ్రమముననే యుండెను.

చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు ఆండ్ సన్స్ వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1930.

vaaradhionline.com

vaaradhionline.com

vaaradhionline.com

vaaradhionline.com

13991

vaaradhionline.com